ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శనివారము, మార్చి 25, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- V నంబరు --4

శక సంవత్సరము - 1928, చైత్రం - 4

## SATURDAY, THE 25th MARCH, 2006

**12 L.A. VI S. VOL-- V No. - 4**

**4 - Chaitra, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( ఆరవ సమావేశము : ఇరవై ఎనిమిదవరోజు )**

**శనివారము, మార్చి 25, 2006**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

6. 2006–2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

    గ్రాంట్ల కొరకు అభ్యర్థన

    అభ్యర్థన నెం. II (2) - గవర్నరు, మంత్రి మండలి

    అభ్యర్థన నెం. IV (4) - సాధారణ పరిపాలన

    అభ్యర్థన నెం. XIX (19) - సమాచారం, పౌర సంబంధాలు

    అభ్యర్థన నెం. III (3) - న్యాయపాలన

    అభ్యర్థన నెం. I (1) - రాష్ట్ర శాసన మండలి

    అభ్యర్థన నెం. IX (9) - ఆర్థిక పాలన, ప్రణాళిక, సర్వేలు గణాంకాలు

    (ప్రతిపాదించబడినవి)

7. జీరో అవర్ (కొనసాగింపు)

8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

    రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల బి.సి.ల ప్రయోజనాలు దెబ్బతినుటను గూర్చి

9. చట్టబద్ధ తీర్మానము

    2006, ఫిబ్రవరి 1వ తేదీన గవర్నరుగారు జారీ చేసిన 2006, ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయాధార సహకార సంఘాల (సవరణ) ఆర్డినెన్సు (2006, ఆర్డినెన్సు నెం.2 )

    (నిరాకరించడమైనది)

10. ప్రభుత్వ బిల్లులు

    2006, ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయాధార సహకార సంఘాల (సవరణ) బిల్లు

    (2006, ఎల్.ఎ.బిల్లు నెం.2 ) (ఆమోదించబడినది)

    2006, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) బిల్లు

    (2006, ఎల్.ఎ. బిల్లు నెం.9) (ఆమోదించబడినది)

11. చట్టబద్ధ తీర్మానము

    2006, ఫిబ్రవరి 1వ తేదీన గవర్నరుగారు జారీ చేసిన 2006, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల (సవరణ)ఆర్డినెన్సు (2006/ ఆర్డినెన్సు నెం.3 )(నిరాకరించడమైనది)

12. ప్రభుత్వ బిల్లు

    2006, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల (సవరణ) బిల్లు

    (2006/ఎల్.ఎ.బిల్లు నెం.10 )(ఆమోదించడమైనది)

13. చట్టబద్ధ తీర్మానము

    2006 జనవరి 20వ తేదీన గవర్నరు గారు జారీ చేసిన 2006, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) ఆర్డినెన్సు

(**2006,** ఆర్డినెన్సు నెం. **1**) (నిరాకరించబడినది)

**14.** ప్రభుత్వ బిల్లులు

**2006,** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) బిల్లు

(**2006,** ఎల్.ఎ.బిల్లు నెం. **3**) (ఆమోదించబడినది)

**2006,** ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు

(**2006,** ఎల్.ఎ.బిల్లు నెం. **7**) (ఆమోదించబడినది)

**2006,** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ పరీక్షల (దురాచరణలు మరియు అనుచిత పద్ధతుల నివారణ) (సవరణ) బిల్లు (**2006,** ఎల్.ఎ.బిల్లు నెం. **6**) (ఆమోదించబడినది)

**2006,** ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి( రెండవ సవరణ) బిల్లు

(**2006,** ఎల్.ఎ.బిల్లు నెం. **4**) (ఆమోదించబడినది)

**2006,** ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ విత్తనాల (నాణ్యత నియంత్రణ) బిల్లు

(**2006,** ఎల్.ఎ.బిల్లు నెం. **8**) (ఆమోదించబడినది)

&&&&&&

# సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Sri E. Dayakar Rao garu and others regarding reduction in the supply of essential commodities through Fair Price Shops and the price rise in the open market is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding implementation of Government orders issued on the basis of the recommendations of Justice Punnaiah Commission and to prevent the atrocities on SCs and STs is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy garu and others regarding implementation of Justice Punnaiah Commission and to safeguard the interests of SCs and STs in the State is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the implementation of recommendations of Justice Ramachenna Reddy Commission report is disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding renovation and repairs of all mosques and churches in Metpalli Constituency is disallowed.

Now, Question Hour. Q. No. 5423

(తెలుగుదేశం, సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీల నుండి అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): సార్ ఇప్పటికీ ఎస్సీలకు అన్యాయం జరుగుతోంది. ఇప్పటికీ అస్పృశ్యత కొనసాగుతోంది. స్వాతంత్ర్యం వచ్చి 59 సంవత్సరాలు అవుతున్నా దళితులకు న్యాయం జరగడం లేదు. పున్నయ్య కమీషన్ చాలా స్పష్టంగా రిపోర్టు ఇచ్చింది.

MR. SPEAKER: Social Welfare, Tribal Welfare and B.C Welfare demands are listed on the agenda today.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు): జస్టిస్ పున్నయ్య కమీషన్ రికమండేషన్స్ ఇచ్చిన తరువాత గవర్నమెంట్ ఏమి చర్య తీసుకుంటున్నది? దళితులకు సమానమైన గౌరవం ఇవ్వాలి.

MR. SPEAKER: As far as agenda is concerned provision is there. You see the agenda. What is there in the agenda?

(అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి : డిమాండ్స్ చర్చకు రావు సార్. డిమాండ్స్ వస్తాయా?

శ్రీ ఎం.ఏ.గఫూర్ : పున్నయ్య కమీషన్ మీద ప్రభుత్వం  ఏమి చర్యలు తీసుకున్నదో ఏ.టి.ఆర్. ఇవ్వమనండి.  ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించి రిపోర్టు ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ : ఒక సబ్జెక్టును చర్చించడానికి అవకాశాలు ఉన్న సమయంలో దాన్ని గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం that is not justified.

శ్రీ చాడా  వెంకట రెడ్డి : ఎక్కడ అవకాశం ఉంది?

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్థన్నపేట): సార్, రేషన్ షాపుల్లో పేదలకు రేషన్ దొరకడం లేదు.  నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది.  రైస్ ఇవ్వడం లేదు.  కిరోసిన్ ఇవ్వడం లేదు.  ఇచ్చిన రేషన్‌ను వ్యాపారస్తులే తీసుకుంటున్నారు.  ఇచ్చిన రేషన్‌కార్డులను వెనక్కి తీసుకుంటున్నారు.  పేద ప్రజల పరిస్థితి ఘోరంగా తయారయింది.....

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు అజెండా చూడండి.  అజెండాలో బిసి, ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించి ఉంది. నిత్యావసర వస్తువుల విషయమై  You come under a different rule.  Now, question hour

శ్రీ చాడా  వెంకట రెడ్డి : నిన్న అజెండా లేదా అధ్యక్షా?  నిన్న కూడా అజెండా ఉంది.  కాని అర్థాంతరంగా సభను వాయిదా వేశారు.

MR. SPEAKER: Do not waste the time.  Let us go to the Question hour.

(తెలుగుదేశం సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీల నుండి అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఎం.ఏ.గఫూర్ : సార్, ఇది రాజకీయ సమస్య కాదు. సభ్య సమాజం సిగ్గుతో తల దించుకోవలసిన పరిస్థితి ఉంది.

(అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : Sir, before going to the Question, నా అప్పీలు ఏమిటంటే,  తమరు చెప్పినట్లుగా జస్టిస్ పున్నయ్య కమీషన్‌కు సంబంధించి ఈ రోజు లిస్ట్ అయింది.   కాబట్టి, that can be taken up.That is number one.  Second, నిత్యావసర వస్తువుల పంపిణీ గురించి నేను ఒక స్టేట్‌మెంట్ చేస్తాను.  మీరు ఎప్పుడు పర్మిషన్ ఇస్తే అప్పుడు చేస్తాను.

(అంతరాయం )

శ్రీ ఎం.ఏ.గఫూర్ : సార్, పున్నయ్య కమీషన్ మీద కూడా స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.  ఏమి యాక్షన్ తీసుకున్నారో చెప్పమనండి.

MR. SPEAKER: Gafoor sahib and Chada Venkata Reddy garu as far as the issue relating to Justice Punnaiah Commission Social Welfare demands are listed and you can take up them.

(సిపిఐ మరియు సిపిఐ(ఎం) పార్టీలకు చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

Chada Venkata Reddy garu and Gafoor garu, you meet me in my chambers and I will call the Minister and sort out the issue.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చొన్నారు )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### పంటల ఉత్పత్తి తగ్గుదల

ప్రశ్న నెం.190(5423)

సర్వశ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు), కె.సుబ్బారాయుడు(నర్సపూర్) - గౌ.వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ)గత సంవత్సరంతో పోల్చినపుడు ప్రస్తుత సంవత్సరంలో పంటలు వేసిన భూమి విస్తీర్ణం తగ్గిన విషయం వాస్తవమేనా? అయితే, ఆ వివరాలేమిటి?

(ఆ) ప్రస్తుత సంవత్సరంలోని పంటల ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలేమిటి? గత సంవత్సరంతో పోల్చినపుడు ఉత్పత్తి తగ్గిన విషయం వాస్తవమేనా?

(ఇ)అయితే, అందుకు గల కారణాలేమిటి? ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ):**

అధ్యక్షా, ప్రశ్న మొత్తం సంవత్సరానికి సంబంధించి అడిగారు కాబట్టి ఖరీఫ్ మరియు రబీ రెండూ కలిపి చెపుతున్నాను.

(అ) లేదండీ. గత సంవత్సరం 110.48 లక్షల హెక్టార్లలో పంటలు వేయగా 2005-06లో 121.38 లక్షల హెక్టార్లలో పంటలు సాగుచేయడమయింది.

(ఆ) లేదండీ. వివిధ పంటలకు సంబంధించి 2005-06, 2004-05 సంవత్సరాల ఉత్పత్తి వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.(Statement enclosed along with this answer ) (అనుబంధము -1) వేరు శనగ మాత్రం 14 శాతం తగ్గింది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.8.40

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఉత్పాదకతకు సంబంధించి, ఈ హౌజ్‌లోపెట్టిన ఎకనామిక్ సర్వే రిపోర్టు ప్రకారం, మొక్కజొన్నకు సంబంధించి 2003-04లో 3437 కిలోలు పర్ హెక్టార్ ఉంటే, 2004-05 వచ్చేటప్పటికి 3142 కిలోలు పర్ హెక్టార్‌కు పడిపోయింది. ఇక్కడ మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. 2003-04లో వచ్చిన ఉత్పాదకతను 2004-05లో చూపెట్టి, అత్యధికంగా ఉత్పాదకత

వచ్చేసిందనే విధంగా వారు చెపుతున్నారు. 2004-05లో ఉత్పాదకత తగ్గిన మాట వాస్తవమా కాదా 2003-04తో పోల్చుకుంటే. ప్రస్తుత ఖరీఫ్‌లో వరి తరువాత ఎంత విస్తీర్ణంలో మెట్ట పంటలు వేశారు? గత సంవత్సరం విస్తీర్ణంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ఎంత పెరిగింది? అలాగే గత సంవత్సరపు ఖరీఫ్‌లో వరి ఉత్పాదకత ఎంత, ఈ సంవత్సరం ఎంత? 2004-05 సంవత్సరంలో ధాన్యం ఉత్పాదకత 3111 కిలోలు పర్ హెక్టార్‌గా స్టేట్‌మెంట్‌లో చూపించారు. కాని 2004-05లో గత సంవత్సరం ఖరీఫ్ వచ్చేటప్పటికి 2886 కిలోలు పర్ హెక్టార్ మాత్రమే వచ్చింది. 2005-06 లో వరి ఉత్పాదకత ఎంత? నేను మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఈ సంవత్సరంలో రబీ క్రాప్ ఇంకా పూర్తి కాలేదు. క్రాప్ ఎక్స్‌పెరిమెంట్ ఎప్పుడు చేస్తారు? క్రాప్ వచ్చిన తరువాత, క్రాప్ ఎక్స్‌పెరిమెంట్స్ చేసిన తరువాత వివరాలు ఏవయితే ఉన్నాయో వాటిని కలిపి చెప్పడం ఆనవాయితీ. కాని ఇప్పుడు మంత్రిగారు, రబీ క్రాప్ ఎక్స్‌పెరిమెంట్ చేయకముందే ఆ వివరాలు కూడా కలిపి మంత్రిగారు 3239 కిలోలుపర్ హెక్టార్ వస్తోంది, ఇది గత సంవత్సరం కంటే నాలుగు శాతం ఎక్కువని చెప్పడం వాస్తవం కాదు. సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉంది. నేను గౌ.మంత్రిగారిని అడుగుతున్నాను. ఖరీఫ్‌లో వరి విస్తీర్ణం ఎంత? గత సంవత్సరపు ఖరీఫ్‌తో పోలిస్తే ఎంత పెరిగింది? ఈసంవత్సరంలో ఖరీఫ్ ఉత్పాదకత ఎంత? ఈ రిపోర్టులో మీ అంచనాల ప్రకారం క్రాప్ ఎక్స్‌పెరిమెంట్ చేశామంటున్నారు. ఏ నెలలో చేశారు ? చేస్తే, ఏయే ప్రాంతాల్లో చేశారు. మీరు ఏ విధంగా ఈ అంచనాలకు వచ్చారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, దీంట్లో కన్‌ఫ్యూజన్ ఏమీ లేదు. గౌ.సభ్యులు 2004-05 సంవత్సరంలో ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ విస్తీర్ణం గురించి అడిగారు. ఇప్పుడు 2005-06 సంవత్సరానికి సంబంధించి అడిగారు కాబట్టి ముందే నేను నా సమాధానంలో ఖరీఫ్, రబీ పంటల ఉత్పత్తి, ఉత్పాదకతలను మా అంచనాలను బట్టి చెప్పామని చాలా స్పష్టంగా చెప్పాను. Now, the question from the Member is very clear. ఖరీఫ్‌కు సంబంధించి అడుగుతున్నారు కాబట్టి ఖరీఫ్ ఎంతో చెపుతాను. ధాన్యానికి సంబంధించి గత సంవత్సరం 22.15 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంట వేస్తే, ఈ ఖరీఫ్‌లో 27.52 లక్షల ఎకరాలు అంటే, 24 శాతం విస్తీర్ణం పెరిగింది. టోటల్ ప్రొడక్షన్ చూసినట్లయితే, 2004 సం.లో 63.93 లక్షల మె.ట. ఉత్పతి ఉంటే, ఈ ఖరీఫ్‌లో 77.30 లక్షల మె.ట.లు అంటే 21 శాతం ఉత్పత్తి కూడా పెరిగింది. కాకపోతే, టోటల్ ప్రొడక్టివిటీ 3 శాతం తగ్గింది. అది కూడా తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల్లో చాలా తగ్గింది. తూ.గోదావరిలో (-) 53 శాతం, ప.గోదావరి జిల్లాలో (-)44 శాతం తగ్గింది. వర్షాల వల్ల కాని, దోమకాటు వల్ల గాని ప్రధానంగా వరి పండించే ఈ రెండు జిల్లాల్లో తగ్గింది. కాని మిగిలిన జిల్లాల్లో, ప్రత్యేకించి తెలంగాణ జిల్లాల్లో విపరీతంగా పెరిగింది. ఉదాహరణకు, నిజామాబాద్ లో 76 శాతం, మెదక్ జిల్లాలో 25 శాతం, మహబూబ్‌నగర్ జిల్లాలో 25 శాతం, కరీంనగర్ జిల్లాలో 66 శాతం పెరిగింది. ఓవరాల్‌గా ధాన్యం వరకు చూసినట్లయితే గత ఖరీఫ్ కంటే ఈ ఖరీఫ్‌లో 3 శాతం తగ్గిన మాట వాస్తవము. But the foodgrains as a whole, రికార్డు స్థాయిలో 2000-01 was the highest in the State. That was 162 lakh M.T. కాని ఈ సంవత్సరం 109.66 లక్షల మె.ట.ల ప్రొడక్షన్ అంటే 31 శాతం అత్యధికంగా పెరిగిందని కూడా గౌ.సభ్యుల దృష్టికి తీసుకుని వస్తున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఇప్పుడు కూడా మంత్రిగారు లెక్కలు తప్పు చెపుతున్నారు. కావాలని తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేయడం మంచిది కాదు. వారు గత సంవత్సరం 22 లక్షల హెక్టార్లలో పంట వేశారని చెపుతున్నారు. ఇక్కడ వారి డిపార్టుమెంట్ లెక్కలు చూస్తే నార్మల్‌గా 23.73 లక్షల హెక్టార్లు. 2004-05 సం.లో కేవలం 24.48 లక్షల హెక్టార్లో పంట వేయడమయింది. ఈ సంవత్సరం

వచ్చేటప్పటికీ 27.52 లక్షల హెక్టార్లో వేయడమయింది. ఖరీఫ్‌లో వరి పంట కేవలం 7.04 లక్షల హెక్టార్ల విస్తీర్ణం మాత్రమే పెరిగింది గత సంత్సరానికి ఈ సంవత్సరానికి పోల్చుకుంటే. గత సంవత్సరం వారి చెప్పిన యావరేజే తీసుకుంటే 2000 సంవత్సరం ఖరీఫ్ చూస్తే ధాన్యం ఉత్పాదకత 2886 కిలోలు పర్ హెక్టార్. కాని ఈ సంవత్సరం చూసుకుంటే కేవలం 2805 కిలోల ప్రొడక్టివిటీ వచ్చింది. కాబట్టి ఇది మూడు శాతం కాదు, అంతకంటే తక్కువ ప్రొడక్టివిటీ ఉంది. అలాగే 2003-04 మొక్కజొన్నకు సంబంధించి ఫిగర్‌ను తీసుకుంటే, అది కూడా తగ్గింది. నేను అనేది ఏమిటంటే, ఎంత దుర్భరమైన పరిస్థితిలో వ్యవసాయం ఉందంటే, పంట విస్తీర్ణం అపారంగా పెరిగినా, పంట దిగుబడి తగ్గింది. ఇది వ్యవసాయశాఖ యొక్క వైఫల్యం అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. అధిక వర్షాల వల్ల దోమకాటు, ఇతర తెగుళ్లు వచ్చాయి. వీటిపై ప్రభుత్వ యంత్రాంగం సరైన విధంగా స్పందించనందు వల్ల ఒక్క తూర్పు గోదావరి జిల్లానే కాదు, కోస్తాలో ఏ జిల్లా తీసుకున్నా, గుంటూరు, కృష్ణా తీసుకున్నా రైతులు ఈవేళ వేసిన పంటలో 15 నుండి 20 బస్తాల కంటే ఎక్కువ పండలేదు. దోమకాటు వచ్చిన వెంటనే ప్రభుత్వాధికారులు, ప్రభుత్వం స్పందించి ఉంటే, ఇంత తీవ్రత ఉండేది కాదు. దోమకాటు వల్ల చాలా మంది రైతులు పొలాల్ని వదిలివేయవలసిన పరిస్థితి వచ్చింది. నా మూడవ ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు ఆ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పారు. ఉత్పత్తి తగ్గడానికి గల కారణాలేమిటని అడిగితే, ఏమీ లేవన్నారు. కాని ఇప్పుడే మంత్రిగారు చెప్పారు ఖరీఫ్‌లో మూడు, నాలుగు శాతం ఉత్పాదకత తగ్గిన మాట వాస్తవమే అన్నారు. దానికి కారణాలేమిటని అడిగితే మాత్రం ఈ ప్రశ్న ఉత్పన్నం కాదంటున్నారు. ఇంత బాధ్యతారాహిత్యంగా సమాధానాలు చెప్పడం సరైంది కాదు. మీరు కూడా మంత్రులకు చెప్పాలి అధ్యక్షా.

శ్రీ వై.రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన దాంట్లో సత్యదూరం కనపడుతోంది. ఎందుకంటే నార్మల్ రేయిన్స్ ఉన్నప్పుడే 2001-02 లో 161 లక్షల మె.ట.ల ఉత్పత్తి వచ్చింది. అయితే 2005-06 సంవత్సరం చివరి నాటికి 152 లక్షల మె.ట.ల ధాన్యం ఉత్పత్తి అయిందని రోశయ్యగారు తమ బడ్జెట్ స్పీచ్‌లో చెప్పారు. కాని ఇప్పుడు మంత్రిగారు రికార్డు స్థాయిలో మేము ఫుడ్‌గ్రేయిన్స్ ప్రొడక్షన్ చేయించామని చెప్పారు. 2000-01 సం.లో అత్యధికంగా 160.2 లక్షల మె.ట.ల ఉత్పత్తి వచ్చింది. అయితే ఈ సంవత్సరం బడ్జెట్ స్పీచ్ ప్రకారం చూస్తే, 152 లక్షల మె.ట.లు మాత్రమే. అంటే ఈ సంవత్సరం 8 శాతం క్రాప్ ఏరియా పెరిగింది, అయినప్పటికీ 8 లక్షల మె.ట.ల ఫుడ్ గ్రేయిన్స్ ప్రొడక్షన్ తగ్గింది.

ఉ.8.50

అంటే ప్రొడక్టవిటీ తగ్గిపోయిందని చాలా క్లియర్‌గా కనిపిస్తుంది ఇక్కడ వర్షపాతం ఎక్కువగా ఉంది. అదేవిధంగా క్రాప్ ఏరియా కూడా ఎక్కువగా ఉంది కాని ఫిగర్స్ మాత్రం ఈ సంవత్సరం చాలా దారుణంగా తగ్గినటువంటి పరిస్థితి ఉంది. అందుచేత రికార్డు స్థాయిలో చెబుతున్నారు. రికార్డు స్థాయి కాదు 2000-01 సంవత్సరం కంటే తగ్గిపోయింది. ఈ సంవత్సరంలో ఇంకా ఎక్కువ వర్షాలు పడ్డాయి. అదే విధంగా క్రాప్ ఏరియా కూడా పెరిగింది. అందుచేత ప్రొడక్టివిటీ పెరగలేదు. ప్రొడక్టివిటీ పెరగకపోవడానికి ప్రభుత్వంయొక్క నిర్లక్ష్యం చాలా స్పష్టంగా అర్థమవుతుంది. అనేక విధాలుగా అనగా క్రెడిట్ సరిగా ఇవ్వకపోవడం, పెస్టిసైడ్ సకాలంలో సరఫరా చేయకపోవడం, రైతును ఆదుకోకపోవడం . ఇలాంటి అనేక చర్యలు చేపట్టకపోవడంవల్ల ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్టివిటీ, అలాగే వరి ధాన్యం దిగుబడి తగ్గిందనేది వాస్తవమా, కాదా?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, సభను తప్పుదోవ పట్టించేందుకు ఎవరు ప్రయత్నం చేస్తున్నారో దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలి. I am going on record, సరే, వర్షాలు ఎక్కువ పడ్డాయని కూడా వారికి బాధగా ఉంటే మేము చేయగలిగింది ఏమీలేదు. I am going on record. ఫుడ్ గ్రెయిన్స్ ఈ ఖరీఫ్‌లోనే 109.66 లక్షల మెట్రిక్ టన్నులు ఉంది. This is the record. 2000-01లో 102 లక్షల మెట్రిక్ టన్నులైతే ఈ ఖరీఫ్‌లో 109 లక్షల మెట్రిక్ టన్నుకుపెరిగింది. 2000-01కంటే ఇది దాదాపు 7 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ. రైస్‌కు సంబంధించి మరోసారి కూడా చెబుతున్నాను. ప్రొడక్టివిటీ మైనస్ 3 శాతం తగ్గిందనే మాట వాస్తవం . కాని ఇప్పుడు రబీలో పరిస్థితి చాలా బాగుంటుంది. రబీలో ప్రొడక్టివిటీ బాగా పెరుగుతుంది. ప్రొడక్షన్ ఇంకాఎక్కు వ పెరుగుతుంది. ఓవరాల్‌గా ఈ సంవత్సరంలో 5 శాతం అదనంగా రైస్‌లో మేము ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. ఇక మైజ్‌కు వచ్చేసరికి గౌరవసభ్యులకు ఇన్ఫర్మేషన్ ఎక్కడుందో నాకు తెలియదు కానీ ప్రొడక్టివిటీ 40 శాతం పెరిగింది. అదే విధంగాప్రొడక్షన్ 85 శాతం ఇన్‌క్రీజ్ అయింది. దానికి ఏమీ ఇబ్బంది లేదు. ప్రొడక్టివిటీ పెరిగింది. ఏరియా పెరిగింది. ప్రొడక్షన్ పెరిగింది. మరి చర్యలన్నారు. ఏమి చర్యలు తీసుకోవాలి? అధ్యక్షా, చివరలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు చివరి సంవత్సరంలో రు. 7000 కోట్ల పంటరుణాలు ఇచ్చారు. మేము ఈ సంవత్సరం ఖరీఫ్‌లోనే రు.86661 కోట్ల రూపాయలు పంట రుణాలుగా ఇచ్చాము. ఖరీఫ్, రబీ పంటరుణాలను కలుపుకొంటే రు.13000 కోట్ల పంటరుణాలు అవుతుందని మేము ఎక్స్పెక్ట్ చేస్తున్నాము. అధ్యక్షా, రుణాలు బాగా పెరిగాయి. ఇక సీడ్ రీప్లేస్‌మెంట్ లక్ష్యం 35 శాతం . వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు it was only 18 శాతం అయితే ఇప్పుడు 35 శాతం . ఇక మెకనైజేషన్‌లోనే దాదాపు 90 కోట్ల రూపాయలు ఉంది. 50 శాతం సబ్సిడీ. 'శ్రీ కల్టివేషన్' విషయంలోగానీ, 'పొలంబడి' ద్వారా గానీ 'రైతు పొలాల్లో శాస్త్రవేత్తలు 'అనే కార్యక్రమంగానీ చాలా ఇంటర్వీన్ అయి చేయడం జరిగింది. మరి పెస్టిసైడ్స్ గురించి వారి ఉద్దేశం తగ్గించాలనా, పెంచాలనా వారి సజెషన్ చెబితే నేను తరువాత చెబుతాను. మేము మాత్రం పెస్టిసైడ్స్ బాగా తగ్గించాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈ సంవత్సరం కేవలం 1750 మెట్రిక్ టన్నులు మాత్రమే యూజ్ చేయడం జరిగింది . మూడు సంవత్సరాల క్రితం 4000 వేల మెట్రిక్ టన్నులు ఉండేది. మనను దేశమంతా అభినందిస్తున్నారు. ఇప్పుడు పెస్టిసైడ్స్ వినియాగం తక్కువగా ఉంది. మరి వారికి ఉన్నటువంటి ఆలోచన నాకు తెలియదు. గత సంవత్సరం 20 లక్షల మెట్రిక్ టన్నుల ఫెర్టిలైజర్స్ వినియోగిస్తే ఈ సంవత్సరం 24 లక్షల మెట్రిక్ టన్నులు వాడడం జరిగింది. ఇన్‌పుట్స్ విషయంలో గాని, క్వాలిటీ విషయంలోగానీ లేదా సకాలంలో రైతులకు రుణాలుగానీ అందుబాటులోకి తెచ్చాము. దోమకాటుకు సంబంధించి కూడా మా శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలు ఇస్తున్న కూడా కంటిన్యూగా కురుస్తున్న వానలవల్ల రెండు, మూడు జిల్లాల్లో కొంత దెబ్బతిన్నా తరువాత పరిస్థితులు బాగుపడ్డాయి.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, మినిస్టర్‌గారు క్లారిఫై చేయాలి. నేను ప్రశ్న చాలా స్పష్టంగా అడిగాను. బడ్జెట్ స్పీచ్‌లో 152 లక్షల టన్నులు ఈ సంవత్సరం రాబోతున్నాయని చెప్పారు. 2000-01 సంవత్సరంలో 160.2 లక్షల మెట్రిక్ టన్నులు . ఇది మంత్రిగారు కోట్ చేసి ఖరీఫ్‌లోనే ఎక్కువ వచ్చిందనే రీతిలో మాట్లాడారు. గత సంవత్సరంలో అంటే 2000-01 సంవత్సరం కంటె ఎందుకు తక్కువ వచ్చింది? ప్రొడక్టివిటీ తగ్గిపోయింది. ప్రొడక్టివిటీ తగ్గిపోయినపుడు ప్రొడక్షన్ పడిపోయింది. ఇది వాస్తవమా, కాదా అంటే వేరు వేరు కారణాలు చెబుతున్నారు. రుణాలన్నీ కూడా పేపర్ అడ్జస్ట్‌మెంట్స్. రైతుకు ఇన్‌వెస్ట్ చేసుకోడానికి ప్రభుత్వ కోఆపరేటివ్ వ్యవస్థ ఉన్నటువంటి విషయం అందరికీ తెలిసిందే. దానిలో ఎవరూ చెప్పావలసిన అవసరం లేదు. నేను అడిగినదానికి సూటిగా సమాధానం చెప్పాలి. దోమకాటు వచ్చింది. మీరు ఒకవేళ పెస్టిసైడ్స్

వాడనట్లయితే ఆ తెగుళ్లకు ఏమి వాడారో అది కూడా చెప్పలేకపోతున్నారు. ఫుడ్ గ్రెయిన్స్ పడిపోవడానికి సమాధానం చెప్పడంలేదు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు వీరికి ప్రశ్నలు వేసే దానిలోనే స్పష్టత లేదు. మొదటి ప్రశ్న సంవత్సరం పూర్తి అడిగారు. మళ్లీ నరేంద్రగారు ఖరీఫ్‌లో మాత్రమే అడుగుతున్నాను. మీరు రబీ ఎట్లా చెబుతున్నారు అని అన్నారు. ఇప్పుడు రామకృష్ణుడుగారు నీవు ఖరీఫ్ మాత్రమే చెబుతావే మొత్తం సంవత్సరానికి చెప్పలేదంటున్నారు. అధ్యక్షా, ఈ సంవత్సరం 186 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్ గ్రెయిన్స్ వస్తుంది. ఖరీఫ్‌లో వచ్చిన 109 లక్షల మెట్రిక్ టన్నులు మరియు రబీలో వచ్చే దిగుబడి కలుపుకొని మొత్తం 186 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతుందని మనవి చేస్తున్నాను. వ్యవసాయంగురించి వారు ఎంత తక్కువ మాట్లాడితే వారికి అంత మంచిదని నేననుకుంటున్నాను. వ్యవసాయం గురించి మీరు ఎందుకు ఎక్కువ మాట్లాడతారు. కొంచెం తక్కువ మాట్లాడడం నేర్చుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనగా 1993-94లో 112 లక్షల హెక్టార్లలో రబీ సాగు చేస్తే 2003-04 నాటికి 108 లక్షల హెక్టార్లు అయింది. అంటే మీ ఏలుబడిలో 4 లక్షల హెక్టార్లు తగ్గిపోయింది. అదే 2005-06 సంవత్సరంలో 121 లక్షల హెక్టార్లలో సాగు చేయడం జరిగింది. వారు వ్యవసాయం బాగా చేసీ చేసీ, ప్రాజెక్టులు కట్టీ కట్టీ చర్యలు తీసుకోవడంతో నాలుగు లక్షల హెక్టార్లు తగ్గిపోయినటువంటి విషయం .మీరు ఇజ్రాయిల్ టెక్నాలజీ తీసుకొచ్చి అన్నీ చేశారు. ఇంకొకసారి చెబుతున్నాను మేము ప్రొడక్టివిటీ పెంచాము. Once again I want to bring it to the notice of this House. మొయిజ్ 40 శాతం పెరిగింది. రెడ్‌గ్రామ్ 40 శాతం, గ్రీన్‌గ్రామ్ 41 శాతం, బ్లాక్‌గ్రామ్ 27 శాతం పెరిగింది. అధ్యక్షా, ససేమవ్ 125 శాతం పెరిగింది. సన్‌ఫ్లవర్ 25 శాతం పెరిగింది . సోయాబీన్ 26 శాతం, క్యాస్టర్ 79 శాతం పెరిగింది. కాటన్ 23 శాతం పెరిగింది. Chillies కూడా 13 శాతం పెరిగింది. తగ్గింది రెండే రెండని మరోసారి చెబుతున్నాను. ధాన్యం మూడు శాతం తగ్గింది అదే గ్రౌండ్‌నట్ 25 శాతం తగ్గింది.
ఉ. 9.00

గ్రౌండ్ నట్ కూడా 25 శాతం తగ్గింది. ఈ రెండు తప్పించి అన్నీ పెరిగాయి. ధాన్యం, గ్రౌండ్ నట్ ప్రొడక్టివిటీ తగ్గడానికి ఒక పర్టిక్యులర్ సీజన్‌లో 35, 40 డేస్ వర్షాలు కంటిన్యుయస్ గా పడడమే కారణం. అప్పుల గురించి వాళ్లు ఎందుకు మాట్లాడుతున్నారు? భారతదేశంలో 46 లక్షల మంది టెనెంట్ ఫార్మర్స్‌కి అప్పులు ఇప్పించడం కేవలం రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో జరిగిందంటే వాళ్లు అభినందించకపోతే ఎట్లా? బుక్ అడ్జెస్ట్‌మెంట్స్ చేస్తున్నామని వాళ్లు ఎందుకు మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, క్వశ్చన్స్ ఎట్లా వెయ్యాలో మంత్రి గారి దగ్గర మేము నేర్చుకోనక్కరలేదు. కాని వారు సమాధానం ఎలా చెప్పాలో నేర్చుకోవాలి. ఒక వైపు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో లేరు, టెంపరరీగా పనిచేసే వాళ్లను కూడా తీసేస్తున్నారు. దాని వల్ల నష్టం జరిగింది. రెండవది, బడ్జెట్ స్పీచ్‌లో 152 లక్షల టన్నుల ఫుడ్ ప్రొడక్షన్ అని మెన్షన్ చేశారు అది వాస్తవమా కాదా? రోశయ్య గారు చెప్పిన దానికి, అగ్రికల్చర్ మినిస్టర్ గారు చెప్పిన దానికి ఎందుకు తేడా వస్తుంది? రోశయ్య గారేమో 152 లక్షల టన్నులని అన్నారు, అగ్రికల్చర్ మినిస్టర్ గారేమో 182 లక్షల టన్నులని చెబుతున్నారు. ఈ తేడా ఎందుకు వచ్చిందో మినిస్టర్ గారిని క్లారిఫై చెయ్యమని చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, గతంలో అక్కడ కూర్చోవడం వల్ల రామకృష్ణుడు గారికి ప్రశ్నలు అడిగే అవకాశం లేకపోయింది, సమాధానాలు చెప్పే అవకాశం కూడా లేకుండా పోయింది. మేము ఏ విధంగా చెప్పాలో వారితో రాయించుకొని చెప్పే అవసరం లేదు. స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్ సెపరేట్‌గా ఉంది, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ సెపరేట్‌గా ఉంది. రామకృష్ణుడు గారు ఫైనాన్స్ మినిస్టర్‌గా కూడా చేశారు. స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్‌కు, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు ఆ వ్యత్యాసం ముప్పై సంవత్సరాలుగా ఉంది. వాళ్లు ఒకరకమైన స్టాటిస్టిక్స్ గ్యాథర్ చేస్తున్నారు, వీళ్లు ఒక రకమైన స్టాటిస్టిక్స్ గ్యాథర్ చేస్తున్నారు. ఫైనల్‌గా ఒక ఫిగర్‌కు వచ్చారు. రబీలో వాళ్లకు ఉన్నటువంటి అంచనాలు, వీళ్లకు ఉన్నటువంటి అంచనాలు ఉన్నాయి. ఖరీఫ్‌కి వచ్చేసరికి it is same. I am going on record. 186 లక్షల క్వింటాళ్ల ఆహారధాన్యాలను ఈ సంవత్సరం మేము ఇవ్వబోతున్నాము. 109 లక్షల టన్నుల ఉత్పత్తి ఈ ఖరీఫ్‌లో చేయడం జరిగిందని గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి. అదే విధంగా అగ్రికల్చర్ ఆఫీసర్స్ గురించి చెప్పారు. అన్ని వేకెన్సీలను ఫిలప్ చేయడం జరిగింది. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో 491 ఏ.ఇ.ఒ పోస్టులను ఫిలప్ చేశాము, 250 అగ్రికల్చర్ ఆఫీసర్స్ పోస్టులు కూడా ఫిలప్ చేశాము. మిగిలిన 180 అగ్రికల్చర్ ఆఫీసర్స్ పోస్టులకు నోటిఫికేషన్ రేపో, ఎల్లుండో ఇస్తాము. మేము అన్ని వేకెన్సీలను ఫిలప్ చేశాము. దాని గురించి అభ్యంతరం లేదు. యూనివర్సిటీలకు పరిమితమైన సైంటిస్టులు 700 మంది రైతులకు సేవలు అందిస్తారని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరరాయం)

మిస్టర్ స్పీకర్: ఇప్పటికే అరగంట అయ్యింది. You cannot continue. Kindly understand. ఇప్పటికే అరగంట టైం తీసుకున్నారు. ఇది ఎండ్‌లెస్ డిబేట్ అండి. ప్రధాన ప్రశ్నకు సమాధానం వచ్చింది. సప్లిమెంటరీస్‌లో నో మోర్ ఛాలెంజెస్. నెక్స్ట్ శంకర్ రావు గారు క్వశ్చన్ అడుగుతారు. రామకృష్ణుడు గారు ప్రతి ప్రశ్నకు ఎంత సమయం తీసుకోవాలో మీకు తెలుసు. ఒకసారి కాదు మీరు నాలుగుసార్లు అడిగారు. కావాలంటే మీరు నిరసన తెలపవచ్చు. మీకు నాలుగు సార్లు అవకాశం ఇచ్చాను. ఉప ప్రశ్నలో మీరు ఒక ఛాలెంజ్, అటు ఒక ఛాలెంజ్ అంటే ఎట్లా?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, నేను చాలా క్యాటగారికల్‌గా అడిగాను. ఇద్దరి మంత్రులలో ఎవరు కరెక్ట్? ఎందుకు మిస్‌లీడ్ చేస్తున్నారు?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇద్దరిలో ఎవరమూ కూడా మిస్‌లీడ్ చెయ్యలేదు. డిపార్ట్‌మెంట్స్ ద్వారా అందిన సమాచారాన్ని మేము ప్రెజెంట్ చెయ్యడం జరిగింది. రామకృష్ణుడు గారు అనుభవజ్ఞులు.

( తెలుగు దేశం పార్టీ సభ్యులచ్ తీవ్ర అంతరాయం)

ఉ. 9.10

అధ్యక్షా, వారికి ప్రశ్న వేయడమే తప్ప జవాబు వినడం తెలియదు. ఎనిమిది, తొమ్మిది సంవత్సరాల పరిపాలనా కాలంలో డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్ ఎన్ని స్టడీస్ చేశారో ఆ డిపార్ట్‌మెంట్స్ అంకెలు వేరుగా ఉంటాయి

అనేది వారికి తెలిసే ఉంటుంది. గవర్నమెంట్ అఫ్ ఇండియా స్టడీ చేస్తే బి.పి.ఎల్ ఫ్యామిలీస్ మన రాష్ట్రంలో తక్కువగా ఉన్నాయని కేంద్రం నుండి రావలసిన సాయాన్ని పోగొట్టుకున్నామా లేదా? అతను చెప్పింది ఎస్టిమేట్స్ అధ్యక్షా. ఎస్టిమేట్స్ డిఫరెంట్ మెథడ్స్‌లో ఉంటాయి ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ చేసే ఎస్టిమేట్స్ ఒక రకంగా ఉంటాయి. ఎక్కడైనా వేరియేషన్ ఉండొచ్చు. అల్టిమేట్‌గా ఇచ్చేటువంటి సమాచారం. రిలేటేడ్‌గా సంవత్సరం పూర్తి అయిన తరువాత ఇచ్చే సమాచారంలో అన్ని reconcile చేసుకొని ఇవ్వాలి. ఇది కొత్త పద్ధతి కాదు. గతం నుండి వస్తున్న పద్ధతి. ఏ ఒక్కరినీ మిస్‌లీడ్ చేసి లబ్ధి పొందే ప్రయత్నం లేదు. అపోహలు లేకుండా కార్యక్రమాలను నడుపుకుందాము. డిఫరెంట్ స్టడీస్ డిఫరెంట్ మెథడ్స్‌లో ఉంటే అది వాంటెడ్‌గా మిస్‌లీడ్ చేస్తున్నారు అంటే ఎట్లా ? గతంలో ఏమి చేశారో ఒకసారి గుర్తుచేసుకోమనండి. వారు కూడా అలాగే మిస్‌లీడ్ చేసి ఉంటే ...... ఆ అర్థం చెప్పమనండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, చాలా క్లియర్‌గా చెప్పాము. ఖరీఫ్ వరకు 109 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు పండించడం జరిగింది. It is the Government figure. స్టాటిస్‌టిక్స్ డిపార్ట్‌మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఓవరాల్‌గా ఇచ్చింది. రబీ అనేది it is only an estimation. అవరేజ్‌గా ఉన్నది మాత్రమే స్టాటిస్‌టిక్స్ డిపార్ట్‌మెంట్ లెక్కలు వేస్తుంది. గత నలభై సంవత్సరాలుగా ఇది ఆనవాయితీగా వస్తుంది. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ చూసినట్లయితే వాస్తవం ఏదైతే ఉందో దానిని చూసి బేస్ చేశారు. I am telling you. 188 లక్షల మెట్రిక్ టన్నులు ఈ సంవత్సరం ఖరీఫ్, రబీకి కలిపి వస్తుంది. మేము అంచనాలు వేస్తున్నాము. దీనిటలో ఎటువంటి confusion లేదు.

(INTERRUPTIONS)

MR. SPEAKER: You are well aware. You know about the budget estimates, revised estimates, actuals. ఇవన్నీ వస్తూ ఉంటాయి. We will leave it here. There was no controversy. Kindly understand.

## ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బహుళ సంస్కృతి సముదాయం

ప్రశ్న సంఖ్య.191 (4702)

శ్రీ పి. శంకరరావు(షాద్‌నగర్) - గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖమంత్రుగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ప్రైవేటు పార్టీలద్వారా హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటి క్యాంపస్‌లోని సుమారు 50 ఎకరాల విలువైన భూమిలో మల్టీ కల్చర్ కాంప్లెక్సను ఏర్పాటుచేయబోతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఇ) యూనివర్సిటి క్యాంపస్‌లో అట్టి కాంప్లెక్స్‌లను ఏర్పాటుచేయటానికిగల కారణాలేమిటి?

**ఉన్నత విద్యాశాఖామంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

డా. పి. శంకర రావు: అధ్యక్షా, యూనివర్సిటీ క్యాంపస్ ఏ సంవత్సరంలో ఎస్టాబ్లిష్ అయ్యింది? ఎక్స్‌టెంట్ అఫ్ ది ల్యాండ్ అప్పుడు ఎంత ఉంది? కమర్షియల్ పర్పస్ గురించి ఎంత ల్యాండ్ ఇచ్చారు? ఈ మధ్య వందలాది ఎకరాల ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ అయ్యింది, దానిని ప్రివెంట్ చెయ్యడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది? ప్రస్తుతం యూనివర్సిటీ క్యాంపస్ ఆధీనంలో ఎంత ల్యాండ్ ఉంది? అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, శంకర రావు గారు అడిగిన మొట్టమొదటి క్వశ్చన్ ఏమిటో నాకు ఈ గొడవలో వినపడలేదు. రెండవ క్వశ్చన్‌కి, 1627 ఎకరాలు క్యాంపస్‌లో ఉంది. 230 ఎకరాలు వేరే ఇన్స్‌టిట్యూషన్స్‌కి లీజ్‌కు ఇవ్వడం జరిగింది. 1332 గుంటలు క్యాంపస్‌లో ఉంది. అవుట్ అఫ్ క్యాంపస్‌లో 135 ఎకరాల 18 గుంటలు ఉంది. దాంట్లో 5 ఎకరాలు లిటిగేషన్‌లో ఉంది. ఈ క్యాంపస్‌లో ఉన్న ల్యాండ్‌లో 50 ఎకరాల 20 గుంటలు లిటిగేషన్‌లో ఉంది. అది కాకుండా 8 ఎకరాల పది గుంటలు వివిధ కేసులలో కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ 64 ఎకరాలు ఎకరాలు పది గుంటలు నియర్ క్యాంపస్ , క్యాంపస్‌ను ఆనుకొని ఉంది. యాభై ఆరు ఎకరాల ఇరవై గుంటలు క్యాంపస్‌లో ఉండగానే 1942 నుండి కేసులు నడుస్తున్నాయి. ఆ కేసులు ఈరోజు వరకూ పరిష్కారం కాలేదు.

డా.పి. శంకర రావు: అధ్యక్షా, 230 ఎకరాలు లీజుకు ఇచ్చామని మంత్రి గారు చెబుతున్నారు. ఎవరికి ఇచ్చారు, ఎందుకు ఇచ్చారు? అది కమర్షియల్ పర్పస్‌కి ఇవ్వకూడదు. ఎడ్యుకేషన్ పర్పస్ గురించి ఇవ్వాలి. Otherwise, the atmosphere of the University will be spoiled. కమర్షియల్ పర్పస్‌కి ఎంకరేజ్ చెయ్యడం మంచి పద్ధతి కాదని మంత్రి గారికి చెబుతున్నాను.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి (ముషీరాబాద్): అధ్యక్షా, ఈ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ నా నియోజకవర్గంలో ఉంది. క్యాంపస్ కట్టినటప్పటి నుండి ఈనాటి వరకు అక్కడ కన్స్‌ట్రక్షన్ చేసిన లేబర్ ఉన్నారు. కొంత మందికి పట్టాలు ఇచ్చారు, మిగతా వారికి ఇవ్వలేదు. వాళ్లు చాలా దయనీయ పరిస్థితులలో ఉన్నారు. లెట్రిన్‌కి వెళ్లడానికి, స్నానాలు చెయ్యడానికి కూడా లేకుండా పోయింది. అక్కడ వాళ్లు గుడిసెలు వేసుకొని ఉన్నారు. అక్కడ కన్స్‌ట్రక్షన్ చెయ్యనివ్వడం లేదు. అక్కడ పది ఎకరాలు ఇచ్చి, ఇళ్లు కట్టించే ఆలోచన ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్: అధ్యక్షా, నా దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం 1934 సంవత్సరంలో యూనివర్సిటీ కోసం స్థల సేకరణ జరిగింది. రెండు వేల ఎకరాల భూమి యూనివర్సిటీ కోసం ఉండాలి. ప్రపంచంలో ఉన్న పెద్ద విశ్వవిద్యాలయాలలో ఇది ఒకటి. 1300 ఎకరాలు మాత్రమే మిగిలిందని మంత్రి గారే ఒప్పుకుంటున్నారు. ఏడు వందల ఎకరాల భూమి రకరకాల వారికి లీజుకు ఇచ్చారు. అసలు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్‌కి ఎవరు authorization ఇచ్చారు? ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటారా లేదా? యూనివర్సిటీ క్యాంపస్‌లో లీజుకు తీసుకున్న దాంట్లో బార్ అండ్ రెస్టారెంట్స్, సినిమా థియేటర్స్, పెట్రోల్ బంక్స్ ఉన్నాయి. రకరకాల కమర్షియల్ యాక్టివిటీస్ నడుస్తున్నాయి. ఈ లీజును రద్దు చేసి ఉస్మానియా యూనివర్సిటీకి స్వాధీనం చేసే ప్రయత్నం చేస్తారా లేదా? మల్టీ కల్చర్ క్లాంప్లెక్స్ పేరుతో రకరకాల లీజులున్నాయి కాబట్టి మరొక యాభై ఎకరాలు తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈరోజుకీ

లేకపోవచ్చు అప్లికేషన్స్, రేపు రావచ్చు. కాబట్టి other than education purposes కి ఇవ్వము అని స్పష్టమైన హామి ఇస్తారా లేదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, ఈ ల్యాండ్‌ను దాదాపు 29 రకాలుగా ఇవ్వడం జరిగింది. 99 ఇయర్స్, 33 ఇయర్స్, 30 ఇయర్స్ లీజులకు ఇవ్వడం జరిగింది. చదవమంటే మొత్తం చదువుతాను.

Department Lease
స్టేట్ ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ 5 acres for 99 years

National Institution of Nutrition 32 acres 50 guntas for 99 years
Central Institute of English and Foreign Languages 30 acres for 99 years
Regional Centre for Urban and Environmental studies 2 acres for 99 years
Telugu Basha Samithi 1 acre 50 cents for 99 years
Tulasi Bhavan 1 acre for 99 years
Hyderabad Public School 40 acres for 99 years
American Studies Research Centre 5 acres for 99 years
Institute of Public Enterprises 5 acres for 99 years
Dayal Institute 2 acres for 99 years
Sanskrit Academy 1 acre 18 cents for 99 years
Sri Satya Sai Trust for Residential Schools 5 acres for 66 years
Post Office 1 acre for 66 years
Police Station and Staff Quarters 2 acres for 66 years
Homeopathy College 5 acres for 49 years
Academic Training Institute 20 acres for 49 years
Forensic Laboratory 20 acres for 49 years
Institute of Electronics and Tele Communications 1 acre for 33 years
Andhra Mahila Sabha 3 acres for 33 years
Andhra Mahila Sabha for Girls High School 1 acre 50 cents
University Film Station 0.917 Guntas for 30 years
Hanuman Mandir 178 Square Yards
Sura Bharathi Samithi near Engineering College 37 Guntas

నాయని నర్సింహా రెడ్డి గారు చెప్పినట్లు 38 ఎకరాలు ఇప్పటికే ఇవ్వడం జరిగింది. ఫర్దర్‌గా ఇచ్చే ఆలోచన లేదు. మొత్తం 230 ఎకరాలు ఇవ్వడం జరిగింది. గఫూర్ గారు చెప్పినట్లు ఏ రకమైన కాంప్లెక్స్‌లు లేవు. ఏదైతే యాభై ఆరు ఎకరాల ఇరవై కుంటలు లిటిగేషన్‌లో ఉందో దాంట్లో 9 ఎకరాలు అబీయుద్దీన్ అనే ఆయన ముగ్గురుకి అమ్మడం వల్ల 9 ఎకరాల ఇరవై గుంటలలో ల్యాండ్‌లో స్ట్రక్చర్స్ వచ్చాయి. 47 ఎకరాలు ల్యాండ్‌ను యూనివర్సిటీ కాపలా కాస్తుంది. ఈ రకంగా యూనివర్సిటీకి సంబంధించిన ల్యాండ్‌ను లీజు అయిపోగానే స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. రానున్న కాలంలో ఎవరికీ కూడా లీజుకు కమర్షియల్ పర్పస్‌కి ఇచ్చే ఆలోచన లేదు. రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్స్‌కి ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం యొక్క ఆమోదం తీసుకున్న తరువాత యూనివర్సిటీ వాళ్లు ఆ పని చేస్తారని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్- కంటోన్మెంటు): అధ్యక్షా, యూనివర్సిటీ స్థలం మా కాన్స్‌టిట్యుయెన్సీలో కూడా కొంత ఉంది. నిజాం స్థాపించినటువంటి యూనివర్సిటి అది. వందలాది ఎకరాలు 99 ఏళ్లకు లీజ్ ఇవ్వడం గతంలో చేసిన పొరపాటు. ఫారిన్ లాంగ్వేజ్‌సెకి ఇస్తే ఫరవాలేదు కాని ఆయిల్ కంపెనీలకు, సినిమా థియేటర్లకు ఇవ్వడం చాలా అన్యాయం కాబట్టి ఆ లీజును క్యాన్సిల్ చేస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి. నారాయణ రావు(మథోల్): అధ్యక్షా, ఫ్యూచర్‌లో కమర్షియల్ పర్పస్ గురించి లీజుకి ఇవ్వనని, ఇప్పుడున్న ల్యాండ్‌ను ప్రొటెక్ట్ చేసే విధంగా ఏమైనా హామి ఇస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.9.20

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : ఎటువంటి పరిస్థితులలోనూ ఎన్‌క్రోచ్ కాకుండా ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఫరదర్ ఎన్‌క్రోచ్‌మెంట్సు జరగవు. గౌరవ సభ్యులు అడిగినట్లు, తెలుగుదేశం గవర్నమెంటులోనే అంతకు ముందు 0.910 పెట్రోల్ బంకుకు లీజ్‌కు ఇచ్చారని చెబుతున్నారు. 30 సంవత్సరాలు లీజుకి 1961లో ఇవ్వడం జరిగింది. అది 1991లో అయిపోయాక గవర్నమెంటు అప్రోచ్ అయినపుడు ఉన్న వాళ్లు కోర్టుకు వెళ్లడం మూలంగా అప్పుడున్న ఫైనాన్సు అండ్ ప్లానింగ్ డిపార్టుమెంటు సెక్రటరీ, మరి ఎవరు సలహా ఇచ్చారో తెలియదు కానీ, 24-7-97లో lease period was extended in July, 98 for a period of 25 years on a monthly rent of Rs.24,000. లీజు అయిపోయాక కమర్షియల్ బేసిస్ మీద ఇవ్వడం జరిగింది. అది వారి గవర్నమెంటులో జరిగింది. అదే తప్పు ఫరదర్ ఎక్స్‌టెన్షన్ ఈ ప్రభుత్వం చేయడం లేదని మనవి చేస్తున్నాను.

## పత్రికా సంస్థలకు ప్రభుత్వ భూమిని కేటాయించుట

ప్రశ్న నెం.192(5416)

సర్వశ్రీ పి. కేశవ్(ఉరవకొండ), ఇ. దయాకరరావు, సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల) - గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. కొన్ని ప్రెస్ ఆర్గనైజేషన్లకు ప్రభుత్వం భూమిని నామమాత్రపు ధరపై కేటాయించిన విషయ వాస్తవమేనా?

ఆ. అట్టి ఆర్గనైజేషన్లు దిన పత్రికలను ముద్రించడం లేదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఇ. కార్పొరేటు ఆర్గనైజేషన్ల ప్రయోజనం కోసం నిర్మాణాలను చేపట్టాలని ఆ ఆర్గనైజేషన్లు యోచిస్తున్న విషయం కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఈ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) :**

అ. అవునండీ.

ఆ. అవునండీ.

ఇ మరియు ఈ ) కేటాయించిన భూమిని దుర్వినియోగ పరచడానికి ప్రభుత్వం ఈ ఆర్గనైజేషన్లను అనుమతించదు. కేటాయించిన కార్యం కోసం భూమిని ఉపయోగించని ఆర్గనైజేషన్ల నుండి అట్టి భూమిని తిరిగి తీసుకోవడ మవుతుంది.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, కొన్ని దినపత్రికలను ముద్రించడానికి ప్రభుత్వ భూమిని కేటాయించారా అంటే అవునండీ అన్నారు మంత్రి గారు. అయితే దాదాపు 6 ఎకరాల ప్రైమ్ ల్యాండును కేటాయించినట్లు మీ దృష్టికి

వచ్చిందా? కేటాయించి దాదాపు కొన్నిటికి 2 సంవత్సరాలు, కొన్నిటికి 6 సంవత్సరాలు అయింది. ఇప్పుడు అవి వాల్యుబుల్ ల్యాండ్సు అయ్యాయి. మినిస్టరు గారు సమాధానం చెబుతూ, కేటాయించిన భూమిని దుర్వినియోగ పరచడానికి ప్రభుత్వం ఈ ఆర్గనైజేషన్లను అనుమతించదు. కేటాయించిన కార్యం కోసం భూమిని ఉపయోగించని ఆర్గనైజేషన్ల నుండి అట్టి భూమిని తిరిగి తీసుకోవడ మవుతుంది అన్నారు.

ఇప్పుడు ప్రధానంగా కేటాయించిన ల్యాండు 2 ఎకరాలు రూ.350 కోట్ల ధర పలుకుతున్న దానికన్నా ఈ ప్రైమ్ ల్యాండ్ ఇంటర్‌నేషనల్ సంస్థలకు, టెక్నాలజీ సంస్థలకు దగ్గర ఉన్న భూమి కనుక ఈ 6 ఎకరాలు ఎంత ధర పలుకుతుంది అనేది కాలిక్యులేట్ చేయాలి. ఈ ప్రైమ్ ల్యాండు ప్రభుత్వమే కేటాయించి, దాదాపు 2 సంవత్సరాలు అయినప్పటికీ వాటికి కండిషన్సు ఏం పెట్టారు? ఆ సంస్థలు వాటిని పూర్తి చేయడం లేదా? పూర్తి చేయనపుడు వాటిని రద్దు పరచకుండా ఎందుకు ప్రభుత్వం వెయిట్ చేస్తోందో ప్రభుత్వం స్పష్టం చేయమంటున్నాము.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, ఈ కేటాయింపు అనేది ఇప్పటిది కాదు. దగ్గర దగ్గర 12 సంవత్సరాల క్రితం జరిగింది. దీని మీద సి.సి.ఎల్.ఎ. కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చౌకగా ఇస్తున్నామనే అభిప్రాయం వ్యక్తం చేసి అడ్డు పెట్టినపుడు వాళ్లు హైకోర్టుకు పోవడం జరిగింది. హైకోర్టు లో, పైన తెలిపిన 3 సంస్థలకు కేటాయించిన దానిని స్వాధీన పరచడం కోసం పిటిషను వేశారు. ఈ పిటిషనును హైకోర్టు ఆమోదించిన తర్వాత సుప్రీం కోర్టుకు ప్రభుత్వం వెడితే సుప్రీం కోర్టులో ప్రభుత్వం హైకోర్టు ఆర్డర్సును ధృవీకరించడం జరిగింది. దాని మేరకు కంటెంప్ట్ కేసును వాళ్లు 2004లో వేస్తే, సుప్రీం కోర్టు ఆర్డరు ప్రకారం కంటెంప్ట్ కేసు వేసిన తర్వాత ఈ 3 సంస్థలకు 28-7-04న ఈ స్థలం అప్పజెప్పడం జరిగింది. తర్వాత ప్రభుత్వం కలెక్టరును ఆదేశించింది, వారికి స్వాధీన పరచి, వారితో అగ్రిమెంటు కమ్మని. కలెక్టరు, వారికి డీడ్ ఎంటర్ కమ్మని, వాళ్లకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఒక నోటీసు ముగ్గురికీ ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకూ వారు అగ్రిమెంటు ఎంటర్ కావడానికి రాలేదు. అందువల్ల షో కాజ్ నోటీసు ఇష్యూ చేయడం జరిగింది. వారు అగ్రిమెంటు ఎంటర్ కావడానికి వచ్చేక, ప్రభుత్వం దీని మీద స్పందిస్తుంది. ఇప్పటి వరకూ ఎంఒయులు ఎంటర్ కావడం అనేది జరగలేదని మనవి చేస్తున్నాను. అందుచేత, వారు అతిక్రమించడం, క్యాన్సిలేషను అనేది ఇప్పటి వరకూ దీనిలో రాదు. మనం పెట్టిన కండిషన్సుకు వాళ్లు ఎంటర్ అయినాక వయొలేట్ చేస్తే, క్యాన్సిలేషను అవుతుంది. అది ఇంతవరకూ ఉత్పన్నం కాలేదు. కేవలం నామినల్ రేట్సుకి ఇవ్వడానికి కారణం ఏమిటంటే, డెమోక్రాటిక్ సిస్టంలో ఫోర్త్ ఎస్టేట్ చాలా ఇంపార్టెంట్ అయినది. ఇలాంటి సంస్థలకు భూములు ఇవ్వడం అనేది సంప్రదాయగా ఉంది కనుక ఇవ్వడం జరిగింది. ఈ సంస్థలతో అగ్రిమెంటు అయినాక డీవియేట్ అయితే క్యాన్సిల్ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, నేను అడిగింది, ఏ కండిషన్సు మీద ఇచ్చారని. స్పష్టంగా చెప్పాలి. చెప్పలేదు కనుక స్పష్టంగా అడగాల్సి వస్తోంది. ప్రభుత్వం పత్రికలకు ప్రింటింగ్ చేసుకోడానికి భూమిని ఇచ్చింది. పత్రికలు ముద్రణా సంస్థలను స్థాపించడం కోసం భూమిని వాడాలని. కేటాయింపు జరిగిన సంవత్సరం లోపున భవన నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించాలని, రెండు నిబంధనలు పెట్టారు. మినిస్టరు గారు చెప్పింది, 12 సంవత్సరాల క్రితం అంటున్నారు. కాని కొన్ని 6 సంవత్సరాలు, కొన్ని 12 సంవత్సరాలు, కొన్ని ఈ ప్రభుత్వం వచ్చేక ఇచ్చారు. ప్రధానంగా ఈ రోజు సుప్రీం కోర్టు జడ్జిమెంటును కోట్ చేస్తున్నారు. సుప్రీం కోర్టుకు వాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఉంది. ఏ పత్రికకు ఇచ్చారు? ఒకటి, ఉదయం దిన పత్రిక. అది ఎవరిదో

తెలుసు. అతను కాంగ్రెసు పార్టీలో ఎం.పి.గా ఉన్న పరిస్థితి మనం ఈ రోజు చూశాము. వాళ్లకు కేటాయించిన భూమి విలువ రూ.600 కోట్లు పైన. ఈ భూమిని కేటాయించినపుడు ఉదయం దినపత్రిక మూసి వేసి ఎన్ని రోజులు అయింది? ఈ వాస్తవాలన్నింటినీ సుప్రీం కోర్టుకు పిటిషను ద్వారా ఎందుకు తెలియజేయడం లేదు?

రెండవది, ఆంధ్ర పత్రిక క్లోజ్ అయి సుమారు 15 సంవత్సరాలు అయింది. ఎలాట్‌మెంటు చేయడం తప్పు కాదు. డెమోక్రసీలో ఫోర్త్ ఎస్టేట్ ఇంపార్టెంటు. అలాట్‌మెంటు చేయడం తప్పు కాదు. దానిని తప్పు పట్టడం లేదు. అయితే కండిషన్సు ఫుల్‌ఫిల్ కాని నేపథ్యంలో, అసలు పత్రికలే లేనపుడు భూమిని ఇంకా కొనసాగించడం సరైనది కాదు. మరింత విలువైన భూములుగా అయ్యాయి అవి. ప్రభుత్వం దీనిని స్వాధీనం చేసుకుంటుందా లేదా? ఇంకా అగ్రిమెంటు ఎంటర్ కాలేదంటున్నారు. లీగల్ లిటిగేషన్సు పరిస్థితితో ముందుకు పోతున్నాము. ఆ ప్రకారం అగ్రిమెంటు ఎంటర్ అయినాక వాల్యుయేషన్ కాదు. From the Date of allotment... అన్నారు. మినిస్టరు గారు Deed of allotment... అంటున్నారు. అది అవసరం లేదన్నది మాకున్న సమాచారం. ఈ ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు అయింది. పెట్టిన కండిషన్సు వయొలేట్ అయ్యాయి. సుప్రీం కోర్టుకు రెవ్యూ పిటిషను కూడా వెయ్యలేదు. ఇది రూ.700 కోట్లు విలువైన భూమి. పత్రికలు మూసి వేసిన పరిస్థితి ఉంది. ఎట్టి పరిస్థితులలోనూ ఈ భూములను స్వాధీనం చేసుకోవాలా లేదా అని స్పష్టంగా అడుగుతున్నాను. మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్ నగర్): అధ్యక్షా, ఈ రోజు పత్రికలకు భూములను ఇచ్చే విషయంలో, నా నియోజకవర్గంలో పార్కు కోసం కేటాయించిన భూమిని ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషను వేసి హైకోర్టు నుంచి డైరెక్షను తెచ్చుకున్నాక ఆ భూములను పత్రికలకు ఇవ్వడం జరిగింది. పార్కు కోసం కేటాయించిన భూమి అది. అన్ని పార్టీల వారు అడిగిన మీదట ముఖ్యమంత్రి గారు పార్కు కోసం ఇచ్చారు ఆ భూమిని. అది పత్రికలకు ఇవ్వడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం పునరాలోచించాలి.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, దీనిలో పెద్ద దాపరికం ఏమీ లేదు. కేవలం ప్రింటింగు కోసం ఇవ్వడం జరిగింది. 2 పత్రికల పేర్లు చెప్పారు కానీ, ఆంధ్రజ్యోతి, పత్రిక, ఉదయం లకు ఇవ్వడం జరిగింది. పత్రికలకు ఇస్తున్నాము కనుక డెమోక్రసీలో పత్రికల పాత్ర ముఖ్యం కనుక రూ.200 లకు నామినల్ కాస్టుతో ఆనాడు ఇచ్చారు.

ఉ.9 .30

ఆ పర్పస్‌కు ఉపయోగించకపోతే తప్పకుండా క్యాన్సిల్ అవుతుంది . వారికి షోకాజ్ నోటీసులు 4 .2 .2006న, 3, 2, 2006న రెండు ఇచ్చాము . వారు ఎక్స్‌ప్లనేషన్ 8 . 3 . 20031 ఇచ్చారు . అది ఎగ్జామిన్ చేస్తున్నాము, ఆ ఫైలు సర్క్యులేషన్‌లో ఉంది . కండిషన్స్ ఫుల్‌ఫిల్ కాకపోతే తప్పకుండా ప్రభుత్వం హ్యాడెడ్ ఓవర్ చేసుకుంటుంది .

శ్రీ పి . కేశవ్ : అధ్యక్షా, మంత్రిగారు చెప్పేది మరి ఆంధ్రజ్యోతికి ఇవ్వండి, ఈనాడుకు కూడా ఇవ్వండి, గార్డియన్‌కు ఇవ్వండి కానీ ప్రచురణలేని పత్రికలు రెండు చెప్పారు . ఉదయం ప్రచురణలో లేదు . మూసివేశారు . ఆంధ్ర పత్రిక ప్రచురణలో లేదు . ఆంధ్రజ్యోతి నడుస్తున్నది . పత్రికలకు ఇవ్వవద్దు అని చెప్పడంలేదు . ఇవ్వండి . దానిని తప్పు పట్టడంలేదు . కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయని

పత్రికలకు, సర్క్యులేషన్ లేని పత్రికలకు లీగల్ లిటిగేషన్‌కు స్కోప్ ఇస్తున్నారు . మంత్రిగారికి గత శాసనసభలో డిసెంబరు 8 న దాదాపు ఇదే ప్రశ్న చర్చకు వచ్చింది . ఆ రోజు కూడా మంత్రిగారు ఇదే సమాధానం చెప్పారు . కేటాయించిన తరువాత ఒక సంవత్సరం లోపల చేయకపోతే రద్దు చేస్తాము, వినియోగించకపోతే ప్రభుత్వం వెనక్కు తీసుకోవచ్చు కాబట్టి వెనక్కు తీసుకుంటాము అన్నారు . అందుకే ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేకపోతున్నది . బయట వూహాగానాలు వస్తున్నాయి . అది నిజమా కాదా గవర్నమెంట్ చెప్పాలి . లేకపోతే ఎలాట్ చేయించుకున్న వాళ్లు చెప్పాలి . ఉదయం దినపత్రిక వారు కింగ్‌ఫషర్ సంస్థతో కలుపుకుని పెద్ద ఇంటర్నేషనల్ స్థాయిలో కమర్షియల్ కాంప్లెక్స్ కడతారు అన్నారు . పత్రికలు బైబిలు కాదని వారు విశ్వసిస్తున్నారు కాబట్టి కండిషన్స్ డీవియేట్ అయినాయి . ఒక సంవత్సరంలో నిర్మాణం ప్రారంభం చేయలేదు కాబట్టి మీరు వీటిని రద్దుపరుస్తారా లేదా అని అడుగుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : ఇవి నాలుగు సంస్థలు డాట్ పబ్లిషర్స్, క్రియేటివ్, బాలాజీ, మహర్షి అని నాలుగు వున్నాయి . ఈ సంస్థలకు పత్రికలు ముద్రించేదానికి ఇవ్వడం జరిగింది . వారు ముద్రణ ప్రారంభం చేయాలి . మీరు వూహించుకుని హోటల్ కడతారు అంటే ప్రభుత్వం మీలాగే గాలిమాటలు చెప్పలేదు . ప్రభుత్వం ఇచ్చిన పర్పస్ డీవియేట్ అయినట్లు ఎస్టాబ్లిష్ అయితే క్యాన్సిల్ చేస్తుంది . హోటల్ కడితే చేతులు ముడుచుకుని కూర్చుంటారా ? క్యాన్సిల్ చేస్తుంది . రెజ్యూమ్ చేస్తుంది . డీడ్‌కు ఎంటర్ కమ్మని కలక్టరు ఆదేశించారు . ఎంటర్ అయిన తరువాత కండిషన్స్ పెట్టాము . పెట్టిన కండిషన్స్ డీవియేట్ అయితే అది ఎస్టాబ్లిష్ అవుతుంది . ఇతర సంస్థలు హోటల్ కట్టడానికి గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చిందా ? చాలాకాలం కోర్టు నడిచిన తరువాత తప్పనిసరి పరిస్థితులలో కంటెమ్ట్ వేసిన తరువాత హ్యాండెడ్ ఓవర్ చేయడం జరిగింది . ఇది 2004 లో జరిగింది, కరస్పాండెన్స్ జరుగుతున్నది . ఆ సంస్థలు ఇష్టం వచ్చినట్లు వ్యాపారం చేసుకోడానికి అనుమతించే ప్రశ్న ఉత్పన్నం కాదు . డీడ్‌లో ఎంటర్ కాగానే ఏ పర్పస్‌కు ఇచ్చామో అది డీవియేట్ అయితే హ్యాండెడ్ ఓవర్ చేసుకోవచ్చు . పత్రికలలో వచ్చినదానిని పట్టుకుని గవర్నమెంట్ యాక్ట్ చేయలేదు కదా ?

MR. SPEAKER: There is no violation. Kindly cooperate.

శ్రీ పి . కేశవ్ : దయచేసి తమరు మాకు అవకాశం ఇవ్వాలి .

మిస్టర్ స్పీకర్ : కేశవ్‌గారూ, తమరు స్పెసిఫిక్‌గా అడిగారు . Is there any violation for the purpose for which the land is allotted. The Minister has been very clear in his reply.

శ్రీ పి . కేశవ్ : కండిషన్స్ ఏమిటి ? ఒక సంవత్సరం లోపల ప్రారంభించాలని ఉన్నది . అది వయొలేట్ అయిందని సభదృష్టికి తెస్తే మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా సార్ ?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ (మేడ్చల్): స్పీకర్ సర్, తమరు అర్థం చేసుకోవాలి . 13 సంవత్సరాల క్రితం అడిగినపుడు ఎలాట్ చేశారు . ఆ పత్రిక లేదు . ప్రిటింగ్ లేదు . సర్క్యులేషన్ లేదని ప్రపంచం

అందరికీ తెలుసు . క్లోజ్ అయింది . వారు సుప్రీంకోర్టుకు పోతే ఎలాట్ చేశారు . మా రిక్వెస్ట్ ఏమిటంటే రు .700 కోట్ల విలువ కల ప్రాపర్టీ అని సభ్యులు చెబుతున్నారు . మొన్న జరిగిన ఆక్షన్‌లో ఇప్పుడు వున్న మార్కెట్ వాల్యూ ప్రకారం రు . 100 కోట్లకు సంబంధించిన ఇస్యూ . సుప్రీంకోర్టు నోటీసుకు సంబంధించి సమస్య ఉంటుంది అని అనుకుంటే అది క్లోజ్ చేసిన సంస్థ అనే విషయం రెవ్యూ పిటీషన్‌లో వేయండి . రెండవది లేని సంస్థకు మళ్లీ మీరు ఏవిధంగా ఎలాట్ చేస్తారు అనేది మా అభ్యంతరం . క్యాన్సిల్ చేయండి. నాలుగు పేర్లు సంస్థ ఒకటే, నాలుగుపేర్లు పెట్టారు . క్యాన్సిల్ చేయాలని మాపార్టీ అభిప్రాయం . దానిపై మీరు ఎంటర్ అయి, లేనిపోని కండిషన్స్ పెట్టి దానిని ఆధారం చేసుకుని వాళ్లు కోర్టుకు వెళ్లే అవకాశం కలుగుతుంది . అసలు ఆర్గనైజేషన్ లేదు . పత్రిక ప్రింటింగ్‌లో లేదు . క్లోజ్ అయిన పత్రికకు ఇన్ని వందల కోట్లు ఎట్లా ఇస్తారని ఖచ్చితంగా అడుగుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః ఇది కరక్టు కాదు . 4 సంస్థలు ..........

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు ః అధ్యక్షా, ఫ్యాక్ట్స్ అన్నీ మొదట మంత్రిగారు చెప్పారు . లేదండీ, లేదండీ తరువాత పర్పస్ కొరకు కాకుండా వేరే పర్పస్‌కు ఇస్తే ఉపయోగించుకుంటే సాగనివ్వము, క్యాన్సిల్ చేస్తామని చెప్పారు . పాజిటివ్‌గానే ఉంది . మాకు వచ్చిన సమాచారం కేశవ్‌గారు వివరంగా చెప్పారు . వయొలేషన్ మొదట విజయభాస్కర రెడ్డిగారి కాలంలో ఇచ్చారు . చాలా కాలం చేయకపోతే ఎన్‌టిఆర్‌గారి గవర్నమెంట్ క్యాన్సిల్ చేసింది . వాళ్లు హైకోర్టుకు వెళ్లి గెలిచారు, సుప్రీంకోర్టుకు వెళ్లి గెలిచారు . కంటెంప్ట్ ఆఫ్ కోర్టు పెట్టినపుడు గవర్నమెంట్ విధిలేక ఆర్డరు ఇచ్చారు . దీనిపై పిజెఆర్‌గారు కూడా ప్రశ్న వేస్తే గవర్నమెంట్ క్లియర్‌గా చెప్పింది . జివో ఎం . ఎస్ నెం . 4821 తేదీ ః 20 . 7 . 2004 కాబట్టి 16, 17 మాసాలు అయింది . అప్పుడు పిజెఆర్‌గారు అడిగారు . పత్రికల పర్పస్‌కు తీసుకుని, కమర్షియల్ గా వాడుకోడానికి సన్నాహాలు చేస్తున్నారు, ఇది ప్రైం ల్యాండ్ . అనేక కోట్లు విలువ కలిగిన స్థలం . ప్రభుత్వం వారు, గౌరవ మంత్రిగారు చెప్పిన సమాధానంలో జివో ఇచ్చామని చెప్పలేదు గానీ ఎగ్రిమెంట్ చేశామనేది కండిషన్ కాదు . జీవో ............ వాళ్లు చేసుకోకపోతే వాళ్ల ఖర్మ . అందుకొరకు 17 మాసాలు గడిచింది కాబట్టి వెంటనే ప్రభుత్వం షోకాజ్ నోటీసు ఇచ్చి స్యుమోటోగా క్యాన్సిల్ చేయడానికి ఆస్కారం ఉంది . ఆ విధంగా ప్రభుత్వం వారి భూమిని కాపాడుకోవచ్చు .

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః సర్, వారు రెండు అంశాలు ప్రస్తావించారు . ఆ సంస్థలకు ఇచ్చారు అవి ఆ పర్పస్ కు వాడడం లేదు అన్నారు . ఇది 1994 లో ఇచ్చినది . ఆ సంస్థ ప్రింటింగ్‌కు కాకుండా ఇతర యాక్టివిటీస్‌కు వెళితే మీరు అన్న అంశం అప్లయి అవుతుంది . అందువలన ఇది దేనికి వెళుతుందో అబ్జర్వ్ చేయాలి . రాజేశ్వర రావుగారు చెప్పింది జివో విడుదల చేసినపుడు ఒక సంవత్సర కాలం అయినా ఎంటర్‌ప్రెట్ చేస్తున్నారు . జివోలో ఇతర అంశాలు స్పష్టంగా లేవు . కన్వేయన్స్ డీడ్, ఎగ్రిమెంట్ డీడ్ వివరాలు రావలసిన అవసరం ఉంది .
ఉ.9.40

వారనేది జి.ఒ.లో కండిషన్లు ఏమీ లేవు కాబట్టి, మాకు ఫర్దర్‌గా ఎటువంటి కండిషన్లూ పెట్టకుండా ఇవ్వాలనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. ఇది టెక్నికల్‌గా ఆలోచించవలసిన విషయం. జి.ఒ.లో లేని

అంశాలు ఏమీ ఇందులో పెట్టకుండా వున్నట్లయితే ఆ ఆర్గనైజేషన్ ఇతర వ్యవహారాలకు వాడుకునే అవకాశం వుంది. అగ్రిమెంట్ ఎంటర్ అయ్యేటపుడు ఈ కండిషన్లన్నిటినీ ఇంపోజ్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది లీగల్‌గా కూడా ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తోంది. ఆ స్థలాలను ఇతర పర్పసెస్‌కు ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం వారికి ఎటువంటి పర్మిషనూ ఇవ్వలేదు. స్థానిక సంస్థలు కూడా వారికి ఎటువంటి పర్మిషన్లూ ఇవ్వలేదు. వారికి 2 షోకాజ్ నోటీసులను కూడా ఇవ్వడం జరిగింది. ఒక దానికి మాత్రం వారు రిప్లయ్ ఇచ్చారు., దానిని ఎగ్జామిన్ చేస్తున్నాము.

ఏది ఏమైనప్పటికి, ఏ పర్పస్‌కు ఇచ్చారో, దానిని వారు డీవియేట్ అయినట్లయితే తప్పకుండా వారిపై చర్యలు తీసుకుంటాము. ఇందులో గౌరవ సభ్యులు కన్‌ఫ్యూజ్ కాకూడదని కోరుతున్నాను. డీడ్ ఎంటర్ అయిన తరువాత సంవత్సర కాలం వారికి సమయం ఇస్తాము. అప్పటికి కూడా వారు దానికి కట్టుబడి వుండకపోయినట్లయితే వారిపై యాక్షన్ తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేదేమంటే, రన్నింగ్‌లో వుండే పత్రికలకు, సర్క్యులేషన్‌ను బట్టి గత ప్రభుత్వాలు ఎలాట్‌మెంట్ చేస్తూ వచ్చాయి. అందుకు మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. కాని ఇక్కడ మూసివేసి వున్న ఒక పత్రికకు, ప్రస్తుతం లేని పత్రికకు, ఎలాట్ చేస్తున్నారు. మంత్రిగారి సమాధానంలోనే ఒప్పుకున్నారు, ఆ పత్రిక లేదని. ఆ పత్రిక లేదని అందరికీ తెలుసు, ఇందులో ఎటువంటి దాపరికం లేదు. వారికి ఎలాట్‌మెంట్ చేసిన తరువాత వారు ఏమి కార్యక్రమాలు చేస్తారో చూసి అప్పుడు యాక్షన్ తీసుకుంటామని చెప్పడం బాధ్యతతో చెప్పేది కాదు.

లేని పత్రికకు మీరు వందలాది కోట్ల రూపాయల విలువ చేసే భూమిని కేటాయించబోతున్నారు. ఇది తప్పు, పొరపాటు, ఆ భూమిని కాపాడండని కోరుతున్నాము. ప్రజా ధనాన్ని ఈ విధంగా మీరు ధారాదత్తం చేయవద్దని కోరుతున్నాము. ఆయన మీ పార్లమెంటు సభ్యుడు, మీ పార్టీ వ్యక్తి కాబట్టి మీరు ఆ విధంగా చేస్తున్నారు. దయచేసి దానిని ఇమ్మీడియట్‌గా క్యాన్సిల్ చేయమని చెబుతున్నాము. అయినా మొండిగా ప్రభుత్వం దీనిని తప్పనిసరిగా ఎలాట్ చేస్తామని చెబుతున్నందుకు మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు వారి అభిప్రాయాన్ని వారు చెప్పారు. నేను ఒక మాట చెబుతున్నాను. 1000 ఎకరాల భూమిని ఐ.ఎన్.జి. భారత్‌కు ఇచ్చారు. వారికి స్పోర్ట్స్ యాక్టివిటీ వుందా ? మరి వారికి ఎందుకు ఇచ్చారు? అందువల్ల ఇట్లా బాధ్యతా రాహిత్యంగా చెప్పడం కరెక్ట్ కాదు. ఈ ప్రభుత్వం చెసిన తప్పేమిటి ? సుప్రీం కోర్టులో కంటెమ్ట్ వేసారు. ఆ 4 సంస్థలకూ ల్యాండ్ అప్పజెప్పాలని సుప్రీం కోర్టు ఆర్డర్‌ను ఇవ్వడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ వారితో కరస్పాండెన్స్ చేస్తున్నాము.

ఏ పర్పస్‌తో వారికి ల్యాండ్ ఇచ్చామో, ఆ పర్పస్‌ను వారు ఫుల్‌ఫిల్ చేయాలని ప్రభుత్వం వారిని గట్టిగా ఇన్‌సిస్ట్ చేస్తోంది. వారికి ఆల్‌రెడీ నోటీసులు కూడా ఇచ్చాము. వారి నుంచి వచ్చిన ఎక్స్‌ప్లనేషన్‌ను ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తోంది. వారు చెబుతున్నది, జి.ఒ.లో ఎటువంటి కండిషన్లు లేవు కాబట్టి ఆ భూమిని అప్పగించాలని అడిగారు. పైగా ఆ భూమిలో ఎటువంటి కన్‌స్ట్రక్షన్స్ చేయలేదు. వారి హయాంలో ఐ.ఎన్.జి. భారత్‌కు, స్పోర్ట్స్ యాక్టివిటీస్ నిమిత్తం, 1000 ఎకరాల భూమిని ఇచ్చారు. కాని వారికి ప్రపంచంలో ఎక్కడా ఎటువంటి స్పోర్ట్స్ యాక్టివిటీస్ లేవు. అది అందరికీ తెలుసు. మరి మీరు ఎందుకిచ్చారు వారికి ? అందువల్ల నేను స్పష్టంగా

చెబుతున్నాను, ఈ భూమిని ఇతర అంశాలకు అలౌ చేసే అవకాశమే లేదు. వారితో ఎటువంటి డీడ్ ఎంటర్ కాలేదు, డీడ్ ఎంటర్ అయిన తరువాత, అప్పటి నుంచి, సంవత్సర కాలం టైమ్ వారికి ఇవ్వడం జరుగుతుంది. ఆ సంవత్సర కాలంలో వారు పెట్టిన కండిషన్లు ఫుల్ఫిల్ కాకపోతే వారి ఎలాట్మెంట్ క్యాన్సిల్ చేయడం జరుగుతుంది.

## ఇసుక అక్రమ రవాణా వల్ల నష్టం

ప్రశ్న నెం . 193(5082)

సర్వశ్రీ/ శ్రీమతి టి . గురుమూర్తి రెడ్డి(పెందుర్తి), కె . సుజాతమ్మ(డోన్), జి . బాబ్జి(పరవాడ), సిహెచ్ . జగ్గిరెడ్డి(కొత్తపేట), జి . ముకుంద రెడ్డి(పెద్దపల్లి), ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), ఆదాల ప్రభాకర రెడ్డి(సర్వేపల్లి), కె . విష్ణువర్ధన్ రెడ్డి(అల్లూరు), మాగుంట పార్వతమ్మ(కావలి), ఆనం రామ నారాయణ రెడ్డి(రాపూర్), ఎం . చంద్రశేఖర రెడ్డి (ఉదయగిరి)– గౌరవనీయులైన పంచాయతీ రాజ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ?

ఆ ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్న విషయం, పోలీసులు రవాణా అధికారుల నిర్లక్ష్యవైఖరి కారణంగా రాకపోకల రద్దీ ఏర్పడుతున్న విషయం కూడా వాస్తవమేనా ?

ఇ అయితే, ప్రమేయం కలిగివున్న వ్యక్తులపై నమోదయిన కేసులు ఎన్ని, ఇందులో ప్రమేయం కలిగివున్నట్టి ఎంతమంది వ్యక్తులపై చర్య తీసుకోవడం జరిగింది ?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జె . సి . దివాకర రెడ్డి):**

అ అవునండీ .

ఆ నల్గొండ, మెదక్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ వంటి పొరుగుజిల్లాల నుండి జంటనగరాలకు ఇసుకను రవాణా చేయడంతో సహా, కొన్ని జిల్లాలలో అనధీకృత ఇసుక రవాణా చేస్తున్నట్లు రాబడికి నష్టం వాటిల్లుతున్న కొన్ని కేసులు అందాయి . ఇసుక అక్రమరవాణాకు సంబంధించిన కేసులను గమనించినప్పుడల్లా, జిల్లా పరిపాలనా యంత్రాంగం నేరస్థులపై కేసులను నమోదు చేయడం, జరిమానాలు నిధించడం, వాహనాలను స్వాధీనం చేసుకోవడం మున్నగువంటి చర్యలను తీసుకుంటున్నది . పోలీసు, రవాణా అధికారుల నిర్లక్ష్యవైఖరికి సంబంధించినట్టి సంఘటనలు ఏవీ ప్రభుత్వం దృష్టికి రాలేదు .

ఇ ప్రమేయం కలిగివున్నట్టి 478 మంది వ్యక్తులపై కేసులను నమోదు చేయడం జరిగింది . రు . 1,20,29,628 లమొత్తాన్ని జరిమానాగా విధించి, వారి నుండి వసూలుచేయడ మయింది .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః అధ్యక్షా, 1990 నుంచి చెన్నయ్కు నెల్లూరు జిల్లా నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేయడం జరుగుతోంది. ఆ విషయం ప్రభుత్వానికి ఏమైనా తెలిసిందా ? అదే విధంగా పెన్నా నది మీద గల నేషనల్ హైవే మీద వున్న 2 బ్రిడ్జిల మధ్య వున్న ఇసుకను తోడేస్తున్న విషయం వాస్తవమేనా ? ఇది ప్రభుత్వం దృష్టికి ఏమైనా వచ్చిందా ? అదే విధంగా నెల్లూరు, వాకాడు, గూడూరు, వెంకటగిరి, ఉదయగిరి ప్రాంతాలలో సాండ్ వాల్యూ డిపాజిట్ల కన్నా అధికంగా తరలిస్తున్న పరిస్థితి మా జిల్లాలో వుంది. అది ప్రభుత్వం దృష్టికి ఏమైనా వచ్చిందా ? సాండ్ వాల్యూ డిపాజిట్ల అంచనాలు ఏ శాఖ ద్వారా వేస్తున్నారో తెలియజేస్తారా ?

వాకాడు, వెంకటగిరి ప్రాంతాలలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, బ్రిడ్జిల దగ్గర ఇసుకను తరలించడానికి ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. అట్లా ఏమైనా జరిగితే, తప్పకుండా వారిపై యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. ఇప్పుడు గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా ఒక కేసును గురించి చెప్పారు, మా ఆఫీసర్లను పంపించి, అక్కడ వున్న పరిస్థితులను తెలుసుకొని, అక్కడ ఎటువంటి అక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకుంటాము. చాలా చోట్ల సాండ్ అక్రమ రవాణా కూడా జరుగుతోంది. అందువల్ల వివిధ డిపార్టుమెంట్లకు అధికారాలను ఈ మధ్యనే ఇవ్వడం జరిగింది, అటువంటి వాహనాలను సీజ్ చేస్తున్నాము. సక్రమమైన పర్మిట్లు లేనివాటిని పట్టుకోమని కూడా వారికి చెప్పడం జరిగింది. ఈ రకంగా వేసిన ఫైన్స్ ద్వారా రు.1,22,29,628 వసూలు చేయడం జరిగింది. ఈ సాండ్ అక్రమ రవాణాను నివారించాలని , సాండ్ యుసేజ్‌ను తగ్గించాలనే ప్రపోజల్‌లో ప్రభుత్వం వుంది. రాక్ సాండ్‌ను ప్రభుత్వం ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో, వాటికి కొన్ని కన్సెషన్లను కూడా ఇవ్వాలనే అభిప్రాయంతో వుంది. ఈ సాండ్ అక్రమ రవాణాను ప్రభుతం తప్పకుండా తగ్గిస్తుంది, అందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తప్పకుండా తీసుకుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, కాంట్రాక్టర్లు, దళారులు, అక్రమంగా నదుల నుంచి ఇసుకను తోలేస్తున్నారు. అందువల్ల గ్రౌండ్ వాటర్‌కూడా తగ్గిపోతోంది. మాకున్న నేషనల్ హైవే బ్రిడ్జెస్ మధ్యన వున్న ఇసుకను కూడా త్రవ్వేస్తున్నారు. లీజులకు మించి, ప్రభుత్వానికి ఎటువంటి పైకమూ చెల్లించకుండా ఇసుకను కాంట్రాక్టర్లు తరలించుకుపోతున్నారు. ఇసుక తమ్ముళ్లు తయారైపోయారు. ఆ తమ్ముళ్ల వల్ల ఇసుక మొత్తం తరిగిపోతోంది. వాకాడులో స్వర్ణముఖి నది దగ్గర, 31వ తేదీన టెండరు వేసారు. ఆ టెండర్ అనౌన్స్‌మెంట్‌కు కనీసం 15 రోజులు గడువు వుండాల్సి వుండగా, దానిని 8 రోజులకే ఫైనలైజ్ చేసేసారు.

అదే విధంగా ఈ రోజు సాండ్ వాల్యూ డిపాజిట్లు కనీసం కూడా లేవు. డిపాజిట్లను మించి ఇసుక తోలేస్తున్నారు. ఇక టెండర్ల విషయానికి వస్తే, 45 రోజులకు టెండర్లు వేసారు. 45 రోజులకు, రు.45 లక్షలకుటెండర్లను వేయడం జరిగింది. అయితే లీజ్ అగ్రిమెంట్ పూర్తయి 150 రోజులు గడచినా వారు అధిక ధరలకు ఇసుకను మద్రాసు ప్రాంతానికి అమ్ముతున్నారు. దీనివల్ల స్వర్ణముఖి బ్రిడ్జ్ కాని, సూళ్లూరుపేట బ్రిడ్జి కాని, పెన్నా బ్రిడ్జి కాని, గూడూరు బ్రిడ్జి కాని, చాలా దురదృష్టకరమైన పరిస్థితులను ఎదుర్కొంటునాయి.

లీజ్ అగ్రిమెంట్ 31-10-2005 నాటికి ఎక్స్‌పైర్ అయిపోయినప్పటికీ, 31-3-2006 వరకూ, అంటే 150 రోజులు అయినప్పటికీ, ఎటువంటి డబ్బూ చెల్లించకుండానే వారు ఇసుకను తోలేస్తున్నారు. దీని మీద ఎంక్వైరీ వేయండి, కావాలంటే నా దగ్గర వున్న సమాచారాన్ని కూడా మీకు పంపిస్తాను. కాని ఖచ్చితమైన ఎంక్వైరీ జరగాలి.

( మైక్ కట్ చేయబడింది )

ఉ.9.50

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: కాలపరిమితికి మించి వారు అక్కడ ఇసుక తీసుకుపోతున్నారని చెబుతున్నారు. వివరాలు ఇస్తే, తప్పకుండా విచారణ చేసి చర్య తీసుకుంటాము. బ్రిడ్జెస్‌ని ప్రొటెక్ట్ చేయవలసిన

అవసరం ఉంది. ఆ విషయంలో కూడా తగు చర్యలు తీసుకొని, ఆర్ అండ్ బి అయితే, ఆర్ అండ్ బి వారిని పంచాయితీరాజ్ అయితే పంచాయితీరాజ్ వారికి తెలియచేయడం జరుగుతుంది. తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః మొత్తం రాష్ట్రం అంతా డిపాజిట్స్ వాల్యూ ఎవరు క్యాలుక్యులేట్ చేయాలి? మైన్స్ వారు చేయాలి. అది కాకుండా పంచాయితీరాజ్‌వారి చేత చేయిస్తున్నారు. సిలికా పేరు పెట్టి ఇసుకను తరలిస్తున్నారు. మొత్తం తమ్ముళ్లుంగారు తరలిస్తున్నారు. రాష్ట్రంలో మేము చచ్చిపోతున్నాము. మొత్తం ఇసుకంతా పోతోంది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః ఆయన ఏ తమ్ముళ్లుంగారో చెప్పరు. సీనరేజ్ ఉంది. ఆక్షన్‌లో జరిగే కార్యక్రమానికి మేము చేయగలిగింది ఏమి? వీరు ఏమంటున్నారంటే, 45 రోజులని పబ్లిక్ ఆక్షన్ తీసుకుంటే, ఆయన 150 రోజులు తరలించారని చెప్పారు. తప్పకుండా సదరు అధికారుల మీద చర్య తీసుకుంటాము. వీలయితే ఫైన్ వేసి రాబట్టుకోడానికి ప్రయత్నం చేస్తాము.

## పోలీసు సిబ్బందిని స్వస్థలాలకు బదిలీ చేయుట

ప్రశ్న నెంః194( 5049)

సర్వశ్రీ/శ్రీమతి టి. హరీష్ రావు(సిద్ధిపేట), ఇ. రాజేందర్(కమలాపూర్), టి. పద్మారావు(సికింద్రాబాద్), కె. లింగయ్య (నేరెళ్ల), ఎం.పద్మా దేవేందర్ రెడ్డి(రామాయంపేట), సిహెచ్. లక్ష్మారెడ్డి(జడ్చర్ల), ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) హౌస్ కమిటి, గిర్‌గ్లాని కమీషన్ సూచించినట్లుగా హైదరాబాద్ నగరంలో పని చేస్తున్న నాన్ లోకల్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లను వారి వారి స్వస్థలాలకు పంపించాలనే ఉద్దేశ్యం ఏదైనా ప్రభుత్వానికి ఉన్నదా?

ఆ) అయితే, జాప్యానికిగల కారణాలు ఏమిటి?

ఇ) వారిని స్వస్థలాలకు పంపించడానికి ఎంత కాలం పడుతుంది?

**హోం శాఖామాత్యులు ( శ్రీ కె. జానా రెడ్డి ):**

అ) అవునండి

ఆ) పోలీసు సిబ్బందిని హైదరాబాదు నగరం నుండి స్వస్థలాలకు పంపించే ప్రక్రియ కొనసాగుతున్నది.

ఇ) హైదరాబాదు నగరంలోని పోలీసు పరిపాలనా యంత్రాంగానికి అసౌకర్యం కలగకుండా దశలవారీగా అట్టి పోలీసు సిబ్బంది అందరినీ సాధ్యమైనంత త్వరలో వారి వారి స్వ స్థలాలకు పంపించడం జరుగుతుంది.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, హోమ్ మినిస్టర్ సమాధానంతో ఈ సభను పక్కదోవ పట్టిస్తున్నారు. హోమ్ మినిస్టర్ ఏమన్నారంటే, హౌజ్ కమిటి ఇచ్చిన రిపోర్ట్ ప్రకారంగా హైదరాబాద్ నగరంలో పని చేస్తున్న స్థానికేతరులను పంపించే ఉద్దేశ్యంప్రభుత్వానికి ఉందా అంటే, ఉందని అన్నారు. రెండవ విషయం హౌజ్ కమిటి ఏమి చెప్పిందో అది ఒకసారి చదివి వినిపిస్తాను.

"The House Committee unanimously recommends that the non-locals who were appointed in the posts earmarked for the locals against Six Point Formula should be repatriated to their respective zones with immediate effect. The Committee further recommends that the directions given by the Andhra Pradesh Administrative Tribunal should be implemented in letter and spirit forthwith by the Government and the combined seniority list should be prepared for the rest of the employees by keeping aside those repatriated to their respective zones."

హౌజ్ కమిటి చాలా స్పష్టంగా చెబుతోంది. ఈ హౌజ్ కమిటి 17.3.03 నాడు మధ్యంతర నివేదిక ప్రకారంగా, రీపాట్రియేట్ చేస్తారా అంటే అవును అన్నారు. వెనక్కి రీపాట్రియేట్ చేయవలసిన వారిని ప్రక్కన పెట్టి హైదరాబాద్ 'బి' జోన్‌లో రాదు, ఇది పార్ట్ అండ్ పార్సిల్. 6వ జోన్‌లో మిగతా జిల్లాలు హైదరాబాద్‌లో ఉన్న నేటివ్ సబ్ ఇన్స్‌పెక్టర్స్ కలిపి ఒక కంబైన్డ్ సీనియారిటి లిస్ట్ ప్రిపేర్ చేసి వీరికి ప్రమోషన్స్ ఇవ్వండని, నాన్ లోకల్స్‌ని పంపించండని అన్నారు. దాని మీద గౌరవ హోమ్ మినిస్టర్‌గారు పాజిటివ్‌గా 24.9.04న హోమ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరికి లెటర్ వ్రాశారు. అందులో కూడా హోమ్ మినిస్టర్‌గారు స్వదస్తూరితో పెట్టిన సంతకం ఉంది. ఇందులో ఇలా అన్నారు. "review the recent promotions given to all the Sub Inspectors of Police, Hyderabad Range and ascertain whether they are in confirmity with the orders of the Hon'ble High Court and interim report of the House Committee on GO.610." ఈ మధ్యలో ఇచ్చిన ప్రమోషన్స్ హౌజ్ కమిటి, హైకోర్ట్ నిబంధనలకు అనుగుణంగా లేదా విరుద్ధంగా ఇస్తున్నారాఅని హోమ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రటరికి వ్రాశారు. అలా వ్రాస్తే ఈ రోజు జరిగిందేమంటే, అక్కడ రాజ్యాంగ నిబంధనలకు, ఇక్కడ హోమ్ మినిస్టర్‌గారు స్పష్టంగా లెటర్ పెట్టినా ఇక్కడున్న డి.ఐ.జి., ఐ.జి., మూడు సార్లు ప్రమోషన్స్ ఇచ్చారు. ఇక్కడ శాసనసభ సభా సంఘ నివేదిక, ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ జడ్జ్‌మెంట్, ట్రిబ్యునల్ జడ్జ్‌మెంట్, హోమ్ మినిస్టర్ లెటర్ ఇన్ని ఉన్నా అధికారులు ఈ డిజిపి., ఐజిపి కలిసి 21.7.05న 21 మందికి ప్రమోషన్స్ ఇస్తే, అందులో 6 మంది నాన్‌లోకల్ ఉన్నారు. 21.8.05లో 19 మందికి ప్రమోషన్స్ ఇస్తే, అందులో 8 మంది నాన్ లోకల్ ఉన్నారు. రేపు 41 మందికి ప్రమోషన్స్ ఇవ్వబోతుంటే అందులో 20 మంది నాన్ లోకల్స్ ఉన్నారు.

( కాంగ్రెస్ పార్టీ నుండి కొందరు అభ్యంతరాలు తెలియచేయసాగారు )

హోమ్ మినిస్టర్‌గారు ఏమి చేస్తున్నారు?

( అంతరాయం )

ఆంధ్రా వారు మమ్ములను మాట్లాడనివ్వరా? సమాధానం కూడా చెప్పనివ్వరా? తెలంగాణా విషయం చెప్పనివ్వరా? వారికి ఇంత కోపం వస్తే ఎలా?...

మిస్టర్ స్పీకర్: మీరు ప్రశ్న అడగండి.

శ్రీ టి. హరీష్‌రావు: ఎలా చెప్పాలి? కూర్చోమంటే కూర్చుంటాను. (కూర్చున్నారు )

డా. జి. విజయ రామారావు(ఘన్‌పూర్): సంఖ్యాబలంతో మా గొంతు నొక్కడం తప్ప ఇంకోటి లేదు.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారిని సమాధానం ఇవ్వనివ్వండి.

శ్రీ కె. జానారెడ్డి: తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసేదేమంటే, 610 జీ.వో., అమలు చేయాలని అడిగే మిత్రులకు లేక 610 జీ.వో., ఏదైనా ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కి విరుద్ధంగా ఉందాఅనే సమస్య ఉంటే, ఏ సభ్యులయినా కూడా ఆ విషయాన్ని పూర్తిగా ప్రభుత్వం ముందు నివేదించి తెలుసుకోవచ్చు. కానీ ఈ సభలో ఏ సభ్యులూ కూడా 610 జీ.వో అమలుచేయాలనే ప్రత్యేకతకానీ , అది వారి సొత్తు అన్నట్లు 610 జీ.వోకి అగైనిస్ట్ ఎవరికో సొత్తు ఉన్నట్లుగా చెప్పడం సబబు కాదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

( టి.ఆర్.ఎస్. సభ్యులందరూ లేచి అభ్యంతరాలు తెలుపసాగారు )

మిస్టర్ స్పీకర్: మంత్రిగారిని రిప్లయి ఇవ్వనివ్వండి. ఈ ప్రశ్న సభ ముందు ఉంది, వారిని సమాధానం చెప్పనివ్వండి.

డా. జి. విజయరామారావు: వారి మాటల పట్ల నిరసన వ్యక్తపరుస్తాము.....

ఉ.10.00

(అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి :– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయమని కోరుతున్నారు. దీన్ని ఏవిధంగా అమలు చేస్తున్నాము, అమలు చేస్తున్నామా లేదా, అమలు చేస్తున్న తీరుతెన్నులు అందరికీ వివరంగా చెప్పదలచుకొన్నాను. 610 జి.ఓ. అమలు చేయడానికి ఎవరికైనా ఇబ్బంది కలుగుతుందని, ఏ సభ్యునికైనా ఉంటే, ఆ ఇబ్బందులు ఎందుకు కలుగుతున్నాయి. ఏదైనా అవసరమా, లేదా అనే విషయం వారికి తెలియజేయడానికి ఈ ప్రభుత్వం ఉంది. ఈ విషయంలో సభ్యులు పూర్తిగా అవగాహన చేసుకొని ప్రభుత్వానికి సూచనలు ఇవ్వడానికి వీలుగా ఉండాలి. వారు ఆందోళన పడడం, ఆవేశానికి లోను కావడం సబబు కాదు. కేవలం ఇక్కడ రాజకీయంగా మాట్లాడే ప్రదర్శన వరకే పరిమితమైపోయే పరిస్థితి ఉంది. వాస్తవంగా ఆ స్పిరిట్‌కి లోపం వస్తుందని తెలియజేస్తున్నాను. ప్రభుత్వానికి గిర్‌గ్లాని కమీషన్ రిపోర్టుని ఇచ్చింది. ఆ రిపోర్టుని ప్రభుత్వం ఇన్ టోటో ఆమోదించింది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ని అమలు చేయమని హై కోర్టు తీర్పుని ఇచ్చింది. ఆ తీర్పుకి అనుగుణంగా ప్రభుత్వం కూడా ఒక కమిటిని వేసింది. ఆ కమిటి ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. దీని విషయంలో ఏ మాత్రం వెనుకకు పోకుండా, ప్రభుత్వం ప్రెసిడెన్షియల్ ఆర్డర్ స్పిరిట్‌తో 610 జి.ఓ.ని అమలు చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని ఇంకా ఎలాబరేట్ చేయకుండా, ఒక వేళ ఈ శాఖకు సంబంధించిన విషయమైతే, ఈ శాఖ తరఫున అఖిల పక్షాన్ని కాల్‌ఫర్ చేస్తాను. మొత్తం ప్రభుత్వానికి సంబంధించిన విషయమైతే జి.ఎ.డి. తరఫున ఉన్న కమిటి, ఇతర పెద్దలతోనూ సమావేశపరుస్తాము. అవసరమైనటువంటి సూచనలు, లేక వారి హర్డిల్స్ లేక వారికి కలుగుతున్న ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం తరఫున, ఆ విధంగా మొత్తం రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాల వారికి న్యాయం జరిగేట్లు ఈ రాష్ట్ర సమగ్రతకు లోపము రాని విధంగా సహకరించేలా వ్యవహరించాలని సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ ప్రశ్న వరకే పరిమితం కావాలని కోరుతున్నాను. 610 జి.ఓ. పేరుతో ఈ రాజకీయ ప్రదర్శన చేయడం సబబుకాదని తెలియజేస్తున్నాను.

మొదటి ప్రశ్నకు సమాధానంగా గిర్‌గ్లాని కమీషన్ సూచించిన ప్రకారం నాన్ లోకల్స్‌ని స్వస్థలాలకు పంపించి వేస్తుంది.

(అంతరాయం)

సభ్యులందర్నీ సహకరించాలని కోరుతున్నాను. మీకు ఏమైనా బాధ కలిగితే శాఖాపరంగా నైతే నా దగ్గరకు, ముఖ్యమంత్రి గారి దగ్గరకు వచ్చి నివేదించాల్సి ఉంటుంది.

(అంతరాయం)

అధ్యక్షా, నేను వారడిగిన ప్రశ్నకు మాత్రమే పరిమితమౌతున్నాను. హౌజ్ కమిటీ, గిర్‌గ్లాని కమిటీ సూచించినట్లు, నగరంలో పనిచేస్తున్న నాన్ లోకల్స్‌ని పంపిస్తున్నారా అంటే ఔను అని చెపుతున్నాను. దీంట్లో ఎటువంటి అభ్యంతరం లేదు. పోలీసు సిబ్బందిని స్వస్థలాలకు పంపించే ప్రక్రియ ప్రారంభమైంది, ప్రారంభించాము, మొదలైంది, సాగుతుంది. ఇప్పటి వరకు 60 మంది కానిస్టేబుల్స్‌కి ఆర్డర్ ఇచ్చాము. అందులో 35 మంది రిలీవ్ అయ్యారు. రాత్రి మరో 25 మంది రిలీవ్ అయ్యారని తెలియజేస్తున్నాను. సిబ్బందిని స్వస్థలాలకు పంపించడానికి ఎంత కాలం పడుతుందని సభ్యులు అడిగారు. దానికి కూడా ఒక జి.ఓ. జారీ చేశాము. సంవత్సర కాలంలో వారికి ఫేజ్డ్ మ్యానర్‌లో అంచలంచలుగా 610 జి.ఓ. ప్రకారం అమలు చేయడానికి ఏర్పాటు చేయాలని మూడు రోజుల క్రితమే జి.ఓ. ఇచ్చాను. ఒక సంవత్సరంలో పంపించివేయమని చెప్పాము. మూడు వేల మంది ఒక్క హైదరాబాద్ నగరంలో కానిస్టేబుల్స్‌గా ఉన్నారు. ఇక్కడ 9 వేల మంది ఉంటే, ఇంకా ఆరు వేల మందైతే సరిపోతుందని, ముందు మూడు వేల మందిని పంపిస్తే అడ్మినిస్ట్రేషన్ ఎట్లా చేయగల్గుతామో మీరే ఆలోచించండి. ఒక ప్రక్క జి.ఓ. అమలు చేయాలి, మరో ప్రక్క ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడాలి. మీకు ఏవిధమైన ఆందోళన ఉంటుందో ఆ ఆందోళనను అనుసరించి, సాధ్యమైనంత త్వరలో రిక్రూట్‌మెంట్ చేస్తున్నాము. అందుకని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నా, ఆరు వేల మంది కానిస్టేబుళ్లను నియమించడానికి ఏర్పాటు చేసిన విషయాన్ని గమనించాలి. ఈ మూడువేల మందిలో 1518 మంది తెలంగాణా జిల్లాలకు వెళ్లాల్సి ఉంది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ స్పిరిట్‌కి ఆంధ్రా ఏరియాలకు 1496 మంది వెళ్లాల్సి ఉంది. ఇవి దృష్టిలో పెట్టుకొని పరిపాలనకు అంతరాయం కలుగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా, స్పిరిటాఫ్ ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ని దృష్టిలో 610 జీ.ఓ. అమలు చేయడానికి, వెంటనే అంచల వారిగా పంపించడానికి ప్రభుత్వం నిర్ణయించినందుకు సంతోషించి, అభినందించమని ఆ సందర్భంగా ఇంకేమైనా సూచనలు ఉంటే ఇవ్వాలని కోరుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, సబ్ ఇన్స్‌పెక్టర్స్ against Presidential order recruit అయిన వారు time to time Inspectors గా ప్రమోషన్ పొందుతున్నారు. వారిని ఇంకా త్వరగా పంపించ లేదు. ఆ విధంగా ప్రమోషన్ పొంది గెజిటెడ్డై ఉంటారేమో అన్న అనుమానం ఉంది. ఒక వేళ ప్రమోట్‌చేయకపోతే తెలంగాణాలో ఉన్న వందలాది మందికి ప్రమోషన్స్ ఆగిపోయే ప్రమాదం ఉంది. ఇది చాలా లోతుగా చర్చించిన మీదట ఈ ప్రాంతం వారికి న్యాయం చేయడానికి ఈ చర్య చేపట్టడం జరిగింది. అయినా ఎంతమందికైతే ఇన్స్‌పెక్టర్‌గా ప్రమోషన్ వచ్చిందో, వారందరు కూడా రిక్రూట్‌మెంట్‌లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కి విరుద్ధంగా జాయిన్ అయిన వారిని ఇన్స్‌పెక్టర్ స్థాయిలోనే రీపాట్రియేషన్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు :- అధ్యక్షా, హోం మంత్రి గార్కి, వారు చేసిన సిన్సియర్ ఎఫర్ట్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా పార్టీ నుండి 8మంది శాసనసభ్యులం ఈ ప్రశ్నను వేశాము.

ఉ.10.10

మంత్రి గారు కానిస్టేబుల్స్‌కు సంబంధించి చెప్పారు. ఎప్పటిలోగా పంపిస్తారో స్పష్టంగా చెప్పలేదు. రెండవ విషయం ఈ ప్రమోషన్స్ విషయంలో ఇందాక మంత్రి గారు చెబుతూ ఏమన్నారంటే ఈ ప్రమోషన్సు టైం టు టైం ఇవ్వాలి కనుక ఇచ్చామని చెప్పారు. దాని వల్ల తెలంగాణా వారికి నష్టం జరుగుతుంది అంటున్నారు. మంత్రి గారిని నేను అడుగుతున్నాను హౌస్ కమిటీ గానీ, హైకోర్టుగానీ, ట్రిబ్యునల్ గానీ స్పష్టంగా ఏమి చెప్పాయంటే నాన్ లోకల్స్‌ను ప్రక్కన పెట్టి లోకల్ వారికి ప్రమోషన్స్ ఇవ్వాలని. మీరు ఏమంటున్నారంటే ఆ విధంగా పంపించాలంటే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెం ఉందని , అందువల్ల పంపించ లేదు అంటున్నారు. అది మీ చేతిలోనే ఉంది కదా? ఒక ప్రక్కన హైకోర్టు జడ్జిమెంట్, హౌస్ కమిటీ చెప్పిన ప్రకారం ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పారు. మరొక ప్రక్కన ఇప్పుడు ఎందుకు అడ్డుపడుతున్నారు? నాన్‌లోకల్స్‌ను ప్రక్కన పెట్టి లోకల్స్‌కు ప్రమోషన్స్ ఇవ్వమని చెప్పింది. హౌస్ కమిటీ స్పష్టంగా ఇవ్వమని చెప్పింది. మీ చేతిలోనే ఉంది. అయినా, దానిని మీరు ఇంప్లిమెంట్ చేయడం లేదు. స్వయంగా హోం మంత్రి గారు ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి ఈ విషయమ్మై లెటర్ పెట్టారు. కానీ ఇది కరెక్టుగా జరగడం లేదు. హౌస్ కమిటీ చెప్పిన ప్రకారం నాన్ లోకల్సును ప్రక్కన పెట్టి లోకల్స్‌ను పంపించవలసిందిగా హోం మంత్రి గారికి చెబితే కూడా వారు .....

మిష్టర్ స్పీకర్ : మంత్రి గారు మీకు సమాధానం చెబుతారు.

శ్రీ టి. హరీష్ రావు : నేను ఐదు ప్రశ్నలు సూటిగా అడుగుతాను. రెండవ ప్రశ్న, మీ ఆదేశాలను కూడా ధిక్కరించి, డిఐజి గారు, ఐజి గారు ప్రమోషన్సు 2 బ్యాచ్‌లకు ఇచ్చారు. మూడవ బ్యాచ్ ఇవ్వబోతున్నారు. దీనికి మీరిచ్చే సమాధానం ఏమిటి? అధికారుల మీద చర్య తీసుకుంటారా? ఇప్పుడు చేయబోయే ట్రాన్స్‌ఫర్స్‌లో నాన్ లోకల్సును పక్కన పెట్టి, లోకల్సుకు ప్రమోషన్సు ఇస్తారా? స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను. ఇకపోతే, మూడవ ప్రశ్న. 60 మంది కానిస్టేబుల్సును పంపించామన్నారు. ఇపుడు కానిస్టేబుల్సు విషయంలో మంత్రి గారు 2 విషయాలు చెప్పారు. నేను జీవో ఇచ్చానని చెప్పారు. ఇంతకు ముందు ఒక జీవో ఇచ్చారు. 16-2-2005న ఇచ్చిన దానిలో 2,496 మంది కానిస్టేబిల్సును పంపిస్తూ,, ఉత్తర్వు చేశారు. మళ్లీ ఇంకో జి.ఓ వచ్చింది. హోం మత్రి 2,938 మంది కానిస్టేబుల్స్‌ను పంపిస్తున్నామని . ఆ జిఓలో ఎంతమంది, ఈ జిఓలో ఎంత మంది ఉన్నారు? నెంబర్ ఎందుకు తేడా వస్తున్నది? మళ్లీ అదే విషయంలో 60 మంది కానిస్టేబుల్స్‌ను పంపిస్తూ ఆ నాడు సిటీ పోలీసు కమీషనర్‌గా దినేష్ రెడ్డి గారు ఉన్నప్పుడు ఇచ్చిన ఆర్డర్.

వారేమంటునారంటే "In pursuance of the orders issued in the reference cited, the Police Constables who have been appointed during the year 2000-01 are repatriated to their native districts as they have been recruited in excess of 20% quota prescribed under SPF Rules." ఇక్కడ దినేష్ రెడ్డి గారు ఒక తప్పు చేశారు. 20 శాతం ఎస్‌పిఎఫ్ నాన్ లోకల్ కోటా ఉంది అంటున్నారు. ఇక్కడ కోటా, అక్కడ కోటా .. అసలు నాన్ లోకల్ కోటా అన్నది ప్రెసిడెన్షియల్ ఆర్డరులో గానీ, సిక్స్ పాయింట్ ఫార్ములాలో గానీ ఎక్కడా లేదు. సిటీ పోలీసు కమీషనర్ దినేష్ రెడ్డి గారు ఇచ్చిన ఆర్డరులో 20 శాతం నాన్ లోకల్ కోటా కంటే ఎక్కువ ఉన్న వాళ్లను పంపిస్తున్నామన్నారు. ఈ 20 శాతం నాన్ లోకల్ కోటా లేదు. మరి ఓపెన్ లిస్ట్ తయారు చేసిన ప్రకారం పంపితే, దినేష్ రెడ్డి గారు

కావాలని చేశారా, తెలియక చేశారా? దీనికి మీరిచ్చే క్లారిఫికేషను ఏమిటి? అయితే ఈ 60 మంది పేర్లు ఇందులో ఉన్నాయి. తెలంగాణా వారిని పంపిస్తున్నాము అన్నారు. ముందు మీరు వారందరినీ పంపించిన తర్వాత తెలంగాణా వారిని పంపించాలి. ఇపుడు మీరు నిజంగా పంపించాలనుకుంటే, ఈ తెలంగాణా జిల్లాల కానిస్టేబుల్సు గాని, తెలంగాణా జిల్లాల ఎస్.ఐ.లు గాని, సి.ఐ.లు గాని ఈ ప్రాంతానికి డెప్యుటేషను కింద తెచ్చి, కొంతమందిని పంపించండి. హోం గార్డ్సును రిక్రూట్ చేయండి. ఈ హౌస్ కమిటీలో ఇప్పుడు సభలో నేడు ఉన్న కాంగ్రెసు శాసన సభ్యులు చిన్నారెడ్డి గారు, శ్రీధరబాబు గారు అందరూ హౌస్ కమిటీలో ఉన్నారు. వీరందరూ, అన్ని పార్టీల వారు కలిసి వారిని పంపించాలని, హౌస్ కమిటీ ఇచ్చిన రిపోర్టును యధావిధిగా అమలు చేయాలి అంటే, అది జరగడం లేదు. మేము అనేది, దీని అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి, హౌస్ కమిటీ ఇచ్చిన జీవో అమలు చేయడానికి జరుగుతున్న అవకతవకలను సరిదిద్దడానికి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిని తర్వాత నాలుగైదు డిపార్టుమెంట్సులో అవకతవకలు జరిగేయి. వాటిని గుర్తించడానికి ఒక హౌస్ కమిటీ వేసి, ఈ కానిస్టేబుల్సును, ఎస్ఐలను .. . అధ్యక్షా, గిర్‌గ్లాని గారి నివేదిక అమలు చేస్తామని క్యాబినెట్ ఆమోదించింది. ముఖ్యమంత్రి గారు చెప్పారు. గిర్‌గ్లాని ఏం చెప్పారంటే, ఈ శాసన సభలో పెరమనెంటుగా ఒక హౌస్ కమిటీ శాశ్వత ప్రాతిపదికన ఎస్‌సి, ఎస్‌ఎస్‌టి, బిసి కమిటీలు ఎలాగో అలాగే సిక్సు పాయింట్ ఫార్ములా అమలు చేయడానికి ఒక హౌస్ కమిటీ వేయాలని అన్నారు. ముఖ్యమంత్రిగారు హౌసులో ఉన్నారు కాబట్టి, దానిని తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ముందు ఈ జీవో 60 మందికి ఇచ్చింది, నిన్న ఇచ్చింది ఏమిటని, మొన్న ఇచ్చింది ఏమిటని చాలామంది సభ్యులు అడుగుతున్నారు. ఇంతకు ముందు ఇచ్చిన జీవో జనరల్ వారి నందరినీ ట్రాన్స్‌ఫర్ చేయాలని ఇచ్చింది. అయితే ట్రాన్స్‌ఫర్‌లో వచ్చే ఇబ్బందులను గురించి అడ్మినిస్ట్రేషను ప్రభుత్వానికి తెలిపింది. అప్పుడు మళ్లీ ఒక మెమో ఇచ్చాము. సంవత్సరం లోపు ఫేజ్డ్ ప్రమోషన్సుకు అంతరాయం కలిగించకుండా ఇవ్వండి అని. తర్వాత నేను ఇచ్చిన 25 మందిని రిలీవ్ చేస్తూ, ఇచ్చింది. ఈ విషయం సభ్యులు గమనించాలి. నెక్స్ట్, వారు అడుగుతున్నది, ఎస్ఐ లకు కూడా టైం బౌండ్ 77 మంది, 22 మంది ఏఆర్‌లు, 99 ఎస్ ఐ లను రిలీవ్ చేయడం గురించి. వారిని ఈ సంవత్సరం, సంవత్సరన్నరలో పూర్తి చేస్తున్నానని హామీ ఇస్తున్నాను. రిక్రూట్‌మెంటు జరుగుతుంది. వారు ట్రైనింగు అవ్వడానికి కొంత సమయం పడుతుంది . తెలంగాణా ప్రాంతం వారిని డెప్యుటేషనులో తీసుకోమని చెప్పారు. అధ్యక్షా, మనం ఇక్కడ చర్చిస్తున్న దానిని గురించి సభ్యులు గమనించాలి. ప్రెసిడెన్షియల్ ఆర్డరును సక్రమంగా అమలు జరపాలి అన్నారు. అది అమలు జరగ లేదు అన్నారు. ఆయా జిల్లాలలో ముందుకు వచ్చి, అన్ని జిల్లాలకు పోవలసిన అవసరం ఉంది. ఇది ఇంటర్నల్ అడ్జస్టుమెంటు, అండర్‌స్టాండింగుతో జరుగుతుంది. కానీ ఆ విధంగా తెలంగాణాలో ఎందుకు డెప్యుటేషన్‌లో తీసుకోరని అడగుతున్నారు. మరొకరు తీసుకో కూడదని అడుగుతున్నారు. ఇది సమంజసమైంది కాదు. ఏది ఏమైనా మీరు దానిని గమనించాలి. స్పిరిట్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం యాక్టు చేస్తుందని గమనించాలి.

ఎస్ఐ లకు టైం బౌండు ప్రోగ్రాంలో పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. మరో విషయం తెలంగాణా జిల్లాలో కూడా ఎస్.ఐ ల కొదువ ఉంది. కాబట్టి అక్కడ నుంచి తీసినట్లయితే అడ్మినిస్ట్రేషన్ కొలాప్స్ అవుతుంది. ఇక్కడ నుంచి తీసినా అక్కడా అలాగే జరుగుతుంది. అందుచేత చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాము. స్పిరిట్ పూర్తి చేస్తున్నాము.

ఆ తర్వాత ప్రమోషన్స్ విషయంలో ఒకటి రెండు సార్లు ఇచ్చాను. మీరు దీనికి సంబంధించి ఆ ప్రాంతం వాళ్లు ,ఏ జిల్లా వాళ్లు వచ్చినా సమగ్రంగా 610 జిఓ ప్రసిడెన్షియల్ ఆర్డర్ చేస్తున్నటువంటి ప్రక్రియను మీకు స్పష్టంగా తెలియజేయడం తో బాటు, మీరు ఏదైనా సలహాలు ఇస్తే వాటిని అమలు చేస్తాము. పది లేక 20 ఇనిస్పెక్టర్స్ ను ఇక్కడ నుంచి 20 మంది సబినిస్పెక్టర్సును మార్చాలనుకున్నాము. కానీ ఇక్కడ 20 మంది సబినిస్పెక్టర్సుకు ప్రమోషన్సు ఇవ్వాలి. కానీ వాళ్లలో ఒకొళ్ల తర్వాత ఒకళ్లకు సీనియారిటీని బట్టి ఇక్కడ ఉన్నప్పుడు , ఎస్.ఐలు సీనియారిటీని బట్టి ప్రమోషన్ ఇవ్వాలి. కానీ వారు ఇక్కడ ఉన్నప్పుడు జూనియర్‌కి ప్రమోషన్ ఇస్తే సీనియర్సు హర్టు అవుతారు. వెంటనే జూనియర్‌ని అతని జిల్లాకు పంపించాలి. ఈ విధంగా చేయడంలో ఇబ్బంది ఉంటుంది. అందుచేత ప్రమోషన్స్ ఆగ కూడదు కాబట్టి ఇద్దరికీ ప్రమోషన్సు ఇస్తున్నాము. కానీ అతని సీనియారిటీ ప్రకారం తిరిగి ఆ జిల్లాకు ఇనిస్పెక్టరుగా పంపిస్తామని తెలియజేస్తున్నాను. అది మీరు గమనించాలి. అవసరం అయితే నా వద్దకు వచ్చి చర్చించాలని, ఏ విధంగా కూడా ప్రతి ఒక్కరికీ అన్యాయం జరుగకుండా ఉండే విధంగా మేము ప్రయత్నం చేస్తున్నాము.

అన్ని ప్రక్కల వారికి న్యాయం చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. తర్వాత అందరికీ సమగ్రమైన న్యాయం కావలి, సమగ్ర ఆంధ్ర ప్రదేశ్ కావాలి. సమగ్ర న్యాయం అందరికీ జరుగుతుంది. ఓపెన్ జి.ఓలో

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి: సమగ్ర ఆంధ్ర అంటే 610 జిఓ ఎందుకు?

శ్రీ కె. జానా రెడ్డి : జిఓ దినేష్ రెడ్డి గారు ఇచ్చిన జి.ఓ విషయం గానీ, మేము నాన్ లోకల్ అన్నది తీసుకుని ఓపెన్ కేటగిరీని ఉద్దేశించి ఈ విధంగా ఎక్సర్‌సైజ్ చేయడం జరిగింది. కానీ ఒక వేళ ఆర్డర్ ఇవ్వడం , వాళ్లకు గత 10, 20 సంవత్సరాలుగా అలవాటైన పద్ధతిలో వర్డింగ్స్ ఉండవచ్చు. గానీ ఓపెన్ కాకుండా అన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఒక వేళ కాకుండా చేసి ఉంటే అవి కాకుండా బంద్ చేయడానికి అభ్యంతరం లేదని , చేస్తామనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఏది ఏమైనా మీ అందరికీ హామీ ఇచ్చానో దానిని పోలీసు శాఖలో మొదటి నుంచి అమలు చేయడం కొరకు మొట్టమొదటిగా ప్రారంభం అవుతుందని చెప్పిన ప్రకారం పోలీసు శాఖలోనే మొట్టమొదట ప్రారంభం అయింది.
ఉ.10.20

పూర్తి చేయడం కూడా మొదలు అవుతుంది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ స్పిరిట్‌లానే జరుగుతుంది. సమగ్రంగా ఏ ప్రాంతానికి, ఏ జిల్లాకి ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు ఇబ్బంది లేకుండా చేయడం జరుగుతుంది. అందరు కలసి ఉండండి, అందరు సహకరించండి.

(టిఆర్ఎస్ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి వుయి వాంట్ హౌస్ కమిటి అని నినాదాలు చేశారు)

మిష్టర్ స్పీకర్: విజయరామారావుగారు ప్రశ్నకు రిలేటెడ్‌గా ఆన్సర్‌కు సంబంధం వున్న మంత్రివర్యులు క్లియర్‌గా చెప్పారు. Minister was very clear as far as 610 GO and the Presidential Order are concerned.

(టిఆర్ఎస్ సభ్యులు పోడియం వదలి వారి వారి స్థానాలకు వెళ్లారు)

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, జానారెడ్డిగారు చెప్పిన జవాబుకు సభ్యులందరు బై అండ్ లార్జి స్యాటిస్‌ఫై అయినట్టున్నారు. కాని స్పెసిఫిక్‌గా గిర్‌గ్లాని కమీషన్ రికమెండేషన్ ఒకటి, కంటిన్యూయస్‌గా పర్యవేక్షించడానికి హౌస్ కమిటి ఉండడం అవసరం, జరిగే కార్యక్రమాలు సక్రమంగా జరగడం మళ్లీ ఎర్‌రెగ్యులారిటిస్ జరగకుండా ఉండడం కోసం హౌస్ కమిటి ఉండడం అవసరమని చెప్పి గిర్‌గ్లానీ రికమెండేషన్ ఇచ్చినట్టుగా నాకు అర్థం అయింది. గిర్‌గ్లానీ కమీషన్‌లో ఆ విధంగా రికమెండేషన్ ఉందో లేదో చూసి ఆ విధంగా రికమెండేషన్ ఏమైనా వుంటే దానిని బట్టి మొత్తం ఇన్‌ప్రిన్సిపుల్ గిర్‌గ్లానీ రిపోర్ట్‌ను కమీషన్ యాక్సెప్టు చేస్తామని చెప్పాము. ఆ పర్టిక్యులర్ యాస్‌పెక్టు వుంటే కోరుతున్నాను మంత్రిగారిని అది కనుక వుంటే చేసేదానికి అభ్యంతరం లేదు.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, గిర్‌గ్లానీ కమీషన్ ఒక కమిటిని ఎప్పుడు ఉంచమని అడిగినట్టు లేదు. ఆ తరువాత గిర్‌గ్లానీ కమీషన్ ఇప్పటికే ఒక కమిటి వేసి వున్నది. నేను ముఖ్యమంత్రిగారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఉన్నటువంటి కమిటి వారు చెప్పినట్టుగా పర్యవేక్షించుట కాని తప్పులు జరిగితే చూడడానికి కాని ఈ కమిటి కంటిన్యూగా ఉంచండి అని చెప్పింది కూడా సత్యనారాయణగారి ఆధ్వర్యంలో ఆ కమిటి వున్నది.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, గిర్‌గ్లానీ కమీషన్‌లో ఏమి చెప్పి వుంటే అది చేసేదానికి ఏర్పాటు చేస్తాము. హోం మినిస్టర్‌గారు - you please call for an All Party Meeting. ఆ పర్టిక్యులర్ యాస్‌పెక్టు చెక్ చేయించండి, బేసిక్‌గా చిత్తశుద్ధితో మేము పనిచేస్తున్నాము. గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టు ఇన్ ప్రిన్సిపుల్ యాక్సెప్టు చేసి దానిని క్యాబినెట్ తీర్మానించింది. దాని ప్రకారంగా whatever is to be done we will do. మీరు పర్టిక్యులర్ యాస్‌పెక్టు తీసుకొని వచ్చి మంత్రిగారికి చూపించండి , ఆ విధంగా వుంటే దాని ప్రకారం చేయడానికి సిద్ధమని అంటున్నాను కదా?

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, మళ్లీ ఒకసారి గుర్తుచేస్తున్నాను. సభ్యులు వచ్చి నా దగ్గరకు వచ్చి చర్చిస్తే గిర్‌గ్లానీ కమిటి ఏమి చెప్పింది, వాటిని చూసి ఆ ప్రకారంగా ఉండేటట్లుగా ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని తెలియచేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్: మీరు గిర్‌గ్లానీ కమీషన్‌లో మానిటరింగ్ చేస్తానికి ఒక కమిటి అని ఒక మాట చెప్పారు. That is enough. మీకు ఏమి కావాలి? హరీశ్వరరావుగారు మీరు కూర్చోండి. ప్రభుత్వం ముందుకు వచ్చి ముఖ్యమంత్రిగారు చాలా క్యాటగ్యారికల్‌గా హౌస్‌కి అస్యూరెన్సు ఇచ్చారు. మీరు గిర్‌గ్లానీ కమీషన్‌లో ఈ విదమైన ఒక కమిటి ఏర్పాటు చేయాలని వుంది చెప్పారు. అది కనుక వుంటే definitely we will abide by it అని చెప్పారు. హోం మినిష్టర్‌గారు చెప్పారు. మీరు ఇట్లా పట్టింపులు పెట్టుకోవడం బాగుండదు. స్పష్టమైన అస్యూరెన్సు ఇచ్చిన తరువాత దీంట్లో యాంబిగ్విటి లేదు. స్పష్టత లేదు అనే మాట లేదు. It is very clearly stated by the Hon'ble Chief Minister. So, we leave it there now. If there is a recommendation, it will be considered. మీరు రిపోర్టు చదివి ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు చెప్పారు కదా, మీరు వినండి, మీకు ఎప్పుడు పోడియం దగ్గరుకు రావడానికి తొందర వుంటుంది, ఏమిటి?

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, సభ్యులకు మనవిచేస్తున్నాను. సభ్యులను పిలిపించి గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టు తెప్పించి ఆయన ఏమి సలహా ఇచ్చినాడు అన్నది చూసి, ఆ సలహా పాటించే విధంగా ప్రభుత్వం వుంటుంది. సభ్యులకు హామీ ఇస్తున్నాను. ఇంకా ఏదన్నా విషయం వుంటే వారు దీనిని సక్రమంగా అమలు చేయడానికి ఏమైనా సూచన ఇస్తే ఆ సూచన దృష్టిలో పెట్టుకొని మేము క్యాబినెట్‌లో చర్చించి, ముఖ్యమంత్రిగారికి నివేదించి, దానిని అమలు అయ్యేటట్లుగా చూస్తామని హామీ ఇస్తున్నాను.

## ఫ్లోరైడ్ నీటిని శుద్ధి చేయుట

**ప్రశ్న నెం.195(5107)**

Sri M. Chandrasekhar Reddy - Will the Minister for Rural Development, Rural Water Supply, Employment Generation be pleased to state:

a) the steps being taken to purify the water in the fluoride affected areas in the State'
b) whether there are any proposals with the Government for purification of water in the fluoride affected areas in Udayagiri Constituency; and
c) If so, the stage at which they stand at present and whether any funds have been allocated?

**MINISTER FOR RURAL DEVELOPMENT(SRI D. SRINIVAS ):**

a) Three pronged strategy to purify water in the fluoride affected areas is being followed.

1. Providing surface water source.
2. Domestic defluoridation filters.
3. Roof Top rain water harvesting structures.

So far 90,000 Domestic Defluoridation plants have been sanctioned in 8 districts.

The Government has also sanctioned 1193 Roof top harvesting Structures for BPL and APL families in Anantapur, Nalgonda and Prakasam for mitigation of fluoride problem.

b) & c).A Comprehensive proposal with surface source is prepared covering 17 Habs. with population of 1,41,436 (2001 Census) covering 7 Mandals with a Project cost of about Rs. 67.00 crores for supply of safe drinking water supply. It is under examination.

## ప్రభుత్వ పాఠశాలల్లో నోటు పుస్తకాల పంపిణీ

ప్రశ్న నెం .196 (4394)

శ్రీ ఎల్.రాజారావు(పాడేరు)- గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) వివిధ యాజమాన్యాల క్రింద గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలో చదువుతున్నట్టి షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు రాష్ట్రంలో నోటు పుస్తకాలను పంపిణి చేయని విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఆ) పై కారణాల మూలంగా విద్యార్థులు చదువులను మధ్యలోనే ఆపివేస్తున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, పేద విద్యార్థులందరికీ నోటు పుస్తకాలను సరఫరా చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి):**

అ) అవునండి

ఆ) లేదండీ

ఇ) లేదండీ.

ఉ.10.30

శ్రీ ఎల్. రాజారావు: అధ్యక్షా, మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు ' అవునండీ' అని సమాధానం చెప్పారు, సంతోషం. 'బి' ప్రశ్నకు 'లేదండీ' అని చెప్పారు. ఇది సత్యదూరం. అధ్యక్షా, నిర్బంధ ప్రాథమిక విద్యను అమలుచేయాలనే ఉద్దేశ్యంతో, పేదవిద్యార్థులను బడిలో చేర్పించాలనే ఉద్దేశ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలుచేయటం జరుగుతోంది. మధ్యాహ్న భోజన పథకంపెడితే పేదపిల్లలందరూ బడికి చేరతారనే ఉద్దేశ్యంతో ఈ పథకం పెట్టటం జరిగింది. ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు నోట్‌పుస్తకాలను సరఫరాచేయకపోవటంవలన వారు చదువులను మధ్యలో ఆపేస్తున్న విషయం వాస్తవమేనా అని ప్రశ్న వేయటం జరిగింది. విద్యార్థులు మధ్యలో బడి మానివేయకపోతే ఈ ప్రభుత్వం తిరిగి బడికి పథకం ఎందుకు నిర్వహిస్తుంది? రాష్ట్రవ్యాప్తంగా తిరిగి బడికి పథకంద్వారా, మరల బడికి పథకంద్వారా, చదవుల పండుగద్వారా ఎంతమంది విద్యార్థులను తిరిగి బడికి పంపించటం జరిగింది? రాష్ట్రవ్యాప్తంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి. పిల్లల్లో డేస్కాలర్స్ ఎక్కువమంది ఉన్నారు. వారి తల్లిదండ్రులు పేదవారు కాబట్టి నోట్‌పుస్తకాలు కొనుక్కోలేకపోతున్నారు. ఈ కారణ ంగా వారి పిల్లలు బడికి వెళ్లలేకపోతున్నారు. మధ్యాహ్న భోజన పథకంవలన పిల్లలు బడికి వెళుతున్నారు. నోట్ పుస్తకాలు లేకపోతే టీచర్స్ చెప్పే పాఠాలను వారు ఎక్కడ వ్రాసుకోగలరు? ఎలా చదవుకోగలరు? ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు పిల్లలకు అర్థమౌతున్నదా, లేదా అనేది ఎట్లా తెలుస్తుంది? ప్రాథమిక స్థాయిలో చదవటం, వ్రాయటం తప్పనిసరి. నోట్‌బుక్స్ లేకుండా ఇదెట్లా సాధ్యం? ప్రాథమిక స్థాయిలో ఖచ్చితంగా చదవటం, వ్రాయటం రావాలి. లేదంటే 5వ తరగతి పాసై పై తరగతులకు ఎట్లా వెళతారు? చాలామంది విద్యార్థులు బడులు మానేస్తున్నారు. తిరిగి ఆ విద్యార్థులను బడులలో చేర్పించటం కోసం తిరిగి బడికి పథకం, మరల బడికి పథకం, చదవుల పండుగలు పెడుతున్నారు. ఇవి ఎందుకు నిర్వహిస్తున్నారు? మంత్రిగారు జవాబులో విద్యార్థులు బడి మానేయటంలేదని చెప్పిన మాట వాస్తవం కాదు.

శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, పాఠశాల విద్యాశాఖద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ సరఫరా చేయటంలేదు. సభ్యుల ఆవేదనను అర్థంచేసుకోగలను. నోట్ పుస్తకాలు లేనంతమాత్రాన పిల్లలందరూ డ్రాప్ అవుట్ అవుతారని, వారందరికీ ఇబ్బంది కలుగుతుందనే వారి ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇతర యాజమాన్యాలద్వారా నడుపబడుతున్న పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలు పంపిణీచేసే

పథకం ఏదీ ప్రభుత్వంవద్ద లేదు. అటువంటి ప్రతిపాదన విద్యాశాఖ పరిశీలనలో కూడా లేదు. సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్స్‌లోని విద్యార్థులకు వారు నోట్‌పుస్తకాలను సరఫరా చేస్తున్నారు. బీదరికంవలన పిల్లలు మధ్యలో చదువులు ఆపేస్తున్నారని గౌరవసభ్యులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్, బి.సి. సంక్షేమ హాస్టల్స్‌లో ఉండే పిల్లలకు మాత్రమే నోట్ పుస్తకాలు సప్లై చేస్తుంది. విద్యాశాఖ టెక్ట్స్ పుస్తకాలు సరఫరా, మధ్యాహ్న భోజన పథకం అమలుచేస్తోంది. హాస్టల్ బయట ఉండే పిల్లల విషయంలో, ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు సంబంధించి ఆయా శాఖలే నిర్ణయం తీసుకోవాలి. విద్యాశాఖద్వారా నోట్ పుస్తకాలు ఇవ్వాలనే ప్రతిపాదన ఇంతవరకు విద్యాశాఖలో లేదు. పిల్లలు అక్షరం నేర్చుకోవాలని, ప్రాథమిక స్థాయిలో అక్షరం నేర్చుకున్నదీ, లేనిదీ ఉపాధ్యాయులకు తెలియాలనేది వారు తెలియచెప్పటం జరిగింది.

ఈ సంవత్సరం పిల్లలకు గుణాత్మకమైన విద్యను అందించాలనే ఆలోచనతో Children's Language Improve Programme అనే కార్యక్రమం ఈ సంవత్సరం మొదలుపెట్టటం జరిగింది. ఇందులో భాగంగా కేవలం ఈ సంవత్సరం కోసం స్లో లెర్నర్స్ కోసం, చదువులో బాగా వెనుకబడి ఉండే పిల్లల కోసం ఒక్కొక్కరికి 2 నోట్ బుక్స్‌ను అందచేయటం జరిగింది. జిల్లాల్లో మొత్తం 50,000 నోట్‌బుక్స్ సర్వశిక్ష అభయాన్‌క్రింద ఇవ్వటం జరిగింది. పాఠ్యపుస్తకాలు అన్నీ మేము అందరికీ సరఫరా చేశాము. ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు కూడా పాఠ్యపుస్తకాలు ఇవ్వటం జరుగుతోంది. రెండవ ప్రశ్నగురించి వారు మెన్షన్ చేశారు. పిల్లలు చదువుకు స్వస్తి చెప్పకపోతే ఇన్ని కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ఎందుకు తీసుకుంటున్నారని అడిగారు. ఈరోజు ప్రభుత్వ పాఠశాలలు ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు నోట్ పుస్తకాలు సరఫరాచేయకపోవటంవలన విద్యార్థులు మధ్యలో పాఠశాలలకు వెళ్లటం మానుకుంటున్నారనేది మాత్రం నిజం కాదు. నేను విద్యాశాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు మన పాఠశాలల్లో డ్రాపౌట్స్ రేటు ఎక్కువగా ఉండేది. అయితే గత 21 నెలల్లో సర్వ శిక్ష అభయాన్ అమలుచేయటంవలన డ్రాపౌట్స్ రేటు మొత్తం మీద గణనీయంగా తగ్గించటం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 7% పైబడి ఉన్న డ్రాపౌట్స్ రేటు 4.29%నకు తగ్గించగలిగాము. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మనం చాలా మెరుగ్గా ఉన్నాము. అయితే మన ప్రక్కన ఉన్న రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకలలో డ్రాపౌట్స్ రేటు ఇంకా తక్కువగా ఉన్నది. వచ్చే ఏడాది తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సరసన చేరేదానికి అన్నివిధాలుగా ప్రయత్నించి డ్రాపౌట్స్ సంఖ్యను తగ్గిస్తాము. వాస్తవానికి ఈ ప్రశ్న నాది కాదని గౌరవసభ్యులు ఒప్పుకున్నారు. కాని ప్రశ్న నాకు వేశారు కాబట్టి నావద్ద ఉన్న సమాచారాన్ని విద్యాశాఖ తరపున చెప్పాను. వేరే సమాచారం ఏదైనా కావాలంటే సంబంధిత శాఖకు ప్రశ్న రూపంలో వేసినట్లయితే సమాధానం వస్తుంది.

శ్రీ ఎల్. రాజారావు: అధ్యక్షా, పాఠ్యపుస్తకాలు లేనందువల్ల విద్యార్థులు బడి మానేస్తారనేది నాకు తెలుసు. నేను టీచర్‌గా పనిచేశాను. మధ్యాహ్న భోజన పథకం పెట్టారు. భోజనం కోసమని పిల్లలు బడికి వెళతారు. ఆవిధంగా బడికి వెళ్లే పిల్లలకు టీచర్స్ పాఠాలు చెప్పేవారు. పిల్లలకు పాఠాలుచెప్పి హోమ్ వర్క్ ఇస్తారు. నోట్‌బుక్స్‌లేనందువలన ఆ హోమ్‌వర్క్ చేయలేరు. హోమ్‌వర్క్ చేయకపోతే టీచర్ దండిస్తాడనే ఉద్దేశ్యంతో ఆ పిల్లలు బడికి వెళ్లటంలేదు. చాలామంది విద్యార్థులు ఆ కారణంచేత బడికి వెళ్లటంలేదు. నిర్బంధ ప్రాథమిక విద్యను ఏవిధంగా అమలుచేస్తారు? ఎస్.సి., ఎస్.టి., బి.సి. వర్గాలకు చెందిన పేదలు పేదరికం మూలంగా, పనిదొరకని కారణంవలన వలసలుపోతున్నారు. పిల్లలు మరల బడికి పోవాలంటే, ప్రాణాలతో ఉండాలంటే వేసవి కాలంలో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలుచేయాలి. గతంలో వేసవి కాలంలో కూడా ఈ పిల్లలకు భోజనం అందించే సదుపాయం ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం దానిని అమలుచేయమని

అంటున్నారు. దానిని తిరిగి అమలుచేస్తారా, లేదా? ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, బి.సి. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఏదైనాకావచ్చును, ఈ వార్షిక సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు నోట్ పుస్తకాలు సరఫరా చేయటం కోసం ఈ వార్షిక సంవత్సరంలో నిధులు కేటాయిస్తారా, లేదా?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, సభ్యులకు నేను ముందుగానే మనవిచేయటం జరిగింది. విద్యాశాఖ ప్రధానంగా పాఠ్యపుస్తకాలను మాత్రమే సరఫరాచేస్తోంది. పిల్లల సౌకర్యార్థం మధ్యాహ్న భోజన పథకం అమలుచేస్తున్నాము. వలసలు వెళ్లేవారికి అందుబాటులో ఉండేవిధంగా వారికి ఆల్టర్‌నేటివ్ స్కూల్స్ ఇస్తున్నాము. బోట్ స్కూల్స్ అనే కాన్సెప్ట్ ప్రయోగాత్మకంగా మొదలుపెట్టాము. ఎక్కడ పిల్లలు ఉంటే చదువు అక్కడకే వెళ్లాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది.
ఉ.10.40

అధ్యక్షా, నోట్ పుస్తకాలు మాత్రం మేం సరఫరా చేయడం లేదు. అంటే ఎస్‌సి/ఎస్‌టి/బిసి విద్యార్థులకు నోట్ పుస్తకాలను వారి వారి సంక్షేమ శాఖలు హాస్టళ్లలో వుండేవారికి సరఫరా చేస్తున్నారు. బయట వుండి చదువుకునే విద్యార్థులకు కూడా ఆయా శాఖలే సరఫరా చేయాలనేది ఇక్కడ ఆలోచన. విద్యాశాఖ తరఫునుండి అటువంటి ఆలోచన ప్రస్తుతానికి లేదు.

**(ఈ సందర్భంగా సి పి ఎం మరియు సిపి ఐ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ ఎమ్.ఎ.గఫూర్ మరియు శ్రీ జి.దేముడు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించవలసిందిగా డిమాండ్ చేశారు.)**

అధ్యక్షా, మధ్యాహ్న భోజనం గురించి సభ్యులు చాలా ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం కరువు పరిస్థితుల దృష్ట్యా పెద్దలకు పనులు లేకపోవడం వల్లపాఠశాలలో విద్యార్థుల డ్రాపవుట్స్‌ను తగ్గించాలన్న ఆలోచనతో బడికి వెళ్లే పిల్లలకు మధ్యాహ్న భోజనం కొనసాగించాలన్న అందరి కోరిక మేరకు దానిని కొనసాగించడం జరిగింది. అయితే ఈ సంవత్సరం అలా ఎవరూ కోరలేదు. అయినా ఈ వేసవిలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించేందుకు తప్పకుండా పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

## గ్రామీణ ప్రాంతాలలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కి నష్టాలు

ప్రశ్ననెం. 197( 4879)

శ్రీ ఎస్.శైలజానాధ్(సింగనమల) – గౌరవనీయులైన సహకార, రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. గ్రామీణ ప్రాంతాలల ఎపిఎస్ఆర్‌టిసి నష్టాలలో నడుస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. సింగనమల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో నష్టాలను అధిగమించడానికి వీలుగా మినీ బస్సులను ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఇ. అయితే, ఆ వివరాలు ఏమిటి?

**సహకార, రవాణా శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ)ః**

అ. అవునండీ.

ఆ. అవునండీ.

ఇ. ప్రస్తుతం గుత్తి డిపోకు ఎపి 29టి-6701 అనే మినీ బస్సును కేటాయించడమయింది. అద్దె పథకం ప్రాతిపదికన నడుస్తున్న ఈ బస్సు గుత్తి, అనంతపురం, పమిడి వయా గార్లదిన్నె మార్గంలో నడుపుతున్న ఈబస్సు సింగనమల నియోజకవర్గం ద్వారా వెళుతున్నది. ప్రయాణీకుల సౌకర్యార్థం సదరు మార్గంలో మరో రెండు మినీ బస్సులను ప్రవేశపెట్టే ప్రతిపాదన కూడా ఉన్నది.

డా. ఎస్.శైలజానాధ్ః అధ్యక్షా, మంత్రి గారు అన్నింటికీ అవునని సమాధానం ఇచ్చారు. అసలు ఈ ప్రశ్న ఎందుకు వచ్చిందంటే చాలా వరకు ఇంటీరియర్ విలేజెస్‌లో సర్వీస్‌లు క్యాన్సిల్ చేయడం వల్ల విద్యార్థులకు, రైతాంగానికి కష్టమౌతుందని కంప్లెయింట్ రావడం వల్ల, ఆర్ టి సి వారు ఆయా రూట్లలో బస్సులు నడపడం వల్ల నష్టాలు రావడం జరుగుతుందని చెప్పడంతో ఆందోళనలు చేయడం, లేకపోతే భంగపోవడం జరిగింది. నష్టాలు వస్తున్న మాట వాస్తవమే. అయితే ఈ నష్టాలు ప్రధానంగా గతంలో ప్రభుత్వాలు చేసిన అనేక తప్పుల వల్ల మరియు సీట్ ఆకుపెన్సీ పెరగకపోవడం వల్ల. అందుకే సీట్ ఆకుపెన్సీ పెంచుకునేదానికి చర్యలు చేపట్టాలి. అదేవిధంగా స్థానికంగా వున్న ఆటోరిక్షాల ధాటికి తట్టుకునే విధంగా మినీ బస్సులు రన్ చేసినట్లయితే పెట్రోల్, డీజిల్ కన్‌జమ్షన్ కూడా తగ్గుతుంది. సీట్ ఆకుపెన్సీ కూడా పెరుగుతుంది. మండలాలలో తిరిగే బస్సులకు ఖచ్చితంగా లాభాలు వస్తాయి. మంత్రి గారు గుత్తి రోడ్ నుంచి అనంతపురం వరకు గల రూట్ బస్‌గురించి చెప్పారు. ఎన్ హెచ్ 7 లో కూడా ఒక మినీ బస్ వేసి నా నియోజకవర్గంలో గుండా పోదు అంటే చాలా అన్యాయం. నష్టాలలో వున్న రూట్లలో మినీబస్సులను దాదాపు ప్రైవేట్ ఆపరేటర్లు నడిపేవిధంగా నడిపే ఆలోచన ఏమైనా వుందా? మినిమం ఐదు సర్వీసులను నా నియోజకవర్గంలో నడిపితే ఖచ్చితంగా లాభాలు వస్తాయని చెబుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, సభ్యులువారి నియోజకవర్గంలో ఐదు బస్సులు కావాలన్నారు. వారు చెప్పింది పరిశీలనలో వుంది. అంటే ఇప్పుడు రెడీగా వారికి రెండు మినీ బస్సులు వేస్తామన్నారు. ఆల్‌రెడీ నిన్ననే ఒక బస్సు వేశారని నాకున్న సమాచారం. గౌరవ సభ్యులు చెప్పినట్లు వారి ఏరియాకే రెండు మినీబస్సు లు కావాలని అడుగుతున్నారు. మిగిలినది పరిశీలిస్తాము.

మిస్టర్ స్పీకర్ః శ్రీ రాజయ్య గారూ, ఈ రోజు మీ పుట్టిన రోజు...... మీ పుట్టిన రోజు సందర్భంగా మీకు సభ తరఫున శుభాకాంక్షలు. శ్రీ సి హెచ్ వెంకట రావు గారూ, ఈ రోజు మీరు కూడా పుట్టిన రోజు....... మీ పుట్టిన రోజు సందర్భంగా సభ తరఫున మీకు శుభాకాంక్షలు.

## ఎం.సి.హెచ్.కి ప్రభుత్వం వృత్తి పన్నును, ఆస్తి పన్ను బకాయిలను చెల్లించుట

ప్రశ్న నెం. 198(4842)

శ్రీ జి. కిషన్ రెడ్డి – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ.	20004-05, 2005-06	సంవత్సరాలకు వృత్తి పన్నును, ప్రభుత్వ భవనాలపై ఆస్తిపన్నును ప్రభుత్వం హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్‌కు చెల్లించాల్సివున్న విషయం వాస్తవమేనా?

ఆ.	అయితే, వివిధ ఖాతాల క్రింద హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్‌కు ప్రభుత్వం చెల్లించవలసివున్న మొత్తం ఎంత?

ఇ.	రాష్ట్రంలోని ఇతర మునిసిపల్ కార్పోరేషన్లు, మునిసిపాలిటీలకు చెల్లించవలసిన మొత్తం ఎంత? ఆ మొత్తాలను ఎప్పటిలోగా చెల్లించడం జరుగుతుంది?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి(శ్రీ కోనేరురంగారావు)ః**

అ.	లేదండీ.

ఆ.	ప్రభుత్వం 2004-05, 2005-06 సంవత్సరాలకు వృత్తిపన్ను పరిహారం, ప్రభుత్వ భవనాలపై ఆస్తిపన్ను క్రింద బడ్జెట్‌లో కేటాయించిన పూర్తి మొత్తాలను హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్‌కు విడుదల చేసింది.

ఇ.	2005-06 సంవత్సరంలో వృత్తిపన్ను పరిహారం క్రింద బడ్జెట్‌లో కేటాయించిన రు. 91.21 కోట్లకు గాను రు. 83.58 కోట్ల మొతాన్ని అన్ని మునిసిపకార్పోరేషన్లు, మునిసిపాలిటీలకు విడుదల చేయడమయింది.

2005-06 సంవత్సరంలో ఆస్తిపన్ను పరిహారం క్రింద బడ్జెట్‌లో కేటాయించిన రు. 16.09 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. మిగతా మొత్తాల విడుదల ప్రాసెస్‌లో వుంది.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, హైదరాబాదు సిటీని ఈ రోజు ఇంటర్నేషనల్ సిటీగా డెవలప్ చేస్తున్నామని ప్రభుత్వం చెప్పడం కూడా మనం వింటున్నాము. ఈ రోజు హైదరాబాదు సిటీలో డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ చేపట్టడంలో MCH మరియు వాటర్‌వర్క్స్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. అయితే ఇవి రెండూ కూడా నిధులు లేక ఇబ్బందిపడుతున్నాయి. నిధులు లేక ఆ శాఖల్లో పనులు కుంటుపడుతున్నాయి. అందుకే మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం రెస్పాన్సిబిలిటీ తీసుకోవాల్సిన అవసరముంది. ఈ రోజు MCH కి సొంత నిధులున్నాయన్న సాకుతో ప్రభుత్వం తన బడ్జెట్‌లో హైదరాబాదు సిటీకి నయాపైస కూడా ఇవ్వకపోగా ప్రొఫెషన్ ట్యాక్స్ మరియు ప్రాపర్టీ ట్యాక్సులతో పాటు ఎలాంటి ఎయిడ్ కూడా ప్రభుత్వం ఈ సంవత్సరం ఇవ్వలేదు. ఈ రోజున హైదరాబాదు సిటీలో అనేక కమర్షియల్ కాంప్లెక్సులు, మల్టిప్లెక్సులతో పాటు కొత్త కొత్త అపార్ట్‌మెంటులు కూడా వెలుస్తున్నాయి. వాటన్నిటికీ కూడా అవసరమైన నీటి సరఫరా తదితర పౌర సదుపాయాలు కల్పించవలసిన అవసరమున్నది. అంతే కాక ఈ రోజు రూరల్ ఏరియాస్ నుండి వేలాది సంఖ్యలో పేదప్రజలు తరలివస్తున్నారు. దానివల్ల నగరంలో కొత్త కాలనీలు, స్లమ్స్ కూడా రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో హైదరాబాదు నగరానికి రావలసిన డబ్బులు ప్రభుత్వం ఇవ్వకుండా వుండడం వల్ల అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. గతంలో ప్రభుత్వం వాటర్ వర్క్స్‌కు పైప్‌లైన్ల నిర్మాణం కోసం ప్రతి సంవత్సరం రు. 51 కోట్ల ఎయిడ్ ఇచ్చేది. 2004-05 సంవత్సరానికి దీనిని ఇవ్వలేదు. అదే విధంగా ప్రభుత్వం గత సంవత్సరం ఏమి చేసిందంటే MCH కి ఇవ్వవలసిన నిధులను ఫస్ట్ టైం వాటర్ వర్క్స్‌కి మళ్లించింది. ప్రొఫెషన్ ట్యాక్స్ మరియు ప్రాపర్టీ ట్యాక్స్ ఈ రెండింటినీ కలిపి సుమారు రు. 51 కోట్లు కలిపి వాటర్ వర్క్స్‌కి మళ్లించి MCH కి అన్యాయం చేశారు. ఇది ఎట్లా వుందంటే పేద వారిని కొట్టి బీద వారికి పెట్టినట్లుంది. MCH కి రావలసిన డబ్బులను వాటర్ వర్క్స్‌కి ఇచ్చారు. అదేవిధంగా 2004-05లో కూడా ప్రొఫెషన్ ట్యాక్స్ మరియు ప్రాపర్టీ ట్యాక్స్ కలిపి సుమారు రు. 51 కోట్లు MCHకి ఇవ్వకుండా వాటర్ వర్క్స్‌కి ఇచ్చామని చెబుతున్నారు.

అది కూడా MCHకి ఇవ్వాల్సిన అవసరముంది. అదేవిధంగా R&B నుండి కూడా MCH కి సుమారు రు. 20 కోట్లు రావలసి వుంది. అదేవిధంగా ఎమ్ ఆర్ టి ఎస్ ప్రాజెక్టుకు సంబంధించి ఏదైతే వుందో దాని నుంచి 2004-05లో రావలసిన రు. 26 కోట్లకు గాను రు. 13 కోట్లు మాత్రమే ఇచ్చారు. అదేవిధంగా2005-06లో కూడా రు26 కోట్లకు గాను రు. 13 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఈ రెండు సంవత్సరాలకు సంబంధించి మొత్తం రు. 26 కోట్లు రావలసివుంది. అదేవిధంగా ఈ ప్రొఫెషన్ ట్యాక్స్ మరియు ప్రాపర్టీ ట్యాక్స్‌లకు సంబంధించి 2001-02లో రు. 44 కోట్లకు గాను రు. 28 కోట్లే ఇచ్చారు. 2002-03లో రు. 53 కోట్లకు గాను రు. 39 కోట్లే ఇచ్చారు. ఈ రకంగా హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్‌కే కాదు రాష్ట్రంలోని వివిధ మునిసిపాలిటీలకు కూడా ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు. ఉదాహరణకు మచిలీపట్నం మునిసిపాలిటీని తీసుకుంటే ప్రొఫెషన్ ట్యాక్స్ మరియు ప్రాపర్టీ ట్యాక్స్ క్రింద కోట్లాది రూపాయలు మచిలోపట్నం మునిసిపాలిటీకి రావాలి. ఈ రకంగా రాష్ట్రవ్యాప్తంగా వున్న మునిసిపాలిటీలలో కూడా 2004-05, 2005-06 సంవత్సరాలకు సంబంధించి ఎంత ఇవ్వాలి, ఇప్పటి వరకు ఎంత ఇచ్చారు? ఇంకా ఎంత ఇవ్వాలి? బాకీవున్న మొత్తాలను ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు పేదవారికి కొట్టి బీద వారికి పెడుతున్నారని అన్నారు. అది నాకు అర్థం కాలేదు. పేద వారు, బీద వారు ఒకటే. అందులో తేడా ఏమీ లేదు. అయితే అధ్యక్షా, మంచినీటి సరఫరాకి కావలసివచ్చినందున కొంత మినహాయింపు జరిగింది. ఎక్కడ అంటే మంచినీటిసమస్య పరిష్కారం కావాలి కనుక వాటర్ వర్క్స్‌కి రు. 50 కోట్ల రూపాయలు రెండు దఫాలుగా ఇవ్వడం జరిగింది. అది కూడా ప్రజలకు సంబంధించి మంచినీరు ఇచ్చే సందర్భంలో జరిగింది తప్ప దానిని డైవర్ట్ చేసి వేరే కార్యక్రమాల కోసం కాని వేరే వర్క్స్ కోసం కాని ఇవ్వడమనేది జరగలేదు. అందుచేత వారికి అన్ని వివరాలు తెలియజేస్తాను. రాష్ట్రంలో వున్న ప్రభుత్వ భవనాలలో2881 MCHవి. ప్రభుత్వ భవనాలపై చెల్లించవలసిన ఆస్తి పన్ను మొత్తం 2004-05లో రు. 123.76 కోట్లు. 2005-06 సంవత్సరంలో చెల్లించవలసినది రు. 144.03 కోట్లు.
ఉ.10.50

అలాగే 2004-05 వ సంవత్సరంలో చెల్లించవలసిన ఆస్తి పన్ను రూ. 19.21 కోట్లు, 2005-06 లో చెల్లించవలసిన ఆస్తి పన్ను రూ. 31.23 కోట్లు . రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పోరేషన్స్, మున్సిపాలిటీస్‌కు చెల్లించవలసిన ఆస్తిపన్ను, వృత్తి పన్ను వివరాలు ఈవిధంగా వున్నాయి. ఇక బకాయిలంటే, ఆ రూ. 50 కోట్లు తప్ప ఎవ్వరికీ కాడా బకాయిలు లేవు. వాళ్లకు రావలసిన ఆస్తి పన్ను, వృత్తి పన్నులను మేము రిలీజ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

హైదరాబాదులో వున్న ప్రభుత్వ భవనాలు 792 . ఈ భవనాలపై ప్రభుత్వం కార్పోరేషన్‌కు చెల్లించవలసిన ఆస్తి పన్ను రూ. 19.72 కోట్లు . 2004-05 లో చెల్లించిన ఆస్తి పన్ను రూ. 5.17 కోట్లు . 2005-06 లో చెల్లించిన ఆస్తి పన్ను రూ. 19.17 కోట్లు . వృత్తి పన్నుకు సంబంధించి ప్రభుత్వం ఎంసిహెచ్‌కు చెల్లించవలసిన మొత్తం రూ. 46.7కోట్లు . 2004-05 లో చెల్లించిన మొత్తం రూ. 10 కోట్లు , ఇది ఆ యాభై కోట్ల రూపాయల బకాయికి సంబంధించే చెల్లించాం . అదే విధంగా 2005-06 లో చెల్లించిన మొత్తం రూ. 46.77 కోట్లు . ఈవిధంగా కార్పోరేషనుకు రావలసిన మొత్తం కూడా మేము చెల్లించడం జరిగింది. ఎంసిహెచ్‌కు సంబంధించిన ఆస్తి పన్ను, ఆస్తి పన్ను అంటే ఇక్కడ అది ప్రైవేటు భవనాలపై పన్ను . దీంట్లో 2004-05 లో వసూలైన మొత్తం 166.41 కోట్లు, ఎరియర్స్ రూ. 65.59 కోట్లు . ఇది కూడా వసూలు చేస్తున్నారు. మార్చి

ఆఖరికి లేదా ఏప్రిల్ నెలలో వసూలు చేస్తారు. 2005-06 లో ఇప్పటి వరకు వసూలైన మొత్తం రూ. 166 కోట్లు . బ్యాలెన్స్ మొత్తం రూ. 72 కోట్లు . ఇది కూడా ప్రాసెస్‌లో వుంది, తప్పకుండా వసూలు చేస్తారు. ఇవి ఎంసిహెచ్‌కు సంబంధించిన వివరాలు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మొన్న కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ అయింది, దానికి రూ. 43 కోట్ల ఎంసిహెచ్ డబ్బును ఖర్చు పెట్టారు. అటువంటపుడు ఎంసిహెచ్‌కు కొంత సహాయం చేయాలి కదా ! ఎంసిహెచ్‌కు కొంత ఎయిడ్ ఇవ్వాలి. ఇవ్వవలసిన డబ్బును తీసుకెళ్లి వాటర్ వర్క్స్‌కు , ఇతర పనులకు మళ్లిస్తే ఎలా? వాటర్ వర్క్స్ కు ఇంతకు ముందు ఎయిడ్ ఇచ్చేవారు. నీరు కలుషితమవుతున్న సందర్భంలో పైపు లైన్ మార్చడానికి కూడా ఇప్పుడు నిధులు లేవు. వేసవి వస్తోంది, హైదరాబాదులో నీటి సమస్య ఎదురవుతోంది. గతంలో ఎప్పుడో పెట్టుకున్న బాండ్స్‌ను రిలీజ్ చేసుకుని ఖర్చు పెట్టుకునే పరిస్థితి మొట్టమొదటి సారిగా ఈనాడు ఎంసిహెచ్‌లో ఏర్పడింది. అటువంటి ఆర్థిక పరిస్థితి ఏర్పడింది. ఈనాడు సిబ్బంది కొరత, నిధుల కొరత వుంది. ప్రొఫెషనల్ ట్యాక్స్, ప్రాపర్టీ ట్యాక్స్ కు సంబంధించి ప్రభుత్వం ఎంసిహెచ్‌కు 2001-02 లో ఇవ్వవలసింది రూ. 44 కోట్లు అయితే రూ. 28 కోట్లు ఇచ్చారు, 2002-03 లో రూ. 43 కోట్లుంటే రూ. 39 కోట్లు ఇచ్చారు. అదేవిధంగా ఆర్ అండ్ బి నుంచి ఎంసిహెచ్ కు రూ. 20 కోట్లు రావాలి. అది కూడా రియాంబర్స్‌మెంటు చేయడం లేదు . ఎంసిహెచ్ కు చాలా కష్టంగా వుంది, నగరలో రోడ్లు వేయలేనటువంటి పరిస్థితి వుంది. కలుషితమైన నీరు వస్తుంటే కనీసం పైపు లైను మార్చలేనటువంటి పరిస్థితి వుంది. స్టేటుగ వర్నమెంటు నుంచి ఎంఆర్‌టిఎస్ కు రూ. 26 కోట్లు రావాలి. మున్సిపల్ మినిస్టర్‌గారు ఈ విషయాలన్నింటినీ చెప్పడం లేదు.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఆర్ అండ్ బి ఇవ్వవలసిన రూ. 20 కోట్లలో రూ. 18 కోట్లు రిలీజ్ చేశారు. ఆ ఎమౌంటు ఎంసిహెచ్‌కు వచ్చింది. ప్లీనరీ జరిగినపుడు ఏదో చేశారన్నారు. పబ్లిక్ పర్పస్ కోసమే ఉపయోగించామే తప్ప ప్లీనరీ కోసం, కాంగ్రెస్ పార్టీ కోసం కాదు. కిషన్ రెడ్డిగారు చెప్పినంత సంక్షోభం ఎంసిహె చ్‌లో లేదు. కార్పోరేషన్ కార్యక్రమాలన్నీ కూడా మంచిగా జరుగుతున్నాయి. ఆ విషయం కార్పోరేషన్ పరి ధిలో వుండే గౌరవ సభ్యులందరికీ తెలుసు . ఒక గుడ్ న్యూస్ ఏమంటే ఎంసిహెచ్‌కు జెఎన్‌యుఆర్ఎం నుంచి రూ. 147 కోట్లు శాంక్షన్ అయ్యాయి. తొందరలో ఆ డబ్బు వస్తుంది . అనేక సోర్సెస్ నుంచి నిధులు రావడా నికి అవకాశం వుంది, రాబోతున్నాయి. వారు ఆందోళన చెందినంత పరిస్థితి మాత్రం కార్పోరేషనులో లేదు. కార్పోరేషన్ ద్వారా జరగవలసిన కార్యక్రమాలన్నీ కూడా సజావుగా జరుగుతున్నాయి, భవిష్యత్తులో కూడా జరు గుతాయి. ఎరియర్స్ మాత్రం లేవు. వృత్తి పన్ను, ఆస్తి పన్ను వసూలు చేయడం జరుగుతోంది, ఇంకా వసూలు చేయవలసింది వసూలు చేస్తున్నారు. రూ .. 50 కోట్ల విషయానికి వస్తే, ఆనాడు వాటర్ వర్క్స్ ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది కాబట్టి ఇచ్చాం, అది కూడా కార్పోరేషన్‌కు సంబంధించి గనుక . కార్పోరేషన్ ద్వారా ప్రజలకు మంచినీటి సరఫరా చేయడానికి సంబంధించింది గనుక మేము ఆవిధంగా నిధులు ఖర్చు పెట్టారు, నిధులను డైవర్ట్ చేయలేదని మనవి చేస్తున్నాను. అదే విధంగా హౌసింగ్‌కు రూ. 450 కోట్లు, ఫ్లైఓవ ర్స్‌కు రూ. 66 కోట్లు ఖర్చు పెడుతున్నాం .

(ఈ సందర్భంగా సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ – స్టేటు గవర్నమెంటు ఫండింగ్ గురించి చెప్పండి – అని అన్నారు.)

ఏ కార్యక్రమమైనా స్టేటు గవర్నమెంటు ద్వారానే జరుగుతోంది కిషన్ రెడ్డిగారూ . ఏ కార్యక్రమం జరిగినా స్టేటు గవర్నమెంటు షేర్ 15 శాతం తప్పకుండా ఇస్తున్నారు. అది వారు తెలుసుకోవాలి. అన్ని పనులకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తోంది. ఆ కార్యక్రమాలు పూర్తి చేయడానికి వెనక్కిపోవడం లేదు. వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. కార్యక్రమాలన్నీ కూడా మంచిగా జరుగుతున్నాయి, జరుగుతాయి కూడా . ఇంకా కావలసిన నిధులు ఇచ్చి చేయవలసిన కార్యక్రమాలు చేస్తున్నాం . ఆ కొరత వుండదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## కోరుకొండలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధి

ప్రశ్న నెం.**199(5321-ఏ )**

**శ్రీ సిహెచ్. రవీంద్ర** (బూరుగుపల్లి) – గౌరవనీయులైన పంచాయతీరాజ్, దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) 1948, ఎస్టేట్స్(రద్దు, రైత్వారి మార్పు) చట్టం క్రింద 1952 లో కోరుకొండలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కోసం
ప్రభుత్వానికి అప్పగించిన 1614.55 ఎకరాల భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉన్నదా?

ఆ) అయితే, ఆ భూముల నుండి పొందిన వార్షిక ఆదాయం ఎంత?

ఇ) ఆ ఆదాయంతో సదరు దేవాలయం అభివృద్ధి కోసం ఇప్పటి వరకు తీసుకున్న చర్యలేమిటి?

**పంచాయతీరాజ్, దేవాదాయ శాఖ మంత్రి(శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి ) ః**

అ) అవునండీ

ఆ) 1952 వ సంవత్సరంలో సదరు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. ఎస్టేటు రద్దు చట్టంలోని నిబంధనల ననుసరించి
1368 నుండి ప్రతి ఫసలికి రూ. 4414.12 పైసల చొప్పున టాస్డిక్ భత్యాన్ని నిర్ధారించడమయింది. ఈ భత్యాన్ని రెవెన్యూ
అధికార వర్గాలు 1986 వరకు దేవస్థానానికి చెల్లించడం జరిగింది. దరిమిలా సంవత్సరాల కోసం సదరు మొత్తాలను చెల్లించ
వలసిందిగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టరును కోరడం జరిగింది.

ఇ) దేవాలయం ఆదాయం రూ. 4.75 లక్షలు మాత్రమే . ఈ మొత్తాన్ని దేవాలయ నిర్వహణకు మాత్రమే ఖర్చు చేయడమవు
తున్నది. ఈ స్వల్ప మొత్తంతో ఎలాంటి అభివృద్ధి పనులను చేపట్టడం జరుగలేదు.

శ్రీ ఆర్. సూర్యప్రకాశ్‌రావు (రాజమండ్రి)ః అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ లో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చాలా పురాతనమైన దేవాలయం . 13 వ శతాబ్దంలో రెడ్డి రాజులు ఈ దేవాలయానికి 1614.55 ఎకరాల భూమిని ఇచ్చారు. రాష్ట్రంలోని సింహాచలం దేవస్థానం, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానాలు ఈనాడు ఎంతో దేదీప్యమానంగా వెలుగుతున్న సందర్భంలో కోరుకొండలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చాలా జీర్ణావస్థలో వున్న విషయం గౌరవ మంత్రిగారి దృష్టికి వచ్చిందని అను

కుంటున్నాం . అక్కడ ఇచ్చిన భూమిని ఇంచుమించు 72 మంది సేవకులకు ఇవ్వడం జరిగింది. ఎంతో విలువైన ఆ భూములను తీసుకుని ఆ సేవకులు ఎటువంటి సేవలను అందించనటువంటి విషయం గౌరవ మంత్రి గారి దృష్టికి వచ్చిందా? అని మీద్వారా అడుగుతున్నాను.

ఉ.11.00

అలాగే రాష్ట్రంలో 800 ఎకరాల భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, సంవత్సరానికి రు.4414లు ఇస్తుంది. ఇంతకుముందు ఈ భూమి చాలా నిరుపయోగంగా ఉండేది. ప్రస్తుతం పుష్కరం, చాగలనాడు, ఎత్తిపోతలతోబాటు, ముఖ్యమంత్రిగారు చేపట్టిన జలయజ్ఞం పోలవరం కూడా దీనికి దగ్గరలో ఉంది. కోట్లాది రూపాయల ఖరీదైన భూమికి సంవత్సరానికి అంత తక్కువ ఇవ్వడమనేది చాలా దారుణము. 1986 నుండి ఇప్పటి వరకు 20 సంవత్సరాలుగా ఏ విధమైన పరిహారం ఇవ్వకపోవడం వల్ల పూర్తిగా నిర్లక్ష్యానికి గురై, ఆదాయం లేక జీర్ణావస్థకు చేరింది. దీనికి 20 సంవత్సరాల నుండి రావలసిన పరిహారం గురించి రెవిన్యూ మంత్రిగారితో సంప్రదించి చర్యలు తీసుకుంటారని అడుగుతున్నాను. 800 ఎకరాల కోట్లాది రూపాయల విలువైన భూమికి టాస్‌డిక్ అలవెన్సును పెంచే ఆలోచన చేయమని కోరుతున్నాను. దేవస్థానం ఆధీనంలో ఉన్న భూమిని కౌలుదారుల నుండి స్వాధీనపరచుకొని వేలం నిర్ణయించే ఆలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః ఇది 800 కాదు 1614 ఎకరాల 15 సెంట్లు ఉన్న భూమిని ఆనాడు రెడ్డి రాజులు ఇచ్చారు. ఎస్టేట్ అబాలిషన్ యాక్ట్ వచ్చిన తరువాత ఇదంతా గవర్నమెంట్ తీసుకోవడం జరిగింది. ఆ భూమిని పేదవారికి, బలహీన వర్గాల వారికి ఇవ్వడం జరిగింది. వారికి కేవలం 15 ఎకరాల డ్రై ల్యాండ్ ఉంది. అక్కడ ఎకరం రు.24 వేలు ఉంది. ఆనాడు 1967లో ఫిక్స్ చేసింది. 20 సంవత్సరాల నుండి పెంచలేదనేది వాస్తవము. కలెక్టరుగారితో, ప్రభుత్వాధికారులతో మాట్లాడి దానిని ఎన్‌హాన్స్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఇది ఆక్షన్‌లో ఉంది. మూడు సంవత్సరాలకొకసారి 84 బ్యాగ్సు పాడీ వస్తుంది. దేవాలయం పరిస్థితి బాగాలేదని గ్రహించండి. దూపదీప నైవేద్యాలకు తప్పకుండా పెరిగేలా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ సి. హెచ్. రవీంద్రః 20 సంవత్సరాల నుండి రెవిన్యూ రానప్పుడు సంబందిత అధికారులు, మంత్రిగారు తీసుకున్న చర్యలు ఏమిటి? కొల్లేరు ఆపరేషన్ పేరుతో చాలా విలువైన భూములను తీసుకున్న ప్రభుత్వం , చాలా విలువైన భూములను మరల కౌలుదారుల వద్ద నుండి నామ మాత్రపు లీజులో ఉన్న కౌలును ఆక్షన్ పెట్టి, ఆక్షన్ చేసే అవకాశం ఉందని మంత్రిగారు చేస్తారని అడుగుతున్నాను. నామమాత్రం ఉన్న లీజును ఇప్పుడున్న పరిస్థితులలో జీతభత్యాలకు కూడా సరిపోవడం లేదు. పురాతన దేవాలయానికి 1600 ఎకరాలు ఉండి కూడా నామమాత్రంగా వచ్చేలా లేదు. దానిని పెంచే ఉద్దేశ్యము ఉందా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః చాలా స్పష్టంగా చెప్పాను. 1967లో రు.4 వేలు ఫిక్స్ చేశారు. రూపీ వాల్యూ తగ్గిందని నేను చెప్పక్కరలేదు. దానిని ఎన్‌హాన్స్ చేయడానికి ప్రయత్నం చేస్తాను. 1600 ఎకరాలు బడుగు, బలహీన వర్గాల వారి స్వాధీనంలో ఉందని అంటున్నారు. ఒకసారి కలెక్టరుగారితో సంప్రదించి అవకాశం ఉంటే అది ప్రభుత్వం తీసుకోవడానికి వెనుకాడదు. ఆక్షన్ చేస్తున్నాము, నెగోషియేషన్సు కాదు. ఆక్షన్‌లో పాల్గొన్న వారు మరింత విలువ పెంచితే సంతోషము. ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## నిర్వాసిత రైతులకు నష్టపరిహారం

ప్రశ్న నెం .199-ఎ (5327 - టి)

సర్వశ్రీ జి. చిన్నారెడ్డి(వనపర్తి), ఎ.ఇంద్రకరణ్ రెడ్డి(నిర్మల్), జి. గంగారెడ్డి (డిచ్‌పల్లి)- గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. సాగునీటి పారుదల శాఖ 2001లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన కాలవ్యవధి ముగిసిన అనేక భూసేకరణ కేసుల
అప్పీళ్లను సుప్రీంకోర్టులో దాఖలు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ. చెల్లింపు విషయంలో జాప్యం చేయడానికి సంబంధించి ఎలాంటి న్యాయాభిప్రాయం తీసుకోకుండా పరిమితి ముగిసిన 4-5
సంవత్సరాల తరువాత ఈ అప్పీళ్లను దాఖలు చేసిన విషయం వాస్తవమేనా?

ఇ. 3-4 సంవత్సరాల క్రిందట ఈ అప్పీళ్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం, నిర్వాసిత రైతులకు ఎలాంటి నష్టపరిహారం
చెల్లించనందువల్ల వారు అనేక ఇక్కట్లు పడుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ. అనధీకృత అప్పీళ్లకు బాధ్యులైన అధికారులపైన అదే విధంగా కోర్టులలో నష్టపరిహారాన్ని డిపాజిటు చేయడంలో జరిగిన
అనుచిత జాప్యానికి సంబంధించి ఏదేని ఎసిబి దర్యాప్తును ఆదేశించడం జరిగిందా?

ఉ. అధికారుల ఇష్టానుసార, అనధీకృత చర్యల వల్ల వడ్డీ ఛార్జీలకు సంబంధించి ప్రభుత్వానికి వాటిల్లిన భారీ నష్టాన్ని అంచనా
వేయడానికి ఏదేని మదింపు చేయడం జరిగిందా?

**భారీసాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ.2001లో (17) ఎస్ఎల్పిలను దాఖలు చేయడమైంది. వీటిలో రెండు ఎస్ఎల్పిలను సకాలంలోనూ, మిగిలిన వాటిని 1
నుండి రెండున్నర సంవత్సరాల ఆలస్యంగానూ దాఖలు చేయడం జరిగింది.

ఆ.ప్రభుత్వ ప్రయోజనాలను పరిరక్షించడానికి న్యాయాభిప్రాయాన్ని తగు విధంగా తీసుకుంటూ 1 నుండి 2 బీ సంవత్సరాల జాప్యంతో అపీళ్లను దాఖలు చేయడం జరిగింది. అయితే చెల్లింపులు లేదా ఇతర విధంగా జాప్యం చేయడానికి మాత్రం కాదు.

ఇ. దాఖలైన 17 ఎస్ఎల్పిలలో 15 ఎస్ఎల్పిలను పరిష్కరించడమైంది. ఇంకా రెండు ఎస్ఎల్పిలు మిగిలి ఉన్నాయి.

పరిష్కరించిన 15 కేసులకు గానూ 10 కేసులలో డిక్రీ మొత్తాలను ఇప్పటికే డిపాజిటు చేయడమైంది. మిగిలిన 5 కేసుల
విషయంలో మంజూరు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

ఈ. ప్రభుత్వ ప్రయోజనాన్ని కాపాడడానికి అప్పీళ్లను అధికారికంగా దాఖలు చేయడమైంది. అందుచేత ఎసిబిచే దర్యాప్తు చేయించె ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఉ.ఈ కేసులన్నింటిలో హెచ్చింపు నూటికి నూరు శాతం కంటే ఎక్కువగా ఉన్నందున, ఈ విషయంలో చట్టపరమైన అంశాలు
కూడా ఇమిడి ఉన్నందున ప్రభుత్వం ప్రస్తుత ఆదేశాలననుసరించి ఈ కేసులన్నింటిలో అప్పీళ్లను దాఖలు చేయడమైంది.
కేసు పరిస్థితుల దృష్ట్యా, సుప్రీంకోర్టులో అప్పీలు చేయడానికి సంబంధించి ఈ అన్ని కేసులలో జాగ్రత్తగా నిర్ణయం
తీసుకోవడమైంది. ఈ నిర్ణయం ఇష్టానుసారంగాగాని , అనధికారికంగా గాని తీసుకున్నది కాదు. పరిస్థితులను పోషకత్వాన్ని
దృష్టిలో ఉంచుకొని మాత్రమే నిర్ణయం తీసుకోవడమైంది.

డా.జి. చిన్నారెడ్డిః గతంలో జరిగిన తప్పులకు, పొరపాట్లకు గౌరవ మంత్రిగారు వారిపైన బాధ్యత వేసుకొని సమాధానం చెబుతున్నారు. ఈ ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టుతో మీకు కూడా ఎక్కువ సంబంధం ఉంది. మీ నియోజక వర్గంలో 16 గ్రామాలకు ముంపుకు గురయ్యాయి. మూడువేల మంది రైతులకు ఇప్పటి వరకు నష్టపరిహారం అందలేదు. 1970లో ల్యాండ్ అక్విజిషన్ జరిగితే 35 సంవత్సరాలుగా ఈనాటివరకు రైతుకు నష్టపరిహారం అందని పరిస్థితి ఉంది. 1999లో హైకోర్టు ఇచ్చిన తీర్పు పైన ఆనాడు ఉండే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలు చేయడానికి ప్రయత్నం చేసింది. సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలంటే లిమిటేషన్ పీరియడ్ ఉంది. 90 రోజులలో అప్పీలు చేయాలి. ఆనాడు ఉండే అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల 90 రోజులలో అప్పీలు చేసుకోవలసిన వారు దాదాపు రెండు సంవత్సరాల తరువాత 2001లో అప్పీలు చేయడం వల్ల ఇవన్నీ కూడా లిమిటేషన్ దాటిపోయిందని సుప్రీంకోర్టు ఏ ఒక్క కేసును అడ్మిట్ చేయలేదు. అన్నిటిని డిస్మిస్ చేశారు. 17 స్పెషల్ లీవ్ పిటిషన్సు ఉన్నాయి. అందులో 15 కేసులు అడ్మిట్ అయ్యాయి, పరిష్కరించబడ్డాయి, దానిలో 10 కేసులకు డిక్రీ మొత్తం డబ్బు డిపాజిట్ చేయడం జరిగింది. ఐదు కేసులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. రెండు స్పెషల్ లీవ్ పిటిషన్లు పరిష్కారం కాకుండా అలాగే ఉన్నాయని అన్నారు. నాకున్న సమాచారం ప్రకారం అన్నీ డిస్మిస్ అయ్యాయి. డిస్పోజ్ బదులు డిస్మిస్ వాడవలసి ఉందని తెలి యచేస్తున్నాను. అన్నిటిలో ఇచ్చిన కంపెన్సేషన్ చాలా తక్కువగా ఉంది.
ఉ. 11.10

ఆనాడు ప్రభుత్వం ఇచ్చినటువంటి కాంపెన్సేషన్ చాలా తక్కువగా ఉంది. డ్రై ల్యాండ్ ఎకరానికి మూడు వందల నుండి అయిదు వందల రూపాయలు, ఐ.డి పొలం (ఇరిగేటెడ్ డ్రై) అయితే 16 వందల నుండి 2400 రూపాయలు, వెట్ ల్యాండ్ అయితే రు. 2500 నుండి రు. 3500 వరకు ఇచ్చారు. చాలా తక్కువ. కోర్టుకు వెళ్లినప్పుడు, డ్రై ల్యాండ్ ఎకరానికి మూడు వందలు ఉంటే, రు. 2400 నుండి రు. 3500 వరకూ ఇచ్చారు. ఐ.డికి రు. 4500 నుండి రు. 6000, వెట్ ల్యాండ్కి రు. 7500 నుండి రు. 11,500 వరకూ ఇవ్వడం జరిగింది. బీద రైతాంగం వాళ్ల ఇళ్లు పోగొట్టుకొని, పొలం పోగొట్టుకొని నిర్వాసితులైనప్పుడు, ముప్పై అయిదు సంవత్సరాలు నిరీక్షణ చేసినా వారికి పేమెంట్ ఇవ్వలేదు. అనాడు ఉన్నటువంటి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇది జరిగింది. 90 రోజులలో వాళ్లు కేసు ఫైల్ చేయకపోవడం వల్ల అన్నీ డిస్మెస్ అయిపోయాయి. హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ ఆనర్ చేసి, ఆ పేమెంట్ చెయ్యాలి కాని ఈరోజుకీ జరగలేదు. 2001

లో డిస్మిస్ అయ్యింది. ఇప్పటికీ 5 సంవత్సరాలు అయ్యింది. అయినా పేమెంట్ జరగలేదు. తక్షణమే పేమెంట్ చెయ్యాలని కోరుతున్నాను. ఏదైతే తప్పుడు సమాచారం క్రింద ఉన్న అధికారులు ఇవ్వడం జరిగితే, ఇది మీకు సంబంధం ఉన్న ప్రశ్న కాబట్టి సంబంధిత ఫైల్స్ తెప్పించుకొని మా అందరికీ చూపిస్తే రైతులకు న్యాయం జరగుతుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నిజామాబాద్ జిల్లాలో 1964 వ సంవత్సరంలో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గారు అదే విధంగా అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి గారి ఆధ్వర్యంలో శంఖుస్థాపన జరిగింది. తెలంగాణాలో ఇది అతి పెద్ద ప్రాజెక్టు. కోర్టు కేసుల విషయాలలో పూర్తి అలసత్వం వహించారని చిన్నారెడ్డి గారు అన్నారు. దానికి సత్వర పరిష్కారం కావాలి, ముప్పై సంవత్సరాలుగా కోర్టులో ఉండి, కేసు పరిష్కారం కాక ఆలస్యం జరుగుతున్నది, ఆ జాప్యాన్ని నివారించాలి. ముఖ్యంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా కాకతీయ కెనాల్, సరస్వతీ కెనాల్, లక్ష్మి కెనాల్, ఫ్లడ్ ఫ్లో కెనాల్, కడియం ఆయకట్టుకు కూడా నీళ్లను అందిస్తున్నారు. ఎన్.టి.పి.సికి కూడా నీళ్లు ఇవ్వడం జరుగుతుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వల్ల 92 గ్రామాలు సబ్‌మెర్జ్ అయ్యాయి. నిజామాబాద్ జిల్లాలో 42, అదిలాబాద్ జిల్లాలో 56 గ్రామాలు సబ్‌మర్జ్ అయ్యాయి. అప్పుడు డ్రై ల్యాండ్‌కు ఎకరానికి మూడు వందల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు స్టార్ హోటల్‌కి వెళ్లి ఇద్దరు, ముగ్గురు ఛాయ్ తాగితే మూడు వందల రూపాయలు అవుతుంది. మూడు వందల రూపాయలంటే రైతుకు చాలా అన్యాయం జరిగింది. సింగిల్ వెట్‌కు పదహారు వందల నుండి నాలుగు వందలు అన్నారు. కొన్ని గ్రామాలలో ఓపెన్ ల్యాండ్ హౌస్‌కి యాభై రెండు రూపాయలు, ఈ విధంగా కాంపెన్సేషన్ చాలా తక్కువగా ఉంది. అప్పుడు కొన్ని గ్రామాలలో అవగాహన లేక, చదువు రాక ప్రొటెస్ట్‌కి వెళ్లలేదు. ముప్పై ఎనిమిది సంవత్సరాల నుండి ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. గత తెలుగుదేశం ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు. రైతులు రాస్తారోకోలు చేశారు అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదు. అప్పుడు రైతులు సెక్షన్ 88 క్రింద మేము ప్రొటెస్ట్ చేసుకోలేదు, మాకు న్యాయం జరిపించండి అంటే డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు పరిశీలిస్తామని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా శ్రీశైలం ప్రాజెక్టుకు అప్పటి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు గారు, ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి గా నాలుగు వందల కోట్ల రూపాయలు చెల్లించడం జరిగింది. అదే పద్ధతిలో ఇక్కడ కూడా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు లోక్ అదాలత్ ద్వారా న్యాయం చెయ్యాలని కోరుతున్నాము. నిజామాబాద్, అదిలాబాద్‌లో 20,391 బెనిఫిషరీస్ ఉన్నారు. వీరికి తక్షణమే న్యాయం చెయ్యాలి. బాల్కొండ మీ కాన్స్‌టిట్యుయెన్సీలో ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని పరిష్కారం చెయ్యాలని కోరుతున్నాను. అదే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి గ్రామాలకు ఆర్.ఆర్ ఫండ్స్ ద్వారా 83 కోట్ల రూపాయలు ఇచ్చి కనీస వసతులు ఏర్పాటు చెయ్యడం జరిగింది. అదే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్‌కు సౌకర్యం కల్పించారు. ప్రభుత్వం కొన్ని భూములకు కాంపెన్సేషన్‌కు ఐడెంటిఫై చెయ్యలేదు. ముఖ్యమంత్రి గారు తప్పకుండా లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చెయ్యాలి, రైతులకు న్యాయం చెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, అడిగిన 5 ప్రశ్నలకు సవివరంగా, సుదీర్ఘంగా సమాధానం ఇచ్చాను. కొంత డబ్బు ఇవ్వలేదు. గతంలో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవం. హుస్నాపూర్ అనే కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు 19.1.2001 డిస్పోస్ చేసి, 23.3.2002 లో డిక్రిటల్ అమౌంట్ ఇచ్చారు. అంటే దాదాపు పద్నాలుగు మసాలన్న మాట. అదే విధంగా హస్నాపూర్‌లో పద్నాలుగు మాసాల తరువాత డిక్రిటల్ అమౌంట్‌ను డిపాజిట్ చేయడం జరిగింది. హస్నాపూర్‌లో ఇంకొక కేసులో ఆగష్టు 10, 2001లో డిస్పోస్

చేస్తే, అక్టోబర్ 20, 2003లో డిక్రిటల్ అమౌంట్ ఇచ్చారు. దాదాపు రెండు సంవత్సరాల రెండు మాసాల తరువాత డిపాజిట్ చేయడం జరిగింది. వ్యవస్థలో ఉన్న లోపాలతో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవం అయినప్పటికీ ప్రస్తుతం డిస్మిస్ అయి, ప్రభుత్వ పరిశీలనలో 5 కేసులున్నాయి. ఇందులో ఒకటి మీ దృష్టికి తీసుకొస్తున్నాను. అదే వ్యవస్థతో మేము పనిచెయ్యవలసి వస్తుంది. గతంలో కూడా రిహాబిలిటేషన్ ప్యాకేజ్ ఫర్ ఎస్.ఆర్.ఎస్.పి మరియు ఇతర పేమెంట్లు చేస్తూ వస్తున్నాము. ఈ ప్రశ్నకు సందర్భంగా అడిగిన 5 కేసులలో, నెల రోజుల లోపుల కాంపెన్సేషన్ ఇచ్చే విధంగా డిక్రిటల్ అమౌంట్ ఇచ్చే విధంగా మేము ఆర్డర్ చేస్తాము. అదే విధంగా అపరిష్కృతంగా కోర్టులలో ఉన్నటువంటి కేసులు ఏవైతే పెండింగ్‌లో ఉన్నాయో వాటి గురించి అవసరమైతే లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నారాయణ రావు పాటిల్ : అధ్యక్షా, నా నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద దాదాపుగా ఇరవై రెండు ఎకరాలు ముంపుకు గురయ్యింది. సెక్షన్ 18 ప్రకారం వాళ్లు అప్లై చేశారు, కేవలం ఒక గ్రామానికి మాత్రమే పూర్తి నష్టపరిహారం వచ్చింది, 21 గ్రామాలకు నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికల ప్రచార నిమిత్తం నగరబాట సందర్భంగా బాల్కొండ నియోజక వర్గానికి వచ్చినప్పుడు ఈ సమస్యను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరిస్తామని హామి ఇవ్వడం జరిగింది. రైతు బాంధవుడు కాబట్టి ఈ ముంపుకు గురైన గ్రామాల సమస్యలు తెలుసుకొని, నా నియోజక వర్గానికి యాభై కోట్ల రూపాయల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, 13 కోట్ల రూపాయల చెక్ డామ్స్ అంతే కాకుండా మీ కృషి వల్ల ఆర్ అండ్ ఆర్ లో 15 కోట్ల రూపాయలతో పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మీ వైపు చూస్తున్నారు. తప్పకుండా లోక్ అదాలత్ ద్వారా డబ్బు ఇప్పిస్తారని ఆశిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ఇది అత్యంత ప్రధానమైన సమస్య. ఇది ఎంత సేపు చర్చించినా అయిపోదు. ముప్పై సంవత్సరాల నుండి జరుగుతుంది. మీకు సమస్యలు తెలుసు కాబట్టి సభాపతి అయిన తరువాత కొంత వరకూ సమస్యలు పరిష్కారం అయ్యాయి. ఒకసారి అధికారులను పిలిపిస్తే సార్ట్ అవుట్ అవుతుంది. సి ప్రశ్నకు సమాధానం స్పెసిఫిక్‌గా రాలేదు. "c" లో ఏమన్నారు?
ఉ.11.20

Sir, let him see Question (d). "Whelther any ACB enquiry was ordered against the Officers responsible for unauthorised appeals as well as undue delay in deposit of compensation in courts. "దానికి మీరు సమాధానం ఇవ్వలేదు. రెండోది లోక్ అదాలత్‌ద్వారా సెటిల్ చేస్తామన్నారు. మా నియోజకవర్గంలో డబ్బా అనే ఒక గ్రామం ఉంది. సగం గ్రామానికి కాంపెన్సేషన్ వచ్చింది. సగం గ్రామస్తులు వారు అప్పీల్ చేసుకోలేదు. దయచేసి మీరు అధికారులను, మంత్రులను పిలిపించి మీరు సార్ట్ అవుట్ చేసి, ఆర్.ఆర్ ప్యాకేజి ఇప్పించినట్లయితే అది పూర్తి అయిపోతుంది. దయచేసి మీరు ఒకటి, రెండు రోజులలో దీనిని సార్ట్ అవుట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవసభ్యులు కొమిరెడ్డి రాములుగారు డి. ప్రశ్నకి సమాధానం ఇవ్వలేదని అన్నారు. The answer is very clear. I will read out the answer again. "Appeals were filed authorisedly to safeguard the interest of the Government and as such the question of

enquiry by the ACB does not arise." ఈ పెండింగ్ కేసులు కోర్టులలో సంవత్సరాల నుండి నానుతున్నాయి అనే ఉద్దేశంతో ప్రభుత్వం కన్సెంట్ అవార్డు మాదిరిగా ప్రస్తుతం ఉపసంహరణ కార్యక్రమం చేపడుతోంది. అటువంటి ఇబ్బందులు రాకుండా అక్కడికక్కడే నిర్ణయించే విధంగా న్యాయస్థానాల చుట్టూ తిరగకుండా సత్వరమే, పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది ఇప్పటివరకు అనగా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 22 మాసాలలో కేవలం రెండు, మూడు కేసులు మాత్రమే రాష్ట్ర స్థాయి అప్పీల్‌కు ఇక్కడికి వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇప్పుడు అన్నీ జిల్లా స్థాయిలోనే పరిష్కారం అవుతున్న నేపథ్యంలో ఎస్సారెస్పీ క్రింద అపరిష్కృతంగా ఉన్న కేసులు న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని చట్టపరంగా పరిష్కరించే దిశలో లోక్‌అదాలత్‌ద్వారా పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని మరొకసారి స్పష్టం చేస్తున్నాను.

డా. జి.చిన్నారెడ్డిః సర్, ఈ విషయం 1999లో హైకోర్టు డిసైడ్ చేసిన తరువాత ఆ రోజు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని రైతులకు కాంపెన్సేషన్ ఇస్తే అయిపోయేది. ప్రభుత్వం ఇప్పుడు 15 శాతం ఇంటరెస్ట్ పే చేస్తున్నది. 7 సంవత్సరాలకు గాను 15 శాతం చొప్పున లెక్కిస్తే 105 శాతం అవుతుంది ఆ మాదిరిగా ప్రభుత్వం పైన భారం పడింది. ఇప్పటినుంచి ఏదైనా కోర్టు జడ్జిమెంట్ వచ్చిన మూడు నెలల లోపు కాంపెన్సేషన్ ఇచ్చేటువంటి రూల్ తీసుకొచ్చే అవకాశం ఉందా, లేదా అని అడుగుతున్నాను. ఇవి డిలే కావడానికి కారణమైనటువంటి అధికారుల మీద చర్య తీసుకొనే ఆలోచన ఉందా అని అడుగుతున్నాను. దాదాపుగా 35 సంవత్సరాలనుంచి ఎదురుచూస్తున్నారు కాబట్టి వారికి వంద శాతం ఇవ్వడానికి ఆలోచన ఉన్నదా? మిత్రులు ఇంద్రకరణ్‌రెడ్డిగారు మనవి చేసినట్లుగా శ్రీశైలం ప్రాజెక్టులో విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా, పీవీ నరసింహారావుగారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు వారు నిర్ణయం తీసుకొని లోక్ అదాలత్ ద్వారా ఇప్పించారు. దానిని ఆసరాగా తీసుకొని తెలుగు గంగ, కండలేరు ప్రాజెక్టులలో లోక్ అదాలత్‌ద్వారా కాంపెన్సేషన్ ఇవ్వడం జరిగింది. ఎస్సారెస్పీ ప్రాజెక్టు ముంపు గ్రామాలకు కూడా నష్టపరిహారం లోక్ అదాలత్‌ల ద్వారా ఇప్పించే ప్రయత్నం చేయాలని అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు రాష్ట్రంలో ప్రాజెక్టులు కడుతున్న ఈ సందర్భంలో ఈ ల్యాండ్ అక్విజిషన్ ప్రాసెస్‌ను చాలా సులభతరం చేసి అక్కడున్న జిల్లా కలెక్టర్లకు అధికారాలిచ్చి రైతులకు ఎదురుగా కూర్చోపెట్టి, మాట్లాడి అక్కడ ఉన్నటువంటి మార్కెట్ రేటు ఇవ్వడానికి చిత్తశుద్ధితో ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం ప్రయత్నిస్తే బాగుంటుందని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ఇందులో రెండు, మూడు అంశాలు ప్రస్తావించారు. న్యాయస్థానాలలో అవార్డు అయిన తరువాత మూడు నెలల్లో ఇచ్చే అవకాశాలు ప్రభుత్వం పరిశీలిస్తుందా అని అడిగారు. ఇప్పుడు వచ్చే కేసులన్నీ కూడా త్వరగా పేమెంట్ చేసే రకంగా చర్యలు తీసుకున్నాము. ఇది ప్రభుత్వం మీద భారం పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఇపుడు పెండింగ్‌లో ఉన్న విషయాలమీద అవార్డ్స్ వచ్చిన కేసులు సత్వరమే ప్రాసెస్ చేస్తున్నాము. అదే విధంగా గౌరవసభ్యులు ప్రస్తావించిన విషయాలు అనగా తెలుగుగంగ, కండలేరులను సభ దృష్టికి తీసుకవచ్చారు. ఇప్పుడు ప్రస్తావించిన విషయాలను ప్రభుత్వం
దృష్టిలో పెట్టుకొని తదుపరి చర్యలను, విషయాలను వారికి విన్నవిస్తాము.

## అమరావతి నుండి బుద్ధ విగ్రహాన్ని నల్లగొండకు తరలించుట

ప్రశ్న నం .199-బి (5332)

సర్వశ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి (హన్మకొండ)- గౌరవనీయులైన పాఠశాల విద్య, పురావస్తు, మ్యూజియంల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 1984లో నల్గొండ జిల్లా, అర్వపల్లి మండలం, వర్ధమాన కోట గ్రామానికి చెందిన శ్రీ రెడ్డిమల్ల వెంకయ్యగారు అనే రైతుకు చెందిన వ్యవసాయ భూమిలో శిలాశాసనం (ప్రాకృత భాషలో)తో ఒక అరుదైన బుద్ధ విగ్రహం, నాణేలను కనుగొన్న విషయం, ఆ గ్రామస్తులు ప్రజల దర్శనార్థం ఆ గ్రామంలోని గాంధీ పార్కు వద్ద ఆ బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్టించిన విషయం వాస్తవమేనా?

ఆ) పురావస్తుశాఖ ఆ బుద్ధ విగ్రహాన్ని నల్గొండ మ్యూజియంకు తరలించి ప్రజల దర్శనార్థం అక్కడ ప్రతిష్టించిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, కాలచక్ర సమావేశాల సందర్భంగా ఆ బుద్ధ విగ్రహాన్ని అమరావతికి తరలించిన విషయం, దానిని నల్గొండకు తిరిగి తీసుకురాకుండా అక్కడే శాశ్వతంగా ఉంచివేసిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, ఆ బుద్ధ విగ్రహాన్ని నల్గొండకు తిరిగి తీసుకువస్తారా? లేనట్లయితే అందుకు గల కారణాలేమిటి?

**పాఠశాల విద్య, పురావస్తు, మ్యూజియంల శాఖామంత్రి (శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి):**

అ) నల్గొండ జిల్లా, అర్వపల్లి మండలం, వర్ధమానకోట గ్రామంలో ఒక శిలాశాసన పలకతో సహా, ఒక బుద్ధ విగ్రహాన్ని కనుగొనడం జరిగింది. అయితే, నల్గొండ మ్యూజియానికి తరలించడానికి ముందు అవి జిల్లా కలెక్టరు బంగళాలో వున్నాయి అయితే, ఎట్టి నాణేలు లభించలేదు.

ఆ) అవునండీ.

ఇ) అవునండీ.

ఈ) లేదండీ, ప్రస్తుతానికి బుద్ధ విగ్రహాన్ని నల్గొండకు తిరిగి తీసుకురావాలనే ఉద్దేశం ఈ శాఖకు లేదు.

శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి: అధ్యక్షా,గౌరవ మంత్రి గారు ఇచ్చిన సమాధానం విన్న తరువాత నవ్వాలనో, ఏడ్వాలనో నాకు తెలియడంలేదు. వారి మీదో నాకు చాలా గౌరవం ఉంది. వారు మన పెద్ద ఆడపడచు. మా అందరికీ గౌరవం ఉంది. కానీ మంత్రిగారు గౌరవసభను తప్పుదారి పట్టిస్తున్నారో, లేక మంత్రిగారిని వారి అధికారులు తప్పుదారి పట్టిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. అక్కడ నాణేలు ఏమీ దొరకలేదని అన్నారు. నా దగ్గర పుస్తకం ఉంది. Annual Report of the Department of Archealogy and Museums, Government of Andhra Pradesh - 1985-86 డైరక్టర్‌గారు ముద్రించారు. తమకు దీనిని తరువాత పంపిస్తాను. ఇందులో 21వ పేజీలో చాలా స్పష్టంగా ఉంది. నాణేలు దొరికాయని ఆ నాణేల పేర్లు మహా తల్వార అని పేర్కొన్నారు. శిలా శాసనాలు దొరికాయి. కాని ఇక్కడ మంత్రిగారికి తప్పుడు

సమాచారం ఇచ్చినట్లున్నారు. రెండవది, రెండు, మూడు ప్రశ్నలకు వారు ఒప్పుకున్నారు. తుది ప్రశ్నకు మాత్రం బుద్ధ విగ్రహాన్ని నల్గొండకు తీసుకొచ్చే ఆలోచన లేదని చెప్పారు. ఎవరైనా పేరంటానికి పేతాంబరం అరువు తెచ్చుకుంటే మళ్లీ తిరిగి ఇవ్వరా. నల్గొండ మ్యూజియానికి తీసుకరండి. ఇక్కడ మ్యూజియంలో అదే పెద్ద ఆకర్షణ. 1985లో దానిని చాలా బ్రహ్మాండంగా ప్రతిష్టింపజేశారు. ఇట్లా మేము తీసుకరామంటే ఇదేమి న్యాయం . అసలు కథ ఏమంటే వీరి రిపోర్టులో కనుగొనబడింది అన్నారు. ఎప్పుడు, ఎవరు కనుగొన్నారు. డిపార్టుమెంటువారు కనుగొన్నారా? రెడ్డిమల్ల వెంకయ్య అనే ఒక రైతు వర్ధమానకోట అనే గ్రామంలో కనుగొన్నారు. ఆ గ్రామం పిక్కేరు అనే నది ఒడ్డున ఉంది. ఆయన పొలం దున్నుతుంటే మాటిమాటికీ అడ్డం తగులుతుందని ఆయన ఏదో రౌతు ఉంది, తీసి పారేస్తే బాగుంటుందని త్రవ్వితే తొమ్మిదడుగుల విగ్రహం బయటపడింది. దానికి ఊరంతా చాలా బ్రహ్మాండంగా పండుగ జరుపుకొని గాంధీ పార్కులో ప్రతిష్టించి పూజలు చేశారు. ఆనాడు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఆ విగ్రహాన్ని నల్గొండ మ్యూజియంలో పెట్టింది. అప్పటినుంచి నల్గొండ మ్యూజియంలో ఉన్న విగ్రహాన్ని అమరావతిలో జరిగిన కాలచక్ర మహాసభల సందర్భంగా అమరావతికి తరలించారు. నల్గొండ నుంచి తీసుకెళ్లేటప్పుడు అక్కడి ప్రజలకు ఏమి చెప్పారంటే సభలకు విదేశీయులు వస్తున్నారు కాబట్టి అందరూ చూడడానికి పెడతున్నామనీ, మరలా ఇక్కడికి తరలిస్తామని చెప్పారు. ఇప్పుడేమైందోగానీ, ఈ ప్రభుత్వం ప్రకటించిన పుస్తకంలోగానీ, గౌరవ మంత్రిగారి సమాధానంలో గానీ ఈ విగ్రహం ఎవరి భూమిలో దొరికింది, ఎవరు కనుగొన్నారని ఒక్క మాట కూడా చెప్పలేదు. ఒకవేళ ఈ విగ్రహం దేవేందర్‌గౌడ్‌గారి భూమిలోనో, నాగం జనార్ధనరెడ్డిగారి భూమిలోనో దొరికి ఉన్నట్లయితే ఎంత బ్రహ్మాండంగా ప్రాజెక్ట్ చేసేవారో. ఒక బక్కరైతు పేరు ఆ పుస్తకంలో ఉండకూడదా సర్.
ఉ 11.30

ఈ నల్గొండకు తరలించిన తరువాత ఆనాడు బిక్కేరు నది ఒడ్డున పురావస్తు శాఖ వారు చుట్టుపక్కల పది కిలోమీటర్ల రేడియస్‌లో ఉండే 4, 5 గ్రామాలలో వర్ధమాన కోట, ఫణిగిరి, తిరుమలగిరి, దాసరబండ, అరవపల్లి లాంటి గ్రామాలలో తవ్వకాలు చేశారు. అనేక బౌద్ధారామాలు దొరికాయి. అనేక శిలాశాసనాలు దొరికాయి. అనేక కళాఖండాలు దొరికాయి. బిసి కాలానికన్నా ముందు ఉన్న నాణేలు దొరికాయి. బౌద్ధారామాలు ఉన్నటువంటి ఆ ప్రాంతం రెండు జాతీయ రహదారులను కలిపేదిగా ఉంది. విజయవాడ నుంచి సూర్యాపేట నుంచి నాగపూర్ పోయే రోడ్డు కామారెడ్డి దగ్గర కలసి సూర్యాపేట, సిద్ధిపేట, కామారెడ్డి స్టేట్ హైవే మీద ఈ గ్రామాలు ఉన్నాయి. కాలచక్ర మహా సభల పేరు మీద ఈ బౌద్ధ విగ్రహాలు ఒక్కటే కాదు. ఫణిగిరి గుట్టల మీద ఉన్న వాటిని గుట్టల క్రిందకు ట్రాక్టర్లలో తెచ్చారు. పోలీసులు తీసుకుపోతుంటే ఊరిలోని జనం తిరగబడ్డారు. జనం అడ్డు తగిలితే అక్కడ వదిలిపెట్టి పోయారు.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారు చెబుతారు. కూర్చోండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:- గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వారు ఆందోళన పడవలసిన అవసరం లేదు. ఇవి దొంగిలించబడలేదు. తరలించబడలేదు. పానగల్లులో రైతులు కాలువ తవ్వుతుంటే 5 అడుగుల 3 అంగుళాల బుద్ధ విగ్రహం దొరికిన మాట వాస్తవం. ఇక్కడ ఆ రైతు పేరు చెప్పలేదని సభ్యులు ఆవేదన పడుతున్నారు. కనుగొనబడింది అని అధికారులు చెప్పారు అన్నారు. కనుగొనబడింది అని నా సమాధానంలో చెప్పలేదు. శిలాశాసనము లభ్యం అయింది అంటే తవ్వకాలలో లభ్యం అయింది అని అర్థం. జిల్లా కలక్టరు గారు ఈ విగ్రహం దొరిగిన తరువాత స్వాధీనం చేసుకుని కలక్టరు గారి కార్యాలయంలో భద్రపరచారు. వారి వద్ద

నుంచి ఆర్కియాలజీ డిపార్టుమెంట్ సేకరించడం జరిగింది. అలాగే మహాతల్వార నాణేల గురించి చెప్పారు. ఇవి ఫణిగిరిలో దొరికాయి. పానగల్లులో దొరికాయా అని సభ్యులు అడగడం జరిగింది. నేను దానికి లేదని చెప్పడం జరిగింది. ఇక్కడ సభ్యులు గమనించాలని తమరి ద్వారా కోరుతున్నాను. మహాతల్వారా నాణేలు ప్రస్తుతం స్టేట్‌మ్యూజియంలో భద్రపరచి ఉన్నాయి. అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఒక మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యొక్క లక్ష్యం. ఇప్పటికే అన్ని జిల్లాల్లో మ్యూజియమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని దశల వారీగా చేపడుతున్నామని కూడా తెలియజేస్తున్నాను. ఆ జిల్లాల్లో దొరికిన విగ్రహాలను శిల్ప సంపదను ఆ జిల్లా మ్యూజియమ్‌లో ప్రదర్శనకు పెట్టాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. అయితే కొన్ని ప్రత్యేకమైన అమూల్యమైన విగ్రహాలను మాత్రం టీమ్ మ్యూజియమ్స్‌లో పెడతాము. దీనికి కొన్ని రకాలైన విధానాలు ఉంటాయి. ఈ టీమ్స్‌లో జెయిన్స్, బుద్ధిస్ట్స్ కాని మరొకటి కానీ అలాంటి టీమ్స్‌ను తీసుకున్నప్పుడు టీమ్ మ్యూజియమ్స్‌లో పెట్టడానికి ప్రత్యేక ప్రాధాన్యతను, ఆకర్షణను కూడా మేము కల్పిస్తున్నాము. రాష్ట్రంలో ఈ రోజు టీమ్ ప్రాతిపదికన కొన్ని మ్యూజియమ్‌లను ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నాము. ఆ యా ప్రాంతాలలో వాటి ప్రాసస్త్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ మ్యూజియమ్‌లను తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాము. ఇంతకు ముందు చెప్పినట్లుగా అమరావతిలో బౌద్ధకళా ప్రదర్శనకు ప్రత్యేక మ్యూజియమ్ ఉంది. హైదరాబాదు స్టేట్ మ్యూజియమ్‌లో జైన్స్ మత కళా సంప్రదాయాలకు ప్రత్యేక మ్యూజియమ్ ఉంది. అలాగే మహబూబ్ నగర్‌లో పిల్లల మర్రి మ్యూజియమ్ పిల్లల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నాము. పానగల్లు మ్యూజియమ్‌లో దేవాలయ కళ, శిల్పకళలతోబాటు వాటి ప్రాధాన్యతను తెలియచెప్పే విధంగా తీర్చిదిద్దడం కోసం రెండున్నర ఎకరాలను సేకరించడం జరిగింది. 12 వ ఆర్థిక సంఘ నిధులలో కోటి రూపాయల మొత్తాన్ని పానగల్లు మ్యూజియమ్‌లో గల దేవాలయ కళను అభివృద్ధి చేయాలనే ఆలోచన ఈ రోజు ప్రభుత్వం దగ్గర ఉంది. అలాగే గౌరవ సభ్యులు ఎక్స్‌ప్లాయిటేషన్ అంటూ తీవ్ర పదజాలాన్ని ఉపయోగించడం జరిగింది. వాస్తవానికి ఈ విషయాలలో ఎటువంటి అనుమానుం కానీ, ప్రమాదం కానీ లేదని నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఏ ఒక్క ప్రాంతం పైన ప్రత్యేక అభిమానం అన్నది ప్రభుత్వానికి లేదు. ఎటువంటి వివక్షా లేదు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రాచీన కళలను రక్షించి వాటి విషయ ప్రాధాన్యతను, వాటిని ప్రదర్శించి మన రాష్ట్ర ఘనకీర్తిని చాటాలని ప్రభుత్వం యొక్క ధ్యేయమని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ ఫణిగిరి గుట్టపై దొంగతనాలు జరుగుతున్నాయని ఫణిగిరిగుట్ట క్రింద ఇల్లు అద్దెకు తీసుకుని అక్కడ భద్ర పరచడం జరిగింది. ప్రస్తుతం ఫణిగిరిలో కోటి రూపాయల వ్యయంతో మ్యూజియం ఏర్పాటు చేస్తున్నాము. ఈ విషయాలన్నీ కూడా ---

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిముషం మినిస్టర్ గారూ, he has one more supplementary.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారు నేను చెప్పిన తరువాత అయినా సరిదిద్దుకుంటారేమో అనుకున్నాను. నా దగ్గర పుస్తకం ఉంది. మహాతల్వార అనే నాణేలు ఫణిగిరిలో దొరకలేదు. వర్ధమాన కోట తవ్వకాలలో దొరికాయని ఈ సర్కారు వారిచ్చిన పుస్తకంలో ఉంది. మేము రాసుకు వచ్చింది కాదు. మళ్లీ వారు ఫణిగిరి అంటారేమిటి? మహావర్ధమానుల కాలంలో వర్ధమాన కోట అని పేరు వచ్చింది. అంతకు ముందు జైన్స్ అధారాలు కూడా అక్కడ ఉండి ఉండవచ్చు. అవన్నీ బయటపడుతున్నాయి. వారు చెబుతున్నారు. కోటి రూపాయలు పెట్టి ఫణిగిరిలో మ్యూజియమ్ పెడతాము అంటున్నారు. మా మ్యూజియంలో ఉండే అపురూప కళాఖండాల్ని మీరు అమరావతిలో పెట్టి విరిగిపోయినవి, పగిలిపోయినవి

తీసుకువచ్చి ఫణిగిరిలో పెడతాము అంటున్నారు. ఇదెక్కడి అన్యాయం? ఎక్కడ దొరికినవి అక్కడ పెట్టాలి తప్ప అమరావతిలో పెడతాము అంటే న్యాయమా? పగిలిపోయినవి, వంకర పోయినవి టింకర పోయినవ ఇక్కడ పెడతాము అంటే ఇదేమి అన్యాయం సార్?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:- రాష్ట్రంలో ఉన్నటువంటి అ యా ప్రాంతాలలో లభ్యం అయిన విగ్రహాలను ముందుగా నేను చెప్పినట్లు టీమ్ పరంగా ఒక చోట చేర్చడం సాధారణమైన విషయం. ఉదాహరణకు బౌద్ధమతం విలసిల్లిన అమరావతిలో బౌద్ధకాలం నాటి సంపదను ప్రదర్శించడానికి బుద్ధ విగ్రహాలను అక్కడకు తరలించడం జరిగింది. అలాగే నల్గొండ జిల్లా పానగల్లు ప్రదర్శన శాలలో కర్నూలు జిల్లాలో బెలూమ్ గుహలనుంచి దొరికిన మృణ్మయ పాత్రలను కూడా ఈనాడు ప్రదర్శించబడుతున్నాయి. రాష్ట్రంలోని పురావస్తు వస్తువులను కూడా రాష్ట్రం ప్రాంతీయతా భావంతో కాకుండా ప్రజల సౌకర్యార్థం ఒక టీమ్ ఆధారంగా ఆ యా కేంద్రాల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని ఏర్చి కూర్చి ప్రదర్శించడం జరుగుతోంది అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి:- నేను ఏమంటున్నానంటే నా దగ్గర ఉన్న పుస్తకాన్ని మీకు పంపిస్తున్నాను. మీ ద్వారా గవర్నమెంట్‌కు ఈ పుస్తకాన్ని పంపండి. నా చివరి రిక్వెస్ట్ ఏమంటే రాజశేఖర రెడ్డి గారు గౌరవ ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఉన్నారు. వారికి నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ ప్రాంతంలోని 5, 6 గ్రామాలలో అనేక అపురూప కట్టడాలు, నిక్షేపాలు ఉన్నాయి. ఈ పుస్తకాన్ని, ఒక క్యాసెట్‌ను కూడా మీకు పంపుతున్నాను. దయచేసి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దండి. ఆ ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదా, లేదా? దీని పథకానికి మీరు పూనుకోమని చెబుతున్నాను.

(శ్రీమందాడి సత్యనారాయణ రెడ్డి గారు కొన్ని పేపర్లను గౌరవ సభాపతి గారికి అందించారు)

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి:- నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం మహా తల్వార నాణేలు మా దగ్గర మ్యూజియమ్‌లో ఉన్నాయి అని చెప్పాను. సభ్యులు నా దగ్గర ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు. వారి దగ్గర ఉన్న సమాచారాన్ని మాకు పంపితే తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటాము. ఫణిగిరి లోవి ఏవీ షిఫ్ట్ కాలేదు.

ఉ. 11.40

## జీరో అవర్

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి(నాగర్ కర్నూలు): అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారికి ఒక సబ్‌మిషన్ చేస్తున్నాను. దయచేసి ముఖ్యమంత్రిగారు వినాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గత నెలలో సింహాద్రిపురం మండలం, పైడిపాలెం టిడిపి యంపిటిసి సభ్యుడైన యం . రామచంద్రారెడ్డి మరియు టిడిపి కార్యకర్త మరొకరిని హత్య చేయడం జరిగింది. వీరి కుటుంబ సభ్యులకు ప్రాణ హాని వున్నదని, వారికి రక్షణ కల్పించవలసిందిగా పోలీసు ఉన్నతాధికారులకు టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు గారు విన్నవించుకోవడం జరిగింది. అదే విధంగా రాష్ట్ర టిడిపి యస్‌టి సెల్ సెక్రటరీ మరియు ఎక్స్ ట్రైకార్ డైరెక్టర్ అయిన మహేష్ అనే వ్యక్తి ఇంటిమీద మునిసిపల్ ఎలక్షన్స్ సందర్భంగా దాడి చేయడం జరిగింది. ఆరోజు అదృష్టవశాత్తు వారు ఇంటిలో లేనందున బ్రతికి బయటపడ్డారు. దాని విషయంలో ఆయన 27.09.2005 నాడు ఒక ఉత్తరం వ్రాశారు. ఆనాడు వున్న అడిషనల్ డైరెక్టర్ జనరల్, ఇంటెలిజెన్స్‌కు, అక్కడ వుండే యస్‌పికి ఆ లేఖ పంపడం జరిగింది. ఇందులో

ఆయన క్లియర్‌గా మెన్షన్ చేశారు. అధ్యక్షా, నేను ఒక లైన్ చదివి వినిపిస్తాను. ' శివారెడ్డి అనే వ్యక్తి అక్కడ వుంటే ఆయనను కొట్టి గాయపరచారు. మహేష్ కనిపిస్తే చంపుతామని ఈలలు, కేకలు వేసుకుంటూ వెళ్లిపోయారు.

MR. SPEAKER: Please forward it to me. There is nothing to read it out. Just forward it. నాకు పంపించండి. ఇది జీరో అవర్. నాకు ఫర్వార్డ్ చేయండి. జనార్దనరెడ్డిగారూ, పూర్తి చేయండి.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం . ' నేను బ్రతికి బయటపడ్డాను. నా ప్రాణాలకు హాని వుంది. అని వెల్లడిస్తూ ఆయన లెటర్ వ్రాశారు.

MR. SPEAKER: You made a mention about security to be provided. This is Zero Hour.

( ఇంటరప్షన్స్ )

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, వారు అపీల్ మాత్రమే చేస్తున్నారు.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారికి సవినయంగా మనవి చేస్తున్నాను. ఈరోజు సతీష్‌రెడ్డి, ముఖ్యమంత్రి మీద ఎవరైతే పోటీ చేశారో ఆ వ్యక్తి , బెయిల్ మీద బయటకు వచ్చారు. వారికి రక్షణ కల్పించవలసిన అవసరం వుంది.

( ఈ దశలో మైక్ తొలగించడం జరిగింది. )

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ, జవాబు చెప్పండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, శాసనసభను రాజకీయ వేదిక చేయడం మంచిది కాదు. వారు మా నోటీసుకు తెచ్చారు. మేము నోట్ చేసుకున్నాము.

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: గోవింద్ నాయక్ గారూ, మాట్లాడండి.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, అప్పీలు కూడా చేయనీయకపోతే ఎలా?

శ్రీ ఎ. గోవిందనాయక్(ఖానాపూర్): అధ్యక్షా, ఇది 60 లక్షల మంది గిరిజనులకు సంబంధించిన యిస్యూ.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, నేను పేపర్స్ పంపలేదు.

మిస్టర్ స్పీకర్: దీన్ని జీరో అవర్ మెన్షన్ అంటారు. ఇది పిటిషన్స్ టైమ్ కాదు . It is a mention. If you have any papers, you can forward them to me. It is already made a note of. గోవిందనాయక్‌గారూ, మాట్లాడండి.

( ఇంటరప్షన్స్ )

జనార్దనరెడ్డిగారూ, కాగితాలు పంపించండి.

శ్రీ ఎ. గోవిందనాయక్: అధ్యక్షా,

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు ఆల్‌రెడీ నోట్ చేసుకున్నారు. మీరు కాగితాలు పంపించండి.

( ఇంటరప్షన్స్)

కాగితాలు పంపదలచుకోకపోతే సరే. They have already made a note of it. జీరో అవర్‌లో మిగతా పార్టీల వారికి కూడా అవకాశం యివ్వాలి. గోవిందనాయక్ గారూ, మీరు పూర్తి చేయండి.

శ్రీ ఎ. గోవిందనాయక్ : అధ్యక్షా, గిరిజన శాఖ డిమాండ్ సందర్భంగా చెప్పాలని అనుకున్నాను. ఆ అవకాశం రానందున జీరో అవర్‌లో తమ ద్వారా సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: జనార్దనరెడ్డిగారూ, మీరు కాగితాలు పంపించండి. It is already made a note of. జనార్దనరెడ్డిగారూ, ఐ యాం సారీ . మీరు పేపర్లు పంపండి. జీరో అవర్ మెన్షన్ మీరు చేశారు. కాగితాలు వున్నాయన్నారు, పంపించండి. అందులో యిబ్బంది ఏముంది? You send papers to me. Why don't you listen to the Chair? మిగతా సభ్యులు కూడా మాట్లాడాలి కదా. జనార్దనరెడ్డిగారూ, మీరు కాగితాలు పంపించండి. Kindly let the other members also raise their issues. గోవిందనాయక్ గారూ, మీరు పూర్తి చేయండి.

శ్రీ ఎ. గోవింద నాయక్: అధ్యక్షా, గిరిజనులకు రాజ్యాంగపరంగా ......

( ఇంటరప్షన్స్ )

జనార్దనరెడ్డిగారూ, మాకు వచ్చే అవకాశం కూడా మీరు తీసుకుంటే ఎలా?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, యిదే హౌస్‌లో ....

( శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి నుండి యింటరప్షన్స్ )

MR. SPEAKER: I will come to you. మీరు కూర్చోండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని రెస్పాండ్ కావలసిందిగా కోరుతున్నాను. కొండా మురళి యిస్యూ వచ్చినప్పుడు ఇదే హౌస్‌లో సెక్యూరిటీ కోసం , ఆనాడు రాజశేఖరరెడ్డి గారు అడుగుతే హోం మినిస్టర్, నేను సెక్యూరిటీ యివ్వడం జరిగింది. అటువంటి సందర్భాలు అనేకం వున్నాయి. ఈరోజు మాకు వేరే అవకాశం లేనందున జీరో అవర్‌లో రెయిజ్ చేయడం జరిగింది. ఇంక రెండు రోజులే హౌస్ వుంది. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటారనే వుద్దేశంతో వారి దృష్టికి తీసుకువస్తున్నాను. పులివెందులలో ముఖ్యమంత్రిగారు సుమారు 16 మంది కాంగ్రెస్ వర్కర్స్‌కు, లీడర్స్‌కు సెక్యూరిటీ యిచ్చారు. తెలుగుదేశం పార్టీ వారెవరికి అక్కడ సెక్యూరిటీ లేదు. ఇటీవలి కాలంలో నేను ఐజి, ఇంటెలిజెన్స్‌కు, యస్‌పికి మూడు లెటర్స్ వ్రాశాను. 28.09.2005 నాడు ఐజి, ఇంటెలిజెన్స్‌కు ఒక లెటర్ వ్రాస్తూ యన్. మహేష్, వరప్రసాద రెడ్డి, వీరిద్దరికీ సెక్యూరిటీ యివ్వవలసిందిగా కోరాను. 8.10.05 తేదీనాడు బి. రాంగోపాల్ రెడ్డి, బి.యం . వరప్రసాదరెడ్డి, యన్. మహేష్, రవీంద్రారెడ్డి, వీరికి సెక్యూరిటీ యివ్వవలసిందిగా కోరాము. సతీష్ రెడ్డి ఈరోజు బెయిలుపై విడుదల అయినారు. ఆరోజు సెక్యూరిటీ వుంది. వారికి ఈరోజు సెక్యూరిటీ లేదు. మీ పైన పోటీ చేసిన అభ్యర్థి కాబట్టి ఆలోచించాలి. అదే మాదిరిగా రవీంద్రారెడ్డికి సెక్యూరిటీ కావాలని కోరినా యివ్వలేదు. వారి చిన్నాన్న రామచంద్రారెడ్డిని చంపారు. అదేమాదిరిగా మహేష్ అనే వ్యక్తి మీకు బాగా తెలుసు. మహేష్ ఒక ట్రైబల్. మునిసిపల్ ఎలక్షన్స్ సందర్భంగా గొడవ జరిగింది. ఆయన ఇంటికి కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్లి బెదిరించారు. నిన్న ఆయనను దారుణంగా చంపారు. రెండు కుటుంబాల లోని వ్యక్తులను చంపడం జరిగింది. ఈనాడు 16 మంది కాంగ్రెస్ కార్యకర్తలకు, లీడర్స్‌కు అక్కడ సెక్యూరిటీ యిచ్చారు. చాలామంది మర్డర్ కేసులలో వున్నారు. మేము తెలుగుదేశం పార్టీ తరఫున కొన్ని పేర్లు యిచ్చాము. సతీష్‌రెడ్డి ముఖ్యమంత్రి పైన పోటీ చేశారు.

( ఇంటరప్షన్స్ )

రామ్‌గోపాల్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, వరప్రసాద రెడ్డి, జైభారత్ రెడ్డి, రాఘవరెడ్డి, శేషారెడ్డి, హేమాద్రి రెడ్డి, శివారెడ్డి .....

MR. SPEAKER: As Leader of Opposition you are entitled to make your point on the Floor of the House and you have made it. The Government have responded to that. What more do you want ?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను రాజకీయం చేయడం లేదు. సతీష్‌రెడ్డి మీకు బాగా తెలుసు. ముఖ్యమంత్రిగారూ, అది మీ స్వంత నియోజకవర్గం . ముఖ్యమంత్రి గారూ, మీరు ఆలోచించండి. మీకు బలమైన నియోజకవర్గం . అక్కడ ప్రత్యర్థులైన తెలుగుదేశం పార్టీ వారు కూడా వుండవలసిన అవసరం వుంది. మీరు ముఖ్యమంత్రిగా, రాజ్యాంగాన్ని పరిరక్షించే వ్యక్తిగా లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయవలసిన వ్యక్తిగా ఆలోచించండి.

MR. SPEAKER: You made a point.

ఉ 11.50

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:-అధ్యక్షా, మీరు ఇక్కడ ఎమ్.ఎల్.ఏ గా ఉన్నప్పుడు ఇదే ముఖ్యమంత్రి గారు ఆ రోజు అపోజిషన్ లీడర్‌గా ఉన్నప్పుడు సెక్యూరిటీ విషయంలో hours together

మాట్లాడారు. ఆ రోజు కూడా జీరో అవర్ లోనే రెయిజ్ చేశారు. అది కూడా నేను మీకు ముందే చెప్పాను. మాకు జీరో అవర్‌లో తప్ప అవకాశం లేదు. రేపు, ఎల్లుండి అసెంబ్లీ అయిపోతుంది కాబట్టి చివరి అవకాశంగా మేము ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాము. సతీష్ రెడ్డి గారికి అదే మాదిరిగా అక్కడున్న నాయకులకు సెక్యూరిటీ ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఆ విధంగా రెస్పాండ్ కావలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా,

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఉన్నారు. వారిని చెప్పమనండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్‌లో మెన్షన్ చేశారు. జీరో అవర్‌లో మెన్షన్ చేస్తూ పూర్వాపరాలు అన్నీ చెబుతూ వచ్చారు. ఒకసారి ప్రతిపక్ష నాయకులు ఆలోచన చేయాలి. వారు అడుగుతున్న వాళ్లు ఈ రోజు ప్రతి ఒక్కరికీ ప్రొటెక్షన్ ఇవ్వడానికి రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం తయారుగా ఉంది. తన తండ్రిని హత్య చేసిన వారికి కూడా రక్షణ ఇవ్వడం అన్నది జరిగింది. ఇది మా బాధ్యత. దానిలో రెండవ ఆలోచన లేదు.

(అంతరాయం)

మాట్లాడే ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఈ రోజు కాదు. ఇంతకు ముందే చాలా స్పష్టంగా చెప్పారు. It is my responsibility to safeguard my opponents. నా మీద పోటీ చేసిన వాడిని కూడా రక్షించే బాధ్యత ఉంది అన్నారు. ఖచ్చితంగా ఆ విధంగా చేస్తున్నారు. నాకు అనిపిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ నుంచి, ఈ ప్రభుత్వం నుంచి పూర్తి రక్షణ ఉంటుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- We will be provide అని చెప్పారు కదా. గోవింద్ నాయక్ గారు మీరు చెప్పండి.

(అంతరాయం)

శ్రీ ఎ. గోవింద్ నాయక్:- అధ్యక్షా, మా అవకాశం కూడా వారే తీసుకుంటే ఎలా?

మిస్టర్ స్పీకర్:- గోవింద్ నాయక్ గారూ, మీకు అవకాశం ఇచ్చాను. మీరు మాట్లాడండి. మీరు కంప్లీట్ చేయండి.

శ్రీ ఏ. గోవింద్‌నాయక్:- అధ్యక్షా, 60 లక్షల మంది గిరిజనుల సమస్య. రాజ్యాంగ పరంగా రాజ్యాంగంలో షెడ్యూల్ 5 5(1) ప్రకారంగ ఆ కల్పించిన హక్కులు ఏజెన్సీ ఏరియాలో ఎలక్షన్స్‌లో వార్డు మెంబర్లకు కానీ ఎమ్.పిటిసిలకు, సర్పంచులకు, జడ్‌పిటిసిలకు నూటికి నూరు పాళ్లు వారికే ఇవ్వాలి. కానీ 6 శాతం మాత్రమే పంచాయతీ రాజ్‌లో ఇస్తున్నారు. కో ఆపరేటివ్ బ్యాంకులలో ఇస్తున్నారు. కానీ వారికి రాజ్యాంగ పరంగా కల్పించిన హక్కు.. -----

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీ అపీల్ మీరు చెప్పారు. As an opposition, you may appeal. The Government has noted down the point. ఇది జీరో అవర్. There are only mentions. Beyond that the Government has given an assurance also. వారు చెప్పారు. జీరో అవర్‌లో అంతకంటే ఉండదు. జీరో అవర్‌లో మెన్షన్ చేసిన దానికి గవర్నమెంట్ నోట్ మాత్రమే చేసుకుంటుంది. You cannot convert it into a debate.

(అంతరాయం)

Leader of Opposition had made a mention. మీరు చెప్పిన తరువాత వారు చెప్పారు. అంత కంటే జీరో అవర్‌లో ఏముంటుంది? ప్రభుత్వం నోట్ చేసుకుంటుంది. They went beyond that. అక్కడ జరిగిన అరేంజ్‌మెంట్స్ చెప్పారు.

(అంతరాయం)

శ్రీ ఎ. గోవింద్‌నాయక్:- ఇది అన్యాయం సార్. మా సమయం కూడా వారే తీసుకుంటే ఎట్లా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఔనండీ ఇంత కంటే ఎక్కువ జీరో అవర్‌లో లేదు. ఈ విధంగా కొనసాగడం మంచిది కాదు. మీరు మెన్షన్ చేశారు. వివరాలు ఇచ్చారు. The Government gave an assurance also. No more on this. అంతకంటే జీరో అవర్‌లో ఎక్కువ ఉండదు. గోవింద్ నాయక్ గారూ మీరు పూర్తి చేయండి.

(అంతరాయం)

శ్రీ ఎ. గోవింద్ నాయక్:- వాటర్ యూజర్స్ అసోసియేషన్‌లో రిజర్వేషన్ లేదు. వారికి రాజ్యాంగ పరంగా ఉన్న హక్కులను ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధించిన డిపార్టుమెంట్‌లకు ఆదేశాలు పంపించి ఇటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలి. ఇది 51 సెన్సెస్ ప్రకారంగా వచ్చింది కాదు. 2001 జనాభా ప్రాతిపదికన వీరికి ప్లెయిన్ ఏరియాలో 7 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాజ్యాంగ పరంగా కల్పించిన హక్కును కాపాడాలని కోరుతున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER : In Zero Hour, You can not go beyond this. I can not help you. You have to kindly understand that. You had made a mention of your point and the Government had reacted on that. You have to kindly leave it there.

(Repeated Interruptions continued)

If this is the case, then we have to redefine the Zero Hour.

All the Papers deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1) A copy of the Annual Report of the Andhra Pradesh power Generation Corporation Ltd. for the year 2004-05, in compliance with Section 619-A of the Companies Act, 1956.

2) A copy of the 30th Annual Report of Sponge Iron India Ltd. for the year 2004-05, in compliance with 619-A(2) of the Companies Act, 1956.

### 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన –

అభ్యర్థన నెం. **II (2)** - గవర్నరు, మంత్రి మండలి

అభ్యర్థన నెం. **IV (4)** - సాధారణ పరిపాలన

అభ్యర్థన నెం. **XIX (19)** - సమాచారం, పౌర సంబంధాలు

అభ్యర్థన నెం. **III (3)** - న్యాయపాలన

అభ్యర్థన నెం. **I (1)** - రాష్ట్ర శాసన మండలి

అభ్యర్థన నెం. **IX (9)** - ఆర్థిక పాలన, ప్రణాళిక, సర్వేలు గణాంకాలు

(ప్రతిపాదించబడినవి)

MR. SPEAKER : All the Demands listed in the agenda deemed to have been moved.

Dr. Y.S. RAJASEKHARA REDDY (CHIEF MINISTER) : Sir, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.15,02,74,000/- under Demand No. II (2) - Governor and Council of Ministers."

" That the Government be granted a sum not exceeding Rs.229,66,44,000/- under Demand No.IV (4) - General Administration and Elections.

SRI MOHAMMED ALI SHABBER (MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS, ENERGY AND COAL) : Sir, wit your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.53,55,83,000/- under Demand No.XIX (19) - Information and Public Relations.

SRI KONATHALA RAMAKRISHNA ( MINISTER FOR COMMERCIAL TAXES, EXCISE, LAW AND COURTS) : Sir, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.265,39,50,000/- under Demand No.III (3) - Administration of Justice."

SRI K ROSAIAH ( MINISTER FOR FINANCE, PLANNING, LEGISLATIVE AFFAIRS, MEDICAL AND HEALTH) : Sir, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.39,67,59,000/- under Demand No. 1 (1) - State Legislature.

" That the Government be granted a sum not exceeding rs.5110,64,22,000/- under Demand No.IX (9) - Fiscal Administration, Planning, Surveys and Statistics.

MR. SPEAKER : Cut Motions Numbers from 1407 to 1435 deemed to have been moved.

Now, Tea-Break for ten minutes.

**(The House then adjourned at 11-57 AM for Tea-break for 10 Minuites)**

( సభ తిరిగి మధ్యాహ్నం 12.15 గం.లకు సమావేశమైనది. గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలోఉన్నారు.)

## జీరో అవర్ (కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను తమరి ద్వారా సభలో ఉన్న ప్రతి ఒక్కరికీ వినయ పూర్వకంగా మనవి చేస్తున్నాను. అసలు జీరో అవర్ నిబంధనావళిలో లేకపోయినప్పటికి ఒక సాంప్రదాయంగా వస్తోంది. ఒకప్పుడు జీరో అవర్లో ఆన్సర్ రావడం లేదని, 304 పెట్టుకున్నాము. 304 ఉన్నప్పటికీ జీరో అవర్ సంప్రదాయంగా వస్తోంది. నేను కాదని చెప్పడానికి ప్రయత్నించడం లేదు. కాని అధ్యక్షా, ఒక పద్ధతి ఉంది.

నాగం జనార్దన రెడ్డి గారు తెలుగుదేశం తరపున ఒక అంశాన్ని ప్రస్తావించారు. ప్రస్తావించినపుడు ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడానికి ఒక అడుగు ముందుకు వేసి, ఒక రిపోర్టును చదవడానికి ప్రయత్నం చేశారు. దాని సంగతి అలా పెట్టండి. ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు అనుభవం ఉన్న వారు. జీరో అవర్లో మీరు ఉపన్యాసం చేయడానికి ప్రయత్నించడం సబబేనా? దయచేసి ఆలోచించండి. జీరో అవర్ని ఒక డిబేట్గా కన్వర్టు చేసి, గతంలో అలా చేశారు, ఇలా చేశారని చెప్పడం జరిగింది. అంటే జీరో అవర్లో చెబితే సభా కార్యక్రమాలు సవ్యంగా జరుగుతాయా? నేను మనవి చేసేది, ఇప్పటికే సభాసమయం చాలా వృధా చేసుకున్నాము. అనేకమైన ప్రజా సమస్యలు చర్చకు రాకుండా మరుగున పడిపోయాయి. రేపు 27, 28 రోజులే ఉన్నాయి. అంటే రెండున్నర రోజులు. ప్రధానమైన సమస్యలు ఉన్నాయి. దయచేసి మీరు దీనిని చర్చా వేదికగా మార్చవద్దు. అది సంప్రదాయం కాదు. మీలాంటి వారు మిగతా వారికి ఆదర్శవంతులుగా ఉండాలి. అలా కాకుండా మీరు దీనిని డిబేట్గా కన్వర్ట్ చేస్తే ఎట్లా? మిగిలిన కొత్తగా వచ్చిన వాళ్లు మీవంటి అనుభవజ్ఞులు ఇలా చేస్తే ఇదే సంప్రదాయం అనుకుని, అలాగే నేర్చుకోవాలని వారు మొదలు పెడతారు. అలా అయితే ఎక్కడ ల్యాండు అవుతుంది? సభ ఎక్కడ జరుగుతుంది ? ఆలోచించాలి. చంద్రబాబు నాయుడు గారు కూడా ఆలోచించి, అందరికీ మార్గదర్శకంగా ఉండాలని మనవి చేస్తున్నాను. సభను సవ్యంగా జరపడానికి దోహదపడాలి.

శ్రీ ఎన్. చంద్ర బాబు నాయుడు : అధ్యక్షా, మీ ద్వారా రోశయ్య గారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. నేను మాట్లాడినపుడు ఒక మాట చెప్పాను. రెండు రోజులే అసెంబ్లీ ఉందని, సెక్యూరిటీకి సంబంధించింది అని. వేరే రూపంలో రాలేకపోయాము. ముఖ్యమంత్రి గారు హౌస్లో ఉన్నారు. వారి నియోజక వర్గం కాబట్టి వారి దృష్టికి తేవాలని. అంతేగానీ ఎవరి మీదా ఎలిగేషన్ పెట్టలేదు. సెక్యూరిటీ ఇవ్వమని అపీల్ చేశాను. నేను ముఖ్యమంత్రి గారి పైన గాని, మినిస్టరు గారి పైన గాని ఎలిగేషను పెట్టలేదు. ప్రజాస్వామ్యంలో ఉన్నాము. ప్రజాస్వామ్యంలో పార్టీల మనుగడ చాలా ముఖ్యం. ఇది జీవితాలకు సంబంధించిన విషయం. ఆ విషయం చెబుతూ, ఒకప్పుడు ఈ ముఖ్యమంత్రి గారు కొండా మురళి, మిగిలిన వారికి సెక్యూరిటీ ఇవ్వమని అడిగిన విషయాన్ని గుర్తు చేశాను. ఉపన్యాసాలు చెప్పలేదు. రోశయ్య గారూ, కనీసం అప్పుడు మీరైనా లేచి మేము సెక్యూరిటీ ఇస్తాము, సెక్యూరిటీ ప్రాబ్లెం లేదు, వారిని మేము కాపాడతాము అని చెప్పలేదు. మీరు ప్రభుత్వంలో ఉన్నారు.

ప్రభుత్వంలో ఉన్న వారిని కాక ఎవరిని అడుగుతాము? ముఖ్యమంత్రి గారున్నారు ఇక్కడ. వారి మీద సతీష్‌రెడ్డి గారు పోటీ చేశారు.

మ . 12.20

నేను మెరిట్స్ గురించి మాట్లాడడం లేదు. ఆయనను కాపాడవలసిన బాధ్యత ముఖ్యమంత్రిపైన వుంది. నేను ఆ విషయం అడిగాను. వారికి సెక్యూరిటీ యిస్తామని ఒక్క మాట ముఖ్యమంత్రిని చెప్పమనండి. నేను వారి పైన ఆరోపణ చేయడం లేదు. ముఖ్యమంత్రిగారు యిక్కడికి వచ్చారు. వారు ఒక్క మాట చెబితే ఆ యిస్యూ అయిపోయి మరొక బిజినెస్‌లోకి పోవచ్చు. నేను రాజకీయం చేయదలచుకోలేదు. సెక్యూరిటీ యివ్వవలసిందిగా కోరుతున్నామండీ.

( ఇంటరప్షన్స్ )

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ఏమీ ఆరోపణ చేయలేదు అని అంటున్నారు. నాగం జనార్దనరెడ్డి మాట్లాడింది ఏమిటి సర్? వినపడలేదా ప్రతిపక్షనాయకునికి? ఏమి ఆరోపణలు చేశారు వారు? ఎవరెవరి పేర్లు తెచ్చారు? ఆరోపణ చేయలేదు అంటారా?

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: నేను వారు వ్రాసిన లెటర్ నుండి చదివాను, అంతే.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, సభలో వారు మాట్లాడిన మాటలు యిలా నిముషాల్లో మార్చడం ఏమిటి? నేను ఒకటే అడుగుతున్నాను. రైట్. సతీష్ రెడ్డిని మీరు కాపాడుకోవాలి, కాపాడుకున్నారు. ఎవరు చంపింది? కనీసం అడ్రెస్ కూడా లేకుండా చేసి, నీరు కార్చారే? రైట్. దానిలో బయటకు రాకూడదు. ప్రపంచం అంతటికి తెలుసు. రైట్. మీరు రక్షణ యిచ్చారు.

( ఇంటరప్షన్స్ )

మా ప్రభుత్వం వచ్చింది. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయినారు. గన్‌మెన్‌ను తీసివేశామా? తీసివేయలేదే మేము. గన్‌మెన్ అట్లాగే వున్నారే. రైట్. సతీష్ రెడ్డికి మీరు పెట్టుకున్న క్వాలిఫికేషన్ ఏమిటి? ముఖ్యమంత్రి మీద పోటీ చేశారు కాబట్టి అది పెద్ద క్వాలిఫికేషన్ అతనికి. ముఖ్యమంత్రి మీద పోటీ చేశారు కాబట్టి ఈనాడు గన్‌మెన్ యివ్వాలని అడుగుతున్నారు. రైట్. ముఖ్యమంత్రిగారి మీద మీకు పర్సనల్‌గా వెంజెన్స్ వుంది. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో అతనికి తగ్గించాలని రాజ్యసభ సీటు రామముని రెడ్డికి యిచ్చారు. మాకు అభ్యంతరం లేదు. తులసిరెడ్డికి యిచ్చారు, మాకు అభ్యంతరంలేదు. మైసూరారెడ్డికి యిచ్చారు, మాకు అభ్యంతరం లేదు. రేపటి రోజు సతీష్ రెడ్డికి యివ్వండి, మాకు అభ్యంతరం లేదు. సర్, నేను అడుగుతున్నాను. చర్చి ముందు చనిపోయినటువంటి వారు డైయింగ్ డిక్లరేషన్ యిచ్చారు.

( ఇంటరప్షన్స్ )

ఇదే సతీష్ రెడ్డి గన్‌మెన్ తుపాకీ తీసుకొని కాల్చినారని వారు డైయింగ్ డిక్లరేషన్ యిస్తే , అతను యిన్ని రోజులు జ్యుడిషియల్ కస్టడీలో వుండి యిప్పుడు బెయిల్ తీసుకొని వచ్చాడు. అతనేమన్నా స్వాతంత్ర్య సమర యోధుడా?

( ఇంటరప్షన్స్ )

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పోడియం ముందుకు వచ్చారు )

డాక్టర్ యన్. జనార్దన రెడ్డి: మంత్రిగారు ఏమి మాట్లాడుతున్నారు?

MR. SPEAKER: We will leave it here.

(Interruptions)

Get back to your seats.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, హోం శాఖ మంత్రి గారిని చెప్పమనండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: ఇదే సతీష్ రెడ్డికి మళ్లీ సెక్యూరిటీ కావాలని అడగడానికి ఏ విధంగా మనసు వస్తుందని అడుగుతున్నాను. ఏ సతీష్ రెడ్డి అయితే తన గన్‌మెన్ దగ్గర నుండి గన్ తీసుకొని అమాయక రైతులను, కాంగ్రెస్ కార్యకర్తలను కాల్చి చంపారో, అటువంటి వ్యక్తికి మరలా గన్ మెన్ కావాలని మీరు అడుగుతారా? ఇలా అడగడం మీకు న్యాయమా? రైట్, ఒక వేళ గన్‌మెన్ కావాలంటే శాసనసభ వేదిక కాదు గన్‌మెన్ కావాలని అడగడానికి. మీరు అప్లయ్ చేయండి. దేర్ ఈజ్ ఎ కమిటీ. ఆ కమిటీలో చూస్తారు. నిజంగా అతనికి యివ్వవలసిన క్వాలిఫికేషన్స్ వుంటే యిస్తారు. కానీ మీరు యిక్కడ రాజకీయ వేదిక చేసుకొని మాట్లాడడం సమంజసం కాదు.

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ, మీరు కూర్చోండి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలోనే ఎవరెవరికి ఏ విధంగా సెక్యూరిటీ ఏర్పాటుచేయాలనే అంశం పైన రాష్ట్ర హైకోర్టు ఒక డైరెక్షన్ యిచ్చింది. ఆ డైరెక్షన్ ప్రకారం గత ప్రభుత్వ కాలం నుండి నడవడం జరుగుతోంది. దాన్ని దృష్టిలో వుంచుకొని సెక్యూరిటీ కమిటీకి నివేదించి , ఈ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని ఏ విధంగా వ్యవహరించాలో సెక్యూరిటీ కమిటీకి తెలియజేస్తాను. నేను నోట్ చేసుకున్నాను.

( శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి నుండి యింటరప్షన్స్ )

MR. SPEAKER: I will come to you. The Minister for Home has clarified the position. సెక్యూరిటీ ప్రొవైడ్ చేయడానికి there is a procedure, which has to be adopted. He will take necessary action as per the procedure. Now, can we leave it here and go on with the regular business?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, హోం మినిస్టర్ గారు సెక్యూరిటీ ఎడ్వయిజరీ కమిటీకి పంపించి చేస్తామంటే మాకు బాధ లేదు. హోం మినిస్టర్ గారు ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలోని 16 మందికి సెక్యూరిటీ యిచ్చారు. వారికి సంబంధించి సెక్యూరిటీ అడ్వయిజరీ బోర్డ్ వారు రెవ్యూ చేశారా? మిగిలినవి కూడా అదే విధంగా రెవ్యూ చేశారా? వన్ సైడెడ్‌గా సెక్యూరిటీ యిస్తూ పోవడం కరెక్ట్ కాదు. మేము మరలా ముఖ్యమంత్రి గారికి అప్పీలు చేస్తున్నాము. ముఖ్యమంత్రి గారి నియోజకవర్గానికి సంబంధించిన విషయంలో ముఖ్యమంత్రిగారు మాట్లాడకుండా రఘువీరారెడ్డి గారు మాట్లాడుతున్నారు. ఒక పొలిటికల్‌పార్టీని

బ్లేమ్ చేసినప్పుడు చెప్పే అవకాశం యివ్వాలి. వారు సతీష్ రెడ్డి గురించి, మిగతా వారి గురించి మాట్లాడుతూ ఆ కేసుకు సంబంధించి కాని, మొన్న కోఆపరేటివ్ ఎలక్షన్స్‌లో కాని ఆయన చేయని నేరాన్ని ఆయనపై రుద్దారు. ఆ రెండు కేసులకు సంబంధించి సిబిఐ ఎంక్వయిరీ వేయించండి. మాకు అభ్యంతరం లేదు. నేను ముఖ్యమంత్రి గారిని మరలా కోరుతున్నాను . మీ పైన పోటీ చేసిన అభ్యర్థిని కాపాడవలసిన బాధ్యత, మీ నియోజక వర్గంలో లా అండ్ ఆర్డర్ కాపాడవలసిన బాధ్యత మీ పైన వుంది.

మ.12.30

దయచేసి మీరు స్పందించండి, సెక్యూరిటీని ఇవ్వండి, అతనిని కాపాడండి. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వుంటాయి కాని, కక్ష సాధించాలని అనుకోవడం మంచి పద్ధతి కాదు. దయచేసి ముఖ్యమంత్రి గారు స్పందించాలని, వారికి సెక్యూరిటీని కల్పించాలని కోరుతున్నాను. నేను ముఖ్యమంత్రి గారిని కోరేది సతీష్‌రెడ్డి గారికి ఏ ప్రాణహాని కలగదని, తాను కాపాడతానని ముఖ్యమంత్రి గారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.గోవింద నాయక్ : సర్, ఇది సుమారు 60 లక్షల మంది గిరిజనులకు సంబంధించిన ఇస్యూ. గిరిజనులకు రాజ్యాంగపరంగా కల్పించబడిన హక్కులకు భంగం కలుగుతోంది. షెడ్యూలు 5 లో 5 (1) ప్రకారంగా ఏజన్సీ ఏరియాలో జరిగే ఎలక్షన్లలో నూటికి నూరు శాతం అన్ని పదవులలోనూ గిరిజనులకే స్థానం కల్పించాలి. ఎం.పి.టి.సి. ఎన్నికలలో కాని, జడ్.పి.టి.సి.ఎన్నికలలో కాని, సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికలలో కాని, గిరిజన ప్రాంతాలలో గిరిజనులకే అవకాశం కల్పించాలని మన రాజ్యాంగంలో వుంది. కాని అట్లా చేయకుండా కేవలం 6 శాతం రిజర్వేషన్లనే ఇక్కాడా పాటిస్తున్నారు. అందువల్ల గిరిజనులకు అపారమైన అన్యాయం జరుగుతోంది.

అదే విధంగా వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలలో కాని, కోపరేటివ్ బ్యాంకులకు జరిగిన ఎన్నికలలో కాని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదు. గిరిజనులకు ఒక్క శాతం కూడా కల్పించ లేదు. ఈ విధంగా అన్యాయం జరుగుతోంది. అందువల్ల పంచాయతీ ఎలక్షన్స్‌లో కాని, కోపరేటివ్ ఎన్నికలలో కాని, వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలలో కాని, ఇక ముందు ఇటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, ప్లెయిన్ ఏరియాలలో 2001 సెన్సస్ ప్రకారంగా రిజర్వేషన్లు కల్పించి మాకు రాజ్యాంగబద్ధంగా కల్పించబడిన హక్కులను పరిరక్షించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ : గౌరవ సభ్యులు నాయక్ గారు చెప్పింది పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె.లక్ష్మణ మూర్తి : అధ్యక్షా, ఇది మీడియం ఇరిగేషన్‌కు సంబంధించిన ప్రశ్న. మా నాగూరు నియోజకవర్గంలో గుమ్మడిగడ్డ అనే జీవ నది వుంది. కురపాం దగ్గర గుమ్మడిగడ్డ వాగుపై ఒక మినీ రిజర్వాయర్ కడితే కురపాం, కొమరాడ ప్రాంతాలలో సుమారు 10,000 ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం వుంది. ఇప్పటికే గుమ్మడి గడ్డపై వున్న అక్విడెక్ట్ వల్ల 4,000 ఎకరాల భూమికి సాగునీరు అందిస్తున్నారు. అక్కడ ఒక రిజర్వాయర్ కట్టినట్లయితే మరొక 6000 ఎకరాలకు అదనంగా నాగూరు నియోజక వర్గంలో నీరందే అవకాశం వుంది. అట్లాగే మా దగ్గర వట్టిగడ్డ రిజర్వాయర్ కూడా వుంది. కాని

రిజర్వాయర్ చివరి భూములకు నీరు అందడం లేదు. అక్కడ మినీ రిజర్వాయర్ కట్టినట్లయితే ఖచ్చితంగా 10000 ఎకరాలకు నీరు అందే అవకాశం వుంది. రాజీవ్ పల్లెబాట సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు మా నియోజక వర్గానికి వచ్చినపుడు అక్కడున్న రైతులందరూ ఒక రిప్రజెంటేషన్‌ను ముఖ్యమంత్రి గారికి ఇవ్వడం జరిగింది. అక్కడ ముఖ్యమంత్రి గారు మినీ రిజర్వాయర్ కడతామని చెప్పారు. ఆ విధంగా వారు ఇచ్చిన హామీని నెరవేర్చి, మినీ రిజర్వాయర్‌ను నిర్మించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ (దేవరకొండ): సర్, ఇది టెక్నికల్ ఎడ్యుకేషన్ శాఖకు సంబంధించిన విషయం. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో గల 5 ఇంజనీరింగ్ కాలేజీలలో వున్న 3000 మంది విద్యార్థులు ఏప్రిల్ 10 నుంచి జరుగబోయే పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. ఉదయం ఫస్ట్ సెమిస్టర్ వారికి పరీక్షలు వుండగా, మధ్యాహ్నం రెండవ సెమిస్టర్, సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయి. ఈ హైదరాబాదు మహా నగరంలో ఎగ్జామినేషన్ సెంటర్లు ఎక్కడో దూరంగా వుంటాయి. అందువల్ల ఉదయం ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు వ్రాసిన వారు మళ్లీ సప్లిమెంటరీ పరీక్షలు వ్రాయాలంటే చాలా కష్టంగా వుంటోంది. కాబట్టి ఉదయం ఫస్ట్ సెమిస్టర్, మధ్యాహ్నం ఇంకొక ఎగ్జామినేషన్ అని కాకుండా ఆ రోజు వదిలేసి మరుసటి రోజున మళ్లీ పరీక్షను నిర్వహించేలా చర్యలు తీసుకోమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తప్పకుండా పరిశీలిస్తాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Speaker Sir, this issue is about Nizamia Tibbi College and Hospital. This issue has been raised several times in this House. This is regarding shifting of Ayurveda College from the premises of Nizamia Tibbi College and education was being imparted since the year 1992. A GO was issued for shifting of Ayurveda College. A new college building at Erragadda was constructed for Ayurveda College and it should be shifted as per the said GO. In spite of the fact that the building was constructed and the possession was taken by the Ayurveda College, the premises in Nizamia Tibbi College has not been vacated. Last year the students went on hunger strike and agitated for one month. The Minority Welfare Committee visited the Nizamia Tibbi College and in that Committee, the Members had called all the departmental Heads and discussed and in spite of giving repeated assurances still the premises of Nizamia Tibbi College has not been vacated by the Ayurveda College.

Moreover the seats in PG Courses have been reduced because of space which has fallen short according to the norms prescribed by the Council at New Delhi and PG seats are now getting allotted and if sufficient accommodation is shown for Unani College ie., in the place of the existing Ayurveda College in the premises of Nizamia Tibbi College, all the PG seats would be allowed to be filled up. This is only College of Unani Medicine which imparts in Urdu medium and the Lecturers who are getting appointed in this College do not know even a single word of Urdu. All these irregularities are going on.

I request the Government through you to take immediate action about shifting of Ayurveda College, appointment of staff etc.,

SRI K. ROSAIAH: About shifting of the College I have noted down. I will take action about the seats. As regards other things I will discuss with the Ayush Commissioner and other officers concerned.

శ్రీ కె.వీరభద్ర స్వామి(విజయనగరం) : అధ్యక్షా, విజయనగరం జిల్లాలో, హుబ్లీ జూట్ మిల్స్ అని 3 జూట్ మిల్స్ వున్నాయి. అందులో 2 విజయనగరంలో వుంటే, ఒకటి బొబ్బిలిలో వుంది. అక్కడ మేనేజ్‌మెంట్‌కూ, వర్కర్ల సంఘాలకూ మధ్య దినసరి వేతనాలకు సంబంధించి అగ్రిమెంట్ టైమ్‌లో తేడాలు రావడం, ఆ తరువాత జిల్లా అధికారుల ద్వారా చర్చలు జరిపినా కూడా ఫలితం లేకపోవడం జరిగింది. మేనేజ్‌మెంట్ రోజుకు రు.105 ఇస్తామంటే, కార్మిక సంఘాలు రు.122 అడుగుతున్న సందర్భంలో, వారికీ వీరికీ చర్చలు సఫలం కాకపోవడం వల్ల కార్మికులు సమ్మెకు వెళ్లారు. మా విజయనగరం జిల్లాలో 2 జూట్ మిల్స్ హుబ్లీ జూట్ మిల్స్ ఆధీనంలో వున్నాయి. సుమారు 8000 మంది కార్మికులు అక్కడ పని చేస్తున్నారు. వారికి సంబంధించిన సుమారు 30 నుంచి 40,000 మంది కుటుంబ సభ్యులు ఈ సమ్మెవల్ల జీవనోపాధిని కోల్పోవడం జరిగింది.

కార్మిక సంఘాల ఆద్వర్యంలో రాస్తారోకోలు, ధర్నాలు జరుగుతున్నాయి. నేను కార్మిక శాఖా మంత్రి వినోద్ గారికి కూడా గతంలో రిప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. మా జిల్లా మంత్రి గారైన విజయ రామరాజు గారికీ, బొత్సా సత్యనారాయణ గారికీ విషయాన్ని విన్నవించడం జరిగింది. సమ్మె ఉధృత రూపం దాల్చకుండా, సమ్మెను ఎక్కువ కాలం కొనసాగనీయకుండా, ఈ సమస్యను పరిష్కారం చేసి తక్షణమే మిల్లును తిరిగి తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
మ.12.40

శ్రీ శత్రుచర్ల విజయ రామరాజు: గౌరవ సభ్యులు జీరో అవర్‌లో ప్రస్తావనకు తీసుకువచ్చారు. దీనికి సంబంధించి కలెక్టర్లతో మాట్లాడడం జరిగింది. విజయనగరం జిల్లా కలెక్టర్‌గారు ఈ రోజే మేనేజ్‌మెంట్, వర్కర్స్‌తో మాట్లాడతామన్నారు.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి: సిమెంటు ధరలు అనూహ్యంగా పెరగడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. గతంలో రెండూ, మూడు నెలల క్రితం సిమెంటు ధర బస్తాకి రు.110 ఉండింది. ఈ రోజు రు.180 వరకూ పెంచడం జరిగింది. ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం రాబోయే మూడు సంవత్సరాల్లో పక్కా గృహ నిర్మాణ పథకం పెద్ద ఎత్తున చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. గత నెల రోజులుగా హౌజింగ్ డిపార్ట్‌మెంట్ సిమెంట్ , ఈ సిమెంట్ ధర బాగా పెరగడం వల్ల సప్లయి చేయలేక పోతోంది. సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమంటే, సిమెంటు రేట్లు నియంత్రించే అవసరం ఉందని తెలుపుతున్నాను. పేదలకు పక్కా గృహ నిర్మాణాలు చేసేందుకుగాను సిమెంటుకి ఒక నిర్దిష్టమైన ధర రు.120 నిర్ణయించి ఖచ్చితంగా సప్లయి చేస్తే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పక్కా గృహ నిర్మాణం ముందుకు సాగుతుంది. ఈ సిమెంటు రేటును రు.120 చేసి సప్లయి చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డిః  నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి(కోయిలకుంట్ల)ః  అధ్యక్షా,  తమకు తెలియనిది ఏమీ కాదు.  మీరు స్పీకరే కాదు.  ఇంటలెక్చ్యుల్ పర్సనాలిటీ కూడా.  ఇది పొగడ్త కాదు.  ఇది వాస్తవం.  కానీ, మా లీడర్ మీద ఎలిగేషన్ చేస్తే మేము  మాట్లాడడానికి  హక్కు ఉన్నా  ఎందుకు ఉండాలి.

మిస్టర్ స్పీకర్ః  జీరో అవర్ గురించి మాట్లాడండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః  మాదొక చిన్న పల్లెటూరు.  ఈ రోజు 28వ రోజు.  గవర్నర్‌గారి ప్రసంగం రోజు వదిలిపెడితే మిగతా రోజులన్నీ ఈ యల్లంపల్లి మీద కనీసం 19 రోజులు ఈ సభలో  మొన్నటివరకూ  16 గంటల 19 నిమిషాలు  వారు దీని మీద మాట్లాడారు.  ఇప్పుడు కూడా ఏదో అబద్ద మాట్లాడతారు, మేమేమో అది వినుకుంటూ కూర్చోవాలి.

( శ్రీ కె. సుబ్బారాయుడుగారు  ఇది ఏమిటని  నిలబడి మాట్లాడసాగారు )

మిస్టర్ స్పీకర్ః  మీ జీరో అవర్ మెన్షన్ చేయండి.  మీరు కంటిన్యూ చేయాలంటే జీరో అవర్ మెన్షన్ చేయండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః  నేను మంచి సబ్జక్ట్ చెప్పాలని ఉన్నాను.  మాకూ బాధగా ఉంది.  తమరు దయచేసి మా రెస్క్యూకి రావాలి.  ఇంత మెజారిటి మాకు ఉంది. 181 మంది సభ్యులం ఉన్నాము.  కనీసం మా బాధ చెప్పడానికి వీలు లేదంటే ఎలా?  వారు చెబితే విని మేము ఇంటికి వెళ్లాలా?  దానికిగాను మేము హౌజ్‌కి రావాలా.  దేనికి మేము హౌజ్‌కి రావాలి.  ప్రతీ ఊళ్లో ఒకరు చనిపోతున్నారు.  అయితే దానికి .....  అయితే మా ఊళ్లో  30 సంవత్సరాల నుండి దొంగతనం, వ్యభిచారం, జూదం లేవు.  కావాలంటే పోలీస్ రికార్డ్ వెదుక్కోమనండి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః  ఎలిగేషన్, కౌంటర్ ఎలిగేషన్ రికార్డ్‌లోకి రావు.  అటు వైపు నుండి, ఇటువైపు  నుండి  ఏ ఎలిగేషన్ చేసినా రికార్డ్‌లోకి పోదు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః  ఈ ఆంధ్ర రాష్ట్రంలో  ప్రముఖ దిన పత్రిక , భారతదేశంలో  ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న దిన పత్రిక  యల్లంపల్లి సబ్జక్ట్ మీద  నెట్ పోల్ రిజల్ట్ ఇచ్చింది.  24వ తేదీన  అధికార పక్షానికి  51 శాతం, ప్రతిపక్షానికి 27 శాతం ఇచ్చింది.  పనికి మాలినవన్నీ మాట్లాడి  ఏమి సాధించారు.  వేరే విషయాలిన్నీ మాట్లాడి ఏమిటి సాధించారు?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః  జీరో అవర్ మీద మాట్లాడండి.  అటూ, ఇటూ ఎవరైనా జీరో అవర్‌ని మిస్ యూజ్ చేయాలంటే నేను అలౌ చేయను.

( అంతరాయం )

MR. SPEAKER: You put the Head Phones and hear what I say. What did I say was that the allegations and counter allegations either from this side or from that side will not be allowed. Zero Hour cannot be mis-used by either side. I have been repeatedly making clear.

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్ః అధ్యక్షా......

(INTERRUPTIONS)

మ. 12..50

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల బి.సి.ల ప్రయోజనాలు దెబ్బతినుటను గూర్చి

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- అధ్యక్షా, సమాజంలో 57శాతం మంది ఉన్న, ఈ వెనుకబడిన వర్గాల వారిని ప్రభుత్వం చాలా చిన్న చూపు చూస్తోంది. 2003-04వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది. బి.సి.ల సంక్షేమం కోసం సుమారు రూ.768 కోట్ల నిధులను కేటాయించింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, 2004-05 సంవత్సరానికి గాను రూ.267 కోట్లు కేటాయించింది. దీంట్లో కేవలం, రూ.236 కోట్ల మాత్రమే నిధులను విడుదల చేసిన సందర్భాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. 2005-06వ సంవత్సరంలో రూ.300కోట్లు కేటాయించారు. రాష్ట్ర రెవెన్యూని దృష్టిలో పెట్టుకొంటే, ఈ కేటాయింపులు చాలా తక్కువని మీ ద్వారా ఈ సభ దృష్టికి తెస్తున్నాను. 2006-07వ సంవత్సరంలో బి.సి. సంక్షేమానికి రూ.390 కోట్లు కేటాయిస్తున్నారు. గత రెండు సంవత్సరాల్లో కెటాయింపులు, ఖర్చులు చూస్తే ఇది కేవలం అంకెల గారడేనని సభ దృష్టికి తెస్తున్నాను. ప్రస్తుతం బి.సి.లకు స్కాలర్‌షిప్స్ యొక్క సమస్య వెన్నంటే ఉంది. బి.సి. విద్యార్థులు చాలా మంది ఇంజనీరింగ్, మెడిసిన్, బి.ఇడి. వంటి కోర్సులు చదువుతున్నారు. మంచిగా చదువుకోవాలనే ఆలోచనలో బి.సి. విద్యార్థులు వున్నారు. ఇటువంటి వారికి స్కాలర్‌షిప్స్ ఇవ్వకుండా ఆపడం వల్ల వారు ఆందోళన చెందుతున్నారు. వారు తమ ఆందోళనను తెలుపుతుంటే, ప్రభుత్వం పోలీసులతో లాఠీచార్జీ చేయిస్తోంది. ఇది చాలా అన్యాయమని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం 2005-06వ సంవత్సరానికి స్కాలర్‌షిప్స్ క్రింద కేవలం రూ.50 కోట్లు మాత్రమే కేటాయించింది. ఇప్పుడు ఉన్న డిమాండ్ ప్రకారం, ఉన్న అప్లికేషన్స్ ప్రకారం చూస్తే, రూ. 113.94కోట్లు స్కాలర్‌షిప్స్ కోసం కేటాయించాల్సి ఉందని తెలియజేస్తున్నాను. అయితే ఈ ప్రభుత్వం రూ.80 కోట్ల మాత్రమే ఇచ్చి వెనుకబడిన తరగతుల విద్యార్థులకు చాలా అన్యాయం చేసిందని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం 2006-07వ సంవత్సరం బడ్జెట్‌లో రూ.120 కేటాయించామని మంత్రి గారు చెప్పారు. ఈ సంవత్సరం రూ.80 కోట్లు బకాయిలు చెల్లించాల్సింది ఉంది. రాబోయే సంవత్సరంలో సుమారు రూ. 238 కోట్లు విద్యార్థులకు అవసరమౌతాయి. మరి ఈ ప్రభుత్వం రూ.120 కోట్లు మాత్రమే ఇస్తామని అంటే ఎట్లా అని ప్రశ్నిస్తున్నాను. వెనుకబడిన విద్యార్థులకు నష్టం జరుగుతోంది. చాలా మంది చదువు మానేయాల్సి వస్తుంది. బి.సి.లో 94 కులాల వారు ఉన్నారు. ఎక్కువ శాతం మంది చేతి వృత్తులపై ఆధారపడి ఉన్నారు. నేడు మోడ్రన్ టెక్నాలజీ వైపు ప్రజలు ఆశక్తి చూపుతున్నారు. కమ్మరి, కుండలు చేసుకొనే వారు స్టీల్ వైపు వెళుతున్నారు. వారి కుల వృత్తులను మానుకోవాల్సి వస్తోంది. వీరికి ఆర్థిక పరంగా సహాయం చేయాల్సిన అవసరం ఉంది. స్కాలర్‌షిప్స్‌ని రీ ఇంబర్స్ చేయడానికి, విద్యార్థుల స్కాలర్‌షిప్‌ని ఇచ్చి ఫీజు రీఇంబర్స్ చేయాలని కోరుతున్నాను. ఆర్థిక మంత్రి గారు

సభలో లేరు. ఆయన పెద్ద మనసు చేసుకొని, ఆలోచించి, ఎక్కువ నిధులను కేటాయించాలని కోరుతున్నాను. నర్సిపట్నం గ్రామంలో మోటారు మెకానిక్‌కి ఇద్దరు పిల్లలు. ఒక పిల్లవాడు డాక్టర్ చదువుతున్నాడు మరో పిల్లాడు ఇంజనీరింగ్ చదువుతున్నాడు. వీరికి ఫీజ్ కట్టలేని పరిస్థితులో వారు ఉన్నారు. ఇటువంటి వారు బి.సి.ల్లో చాలా మంది ఉన్నారు. వీరి కోసం, వీరు ఫీజ్ కట్టుకోడానికి, ఎడ్యుకేషన్ లోన్స్‌ని ప్రభుత్వం బ్యాంకు ద్వారా ఇప్పించే విధంగా సిఫార్సు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 'రాజీవ్ అభ్యుదయ యోజన' పథకాన్ని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. ఆదరణ పథాకాన్ని రద్దు చేసి దాని స్థానే దీన్ని తీసుకు వచ్చారు. ఈ పథకం సుమారు 5 సంవత్సరాల్లో 13కోట్ల పది లక్షల మందికి ఆర్థిక సహాయం చేస్తామని ఆలోచనగా పెట్టుకొన్నట్లు వారు చెప్పారు. చాలా సంతోషం. పోయిన సంవత్సరం రూ.5కోట్లు మాత్రమే బడ్జెటులో కేటాయించి 21 వేల మందికి ఆర్థిక సహాయం చేశామని మంత్రి గారు చెపుతున్నారు. 2006-07వ సంవత్సంలో మరో 5కోట్ల రూపాయలు కేటాయిస్తామని అన్నారు. ఇది అందరికి ఉపయోగపడుతుందని అన్నారు. ఇది చాలా ఇబ్బంది కరమైన పథకం.. బ్యాంకర్స్ ముందుకు రావడం లేదు. మంత్రి గారు రెవ్యూ చేయాలి. లబ్దిదారుల కాంట్రిబ్యూషన్ కానీయండి, బ్యాంకుల్లో ఇచ్చే ఋణాలు ఎక్కువ భాగము ఉండడం వల్ల ఎవరూ కూడా లబ్ది పొందే అవకాశం లేదు. మంత్రి గారు రెవ్యూ చేయాలి. ఈ పథకం క్రింద జిల్లాలలో టార్గెట్స్ ఫిక్స్ చేశారు. ఆ టార్గెట్స్‌లో ఎంతమందికి ఋణాలు ఇచ్చారో మంత్రి గారు వివరాలు చెప్పాలి. ఈ పథకం ద్వారా, ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మంత్రిగారు రెవ్యూ చేసి, రూల్స్ సడలించి, ఆర్థిక సహాయం అందేట్లు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. గీత కార్మికుల విషయమై జి.ఓ. 761 జారీ చేశారు. దీని ద్వారా 150 సొసైటీలు రద్దుఅయ్యాయి. 1100 షాప్స్ మూత పడ్డాయి. వెయ్యి మంది గీత కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఇది చాలా అన్యాయం. కొన్ని వేల కుటుంబాలు వీధిన పడ్డాయి. మీరు వెయ్యి కుటుంబాలని చెపుతున్నారు. గవర్నర్ గారి ప్రసంగంలో కూడా అబద్ధాలు చెప్పించారు. గీత కార్మికులు ఎవరైతే నష్టపోయారో వారికి ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. వెంటనె ఈ జి.ఓ. ని రద్దు చేయాలని కోరుతున్నాను.

చేనేత కార్మికుల విషయానికి వస్తే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మే 14 2004 నుండి ఫిబ్రవరి 26, 2006 వరకు సుమారు 500 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. చనిపోయిన వారికి లక్షా 50వేల నష్ట పరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. కానీ ఇంత వరకు నష్ట పరిహారం ఇవ్వలేదని, ఎంత మందికి నష్ట పరిహారం ఇచ్చారో ఆ వివరాలు సభకి ఇవ్వాలని కోరుతున్నాను. రోశయ్య గారి అధ్యక్షతన ఎక్స్‌పర్ట్ కమిటి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులు చేనేత రంగం సంక్షేమానికి ఉపయోగపడాలంటే రూ.300 కోట్లతో ప్రత్యేకమైన ప్యాకేజీ ప్రకటించాలని రికమండ్ చేశారు. ఈ రికమండేషన్ ఎంత వరకు అమల్లో ఉందో కూడా మంత్రి గారు చెప్పాలి. సునామి వల్ల రాష్ట్రంలో కోస్తా తీర ప్రాంతంలో విపరీతమైన నష్టం జరిగింది. మత్స్య కారులకు ఇళ్లు కట్టించి ఇస్తామని అన్నారు. ఇళ్లు కట్టారు. ఇంకా కట్టాల్సినవి ఉన్నాయి. వాటిని వెంటనే టేకప్ చేయాలని కోరుతున్నాను. సునామి నష్టం విషయంలో కేంద్ర ప్రభుత్వం రూ.315 కోట్లు విడుదల అయ్యాయి. అవి ఏమయ్యాయని అడుగుతున్నాను. దాంట్లో ఎంత ఖర్చు చేశారు. ఎవరికి ఎంత ఖర్చు పెట్టారన్న వివరాలు ఎమ్.ఎల్.ఏ. లకు కూడా తెలియడం లేదు. వీటి విషయంలో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో సుమారు 12లక్షల పైగా గొర్రెలు, మేకలు చినిపోయాయి.

మ. 1.00

మంత్రి గారు మాత్రం కేవలం కొన్ని మాత్రమే చనిపోయాయని సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. ఇది చాలా బాధాకరం . గొర్రెలు మేకలు చనిపోవడం మూలంగా సుమారు 70 వేల కుటుంబాల వారు నష్టపోయారని తమ దృష్టికి తెస్తున్నాను. నష్టాన్ని అంచనా వేస్తే అది రూ. 240 కోట్ల వరకూ గొర్రెల పెంపకం దారులకు వచ్చిందని తమకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన గొర్రెల పెంపకం దారులకు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు రావలసిన అవసరం ఉంది. బడ్జెటులో దానికి నిధులు కేటాయించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిసిలకు సామాజిక న్యాయం జరగలేదు. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో మా కాంగ్రెసు ప్రభుత్వం ఉందని అన్నారు. కానీ కేంద్రంలో ఒక్క బిసి సభ్యునికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మా ఇష్టం అని చెప్పారు. వారు ప్రభుత్వం లోకి వచ్చిన తర్వాత సామాజిక న్యాయం చేయవలసిన అవసరం వారికి ఉందని తెలియ జేస్తున్నాను. ఏ కులస్తులై నా సరే రెడ్డి అని పేరు ఉంటే వారికి పదవులు వచ్చే పరిస్థితులు ఇప్పుడు కనపడుతున్నాయి. అసెంబ్లీలో ఈ రోజు 4 పోస్టులు ఉంటే అందులో 2 పోస్టులలో రెడ్డీస్‌కి ఇస్తున్నారు. అసెంబ్లీ కమిటీలో 8 పోస్టులు ఉంటే అందులో 4 పోస్టులు రెడ్లకు ఇస్తున్నారు. ముఖ్యమంత్రి గారు 10 పోస్టులు ఉంటే 6 పోస్టులు రెడ్డీస్‌కు ఇచ్చారని తమ దృష్టికి తెస్తున్నాను. మీ ప్రభుత్వ హయాములో ఈ విధంగా బిసిలకు అవకాశం ఇవ్వకుండా సామాజిక న్యాయం చేయడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి సామాజిక న్యాయం చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మీరు అధికారంలోకి వచ్చి 21 నెలలు అయింది. ఈ కాలంలో బిసి వర్గానికి జరిగిన అన్యాయం అంతా ఇంతా కాదు అని తెలియ జేస్తున్నాను.

ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు బిసి వర్గ విద్యార్థులకు చదువు నేర్పేందుకు గాను స్టడీ సర్కిల్సును ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు వారికి 30 రోజుల పాటు 1800 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దానిని 1600 నుంచి 800 లకు తగ్గించారు. విద్యార్థులు చదువుకోవాలనే ఉత్సాహంతో ఉన్నప్పటికీ వారికి ఎక్కడికి వెళ్లి ఎలా చదువుకోవాలో తెలియని పరిస్థితులలో ఈ స్టడీ సర్కిల్సును ఏర్పాటు చేయడం జరిగింది. దీని వల్ల చాలా మంది విద్యార్థులకు ఉపయోగం జరిగింది. కాబట్టి బిసి విద్యార్థులకు చదువును ప్రోత్సహించేందుకు గాను ప్రభుత్వం నిధుల కేటాయించేందుకు ముందుకు రావాలని కోరుతున్నాను. గతంలో వీరు చదువుకునేందుకు స్టడీ సర్కిల్స్‌లో ఉచితంగా అవకాశం కల్పించే వారు. నేడు ఈ స్టడీ సర్కిల్సులో చదువుకునేందుకు విద్యార్థి రూ. 100 కట్టాలనే నిబంధనను పెట్టారు. డబ్బు చెల్లించలేని కారణంగా బిసి విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోతున్నారు. కాబట్టి ఆ నిబంధనను రద్దు చేయవలసిందిగా కోరుతున్నాను. గతంలో ఈ స్టడీ సర్కిల్సులో హాజరైన విద్యార్థులు సివిల్సుకు హాజరై శిక్షణ పొందిన విద్యార్థులు 400 మంది ఉన్నారు. అందుచేత ఈ స్టడీ సర్కిల్సుకు నిధులను కేటాయించి విద్యార్థులు చదువుకునే అవకాశం కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

బిసి హాస్టల్సుకు సంబంధించి చూసినట్లయితే, హనుమంత రావు గారు బి.సి వెల్ఫేర్ కమిటీలో ఉండే వారు. ఆ కమిటీలో సభ్యులందరూ , నోముల నర్సింహయ్య గారు అనేక జిల్లాలను తిరగడం జరిగింది. అక్కడ ఆశ్రమ పాఠశాలలను పరిశీలిస్తే వారికి చాలా అన్యాయం జరుగుతోంది. సరైన భోజన వసతులు లేవు.

కరెంటు సదుపాయాలు లేవు. వారికి చదువుకునేందుకు మంచి వాతావరణం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ బిల్డింగ్సుకు సరైన మెయిన్టెనెన్సు లేదు. హాస్టల్సులో విద్యార్థులకు ఇవ్వవలసిన సబ్బులు, ఆయిల్, భోజన వసతులు సరిగా లేవు. విద్యార్థులకు సరిపడా టాయిలెట్సు, బాత్ రూమ్సు లేవు. అన్ని సదుపాయాలనూ కల్పించవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉందని తెలియజేస్తున్నాను.

అలాగే ఎస్.సి, ఎస్.టి హాస్టల్సులో విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్‌షిప్స్, సబ్బు, నూనె వంటి వస్తువులు సరైన టైం లో అందుతున్నాయి. మరి ఈ రోజు బి.సి విద్యార్థులకు మాత్రం కావలసిన టైంలో వస్తువులు అందడం లేదు. మేము రెండు మాసాల క్రితం ఆ హాస్టల్సును పర్యటించడం జరిగింది. అప్పుడు వారు తమకు దుప్పట్లు, సబ్బులు తదితరాలు ఇవ్వడం లేదని చెప్పారు. ఇప్పుడు ఎండ్ ఆఫ్ ది ఇయర్ వచ్చింది. ఇంకా వారికి వస్తువులు అందలేదు. ఎందుకు ఇంత డిలే జరుగుతోందో మంత్రి గారు గమనించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

బిసి హాస్టల్సులో నివసిస్తున్న విద్యార్థులకు జ్వరాలు వచ్చినప్పుడు వారికి సరైన సమయంలో మందులు ఇవ్వడం గానీ, ట్రీట్‌మెంట్ ఇప్పించడం గానీ జరగడం లేదు. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని బి.సి విద్యార్థుల కొరకు ఫండ్సును మంజూరు చేసి వారిని ఆదుకునేందుకు గాను నిధులు కేటాయించాలని తమ ద్వారా కోరుతున్నాను.

రజకులకు సబంధించి చూసినట్లయితే వారికి దోభీ ఘాట్స్‌ను ఏర్పాటు చేయాలి. వారికి బడ్జెటులో ఈ దోభీ ఘాట్స్ నిమిత్తం రూ. 50 లక్షలు కేటాయించారు. ఈ రాష్ట్రం మొత్తంలో దోభీ ఘాట్స్ కు ఎంత డిమాండు ఉంది? ఎన్ని అప్లికేషన్సు వచ్చాయి? ఎన్ని పెండింగులో ఉన్నాయో తెలియజేయాలి. తమరు ఇచ్చిన బడ్జెటు కేటాయింపు వీరికి సరిపోదు. కాబట్టి ఇంకా ఎక్కువ మొత్తం కేటాయించ వలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

నేడు సమాజంలో ఉన్న పరిస్థితులు బిసి వర్గాలకు చాలా అసంతృప్తిని కలిగిస్తున్నాయి. జి.ఓ. 23 ను ఇవ్వడం వల్ల బిసి కులస్తులలో అపోహలు కలుగుతున్నాయి. వారిలో ఆ అపోహలను తొలగించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి ఈ జి.ఓ 23 ను రద్దు చేయవలసిందిగా కోరుతున్నాను.

బి.సి. ల కోసం ఆర్థిక సహాయం చేయడం కొరకు బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ 1974 వ సంవత్సరంలో ఏర్పాటు చేయబడింది. ఇది ఏర్పడి 30 సంవత్సరాలు అయింది. ఈ కార్పొరేషన్ ఏ ఏ జిల్లాలలో ఎంత మంది బిసి లకు ఎంతెంత లోన్సు ఇచ్చింది, ఆ ఆర్థిక సహాయం మూలంగా ఎంత మంది బిసిలు బాగు పడ్డారు అన్నది ఇందులో లేదు. బిసి ఫైనాన్సు కార్పొరేషన్ దాని పూర్తి వివరాలు మా వద్ద లేవని చెప్పి కమిటీలో చెప్పింది. మేము అడిగేది, ఎన్ని వేల కోట్ల రూపాయలు, ఎంత మంది లబ్ధి దారులకు లోన్సుగా ఇచ్చింది అన్న విషయమై రివ్యూ చేయాల్సి ఉందని తమ ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

ఉదాహరణకు విశాఖ పట్టణం జిల్లాలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నేను మీటింగులో పాల్గొనడం జరిగింది. అక్కడ ఎస్.సి కులానికి చెందిన ఫ్యామిలీలు లక్షా 60 వేల మంది ఉన్నాయి. అయితే

అక్కడ 2 లక్షల 60 వేల మందికి లోన్సు ఇవ్వడం జరిగింది . ఎక్కడ పొరపాటు జరిగిందో తెలుసుకుని దానిని సద్దుబాటు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రజకుల విషయంలో చూసినట్లయితే , రజకులు కేవలం బట్టలు ఉతికి జీవించే వారు. నేడు మోడరన్ కాలంలో లాండ్రీలు వచ్చాయి. పెద్ద కులస్తులు లాండ్రీలను నడుపుతున్నారు. కాబట్టి చాలా మంది రజకులు ఈ విధంగా లాండ్రీలకు పోయి కూలీ చేసి జీవనం సాగిస్తున్నారు. దీని మూలంగా రజకులు ఇబ్బందులు పడవలసి వస్తున్నది. కాబట్టి వారికి లోన్సు ఇప్పించి వారి జీవనోపాధి సాగించుకునే అవకాశం ఈ ప్రభుత్వం కల్పించాలని కోరుతున్నాను.

ఈ రోజు బిసి కులస్తులకు ప్రియారిటీ ఇవ్వవలసిన అవసరం ఉందని , ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. గతంలో రెండు మూడు సంవత్సరాల క్రితం ఆశ్రమ పాఠశాలలోను, హాస్టల్సులోనూ చేరి బిసి విద్యార్థులు చాలా మంది చదువుకునే పరిస్థితి ఉండేది.
మ.1.10

ఆశ్రమ పాఠశాలలకు సరైన సదుపాయలు కల్పించడం జరిగింది, అంతేకాకుండా ఆశ్రమ పాఠశాలలలో మంచి ఫలితాలు వస్తున్నాయి. నాగార్జునసాగర్‌లో మొన్న కమిటి విజిట్ చేయడం జరిగింది. మంచి బిల్డింగ్స్ కట్టి మంచి వాతావరణం కల్పించి వాళ్లను ఆర్థికంగా పైకి తీసుకురావడం కోసం మనందరం కూడా ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది. మంత్రిగారు ఈ విషయంలో పూర్తిగా శ్రద్ధ వహించాలి బడ్జెట్ కేటాయింపు ఏమాత్రం సరిపోదు. రాష్ట్రంలో ఉన్న వనురులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో మొత్తం జనాభాలో 52 శాతం ఉన్న జనాభాకు ఇంత తక్కువ బడ్జెటు కేటాయింపులు చేయడం ఏవిధంగా సరిపోదు. బిసిల సంక్షేమ కోసం పాటుపడుతున్నాము అనే మాట చెప్పడం కాకుండా బడ్జెటులో ఎక్కువ కేటాయింపులుచేసి బిసి విద్యార్థులకు, కుల వృత్తులలో పనిచేసేటటువంటి వారి అందరికి ఆర్థిక సహాయం చేయడం కోసం ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం వున్నది. గత 2 సంవత్సరాల నుంచి మనం చూసుకుంటే హాస్టల్సు, స్కూల్సు విషయంలో బిసిల తాలుకు ఉత్తీర్ణత తగ్గుకుంటూ వస్తుంది. గతంలో మాదిరిగా వాళ్లకి ప్రయారిటి ఇచ్చి ఎక్కువ బడ్జెటు కేటాయింపు చేసి, ఇంకా పర్సంటేజి పెంచడం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం కూడా వుందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.ఇవాళ బిసి విద్యార్థులలో చాలా మంది ఒకటవ తరగతి నుంచి 7వ తరగతి వరకు స్కూల్సుకు వెళ్లకుండా పనిచేసుకొనే పరిస్థితులు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్నం భోజన పథకం పెట్టారు. ఈ మధ్యాహ్నం భోజనం పథకంలోపల చాలా ఫ్రాడ్ జరుగుతోంది. ఫ్రాడ్ జరగకుండా అరికట్టి సరైనటువంటి పద్ధతుల్లో మధాహ్నం భోజన పథకం కూడా అమలు చేయడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. ఒక ఉదాహరణ ఒక స్కూల్‌లో 200 మంది పిల్లలు వుంటే 100 మంది అటెండ్ అయితే 200 మంది అటెండ్ అయినట్టుగా వ్రాసుకుని మధ్యాహ్న భోజనం పథకంలో డబ్బులు రిలీజ్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అది కూడా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. దీనిని సరిచేసి పథకం అమలు, ఎక్కువ మంది పిల్లలు చదువుకోడానికి అవకాశం కల్పించవలసిందిగా ఈ సందర్భంలో కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఇంటరప్షన్)

మిష్టర్ స్పీకర్: వాళ్లు మాట్లాడారు మినిష్టర్ రిప్లయి తరువాత మీరు మాట్లాడుదురు, ఇదే సభలో జరిగిన సాంప్రదాయం చెబుతున్నాను మీకు, ఇప్పుడు మినిష్టర్‌గారి రిప్లయి అయిన తరువాత మెయిన్ రిప్లయి వచ్చిన తరువాత మీకు ఫర్దర్ మాట్లాడానికి స్కోపు వుంటుంది. మెయిన్ అపోజిషన్ వాళ్లు 304 క్రింద ఇది వారు మాట్లాడారు, మాట్లాడిన తరువాత మినిష్టర్ రిప్లయి ఇస్తున్నారు. రిప్లయి తరువాత ఫర్దర్ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వండి ఎగైన్ క్లారిఫై చేయడం జరుగుతుంది. I want to make it very clear that though all parties are the signatories of Rule 304, each party will get an opportunity proportionately. Likewise, all parties will be covered. In order to avoid repetition, after the Minister's reply is over, you will be given an opportunity to seek the clarifications. This is the procedure and practice. There is no ambiguity.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, అయ్యన్నపాత్రుడుగారు చాలా వివరాలు తెలియచేయడం జరిగింది. చాలా సంతోషం . దాంట్లో కొన్ని అంశాలు లేవనెత్తారు. ప్రధానంగా మొట్టమొదటిగా బడ్జెటు గురించి మాట్లాడినారు. ఎందుకంటే సందర్భం వచ్చింది కనుక నేను స్పష్టం చేయదల్చుకున్నాను. 1994-95 నుండి చూసుకొంటే 106 కోట్ల రూపాయలు వుండేది. 1995-96లో 120 కోట్లు, ఆ తరువాత 1997-98లో 149 కోట్లు, 1998-99లో 160 కోట్లు, 1999లో ఎన్నికలు ఉన్నాయి కనుక 290 కోట్లు పోయింది ఒకేసారి, 2000-01లో మళ్లీ తగ్గింది 211 కోట్ల రూపాయలకు వచ్చింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వెంకటరెడ్డిగారు 304 అనేది ఈ చ్ పార్టీకి ప్రొపోషనేట్‌గా మీకు అవకాశం వస్తుంది. మీకు అవకాశం వచ్చినప్పుడు, మీకు ప్రయారిటి అనిపిస్తే దానిని మీరు 304 క్రింద ఇస్తే మిగతా వారు అందరు కూడా దాని పైన సిగ్నిటరీస్ అవుతారు. 304వ నిబంధన అదే చర్చ క్రింద కావాలి అనుకున్న వారు సంతకం చేసి ఇచ్చినట్లయితే ఆల్‌మోస్టు ఆల్ పార్టీస్ కవర్ అవుతారు. మీ అందరు మాట్లాడడానికి అవకాశం వస్తుంది. అందుకనే చెబుతున్నాను. ఇదే హౌస్‌లో రిపిటీషన్ కాకుండా వారు మాట్లాడారు, మినిస్టర్ సమాధానం ఇస్తారు. దయచేసి మీరు వినండి, చెప్పేది దయచేసి అర్థం చేసుకోండి ఈచ్ పార్టీకి సమయం ఇవ్వాలని అంటున్నారు. అదే కదా? దీనికి, డిమాండ్స్‌కు ఏమి తేడా వుంటుంది? మంత్రిగారు మధ్యలో ఉన్నారు పూర్తి చేయనీయండి. వారు మాట్లాడిన తరువాత క్లారిటి వస్తుంది. దాని తరువాత క్లారిఫికేషన్ అడుగుతారు.

(అంతరాయం)

మ.1.20

శ్రీ చాడా వెంకటరెడ్డి: మా అభిప్రాయాలు చెప్పిన తరువాత మంత్రిగారిని రిప్లై చెప్పమనండి.

MR. SPEAKER: I am trying to enlighten you. This is the procedure to be followed.

శ్రీ చాడా వెంకటరెడ్డి: 304లో మేము భాగస్వాములం కాదా? ఇది చాలా అన్యాయం. మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్: దేనిపైన ప్రొటెస్ట్ చేస్తారు? మీరు దయచేసి అర్థంచేసుకోవాలి. Kindly understand. 304లో మెయిన్ అపోజిషన్ మాట్లాడింది. రిప్లై తరువాత మీరందరూ మాట్లాడండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: రిప్లై తరువాత ఎట్లా మాట్లాడతాము?

మిస్టర్ స్పీకర్: మీరు వినాలి. మీకు తెలియకపోతే నేనేమి చెప్పగలను?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఇది ఒక బ్యాడ్ ప్రిసిడెంట్ అవుతుంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి: ఈ సాంప్రదాయం సరైనది కాదు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు వెంకటరెడ్డిగారు కూడా ఉన్నారు. 304 ఏ పార్టీవారైతే ఇస్తారో ఆ పార్టీవారు మాట్లాడిన తరువాత, మినిస్టర్ రిప్లై ఇచ్చిన తరువాత మిగిలినవారు క్లారిఫికేషన్స్ అడగాలని బి.ఎ.సి.లో మీరందరూ ఉన్నప్పుడే నిర్ణయం తీసుకున్నాము. Unfortunately 304లు ఎక్కువ రాలేదు. ఒక్కటే వచ్చింది. ఆ 304లో ఇదే పద్ధతి ఫాలో అవ్వటం జరిగింది. That is the procedure being followed.

MR. SPEAKER: That is the decision taken in the BAC. మనం బి.ఎ.సి.లో ఆ నిర్ణయం తీసుకున్నాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి: మనం బి.ఎ.సి.లో మాట్లాడుకున్నది ఏమిటి? అందరం మాట్లాడిన తరువాత మంత్రిగారు రిప్లై ఇస్తారు తప్ప ఒక సభ్యుడు మాట్లాడిన తరువాత మంత్రిగారు ఆన్సర్ ఇవ్వాలని అనుకోలేదు. ఇదివరలో సభలో ఆ రకమైన పద్ధతి లేదు. మీరొక్కసారి చూడండి.

MR. SPEAKER: Once for all I want to refresh your memory. దీనిపై యాంబిగ్విటీ లేకుండా చెప్పదలచుకున్నాను. We have taken a decision in BAC. బి.ఎ.సి.లో తీసుకున్న నిర్ణయం ఇదే, పద్ధతి కూడా ఇదే. ఇంతకుముందు సభలో ఒక 304 జరిగింది. దానిలో కూడా ఇదే పద్ధతి అనుసరించాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి: ఎప్పుడు జరిగిందో మేము చూడలేదు, వినలేదు.

MR. SPEAKER: Please look into the records. Kindly understand. నేను అన్ని వివరాలు మీకు పంపిస్తాను.

శ్రీ డి. శ్రీనివాస్: 6వ తేదీనాడు ఆ 304పై కూడా నేనే రిప్లై ఇచ్చాను. ముందు కాంగ్రెస్ మెంబర్ మాట్లాడారు. ఆ తరువాత నేను రిప్లై ఇచ్చాను.

MR. SPEAKER: Venkata Reddy garu, నేను మీతో మాట్లాడతాను. I will send those details.

(INTERRUPTIONS)

How do I enlighten you? మరలా ఒక్కసారి మీతో మాట్లాడి క్లారిఫై చేస్తాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, గంటల కొలది సభా సమయం వృధా అయితే ఏమీలేదు, మేము 5 నిమిషాలు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుంటే ఎట్లా? 5 నిమిషాలు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మీ అందరితో మాట్లాడిన తరువాతే నిర్ణయం తీసుకున్నాము. I will tell to the Secretary to give a copy of the decisions taken in BAC and also the information concerning the earlier 304. దయచేసి కోఆపరేట్ చేయండి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, బి.ఎ.సి. నిర్ణయం అని అంటున్నారు. బి.ఎ.సి.లో నేను లేను. నేను క్రొత్తగా శాసనసభకు రాలేదు, గతంలో కూడా శాసనసభ్యునిగా ఉన్నాను. నాకు తెలిసినంతవరకు 304 మొదట ఎవరు ఇస్తారో వారు ఇనిషియేట్ చేస్తారు, మిగతావారు సబ్స్టిట్యూట్ చేస్తారు. ఆ తరువాత మినిస్టర్‌గారు ఆన్సర్ చేస్తారు. నాకు తెలిసినంతవరకు ఇది ఈ హౌస్ సాంప్రదాయము. మీరు స్పీకర్‌గా ఉన్నప్పుడుగా కూడా 304లు వారాలు తరబడి జరిగిన ఎక్స్‌పీరియన్స్ ఈ హౌస్‌కు ఉన్నది. వెల్ఫేర్ డిమాండ్స్ డిస్కషన్‌కు రావు. బి.సి.లు అనేవారు చాలా ఇంపార్టెంట్ సెక్షన్. సుమారు జనాభాలో 50% మంది వీరు ఉన్నారు. వారికి సంబంధించిన విషయాలు మాట్లాడటానికి ఒక 5 నిమిషాలు సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: ఒకటి ఇంపార్టెంట్, మరొకటి ఇంపార్టెంట్ కాదనేది ఇక్కడ సమస్య కాదు. What I want to enlighten to the members is ఈవిధంగా ఒక్కొక్కటి వారం, పదిరోజులు నడుస్తుందనే ఉద్దేశ్యంతోనే బి.ఎ.సి.లో నిర్ణయం తీసుకోవటం జరిగింది. ఎక్కువసేపు డిస్కషన్ కావాలంటే షార్ట్ డిస్కషన్‌లో తీసుకుందాము, మిగిలినవి 304లో తీసుకుందామని అనుకున్నాము.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: మా బాధంతా మాట్లాడటానికి అవకాశం లేదనే.

మిస్టర్ స్పీకర్: వివరంగా చర్చించాలంటే షార్ట్ డిస్కషన్‌లో తీసుకుందాము. ఇది 304లో తీసుకుంటామని చెప్పాము, టేకప్ చేశాము. Definitely it is an important issue. మంత్రిగారిని మాట్లాడనీయండి. Definitely I will allow you to ask for clarifications.

(అంతరాయం)

శ్రీ చాడా వెంకటరెడ్డి: క్రొత్త సాంప్రదాయంపెడితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్: ఈ 304లోనే కాదు, ఇంతకుముందు జరిగిన 304లో కూడా ఇట్లానే జరిగింది. To set the records straight ఇదంతా చెప్పాను. ఈ ఇష్యూ ఇంపార్టెంటే. రేపు వేరే ఇష్యూస్ కూడా వస్తాయి. 304, షార్ట్ డిస్కషన్స్ ఎట్లా టేకప్ చేయాలనేది బి.ఎ.సి.లో నిర్ణయం తీసుకున్నాము. Kindly understand.

(అంతరాయం)

DR. G. VIJAYARAMARAO: What is the custom?

MR. SPEAKER: What is the custom అనేదే నేను మీకు చెప్పాను, that is the decision taken in the BAC. బి.ఎ.సి.లో తీసుకున్న నిర్ణయంగురించే చెప్పాను. If you want me to convert it into a Short Discussion, I will convert it. మీరు షార్ట్ డిస్కషన్‌లో తీసుకుంటే ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు మాట్లాడండి. టైమ్ బి.ఎ.సి.లో ఫిక్స్ చేస్తాము. సబ్జెక్ట్ ఇంపార్టెన్స్ ఉన్నది, రూల్స్ ఉన్నాయి. I am trying to balance and accommodate both of them. వారు సగంగురించే మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

మ.1.30

నేను ఆ సబ్జెక్ట్‌లోకి వెళ్లటం లేదు......

( అంతరాయం )

మీరు వినండి...... ఒకనిమిషం దయచేసి వినండి...... On 304 నేను ఈ విధంగా మిమ్మల్ని అవగాహనపరుస్తున్నాను. ఇదీ తీసుకున్న నిర్ణయం. ఫార్‌దిస్, రూల్స్ ఏ విధంగా వుంటాయో చెప్పాను. రెండవది..... మన బి ఎ సి లో తీసుకున్న నిర్ణయం ఏమిటి? మూడవది ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారనేది కూడా చెప్పాను. ఈ అంశం ఇంపార్టెంట్ అని మీరు అనుకుంటే మీరు కావాలంటే షార్ట్ డిస్కషన్ క్రింద కన్‌వర్ట్ చేస్తాననే మాట కూడా చెప్పాను. I have made it abundantly clear అందుకొరకే వెంకటరెడ్డి గారూ, మీరే బి ఎ సి లో చెప్పారు. ఇష్యూస్‌పైన చాలా క్లియర్‌కట్‌గా టైం అనేది మెయిన్‌టెయిన్ చెయ్యాలని..... దానికి ఈ పద్ధతి వుంటుందని మీరు చెప్పారు. మిగతా వారు కూడా They have agreed to it. కావున ఇప్పుడు I am not trying to stop you from discussing.

(అంతరాయం )

అంటే ఇప్పుడు ఏమి చేయమంటారు? బి ఎ సి నిర్ణయం ప్రకారం పోవద్దంటారా మీరు?

(అంతరాయం )

గఫూర్ సాబ్ I am saying that a decision is taken అవునండీ..... I am telling you after verifying with my people . మీరు ఈ విధంగా చెబితే ఎట్లా అండీ? మీరు మాట్లాడాలంటే మాట్లాడండి . మీరు రెండు రోజులు మాట్లాడాలన్నా మాట్లాడండి. If you want you can conver into short discussion.

(అంతరాయం )

మీ ఇష్టం నా ఇష్టం కాదు గఫూర్ సాబ్..... It is a decision taken in the BAC. మీరు లేరు కాబట్టి నేను చెబుతున్నాను. వారికి నేను మెమరీ రిఫ్రెష్ చేస్తున్నాను. మరి అక్కడి ప్రొసీడింగ్స్ వుంటాయి...... మీటింగ్ మినిట్స్ వుంటాయి..... అవి కూడా పంపిస్తాను. This is a decision taken. మీరు కన్వీనియన్స్‌గా దీనిని ఇట్లా అట్లా మాట్లాడితే కుదరదండీ...... నిర్ణయం తీసుకున్నాము. దాని ప్రకారంగా పోదాము. సబ్జెక్ట్ ఇంపార్టెన్స్‌ను బట్టి if you want to convert into a short discussion we can convert it. That is different. కాని మనం తీసుకున్న నిర్ణయాలనే మనం ఇక్కడ కాంట్రడిక్ట్ చేయటం బాగుండదు. Let the Minister reply. Immediately after the reply, I will get back to you.All of you will be given opportunity. Within 5 minutes he will complete. Minister garu you can complete. Again I will come back to you.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ఈ బడ్జెట్ అలొకేషన్స్ గురించి ఒకసారి పరిశీలించినట్లయితే 2002-03లో రూ.178 కోట్లు ఇచ్చారు. 2003-04కి పోయేసరికి అది రూ.310 కోట్లకు పెరిగింది. దానికి కారణం ఎన్నికలు వస్తున్నాయన్న దృష్ట్యా చేపట్టిన కోటి వరాల పథకం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 2004-05లో రూ.265.81 కోట్లు, 2005-06లో రూ.300.79 కోట్లు. ఈ సంవత్సరం రూ.391.03 కోట్లు. నేను ఈ హౌస్‌కు హామీ ఇస్తున్నాను. గౌరవ సభ్యులు ఖర్చు కావటంలేదని ఆందోళన చెందుతున్నారు. దీనికి అదనం గా డబ్బు కేటాయించేవిధంగా చర్యలు తీసుకుంటామనే మాట మనవిచేస్తున్నాను. అదేరకంగా స్కాలర్‌షిప్స్ ఇస్యూగురించి మాట్లాడారు. వాస్తవంగా బి.సి. స్టూడెంట్స్ స్కాలర్‌షిప్స్‌గాని, ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయాలగురించిగాని ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం చాలా ఉంది. వాటికి సంబంధించి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం కూడా చాలా ఉంది. బి.సి. విద్యార్థుల్లో కూడా ఆందోళన ఉన్నది. ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్‌గాని, ఫీజు రీఇంబర్స్‌మెంట్‌గాని 100% వస్తుంది. కాని బి.సి. విద్యార్థులకు ఈ పర్సంటేజ్ చాలా తక్కుగా ఉందనే ఆందోళన బి.సి. విద్యార్థులలో ఉన్న విషయాన్ని అర్థంచేసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు 2005-06లో బి.సి. స్కాలర్‌షిప్స్‌కొరకు రూ.80 కోట్లు మనం ఇస్తే, రూ.4 కోట్లు కేంద్రప్రభుత్వంనుండి వచ్చింది. అయితే ఎస్.సి., ఎస్.టి.లకు 50% నుండి 60% వరకు రీఇంబర్స్‌మెంట్ క్రింద కేంద్రంనుండి డబ్బు వస్తుంది. కాని బి.సి. విద్యార్థులకు మాత్రం కేంద్రంనుండి గ్రాంట్స్ ఏమాత్రం లేవు. కేవలం రూ.4 కోట్లు మాత్రమే వచ్చినప్పటికీ జనవరిలో ముఖ్యమంత్రిగారు రెవ్యూ మీటింగ్‌పెట్టి స్కాలర్‌షిప్స్‌కు రూ.15 కోట్లు, ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ కోసం రూ.6.20 కోట్లు కేటాయిస్తే ఇది కూడా చాలదనే భావనతో రూ.18.6 కోట్లు అదనంగా ఇచ్చి దానిని రూ.24.8 కోట్లు చేయటంద్వారా సుమారు రూ.34 కోట్లు కేటాయించటం జరిగింది. దానివలన ఈసారి 2005-06లో 65% నుండి 70% వరకు స్కాలర్‌షిప్స్ ఇవ్వగలిగితే ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ కూడా 50% వరకు మేము ఇవ్వగలుగుతున్నాము. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 2006-07కు సంబంధించి 80+15 ఏదైతే రూ.95 కోట్లకు పెంచామో దానికి అదనంగా కేంద్రప్రభుత్వంనుండి రూ.4 కోట్లు వస్తుంది. రూ.95 కోట్లకు ముఖ్యమంత్రిగారు అదనంగాడబ్బు ఇచ్చి స్కాలర్‌షిప్స్ ఇవ్వాలనే భావనతో ఇంకా రూ.35 కోట్లు కలిపి మొత్తం రూ.120 కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించటం జరిగింది. అయితే రీఇంబర్స్‌మెంట్ కొరకు రూ.6.20 కోట్లు కేటాయింపు అనేది పొరపాటుగా జరిగింది. దానికి అదనంగా ఇంకా రూ.20 కోట్లు యాడ్‌చేసి ఈ సంవత్సరం రూ.26.20 కోట్లు ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ కోసం ఎలొకేట్ చేయటం జరిగింది. రూ.146 కోట్లు రానున్న సంవత్సరంలో బి.సి. స్కాలర్‌షిప్స్ కొరకు కేటాయించటం జరిగింది అంటే ఈ రోజు బి సి స్టూడెంట్స్ అందరూ ఎంతో హర్షిస్తున్నారు. దీని వలన స్కాలర్‌షిప్స్ కవరేజ్ 85 నుండి 90 శాతం వరకు పోతుంది. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ 65 నుండి 70 శాతం వరకు పోతుంది. ఈ మాట ఎవరో కాదు బి సి ఆర్గనైజేషన్స్ వారు వచ్చి అభినందించారు. కనుక బి సి స్కాలర్‌షిప్స్ విషయంలో నేను తెలుగుదేశం మిత్రులందరికీ మనవి చేసేదేమంటే ఒకసారి మీరు ఈ స్టేట్‌మెంట్లు చూడండి ఎవరు ఎంత అలొకేషన్ చేశారు, మేము ఎంత చేశామున్నది చూడమని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం బి సి స్కాలర్‌షిప్స్ విషయంలో కాంప్రమైజ్ అన్న క్వశ్చనే లేదని తెలియజేస్తున్నాను. అయితే ఇంకా నేను బాధపడుతున్నాను. హండ్రెడ్ పర్సెంట్ కవర్ చేయడానికి కొంత ఇబ్బందికరంగా వుంది. భవిష్యత్తులో హండ్రెడ్‌పర్సెంట్ కవర్ చేసే ప్రయత్నం చేస్తామనే మాట నేను మనవి చేస్తున్నాను. అదేరకంగా ఎడ్యుకేషనల్ లోన్స్ బ్యాంకుల నుంచి అందజేసే ప్రయత్నం చేయాలనే మాట అన్నారు. దానికి గాను ఇటీవలే వారం రోజుల క్రింద SLBC మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారు వారికి చాలా క్లియర్‌గా సూచనలు ఇవ్వడం జరిగింది. బి సి స్టూడెంట్స్ ఏవైతే ఫైనాన్స్ కార్పోరేషన్స్ ద్వారా తీసుకునే లోన్స్ కొరకు

బ్యాంకులకు వెళ్లినప్పుడు సెక్యూరిటీస్ కోసం ఇన్‌సిస్ట్ చేయడు సబబు కాదని, వాస్తవాలను గ్రహించా వారికి సరియైన రీతిలో వారికి ఆయా స్కీములు ఇంప్లిమెంట్ అయ్యేలా చూసుకోవలసిన బాధ్యత కూడా బ్యాంకులపైన వుంటుందని, అందువల్ల సెక్యూరిటీస్‌కు సంబంధించినంత వరకు వారు ఏ ప్రాజెక్ట్ అయితే పెట్టుకుంటారో, ఏ బిజినెస్ అయితే పెట్టుకుంటారో దానిని మార్ట్‌గేజ్ చేసుకోవాలే తప్ప ఆ రకంగా సెక్యూరిటీస్ కోసం ఇన్‌సిస్ట్ చేయకూడదనే మాటతో పాటుచదువుకునే విద్యార్థులకు అవసరాన్ని బట్టి లోన్స్ ఇచ్చే ప్రయత్నంలో కొంచెం లిబరల్‌గా వుండండి అని కూడా SLBC లో వారికి సూచించడం జరిగిందన్న విషయాన్ని మీ అందరి దృష్టికి సంతోషంగా తీసుకొస్తున్నాను.

మ.1.40

దాన్ని ఖచ్చితంగా మేము బ్యాంకర్స్‌తో పర్ష్యూ చేస్తామని మనవి చేస్తున్నాను. రాజీవ్ అభ్యుదయ యోజన గురించి వాళ్లు రెఫర్ చేయడం జరిగింది.

(అంతరాయం)

మాకు వాస్తవాలు మాట్లాడే అలవాటుంది. అవాస్తవాలను మాట్లాడే అలవాటు మీకుంది. వేరే సభ్యులున్నారు, అందరూ వింటున్నారు. దయచేసి వాస్తవాలను గమనించమని కోరుతున్నాను. వెనుకబడిన తరగతుల వారికి లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశ్యంతో ఈ రాజీవ్ అభ్యుదయ యోజన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇటీవల కాలంలో దీని గురించి ఆలోచన చేసిన తర్వాత సంవత్సరానికి ఒక రూ. 40 కోట్లతో రూరల్ ఏరియాస్‌లో, రూ. 10 కోట్లతో అర్బన్ ఏరియాస్‌లో బ్యాంకు లింకేజీ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. రూరల్ ఏరియాస్‌లో ఈ కార్యక్రమాన్ని సెర్ప్‌కు అప్పజెప్పడం జరిగింది. ఎందుకంటే అక్కడ వెల్ నిట్ ఆర్గనైజేషన్ వుంది గనుక దాని ద్వారా రానున్న ఐదు సంవత్సరాలలో పది లక్షల కుటుంబాలను ఐడెంటిఫై చేసి బ్యాంకు లింకేజీ ద్వారా వారికి లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని చేపడుతున్నాం . గత సంవత్సరం రూరల్ ఏరియాస్‌కు రూ. 30 కోట్లు, అర్బన్ ఏరియాస్‌కు రూ. 5కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరంలో రూ. 40 కోట్లు రూరల్ ఏరియాస్‌కు కేటాయించడమే గాకుండా అర్బన్ ఏరియాస్‌కు రూ. 10కోట్లు ఇవ్వడం జరుగుతోందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. బిసిలలో **poorest of the poor** ను ఐడెంటిఫై చేసి ఎటువంటి అవకాశాలు లేని వారికి సదుపాయాలు కల్పించాలనే ఉద్దే శ్యంతో రాజీవ్ అభ్యదయ యోజన అనేక ఒక బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రధానంగా రానున్న ఐదు సంవత్సరాలలో రూ. 2వేల కోట్ల పైన బ్యాంకు లింకేజీ ల ద్వారా చేయగలమనే నమ్మకం మాకుంది. సంవత్సరానికి రూ. 25కోట్ల మేరకు అర్బన్ ఏరియాస్‌లో కార్యక్రమాలు జరిగే అవకాశముంది. రానున్న సంవత్సరంలో రూ. 10కోట్లు కేటాయిస్తున్నాం గనుక రూ. 50 కోట్లకు అర్బన్ ఏరియాస్‌లో పెరిగే అవకాశం వుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

అదే విధంగా స్టడీ సర్కిల్స్ గురించి మెన్షన్ చేశారు. స్టడీ సర్కిల్స్ ఎనిమిది వున్నాయి. వీటికి రూ. 2కోట్ల బడ్జెటు కేటాయించడం జరిగింది. ఇవి వాస్తవంగా పని చేస్తున్నాయి. వీటిలో సదుపాయాలు పెంచాలనే అంశం ప్రభుత్వ పరిశీలనలో వుందని మనవి చేస్తున్నాను. అదే రకంగా సునామీ ఇష్యూ వచ్చింది. బ్యాక్‌వర్డ్ క్లాస్ మినిస్టర్‌గా గాకుండా ఆర్‌డి మినిస్టర్‌గా దీన్ని పర్యవేక్షించాను గనుక కోస్టల్ ఏరియాస్‌లో అఫెక్ట్ అయిన ఫిషర్‌మెన్‌ను ఏవిధంగా ఆదుకున్నామో చెప్పదలుచుకున్నాను. వారికి బోట్స్ , నెట్స్ ప్రొవైడ్ చేయడంలో గాని, హౌసింగ్ స్కీములో గాని వివిధ ఆర్గనైజేషన్స్ ద్వారా గాకుండా బ్యాంకు లింకేజీ ద్వారా, అలాగే ప్రభుత్వపరంగా కొంత డబ్బు కేటాయించి వాళ్లందరినీ ఆదుకున్నాం . ప్రపంచంలో ఎక్కడెక్కడ సునామీ వచ్చిందో ఆ దేశాల

వారంతా కూడా మనం తీసుకున్న చర్యల విషయంలో ఆంధ్ర రాష్ట్రాన్ని అభినందించడమే గాకుండా వారు ఇక్కడకు వచ్చి, విజిట్ చేసి అవన్నీ కూడా చూసి పోవడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఎక్సైజ్‌కు సంబంధించిన జీ.ఓ . నెం . 767 ను కూడా గౌరవ సభ్యులు రెఫర్ చేయడం జరిగింది. అలాగే హ్యాండ్‌లూమ్ వీవర్స్‌కు సంబంధించిన కమిటి గురించి కూడా రెఫర్ చేశారు. మేకలు, గొర్రెలు చనిపోయాయి, వాటి నష్టపరిహారం ఏమిటనే విషయాన్ని కూడా మెన్షన్ చేయడం జరిగింది. వాస్తవంగా ఇవన్నీ కూడా బిసి వెల్ఫేర్ మినిస్ట్రీ క్రిందకు రావు, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి, చర్యలు తీసుకునేలా చూస్తానని మనవి చేస్తున్నాను. ఈరోజు బిసి వెల్ఫేర్ హాస్టల్స్, మెస్ ఛార్జీలు చూస్తే, 1997 నుంచి బోర్డర్స్‌కు మెస్ ఛార్జెస్ క్రింద నెలకు రూ. 230 లు ఇస్తున్నాం, అయితే 1999 –2000 సంవత్సరంలో మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు వీటిని పెంచారు, నెలకు రూ. 270 లు చేశారు. ఎనిమిది నుంచి పదవ తరగతి వరకు నెలకు రూ. 330 లకు పెంచారు. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి మెస్ ఛార్జెస్ 25 శాతం పెంచడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. సాధ్యమైనంత వరకు హాస్టల్స్‌కు సంబంధించి ఏవైతే స్కీములున్నాయో, వారికి ఏ ప్రొవిజన్స్ అయితే ఇవ్వాలో వాటిని ఖచ్చితంగా ఇవ్వాలనే ఆదేశాన్నిచ్చాం, ఆ ఆదేశాన్ని పాటించవలసిన అవసరం వుంది. వాటిని ఇంప్లిమెంటు చేయవలసిన అవసరం వుందనే విషయాన్ని డిపార్టుమెంటు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంట్లో ఏమాత్రం, ఏ లెవెల్‌లో కూడా పొరపాట్లు జరిగినా సహించేది లేదనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు డ్రాపవుట్స్ గురించి రెఫర్ చేయడం జరిగింది. ఈరోజు ఏ గ్రామంలో కూడా డ్రాపవుట్స్ ఉండడానికి వీలు లేదు. వాళ్లను కనీసం ఏడో తరగతి వరకైనా చదివించాలనే బాధ్యతను ప్రభుత్వం గుర్తించి చదివించకుంటే దాన్ని పనిషబుల్ యాక్ట్ క్రింద తీసుకొచ్చే ఆలోచన చేస్తోంది. ఇందిరమ్మ కార్యక్రమంలో education to the poorest of the poor కు ఏడు నుంచి పదో తరగతి వరకు కంపల్సరీ చేస్తూ దాని మీద కాన్‌సంట్రేట్ చేయడం జరిగింది. వీరికి కావలసిన బ్రిడ్జ్ స్కూల్స్‌ను ప్రొవైడ్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈరోజు నేను ఖచ్చితంగా తెలియజేస్తున్నాను. వాస్తవం చెబుతున్నాను, ఈనాడు రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ కోసం కట్టుబడి వుంది. వారు హౌస్‌లో లేరు , వారిని ప్రెయిజ్ చేయడం కాదు గాని, బిసి విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఫీజు రియాంబర్స్‌మెంటు విషయాల గురించి వారితో డిస్‌కస్ చేయగానే ఒప్పుకున్నారు. బిసి లకు అన్యాయం జరుగుతోంది, సాధ్యమైనంత వరకు వారిని ఆదుకోవాలని, after all విద్యార్థులని వారిని చిన్నచూపు చూడకూడదు, ఎస్‌సి, ఎస్‌టి లకు నూటికి నూరు శాతం ఇస్తున్న సందర్భంలో సాధ్యమైనంత వరకు బిసిలకు కూడా పెంచవలసిన అవసరం వుందన్నపుడు, వెంటనే ఆయన స్పందించి జనవరిలో రూ. 35 కోట్లు ఇవ్వడమే గాకుండా రూ. 146 కోట్లు ఫీజు రియాంబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్స్‌కు బడ్జెటులో పెట్టారు. కావున వెనుకబడిన తరగతుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఖచ్చితంగా చిత్తశుద్ధి వుందనే విషయం దీని ద్వారా వెల్లడవుతోందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు అయ్యన్నపాత్రుడుగారు జీ.ఓ. 23 గురించి ప్రస్తావించారు. కాని పాపం చాలా సాఫ్ట్‌గా చెప్పారు ఈసారి, ఇంతకు ముందు అసెంబ్లీలో దాని గురించి గట్టిగా మాట్లాడారు. జీ.ఓ. 23 ద్వారా కొన్ని బిసి కులాలను తీసేసే ఆలోచన ప్రభుత్వం చేస్తోందనే అనుమానం ప్రజలకు వుందని చెప్పారు. ప్రజలకు అనుమానాలు లేవు, అనుమానాలు సృష్టించబడుతున్నాయి. ఈ అనుమానాలను సృష్టించనవసరం లేదు. జీ.ఓ. 23 ఎందుకు జారీ చేయబడిందో వారికి తెలుసు . సిమిలర్ ఇష్యూ పై వారు మరొక జీ.ఓ. నెం

.23 ను జారీ చేశారు. దాంట్లో కొంత సవరణ చేశారు as per revision made by the BC Commisison. నేను లాస్ట్ టైమ్ చాలా సుదీర్ఘంగా అసెంబ్లీలో చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి చరిత్ర వుంది, బిసి సంక్షేమం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది. వెనుకబడిన తరగతుల సంక్షేమ కోసం సాధ్యమైనంతవరకు ఎంత చేయగలమో అంత చేస్తాం, వారిని let down చేసే ప్రసక్తే లేదు. ఏ ఒక్క కులాన్ని కూడా తీసేసే ప్రసక్తి లేనే లేదని మనవి చేస్తున్నాను. క్రీమీ లేయర్ ఇష్యూకు సంబంధించి కొన్ని రాష్ట్రాలు చేశాయి. మన మాదిరిగా రెండో, మూడో రాష్ట్రాలలో చేయలేదు.

మ. 1.50

దీనిపైన ఆల్ పార్టీస్‌ను, కుల సంఘాలను, బిసి ఆర్గనైజేషన్సును సంప్రదించాము. క్యాబినెట్ సబ్ కమిటీ చేసిన రికమండేషన్సు కొరకు మాప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రిగారికి ఈ క్రీమీలేయర్‌ను We will go away with that. దానిని తీసివేయమని, దాని వల్ల బిసిలకు అన్యాయం జరుగుతుందని, ఎస్‌సి, ఎస్‌టిలకు లేకుండా బిసిలకు పెట్టకూడదని ప్రభుత్వానికి లేఖ వ్రాసే ధైర్యం మాకు ఉంది. కేవలం హైకోర్టు యొక్క డైరెక్షన్సు ప్రకారం 30 జనవరి రోజు విజయకుమార్ అనే అతను పిటిషన్ వేస్తే హైకోర్టు డైరెక్షన్ ఇచ్చి మూడు వారాలలో ఫైల్ చేయాలంటే ఖచ్చితంగా ఫైల్ చేయవలసి వచ్చింది. కేంద్రప్రభుత్వంతో దీనిని ఎత్తి వేయాలని గట్టిగా కోరడం . దానికి లీగల్‌గా ఒక యాక్టు ద్వారా బిల్ ద్వారా ఏ రకంగా చేస్తారనే మాట లెటర్ కూడా డ్రాఫ్ట్ అయి, లా డిపార్ట్‌మెంట్ పరిశీలనలో ఉంది. అది ప్రధానమంత్రిగారికి వెళుతుంది. ఒకరు 52 అని 60 అని కొంతమంది 38 అని 48 అని అంటున్నారు. To set at rest all these things బిసిల యొక్క సంఖ్యను ఎన్యుమరేషన్ చేసి సెన్సెస్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. There is no question of going back. ఎవరో ఇష్టం ఉండీ, లేక మాట్లాడవలసిన అవసరం లేదు. బడ్జెట్ పరంగా చూస్తే చాలా ఖచ్చితంగా ఈ ప్రభుత్వం బిసిల పట్ల ఏ విధంగా ఉందనేది చాలా క్లియర్‌గా తెలుస్తుంది. మేము చేసే కార్యక్రమాలు ఇంకా కొద్దిగా ముందుకు పోవలసిన అవసరం ఉంది. రానున్న మూడు సంవత్సరాలలో బిసి స్కాలర్‌షిప్స్, రీఇంబర్స్‌మెంట్ వంద శాతం చేసి తీరుతామనే విశ్వాసాన్ని హౌస్‌కు ఇవ్వదలచుకున్నాను. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి వారి సహకారంతో కాని, మా స్వంతంగా కాని ఇస్తాము. ఎస్‌సి, ఎస్‌టిలతో సమానంగా బిసిలకు అర్హులైన వారి యొక్క సదుపాయాలు అందేలా నిర్ణయం తీసుకుంటామని సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ః అధ్యక్షా, కాస్త టైమ్ ఇవ్వాలి. పద్దులలో చర్చ వచ్చే ఆస్కారం లేదు కాబట్టి అర్థగంట ఎక్కువైనా అందరూ మాట్లాడాలి. రికార్డుల కోసం కాదు. మాట్లాడిన దానివల్ల వారి బ్రతుకు మారుతుంది. మాకు కడుపుమంట కాబట్టి తప్పకుండా మీరు వినాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం బడ్జెట్‌లో బాగా పెంచామని 1995 నుండి స్టాటిస్టిక్స్ చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఒకేసారి రు.300 కోట్లు పెంచారని అన్నారు. అంటే కనీసం ఈ మాత్రమైనా పార్టీలు అధికారం కోసం చేస్తున్నది తప్ప ఇంకొకటి కాదు. వేరే రకంగా కాదని చెబుతున్నారు. 59 సంవత్సరాల చరిత్రలో ఈ బిసిల గురించి ఇలా మాట్లాడడం చాలా దురదృష్టకరం . స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఎస్‌సి, ఎస్‌టిలలో మాత్రమే రిజర్వేషన్ పెట్టి బిసిల కోసం అన్నట్టు రిజర్వేషన్సు లేకుండా కొన్ని ఆర్టికల్సు పెట్టడం జరిగింది. తెల్లవాళ్ల పాలన తరువాత మనకు స్వాతంత్ర్యం వచ్చింది. కాబట్టి అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ , సమానత్వం ఉండాలని భావించినందు వల్ల వారికి రిజర్వేషన్ కల్పించలేదు. జరిగింది ఏమిటి? రాజ్యం, రాజ్యాధికారం ఏమి వ్రాస్తుందని కాదు. రాజ్యం రాజ్యాధికారం ప్రాక్టికల్‌గా ఎవరికి ఉపయోగపడుతుంతో వారి బ్రతుకులు మారుతాయి కాని ఆర్టికల్సు పెట్టినంత మాత్రాన మారవు. 70లో కమీషన్ వేశారు.

CHAIRMAN: This is only for clarification.  Please be specific.

శ్రీ ఇ. రాజేందర్‌: ఈరోజు బ్యాక్‌వర్డ్‌నెస్ పోవడానికి  అనంతస్వామి కమీషన్, మురళీదర్‌రావు కమీషన్, పుట్టుస్వామి కమీషన్, సుబ్రహ్మణ్యం కమీషన్ వేశారు.  ఫస్టు కమీషన్ వేసినప్పుడు ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి సమీక్ష చేయాలి.  పది సంవత్సరాలలో ఆశించినంత వెల్ఫేర్ రాకపోతే రిజర్వేషన్ గురించి మార్చకూడదని అన్నట్టు చెప్పారు.  మురళీధర్‌రావు కమీషన్ ఏమి చెప్పారంటే 33 రికమండేషన్సు చేశారు. దానిలో అత్యంత కీలకమైంది బిసిలకు ఇచ్చేది కేవలం భిక్ష కాదు. ఈ రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులలో పది శాతం తప్పకుండా  కేటాయించాలని మురళీధర్‌రావు కమీషన్ రికమండేషన్ చేసింది.  అప్పుడు మండలాలు లేవు. ప్రతి తాలూకా హెడ్‌క్వార్టర్‌లో  బిసిలకు హాస్టల్ ఉండాలి.  స్కాలర్‌షిప్స్, ఫీజులు కావాలని చాలా విషయాలు చెప్పింది.  కులాల వారీగా కార్పోరేషన్సు పెట్టి బడ్జెట్ అలాకేట్ చేసి కుల వృత్తులను కాపాడాలని చెప్పింది. ఇప్పటి వరకు 94 కులాలుంటే కేవలం ఐదు కులాలకు గీత కార్మిక శాఖ, మత్స్య కార్మిక శాఖ కార్పోరేషన్సు ఏర్పాటు చేశారు.  కాని రు.1 కోటి మించి ఎక్కువ ఒక రూపాయి కూడా అలాట్ చేయలేదు.  బిసి వెల్ఫేర్ బిసి కమీషనర్ ఉన్నారా.  దానికి  డబ్బులు కేటయించాలి. రాజీవ్ అభ్యుదయ యోజన క్రింద చెప్పారు.  రు.1300 కోట్లు పెడతామని అన్నారు.  ఇప్పటికి రెండు సంవత్సరాలు అయిపోయింది.  ఇంకా మూడు సంవత్సరాలు ఉంది.  పది శాతం కేటాయిస్తే ఎప్పటికి బాగుపడుతుంది?  2003-4లో  2 లక్షల 40 వేలు మందికి ఇవ్వలేదు. 2004-5లో 2 లక్షల 90 వేల మందికి ఇవ్వలేదు.  మొదటిసారిగా మంత్రిగారు ఇనీషియేట్ తీసుకొని రు.35 కోట్లు ఇస్తే హాస్టల్ మెస్ ఛార్జెస్ వచ్చే ఆస్కారం ఉంది.  వారు చెబుతున్న లెక్కల ప్రకారం 60 శాతం కూడా ఫుల్‌ఫిల్ చేయలేకపోతున్నాము.  మానవ వనరులను ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది.  కేవలం శారీరక శ్రమ కాదు.  మేధా సంపత్తితో కూడుకున్న మానవ వనరులు ఉపయోగించుకోవాలంటే సరైన విజ్ఞానం కల్పించాలి.  వారి కాళ్ల మీద వాళ్లు నిలబడగలిగే వ్యవస్థ ఎప్పుడు వస్తుంది?  ఖచ్చితంగా ఇది భిక్ష కాదు. 402/72 జి.ఒ. ప్రకారం విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వవలసిందే.  ఫీజుల రీఇంబర్స్‌మెంట్ చేయవలసిన అవసరం ఉంది.  బిసి హాస్టల్సు కాకుండా సెపరేట్ రెసిడెన్షియల్స్ , హాస్టల్సు పెడితే వంద శాతం రిజల్ట్సు వస్తాయి.  వారు 52శాతం ఉంటే  29, 30 హాస్టల్సు ఉన్నాయి.  ప్రతి జిల్లాలో  4 నుండి 5 బిసి వెల్ఫేర్ స్కూల్సు పెడితే వారింకా బాగుపడతారని కోరుతున్నాను.  శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ఇంత గొప్పగా అభివృద్ధి చెందింది.

CHAIRMAN: You have to ask only clarification. మీరు దీనిని ప్రొలాంగ్ చేయకండి. స్పెసిఫిక్‌గా అడగండి. Other parties also have to be given chance.  This is only clarification. Otherwise, you come in different form.  Please wind up.
మ. 2.00

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా,  కుల వృత్తులు ఉన్నాయి.  శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని కుల వృత్తులకు అనుసంధానం చేసే విషయం తప్పకుండా  ఎగ్జామిన్ చెయ్యాలని మంత్రి గారిని కోరుతున్నాను.  చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇవన్నీ జరుగుతున్నాయి కాబట్టి ఆల్టర్నేట్ వ్యవస్థ ఏర్పడే వరకు ....

ఛైర్మన్:  కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, క్రీమి లేయర్ మీద చర్చ జరుగుతోంది.

CHAIRMAN: Please ask clarifications and kindly resume your seat. లాస్ట్ క్లారిఫికేషన్ అడగండి. What is this?

శ్రీ ఇ. రాజేందర్: రెండు నిమిషాలు సార్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ..........

ఛైర్మన్ : రాజేందర్ గారు, ప్రొసీజర్ తెలుసుకోండి. Devender Goud garu, I will come back to you.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, రాజ్యాధికారంలో బి.సిలకు అధికార వాటా రానంత కాలం వాళ్ల సమస్యలు చర్చించబడవు, సాల్వ్ కాబడవు. అందుకే చట్ట సభలలో వారికి రిజర్వేషన్ కల్పించబడాలి. పబ్లిక్ సెక్టార్‌కి సంబంధించి ఎంప్లాయిమెంట్ జనరేషన్ లేదు కాబట్టి ప్రైవేట్ సెక్టార్‌లో కూడా తప్పకుండా బి.సిలకు రిజర్వేషన్ కల్పించాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. అంతేకాదు అధ్యక్షా ....

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ పి. సత్యనారాయణ(పెనుగొండ): అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చినతరువాత బి.సిల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన మాట వాస్తవం. వడ్రంగి, కుమ్మరి, చాకలి ఈ రకంగా అనేక కులాలు ఉన్నాయి. కార్పొరేట్ సెక్టార్ వచ్చిన తరువాత కుల వృత్తుల సంక్షేమం చాలా అవసరం. ఏ ప్రభుత్వం వచ్చినా బి.సి సంక్షేమానికి తగిన రీతిలో స్పందించలేదనేది వాస్తవం. ఇంకా ఇంకా ఈ సంక్షేమ కార్యక్రమాలు అవసరమనేది యదార్థం. ఈ కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం కూడా అదే. తెలుగుదేశం పార్టీ బి.సి లసంక్షేమం గురించి పట్టించుకోలేదు. ఒక పక్క దేవేందర్ గౌడ్ గారు మరొక పక్క రామకృష్ణుడు గారు ఉన్నారు. వారు బి.సి కమ్యూనిటీ ప్రధాన నాయకులు. తెలుగుదేశం పార్టీ బి.సిల పార్టి అని ఇద్దరిని చూపించి బతుకుతుందని తెలియజేస్తున్నాను. బి.సిలకు వీరు చేసిన సంక్షేమం ఏమి లేదు. కాంగ్రెస్ పార్టీ బి.సి లకు ఎంతో మేలు చేసిందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. మురళీధర్ కమీషన్ రిపోర్ట్ ప్రకారం నలభై నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలుగు దేశం పార్టీ ప్రారంభించింది. హైకోర్టు కొట్టేస్తే సుప్రీంకోర్టుకు వెళ్లలేదు. తెలుగుదేశం పార్టీ చెప్పుకోడానికి, అడ్వటైజ్ చేసుకోడానికి తప్ప బి.సి. సంక్షేమానికి కృషి చెయ్యలేదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఫ్రంట్ వరుసలో చూడమనండి. ఎంతమంది బి.సి మినిస్టర్లు ఉన్నారో తెలుస్తుంది. రెడ్ల రాజ్యం, రెడ్ల రాజ్యం అని అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతున్నారు. ఇది చాలా దురదృష్టకరమని చెప్పదలచుకున్నాను. చట్టసభలో ఎంత మంది రెడ్లు ఉన్నారో సంఖ్యా బలం చూడమనండి. తెలుగుదేశం పార్టీ ఒక నాడు గౌరవించబడిందంటే అది ఎన్.టి. రామారావు గారి ప్రభుత్వంలోనే.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

చంద్రబాబు నాయుడు గారు బి.సిలకు వెన్నుపోటు పొడిచారని చెప్పాలి. తెలుగుదేశం పార్టీ చేసిన అవినీతి ఏ విధంగా ఉందో వారు చూసుకోవాలి. బి.సిల సంక్షేమం మాది, మేమే బి.సిలను రక్షించాము అని తెలుగుదేశం పార్టీ చెబుతుంది అది యదార్థం కాదు. బి.సిల గురించి వారు చెప్పుకొని బ్రతకడమే తప్ప మరొకటి కాదు. వారు బి.సిలకు చేసింది ఏమి లేదు. ట్యూషన్ ఫీజుల రీయంబర్స్‌మెంట్‌లో, స్కాలర్‌షిప్స్ విషయంలో

ఎప్పుడూ లేని విధంగా ఇరవై నాలుగు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. పది సంవత్సరాలుగా ఇంత ట్యూషన్ ఫీజ్ రీయంబర్స్‌మెంట్ ఇచ్చిన పరిస్థితి ఉందా అని వారిని అడుగుతున్నాను. గీత కార్మికుల గురించి వారు మాట్లాడుతున్నారు. ఒక చెట్టుకు 5 వందల రూపాయలు కట్టే గీత కార్మికుడు ఇప్పుడు ఇరవై అయిదు రూపాయలు కడుతున్నాడు. ఈ విధంగా 33 కోట్ల రూపాయల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోయిందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. వారు మరణిస్తే ఒక నాడు లక్ష రూపాయలు కాంపెన్సేషన్ ఇచ్చేవారు. ఇప్పుడు రెండు లక్షలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను. ఈ రకంగా అనుకున్న రీతిలో ఇస్తున్నామన్న మాట యదార్థం. హౌసింగ్ స్కీమ్స్‌కు సంబంధించి రాజశేఖర రెడ్డి గారు వచ్చినతరువాత 35 శాతం బి.సిలకు, హౌసింగ్ స్కీమ్స్ ద్వారా హౌసెస్ కట్టించడం జరుగుతోంది. ప్రత్యేకంగా వీవర్స్‌కి పెట్టదలచుకున్నాము, పెడుతున్నాము. అలాగే వన్ టైం సెటిల్‌మెంట్ గురించి వీవర్స్‌కి చేస్తున్నారు. గొర్రెల పెంపకం దార్లకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఇన్సూరెన్స్‌ను కల్పించడానికి ఈ రాష్ట్రప్రభుత్వం అనౌన్స్ చేస్తుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

ఎప్పుడైనా తెలుగుదేశం పార్టీ ....

(మైక్ కట్ చేయడం జరిగింది)

మ.2.10

శ్రీ జి.దేముడు(చింతపల్లి)ః అధ్యక్షా , ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం స్కాలర్‌షిప్పులు ఇస్తున్నామని చెప్పారు. మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం నిజంగా స్కాలర్‌షిప్పులు ఇస్తుందా. దీనిమీద సభా కమిటీ వేస్తారా. సభా కమిటీ వేసి చూడండి. స్కాలర్‌షిప్పులు ఇవ్వడంలేదు. పది ఐటిడిఏలు ఉన్నాయి. ఐటిడిఏలకు ఫండ్స్ ఇవ్వలేదు. డైట్ బిల్లులు ఇవ్వలేదు. ఇవి రాక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఏదో చేస్తున్నారని చెబుతున్నారు. దీనిమీద సభా కమిటీ వేయండి. ఫీల్డ్‌లోకి వెళ్లి చూసే ఏమి జరుగుతుందనేది తెలుస్తుంది. బీసీలకు సంబంధించిన పద్దులు ఇంక ఎలాగూ రావు. అందులో మన డిమాండ్స్ ఏమి రావు.

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత మీకేమైనా ఉంటే అడగవచ్చు. ఎక్కడ మొదలుపెట్టాలని మీకు ఉంటే.

శ్రీ జి.దేముడుః అధ్యక్షా, మన రాష్ట్రంలో బీసీలు యాబై నుండి యాబై రెండు శాతం ఉన్నారు. అందులో 94 సబ్ క్యాస్ట్‌లున్నాయి. ఇందులో మెజారిటీ వారు చేతివృత్తులవారు ఉన్నారు. గతంలో అంటే దాదాపు 15 సంవత్సరాల క్రితం ఎవరి వృత్తి వారు చేసుకుంటూ వారు ఎక్కువగా పిల్లలను బడికి పంపేవారు కాదు. ఆ విషయం తమరికి తెలుసు. ఇప్పుడు కూడా పిల్లలను చదివించాలని ప్రభుత్వం కోరుతోంది. అలాగే పిల్లల తల్లితండ్రులు తమ పిల్లలను స్కూళ్లకు పంపుతున్నారు. ఇప్పటి పరిస్థితి ఏమంటే మీరు కేటాయించిన, బడ్జెట్‌లో చూపించిన గ్రాంటు చాలా ఎక్కువని మీరనుకుంటున్నారు. ఫిగర్ మాత్రమే ఎక్కువగా కనిపిస్తుంది కానీ చాలా తక్కువ. చదువుతున్న పిల్లలు ఎంతమంది? వారికి స్కాలర్‌షిప్ ఎంత కేటాయిస్తున్నారు? డైట్ బిల్లులు ఎంత అవుతుందని ఒకసారి పరిశీలించాలి. ఈ రోజు చాలా మంది పిల్లలను

ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు, కానీ ఫీజు కట్టకపోవడంవల్ల పరీక్షల సమయంలో హాల్‌టిక్కెట్లు కూడా ఇవ్వడంలేదు. మీద్వారా ప్రభుత్వాన్ని నేను కోరేదేమంటే బీసీ పిల్లలు ఎంత మంది ఉన్నారు? దానినిబట్టి గ్రాంటు రిలీజ్ చేశారా? ఇంకా ఎంత అవసరముందనేది చూసి రిలీజ్ చేస్తున్నారా? డైట్ బిల్లులు, మిగతావి కూడా పూర్తిగా చేశారా? అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్. రూ .18.60 కోట్లు అదనంగా ఇస్తామన్నారు. మరి ఇప్పటివరకు పైసా కూడా రిలీజ్ చేయలేదు. ఇలా ఉంటే స్కాలర్‌షిప్పులు ఏవిధంగా అందుతాయి? అలాగే ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకృత ఆర్థిక విధానాల వలన ఈ 94 కులాలవారి చేతివృత్తులవారి చేతులు విరిగిపోయాయి. గత ప్రభుత్వం ఉన్నప్పుడు కొన్ని కులాల చేతులు విరగగొట్టారు. ఈ ప్రభుత్వం మిగతావారి చేతులు విరగగొట్టింది. చేతివృత్తులవారికి లోన్స్ విషయానికి వచ్చినప్పుడు మంత్రిగారు ఇంతకు ముందు చెప్పారు అంత చేశాము, ఇంత చేస్తామని. బ్యాంకులోన్‌కు వెళితే మూడు లక్షల రూపాయల లోనుకు ఆరు లక్షల రూపాయల ష్యూరిటీ ఇమ్మంటున్నారు. ఆ విధంగా బ్యాంకు ష్యూరిటీ లేకుండా చేతివృత్తులవారికి లోన్స్ ఇప్పిస్తారా? అలాగే ఇప్పుడు బీసీలలో ఎంతో మంది చదువుకున్న నిరుద్యోగులున్నారు. బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఎన్ని ఉన్నాయి? ఇంతవరకు ఎందుకు నియామకాలు చేయలేదు? ఎప్పటిలోగా నియామకాలు చేస్తారు? అలాగే జీవో నం .767 గీత కార్మికులకు సంబంధించినది. దీనివల్ల హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో సుమారు 150 సొసైటీలు రద్దుకాగా 1000 షాపులు మూతపడ్డాయి. ఇది గీత కార్మికులకు చాలా ఇబ్బందికరం . ఈ జీవోను రద్దు చేస్తారా, లేదా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అలాగే బీసీలకు లోన్స్ ఇచ్చే కార్పోరేషన్‌లు ఉన్నాయి. ఈ కార్పోరేషన్లు అన్నింటి గురించి ఒకసారి మంత్రిగారిని రివ్యూ చేయమని చెప్పండి. మేం అడిగితే మాత్రం లోన్స్ ఏమీ ఇవ్వలేమని చెబుతున్నారు. ఆ లోన్స్‌కు సంబంధించిన విషయాలను అనగా సబ్సిడీ, మార్జిన్ మనీ గురించి అడిగితే ఏమీ లేవని చెబుతున్నారు. ఈ విషయంలో కూడా మంత్రిగారు ఆయా జిల్లాలలోని కార్పోరేషన్లను కనుక్కొని ఆ లోన్స్ సబ్సిడీ, మార్జిన్ మనీ ఇచ్చేటట్లు చూడాలని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అధ్యక్షా, అలాగే గొర్రెలు, మేకలు చనిపోయినవాటికి సంబంధించి చాలా ఇచ్చామని చెబుతున్నారు. వాస్తవానికి ఎన్ని గొర్రెలు చనిపోయాయి. ప్రభుత్వం చెబుతుంది అంత ఇచ్చామని, ఇంత ఇచ్చామని. దీనికి కూడా ఏదో సమాధానం చెబుతున్నారుగానీ నిజానికి ఖచ్చితమైన ఫిగర్స్ లేవు. ఎన్ని గొర్రెలు చనిపోయాయి? మేకలు ఎన్ని చనిపోయాయి అని అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, బీసీలంటే విద్యార్థులు మాత్రమే కాదు. బీసీ ప్రజల పరిస్థితి కూడా ఆలోచించాలి. కానీ ఈ నోట్‌ను చూస్తే విద్యార్థుల స్కాలర్‌షిప్స్ గురించే ఇచ్చారు. ఈ రాష్ట్ర జనాభాలో సగ భాగానికె పైగా ఉన్నటువంటి బీసిలలో రజకులు, నాయీ బ్రాహ్మణులు, కమ్మరి, కుమ్మరి, మత్స్య తదితర కులాలన్నీ ఉన్నాయి. ఇప్పుడు మంత్రిగారు చెప్పారు స్కాలర్‌షిప్స్ ఇస్తున్నామని. లోన్స్, స్కాలర్‌షిప్స్ తప్ప వెనుకబడిన తరగతులవారికి ఏమి ఇస్తున్నారని మీద్వారా అడుగుతున్నాను. బీసీలకు ప్రత్యేకంగా సంబంధించిన నోట్ ఇది. ఎందుకంటే ఈ వేళ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు లేవు. పది నెలలనుండి బిల్లులు లేక జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తుంటే పోలీసులు లాఠీలు ఝులిపిస్తున్నారు. ఇదా మీరు బీసీలకు చేసే మేలు? బీసీ విద్యార్థులకు ఏ ఏ జిల్లాల్లో ఎంతెంత నిధులు విడుదల చేస్తున్నారు? రెండవది గొర్రెలు, మేకలు ఇంతవరకు 21 లక్షలవరకు చనిపోయాయి. ఇంతవరకు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించలేదు. ఎంతవరకు మాటలే తప్ప జీవో ప్రకటించలేదు. అదే విధంగా రజకులు చాలా దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. నా నియోజకవర్గంలో ఉన్న రజకులకు దోభి ఘాట్లు లేవు. నేను మునిసిపల్ అధికారులతో మాట్లాడాను. వారికి మోటార్లు ఇస్తే కరెంటు లేదు. కరెంటు ఉంటే మోటార్లు లేవు. అయినా కరెంటు బిల్లు

కట్టాల్సిన పరిస్థితి ఉంది. కార్పోరేషన్లలో డబ్బులు లేవు. వసూలు చేసిన డబ్బులను జీతాలకు వాడుకొనే దుర్భర పరిస్థితి ఉంది. అందుకని నేను మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. మంత్రిగారు పట్టణ ప్రాంతాలకు పది కోట్లన్నారు. పట్టణ ప్రాంతాల బీసీలకు ముప్పై కోట్లు కేటాయించాలి. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి వంద కోట్లు అయితేగాని వారి సత్వర అభివృద్ధికి వీలుకాదు. బ్యాంకులు లోన్స్ ఇవ్వడంలేదు. విద్యారుల విషయానికి వస్తే హాస్టళ్లలోని విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 500 కోట్ల రూపాయలు ఉంటేగానీ చాలదు. అంత మొత్తం ఇస్తారా, లేదా? గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న విద్యార్థులకు నెలకు వెయ్యి రూపాయలు ఇవ్వాలి. ఈ మొత్తం తక్షణం విడుదల చేయాలి. బీసీల అభివృద్ధికి ఏ ఏ చర్యలు తీసుకుంటున్నారు? ఎందుకంటే బీసీలలో చాలా కులాలున్నాయి. ఇకపోతే మత్స్యకారులున్నారు. చెరువులు అంతరించిపోతున్నాయి. వారికి గృహవసతి లేదు. కోస్తా జిల్లాల్లో సునామి వస్తే నలభై, యాభై వేల రూపాయలకు ఇళ్లు కేటాయిస్తున్నారు. సముద్ర ప్రాంతం కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోని మత్స్యకారులకు, అలాగే స్వర్ణకారులకు, నేత కార్మికులకు, గీత కార్మికులకు అందరికీ గృహవసతి కల్పించాలి. ఒక్కో గృహానికి 50 వేల రూపాయలకు తగ్గకుండా కేటాయించాలి.

మ. 2.20

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈరోజు జనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి బి.సిలు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. బి.సిలకు సంబంధించి హైదరాబాదు నగరంలో గత రెండు సంవత్సరాలుగా బి.సి కార్పొరేషన్ ద్వారా ఎంత మందికి ఉపాధి సౌకర్యాలు కల్పించారో చెప్పండి. మంత్రి గారు ఇప్పుడు చెప్పారు. బి.సి సంక్షేమం మీద ప్రభుత్వం తీసుకున్న చర్యలు మేము చెబుతుంటే ప్రతిపక్షంలో వారికి పాములు, జెర్రులు పాకుతున్నాయి అని అన్నారు. పాములు, జెర్రులు పాకుతున్నాయో లేదో తెలియదు గాని లాఠీలు పారించారు. గత రెండు సంవత్సరాలుగా స్కాలర్షిప్స్ కావాలని విద్యార్థులు నలభై ఎనిమిది సార్లు ఆందోళన చేస్తే మంత్రి గారిని అడుగుతున్నాను. విద్యార్థులు స్కాలర్షిప్స్ కోసం ఎన్ని ఊరేగింపులు చేశారు, ఎన్ని ధర్నాలు చేశారు, ఎంత మంది మీద లాఠి ఛార్జి చేశారు, ఎంత మంది పైన కేసులు పెట్టారో చెప్పండి. ఈరోజు ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది. హాస్టల్స్లో అసౌకర్యాల కారణంగా ఉత్తీర్ణత శాతం 87 శాతం నుండి 77 శాతానికి పడిపోయిన మాట వాస్తవమా కాదా చెప్పాలి. ఈరోజు విద్యార్థుల స్కాలర్షిప్స్ పెంచాలని ధరఖాస్తులు పెట్టుకున్న ప్రతి విద్యారికి స్కాలర్షిప్స్ ఇవ్వాలని ఈ అసెంబ్లీలో మాట్లాడడం జరిగింది. విద్యార్థులు డిమాండ్ చేయడం జరిగింది, అన్ని రాజకీయ పార్టీలు డిమాండ్ చెయ్యడం జరిగింది. ఎంత మందికి మీరు స్కాలర్షిప్స్ ఇచ్చారు. 2004-2005 లో మరియు 2005-06 లో ఈ రెండు సంవత్సరాలలో ఎంత మంది ధరఖాస్తులు పెట్టుకున్నారు, ఎంత మందికి ప్రభుత్వం తిరస్కరించింది, ప్రభుత్వం సభ ముందు పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి, అన్ని వస్తువుల ధరలు పెరిగాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని విద్యార్థులు అనేక రూపాలలో ఆందోళన చేశారు. విద్యార్థులు స్వతంత్ర్యంగా మెస్ను మ్యానేజ్ చేస్తున్నారు. వీటికి 250 నుండి 600 రూపాయలవరకూ పెంచాలని అదే విధంగా ప్రభుత్వ అనుబంధ హాస్టల్స్లో మెస్ ఛార్జీలను నాలుగు వందల నుండి ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని అనేక రోజులుగా డిమాండ్ చేస్తున్నా దానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా పాకెట్ మనీ తలకు ఆయిల్, సబ్బుల విషయంలో ఇస్తున్నారు. వీరందరికీ సంబంధించిన పాకెట్ మనీని ప్రభుత్వం వంద రూపాయలకు పెంచే ఆలోచన చేస్తున్నదా? అదే విధంగా బి.సిలకు సంబంధించిన బాలిక హాస్టల్స్, బాలుర హాస్టల్స్ పెంచే విషయం ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఎన్ని కొత్త హాస్టల్స్ పెడుతున్నారు, కనీసం ఈ రోజు పది గర్ల్స్ హాస్టల్స్, పది బాయిస్ హాస్టల్స్ పెట్టాలని

ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఉంది. ఆ ప్రతిపాదన ఎంత వరకు వచ్చిందో చెప్పవలసిందిగా కోరుతున్నాను. చాలా విచారకరమైన విషయం ఏమిటంటే 1998లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 90 శాతం వరకు ఇచ్చారు. 2004 సంవత్సరం వచ్చేసరికి అది 34 శాతానికి పడిపోయిన మాట వాస్తవం. 2005-06 లో ఎంత మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారో వారికి ఇచ్చారా?

ప్రధానంగా గీత కార్మికులకు సంబంధించి 767 జి.ఒ ఏదైతే ఉందో పట్టణ ప్రాంతాలలో యాభై కిలో మీటర్ల దూరంలో చుట్టుప్రక్కల ఉన్నటువంటి వాటికి నియమం ఏదైతే ఉందో దానిని హైకోర్టు కొట్టివేసింది. ప్రభుత్వం హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తుందా లేదా? 767 జి.ఒను గౌరవించి, గీత కార్మికులకు సంబంధించిన కల్లు దుకాణాలను తెరిపించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా, లేదా? ఎందుకంటే ఈరోజు 12 మంది గీత కార్మికులు ఆకలి చావులతో ఆత్మహత్యలకు గురైన విషయం మంత్రి గారికి తెలుసు. అనేక రకాల ఆందోళనలు చెయ్యడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలోని ప్రతి శాసనసభ్యుడు, ప్రతి పార్లమెంట్ సభ్యుడు గీత కార్మికుల కోసం ఆందోళన చేసి ప్రభుత్వంలో భాగస్వాములు అయ్యారు. కాబట్టి ప్రభుత్వం ఆలోచించి గీత కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని షాప్స్‌ను హైకోర్టు ఇచ్చి న తీర్పు ఆధారంగా తెరిపించాలి. 767 జి.ఒను స్క్రాప్ చేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. కాబట్టి దాని విషయం చెప్పాలి. హైకోర్టు తీర్పును అంగీకరిస్తారా?

ఈరోజు చేతి వృత్తులకు సంబంధించి సంక్షేమం విషయంలో ప్రభుత్వం అరకొర నిధులు ఇవ్వడం జరిగింది. ఈరోజు చెప్పినదే గత రెండు సంవత్సరాల క్రితం చెప్పారు. గత రెండు సంవత్సరాల క్రితం ఏదైతే నివేదిక ఇచ్చారో ఈరోజు కూడా నివేదికలో అదే పెట్టారు. గ్రామీణ చేతి వృత్తులకు సంబంధించి సంక్షేమం విషయంలో ప్రభుత్వం మనస్ఫూర్తిగా ఆలోచించాలని కోరుతున్నాను. లేకపోతే, మేము ఈరోజు సాగునీటి ప్రాజెక్టులు చేస్తున్నాము కాబట్టి మీరు చప్పుడు చెయ్యకుండా కూర్చోండి, మీరు మాట్లాడకండి అని ప్రభుత్వం చెబుతుందా? సంక్షేమం విషయంలో ఆలోచన చెయ్యవలసిందిగా మేము చెప్పిన విషయాలపై జవాబు చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్య క్షా, ఈ 304 మా పార్టీ తరఫున ఇచ్చాము. నాకు రెండు నిముషాలు ఎక్కువ సమయం ఇవ్వాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి శాసన సభ సమావేశాలలో కూడా బిసి లకు జరుగుతున్న అన్యాయం పైన ఏదో ఒక రూపంలో చర్చ జరుగుతోంది. పోయిన శాసన సభలోచర్చ జరిగినప్పుడు మరుసటి రోజు మేము పేపర్లలో చూశాము. బి.సి వెల్ఫేర్ మినిస్టర్ గారు శ్రీ డి.శ్రీనివాస్ గారు, మిగితా బి.సి మినిస్టర్లు అందరూ కూడా వారి ఛేంబర్స్‌లో మీట్ అయి ఇది నిజంగానే మేము చేస్తున్న వాదనను వారు ఒప్పుకొని ఏదో ఒక రకంగా ఈసారి బాగా చెయ్యాలని వారు కొంత పెంచారని చెప్పి మేము పేపర్లలో చూశాము. మేము కొద్దిగా కదలిక వచ్చిందని అనుకున్నాము. ముఖ్యమంత్రి గారు నా దృష్టికి రాలేదు. ఇంత అన్యాయం ఎట్లా జరిగిందని ఈసారి పెంచే ప్రయత్నం చెయ్యాలని చెప్పినట్లు మేము పేపర్లలో చదివాము. చదివిన తరువాత పరిస్థితి చాలా ఇంప్రూవ్ అవుతుందని మేము ఆశించాము. కాని, ఎంత మేరకు ఇంప్రూవ్‌మెంట్ ఉందో ఒకసారి ఆలోచన చెయ్యండి. వారు సీనియర్ మినిస్టర్, వారిని గుండెల మీద చేతులు వేసుకొని ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. పి.సి.సి ప్రెసిడెంట్‌గా బొమ్మలు వేసుకున్నారు. నేను బి.సిని నాకు అందరూ ఓట్లు వెయ్యండని ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అన్నారు. ఈరోజు పరిస్థితి ఎట్లా ఉందో ఆలోచన చెయ్యండి. మున్సిపల్ ఎలక్షన్స్ రాగానే బి.సిలు జ్ఞప్తికి వచ్చారు. రాజీవ్ అభ్యుదయ పథకం పెట్టారు. ఆ

అభ్యుదయ పథకంలో 13 వందల కోట్లు ఖర్చు పెడతామని దానిని పది లక్షల మందికి ఇస్తామని పతాక శీర్షికలలో,పత్రికలలో వచ్చాయి. ఒట్టి మాటలు కాదు, స్టాటిస్‌టిక్స్ చెప్పండి అని మంత్రి గారిని కోరుతున్నాను. పది లక్షల మందికి ఇస్తాము అన్నారు. ఇప్పటి వరకూ ఎంత మందికి ఇచ్చారు, కనీసం పది లక్షల మందిలో పది మందికైనా ఇచ్చారా? ఒకసారి చెప్పాలని కోరుతున్నారు. బడ్జెట్‌లో పదమూడు వందల కోట్ల గురించి మాట్లాడినవారు ఈరోజు రు. 5 కోట్లు అని చెబుతున్నారు. కోట్లాది మంది బి.సిలు ఉన్నవారికి ఈ రు. 5 కోట్లు కేటాయించామని వారు జవాబులో చెప్పారు. రాజీవ్ అభ్యుదయ పథకం మాకు నోరు తిరగడం లేదు. అన్ని రాజీవ్ అనే పేరు మీద ఉండడం వల్ల ఏ పథకం దేనికో అర్థం కావడం లేదు. అన్ని రాజీవ్ పథకాలే పెట్టుకున్నారు. అధ్యక్షా, మంత్రి గారు రేపు వచ్చే ఉగాదికి 5 కోట్ల రూపాయలతో ప్రసాదం వండి తలా ఇంత పెట్టినా చాలదు. ఏ విధంగా వీరి అభ్యుదయం పోతుంది? దానిని గురించి ఆలోచన చెయ్యాలని మినిస్టరు గారు తెలియజెయ్యాలని కోరుతున్నాను. ఉపకార వేతనాల గురించి చెప్పారు. పాత బకాయిలే ఇవ్వడానికి మేము తగాదా పడితే ఉన్న అమౌంట్స్ రిలీజ్ చేస్తే పాత బకాయిలకే సరిపోలేదు. పాత బకాయిలు ఎనభై కోట్లు ఉన్నాయి. బి.సిల సంఖ్య పెరుగుతున్నది. పిల్లలు అంతో ఇంతో చదువుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు బి.సిలకు ఇస్తున్న ఆస్తిపాస్తులు ఏమిటి? ఈనాడు ఉన్న దేశ సంపద కొద్ది మంది చేతులలో ఉన్న పరిస్థితులలో కనీసం పేద విద్యార్థులకు చదువుకోడానికి కనీస సంపద ఇవ్వలేకపోతున్నాము. ఆ విజ్ఞానాన్ని ఇవ్వలేకపోతున్నాము. చదువుకోడానికి కనీస స్కాలర్‌షిప్స్ లేకుండా కనీస హాస్టల్ ఫెసిలిటీస్ లేకుండా ఉంటే ఏ విధంగా దేశ సంపద పెరుగుతుంది? ఏ విధంగా మానవ వనరులు పెరుగుతాయి? కనీస చదువులు చెప్పించే పరిస్థితిలో లేని ఈ ప్రభుత్వం ఏమి ప్రయత్నాలు చేస్తున్నది. అరవై మూడు వేల కోట్ల రూపాయలు రాష్ట్ర శాసనసభ బడ్జెట్‌లో పాస్ చేసిన తరువాత ఈనాడు బి.సిలకు మీరు ఇస్తున్న కార్యక్రమాలు ఏమిటి? అరవై మూడు వేల కోట్లు అంటే రోజురోజుకూ ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నది. ఆదాయాలు పెరుగుతున్నాయి కాని బి.సిల సంక్షేమానికి ఎంత పెంచారో మీరు ఎంత పర్సెంటేజ్ పెంచారో ఎంత ప్రపోర్షనేట్‌గా పెంచారో తెలియజెయ్యలేదు. మీరు గత సంవత్సరాలతో పోల్చుకుంటూ మేము 5 కోట్లు పెంచాము, పది కోట్లు పెంచాము అంటే ఎట్లా సరిపోతుందో మినిస్టర్ గారు మా అందరికీ జ్ఞానం కలుగజేసే విధంగా తెలియజెయ్యాలని కోరుతున్నాను. ఏదో మాట్లాడి ఏదో తమాషా చేసి పోతూ చెప్పవద్దు. I am very seriously asking. హాస్టల్స్‌లో 87 శాతం నుండి 77 శాతానికి ఉత్తీర్ణత పడిపోయింది. అంటే 10 శాతం పడిపోయింది. హాస్టల్స్‌లో ఉన్న విద్యార్థులకు మీరు కనీస వసతులు కల్పించడం లేదు. కనీస వసతులు లేక కప్పుకోవడానికి దుప్పట్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. నేను పాద యాత్రలు చేసిన సందర్భంలో కొన్ని హాస్టల్స్ ప్రాక్టికల్‌గా చూశాను. నా నియోజక వర్గంలోనే కాదు. మారు మూల ప్రాంతాలలో పరిస్థితి ఎంతో దయనీయంగా ఉంది. మినిస్టర్ గారు మీరు ఎన్నిసార్లు హాస్టల్స్ తిరిగారండి.
మ.2.30

మీ మంత్రులు ఎంతమంది వున్నారు? ప్రతి డిబేట్‌లో ముఖ్యమంత్రి వుండడం లేదు. మీ మంత్రులు వుండడం లేదు. ఒక్కరిద్దరు బిసి, యస్‌సి, మైనారిటీస్‌కు సంబంధించిన వారు దయతో, ప్రేమతో మా ఘోష వినడానికి వున్నట్లున్నారు. కనీస బాధ్యత కూడా ఈ ప్రభుత్వానికి లేదని తెలియజేస్తున్నాను. ఈనాడు 369 మంది చేనేత కార్మికులు చనిపోయారు. అంతమంది చేనేత కార్మికులు చనిపోతే మీరు ఏమి చేశారు? సిరిసిల్ల నుండి భర్తలు చనిపోయిన మహిళలు వచ్చి ధర్నా చేస్తూ వుంటే పోయి పలకరించిన పాపాన పోలేదు. మహిళలు ఏమి చేయాలో తెలియక అసెంబ్లీ ముందు పడిగాపులు పడుతూ వుంటే పలకరించిన పాపాన పోలేదు ఈప్రభుత్వం . 12 లక్షల గొర్రెలు చనిపోతే ఏమి సహాయం చేశారు? 70 వేలమంది గొర్రెల కాపరులు

నాలుగుసార్లు యిందిరా పార్క్ దగ్గర ధర్నా చేస్తే ఏమి చేశారో తెలియజేయండి. మేము ఆనాడు చాకలి వారికి దోభీ ఘాట్స్ కట్టించాము. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏమి చేస్తున్నది? ఒక్కరికైనా కుర్చీ అయినా యిచ్చారా? వృత్తి పనివారికి సంబంధించి ఎన్ని నిధులు కేటాయించారు? అదే విధంగా వడ్డెర, కుమ్మరి, వడ్రంగి ఈవిధమైన కుల వృత్తులు పోయి గ్రామీణ ప్రాంతాలలో వారు దయనీయ పరిస్థితుల్లో వుంటే ప్రభుత్వ పరంగా మీరు ఏమి చేస్తున్నారు? చేతి వృత్తులను యింప్రూవ్ చేయడం కోసం రు. 1000 కోట్లు పెట్టండని అడిగాము. వేల కోట్లు మీ యిష్టానుసారం చేస్తున్నారని చెబితే , ఈ ప్రభుత్వం వీరి కోసం ఏమి చేస్తున్నదో తెలుపవలసిందిగా కోరుతున్నాను . సంక్షేమం గురించి మేము అడిగితే స్కాలర్‌షిప్స్ గురించి చెబుతున్నారు. స్కాలర్‌షిప్స్ కోసం మీరు కేటాయించిన డబ్బు పాత బకాయిలకు సరిపోయినాయి. నేను మంత్రిగా వున్న కాలంలో స్టడీ సర్కిల్స్ పెట్టాము. ఆస్టడీ సర్కిల్స్ ద్వారా యిద్దరు, ముగ్గురు ఐఎయస్ అధికారులు, గ్రూప్ వన్, గ్రూప్ టు అధికారులు సెలెక్ట్ అయినారు. పేదవారైన వారి తల్లిదండ్రులకు చదువు రాదు. పిల్లలను ఏ కోర్సులు చదివించాలో కూడా తెలియని దయనీయ పరిస్థితి వుంది. అందువల్ల స్టడీ సర్కిల్స్‌ను పెంచవలసింది పోయి ఉన్న కోర్సులను కూడా బంద్ చేయించారు. బిసిలకు కొద్దిపాటి డబ్బు కూడా కేటాయించకుండా బిసిలను ఉద్ధరించామని మాట్లాడుతున్నారు. ఈనాడు గీత కార్మికుల పరిస్థితి దారుణంగా వుంది. కుల వృత్తులను చేసుకునే వారి పరిస్థితిని మార్చడానికి ప్రణాళిక ఏదయినా చేశారా? మేము కనీసం కొంత ప్రయత్నించాము. మీరు ఆ ప్రయత్నాన్ని క్లోజ్ చేశారు. బిసి కార్పొరేషన్ ఏమి చేస్తోంది? ఒక్క లోను, ఒక్క రూపాయి యిచ్చారా? వారి పరిస్థితిని బాగుపరచడానికి ఏమయినా చేశారా? బిసి కార్పొరేషన్ వారు పాత బాకీలను వసూలు చేసి జీతాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ , వారికి అన్యాయం చేస్తూ, వారిపట్ల కక్షకట్టిన ట్లుగా ప్రవర్తిస్తోంది. మంత్రిగారు మాట్లాడుతూ ' బిసి జనాభా మీద రకరకాల అభిప్రాయాలు వున్నాయి. సెన్సస్ చేస్తాము' అన్నారు. నాకు ఈ ప్రభుత్వం మీద నమ్మకం లేదు. మునిసిపాలిటీలలో సెన్సస్ చేసి బిసిలు 20 కశాతం, 30 శాతం మాత్రమే వున్నారని చెప్పిన మహానుభావులు వీరు. ఆ సెన్సస్ చేసి బిసిల సంఖ్య తగ్గి పోయిందని, సంక్షేమం అవసరం లేదని, కొందరు క్రీమీ లేయర్ క్రిందకు వస్తారని, మిగతావారు కనబడకుండా పోయారని సెన్సస్ చేసే ప్రమాదం వుంది. అందువల్ల ఒక యిండిపెండెంట్, అటానమస్ బాడీతో , వారి సూపర్‌విజన్‌తో చేయాలి తప్ప మీ యిష్టానుసారం ఏదో ఒక రకంగా లెక్కలు తీస్తే లాభం లేదు. ఆ విధంగా దొంగ లెక్కలు తీసే ప్రమాదం వుంది. సరియగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

చైర్మన్: త్వరగా ముగించండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, సక్రమంగా లెక్కలు తీయవలసిందిగా కోరుతున్నాను. ఒక ప్రయత్నమైతే చేశారు కాని మునిసిపాలిటీలలో 20 శాతం వున్నట్లుగా లెక్క తేల్చారు. నా నియోజకవర్గంలో 20 శాతం బిసిలు వున్నట్లుగా లెక్క తేల్చారు. గొర్రెల కాపరులకు, చేనేత కార్మికులకు సునామీ వచ్చిన సందర్భంగా నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ వారు సహాయం చేశారే తప్ప ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు. మత్స్య కార్మికులకు ప్రభుత్వ పరంగా ఏమి చేశారు? యన్‌జీవోస్ చేశారు తప్ప మీరేమి చేశారో చెప్పవలసిందిగా అడుగుతున్నాను. పూర్తిగా రియంబర్స్‌మెంట్ చేయవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము. రాజీవ్ గృ హకల్ప విషయం చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ విషయం ఏమిటి? దానికి మీ కేటాయింపులు ఎంత? మార్జిన్ మనీ ఎంత? సంఖ్యలతో సహా వివరాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

( నూటికి నూరు శాతం యిచ్చామంటూ కాంగ్రెస్ సభ్యుల నుండి కామెంట్స్ )

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, వారు సీనియర్ నాయకులు. చాలా ఉద్రేకంగా మాట్లాడారు. వాళ్ల ప్రభుత్వంలో స్కాలర్‌షిప్స్ , ఫీజులు ఏవిధంగా వున్నాయంటే రు. 50 కోట్లు తినివేశారండీ. దానిపై హౌస్ కమిటీ వేశాము. స్టూడెంట్ లేడు, కాలేజ్ లేదు, టీచర్స్ లేరు, బడ్జెట్ లేదు. ట్రెజరీ వారు డిపార్ట్‌మెంట్ వారు కలిసి రు. 50 కోట్లు భక్షిస్తే మీ ప్రభుత్వంలోనే హౌస్ కమిటీ వేశారు.

( ఇంటరప్షన్స్ )

అందులో రు. 9 కోట్లు బిసి స్కాలర్‌షిప్స్. ఇప్పుడు కూడా హౌస్ కమిటీ జరుగుతూ వుంది. ఆ డబ్బు ఏమయిందనేది ఒక ప్రశ్న. వారు ఎంతో ఉద్రేకంగా చెప్పారు ' మునిసిపాలిటీలలో మేము బిసి వోట్స్ తీసివేశాము' అని. మా పైన ఎంత నమ్మకం వుందంటే సింగిల్ డిజిట్‌లో 8, 9 మునిసిపాలిటీలు గెలిచారు వారు. మేము 90 మునిసిపాలిటీలు గెలిచాము. మీరు బిసిలను గురించి మాట్లాడితే నమ్మేవారు లేరు. అధ్యక్షా, మరొక ముఖ్యమైన అంశం . ముఖ్యమంత్రి లేరు, మంత్రులు లేరు అని వారు అంటున్నారు. మీ అపోజిషన్ నాయకుడు ఎక్కడ వున్నారండీ? పోనీ, మీ పార్టీ లీడర్ ఈ ముప్పది సంవత్సరాల్లో పార్టీలోని ప్రధాన శాఖలు బిసిలకు యిచ్చారా? బిసి ఎవరైనా పార్టీ ప్రెసిడెంట్‌గా వున్నారా? బిసిలకు మీ పార్టీలో ముఖ్యమంత్రిగా అయ్యే ఛాన్స్ వుందా? మాక్ అసెంబ్లీలో కూడా బిసిలను పెట్టలేదే? వారి కులంవారినే సియంగా చేయడం జరిగింది. ఒకసారి ఆలోచన చేసుకోండి. మాక్ అసెంబ్లీలో కూడా వేరే వారికి ఛాన్స్ యిచ్చే పరిస్థితి లేదు.

మ.2.40

جناب سید احمد پاشاہ قادری۔ بی۔سی زمرہ میں چند مسلمان آتے ہیں جیسے لداف وغیرہ ان مسلم طلباء کو بی۔سی ۔ سرٹیفیکٹ نہیں دیا جارہا ہے ۔ تحفظات کے تحت مسلمانوں کو کالجوں میں مدارس میں اور ملازمتوں میں کوئی سہولتیں نہیں دی جارہی ہیں ۔ جو مسلمان بی۔سی۔ زمرہ کے تحت آتے ہیں انہیں قرضے جات نہیں دیئے جارہے ہیں ۔ بی۔سی۔ زمرہ کیلئے جو اسکمیات ہیں اُن میں مسلمانوں سے تعلق رکھنے والوں کو کوئی سہولتیں نہیں دی جارہی ہیں اور ہر چیز سے مسلمان محروم ہیں ۔ M.R.O. آفس میں مسلمانوں کی ہزاروں درخواستیں زیر التواء پڑی ہوئی ہیں۔ مسلمانوں کو جو 5% تحفظات دیئے گئے تھے اس مسئلہ کو سپریم کورٹ میں دستوری بنچ سے رجوع کیا گیاہے ۔یہ کیس کس مرحلہ میں ہے ۔ اس سرزمین میں سب بڑی اقلیت مسلمان ہیں ۔ مسلمان ہر شعبہ میں پیچھے ہیں تعلیمی میدان میں اور ملازمتوں میں' ہر طریقہ سے پیچھے ہیں ۔ منسٹر صاحب اس تعلق سے جواب دیں اور تحفظات کا کیا stage ہے اور کیا دستوری بنچ قائم ہوا ہے یا نہیں ؟

---

శ్రీ ఎల్. రాజారావు : అధ్యక్షా, బి.సి.లు ఎదుర్కొంటున్న సమస్యల మీద అటు పాలకపక్షం వాదనలు గాని, ఇటు ప్రధాన ప్రతిపక్షం వాదనలు కాని విన్న తరువాత ఒక విషయం నాకర్థమయింది. ఏమిటంటే, ఇందిరమ్మ రాజ్యం అయినా, చంద్రబాబు రాజ్యం అయినా, బి.సి.ల బ్రతుకులు మారవని. 52 శాతం బి.సి.లు ఉన్న ఈ రాష్ట్రంలో వారిని రాజకీయ నిర్ణయాధికారంలో భాగస్వాములు చేయకుండా, చట్ట సభల్లో వారి బలాన్ని పెంచకుండా, బి.సి.ల సమస్యలు పరిష్కారం కావు అనేది బి.సి.ల జీవితాలే ఇందుకు నిదర్శనం. కాబట్టి వారి

యొక్క జనాభాను బట్టి చట్ట సభల్లో బి.సి.లకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? రెండవది, బి.సి.ల జనాభా ప్రాతిపదిక మీద ఈ వార్షిక బడ్జెట్‌లో ప్రభుత్వం నిధులు కేటాయించడానికి చర్యలు తీసుకుంటుందా లేదా?

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, వివిధ పార్టీల సభ్యులు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. సంతోషము. అడిగిన క్లారిఫికేషన్స్‌ల్లో స్కాలర్‌షిప్పుల రీఇంబర్స్‌మెంట్ ఒకటి. అదే విధంగా రాజీవ్ అభ్యుదయ యోజన గురించి అడిగారు. చట్ట సభల్లో బి.సి.ల రిజర్వేషన్ గురించి కూడా అడిగారు. అది నాకు సంబంధించిన విషయం కాదు. ఎస్సీ, ఎస్టీలకు స్కాలర్‌షిప్స్ చేరలేదని దేముడుగారు అన్నారు. అది కూడా నాకు సంబంధించినది కాకపోయినప్పటికీ, దానిని తప్పకుండా, we will take cognizance of it. ఈ విషయం గురించి సంబంధిత అధికారులకు మరియు మంత్రిగారికి తెలియచేసి, మీకు వారి ద్వారా తెలియపరచడం జరుగుతుంది. బి.సి. ఇష్యూల వరకు నేను చెప్పగలను. Otherwise, it is a vast subject. Animal Husbandry, Fisheries, Handlooms & Textiles, Excise, Irrigation, Agriculture, Housing, Civil Supplies ఈ విధంగా ఏ డిపార్టుమెంట్ తీసుకున్నా, వాటి యొక్క development activities లో బి.సి.ల జనాభా ప్రముఖ పాత్ర వహిస్తుంది. వాస్తవానికి, మీ ఆందోళనను నేను అప్రిసియేట్ చేస్తున్నాను. అయితే ఆ డిపార్టుమెంట్లకు సంబంధించినంత వరకు ఆయా శాఖాధిపతులు మీకు టెలిఫోన్ ద్వారా కనీసం లిఖిత పూర్వకంగా తెలియచేసే విధంగా వారికి తెలియపరుస్తాను. నాకు సంబంధించినంత వరకు అంటే నా అధీనంలో ఉన్న డిపార్టుమెంట్ వరకు చాలా క్లియర్‌గా క్లారిటీతో కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను.

ఈరోజు రాజీవ్ అభ్యుదయ యోజన గురించి చెపుతూ రూ.1300 కోట్లు అన్నారు. రూ.1300 కోట్లు కాదు, దానికి రెండింతలు కూడా అవుతుంది. అయితే మేము ఈ ప్రాజక్టును అయిదు సంవత్సరాల పీరియడ్‌లో చేస్తామని చెప్పాము. ఒక్క రోజులో అని అనలేదు....

(శ్రీ కె అచ్చన్నాయుడు నుండి అంతరాయం )

Please don't disturb me. Don't disturb I said. అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఒక కార్యక్రమం చేపడుతున్నాము అన్నప్పుడు, ప్రభుత్వం బడ్జెట్‌లో అలొకేట్ చేయడం ఒక్కటే లెక్క కాదు. దానికి బ్యాంక్ లింకేజేస్ ఉంటాయి. Beneficiaries contribution ఉంటుంది. ఇంకా చాలా రకాలుగా ఉంటుంది. డబ్బు ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంటుంది. రాజీవ్ అభ్యుదయ యోజన గురించి చెప్పాలంటే, ఇందులో రూరల్ కాంపొనెంట్‌లో 40 కోట్ల రూ.లు, అర్బన్ కాంపొనెంట్‌లో 10 కోట్ల రూ.లు పెట్టాలని మొదట అనుకున్నాము. అయితే ఈ సంవత్సరం మధ్యలో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టాము కాబట్టి రూరల్‌లో 30 కోట రూ.లు, అర్బన్‌లో 5 కోట్ల రూ.లు అని అనుకొని ఆ రకంగా అలొకేట్ చేయడమయింది. అర్బన్ ఏరియాల్లో 5 కోట్ల రూ.ల్లో మాకు ఉన్న లెక్కల ప్రకారం ఫిజికల్ టార్గెట్ 20,818 అయితే, ఇప్పటి వరకు 16,455 అప్లికేషన్స్ వచ్చేశాయి. Formalities అన్నీ కంప్లీట్ అయిపోయాయి. 400,500 అప్లికేషన్స్ ప్రాసెస్‌లో ఉన్నాయి. ఈ సంవత్సరం లెక్క ప్రకారం చూస్తే 10 శాతం beneficiary contribution తో రూ.25 కోట్ల మేరకు వారికి లబ్ది చేకూరుతుంది....

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఎంత మందికి ఇచ్చారు?

శ్రీ డి. శ్రీనివాస్ : దేవేందర్‌గౌడ్‌గారూ, దేనికైనా ప్రొసీజర్ ఉంటుంది. బడ్జెట్ పెట్టడమే కాదు. ఇప్పుడు మీరు చూడండి, ఫిగర్స్ అన్నీ అవేలబుల్‌గా ఉన్నాయి....

శ్రీ కె. అచ్చన్నాయుడు : ప్రొసీజర్ అంటే రెండు సంవత్సరాలా?

శ్రీ డి. శ్రీనివాస్ : అయ్యా, నేను మొదట మాట్లాడిన తరువాత మీరేమైనా మంచి ప్రశ్నలు వేస్తే హర్షిస్తాను. ఊరికే పనికి రాని మాటలు వద్దు.

రాష్ట్రంలో మేము "సర్ప్ " పథకం ద్వారా రాబోయే అయిదు సంవత్సరాల్లో అంటే 2010 వరకు 10 లక్షల బి.సి. కుటుంబాలను poorest of the poor among the backward classes ఐడెంటిఫై చేసి, వారు సుమారు రూ. 5200 కోట్లు బెనిఫిట్ పొందే విధంగా సన్నాహాలు జరుగుతున్నాయి.
మ. 2.50

ఈ సంవత్సరంలో 2005-06 లో 3 లక్షల 78 వేలు బిసి ఫ్యామిలీస్‌కు సుమారు ప్రభుత్వపరంగా రూ. 30 కోట్లు అనుకున్నా రూ. 61 కోట్లు కోట్ చేస్తూ రూ. 550 కోట్లు ఎకనామిక్ యాక్టీవిటీస్‌లో మొదలు పెట్టాము. అదే విధంగా హాస్టల్సులో మా నిర్వహణ లో స్ట్రెంగ్త్ పడిపోతున్నది అని వారు అన్నారు. బిసి హాస్టల్సు స్ట్రెంగ్త్ I do not want you to disturb me. మీరు వెరిఫై చేసుకోండి. మీకు అర్థం కాదు. మీకు ఎలాంటి ఆలోచనా లేదు. బిసి హాస్టల్సులో హాస్టల్ విద్యార్థులు సంఖ్య 2002-03 సంవత్సరంలో ఒక లక్షా 50 వేలు, 2003-04 సంవత్సరంలో వారు అధికారంలో ఉన్నప్పుడు లక్షా 58 వేల విద్యార్థులు ఉంటే, 2004-05 నాటికి లక్షా 72 వేలు అయింది. 2005-06 నాటికి లక్షా 73 వేల, 250 మంది విద్యార్థులు ఉన్నారు. ఇది ఎక్కువ అయిందో తగ్గిందో వాళ్లనే తెలుసుకోవలసిందిగా అడుగుతున్నాను. అదే విధంగా హాస్టల్సులో విద్యార్థుల సంఖ్య, అదే విధంగా స్కాలర్‌షిప్స్‌లో అవకతవకలు ఏమాత్రం జరగకుండా ఒక విధివిధానం నిర్ణయం చేయడం జరిగింది. స్టేట్ బడ్జెట్ జిల్లాల వారీగా డివైడ్ చేస్తారు. జిల్లాలో ఎన్ని కాలేజీలు ఉన్నాయో, ఎన్ని అప్లికేషన్సు వచ్చాయో దానికి ప్రపోర్షనేట్‌గా ఎవైలబిలిటీని బట్టి డబ్బు కేటాయించడం జరుగుతుంది. అది కూడా కాలేజ్ మెరిట్‌ని బట్టి, స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాము. ఎక్కడా అవకతవకలు జరగడానికి వీలు లేకుండా చూస్తున్నాము. మా హయాములో బిసి స్కాలర్‌షిప్స్ కు, ఎస్‌సి స్కాలర్‌షిప్స్‌కు హౌస్ కమిటీ వచ్చే పరిస్థితి రాకుండా ఉండాలని మేము కోరుకుంటున్నాము.

శ్రీ కె. సుబ్బా రాయుడు : అధ్యక్షా, డబ్బు రిలీజ్ చేస్తే కదా?

శ్రీ డి. శ్రీనివాస్ : సుబ్బారాయుడు గారూ మీ నియోజక వర్గంలో కనుక్కోండి. ఏదో ఊరికే మాట్లాడటం కాదు. మేము చేయగలిగినంత చేస్తున్నాము. ఇంకా స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరం ఉంది. అందుకోసం ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకుంటాము. హాస్టల్సులో సౌకర్యాలు లేవు అన్నారు. ప్రధానంగా మాజీ హోం మంత్రి దేవేంద్ర గౌడ్ గారు రెండు హాస్టల్సును విజిట్ చేశామని చెప్పారు. ఆ రెండు హాస్టల్సు ఏవో , వాటి పేర్లు రాసి మాకు పంపించండి. ఆ రెండు హాస్టల్సును నేను కూడా విజిట్ చేస్తాను. మీరు పోక ముందు పరిస్థితిని, నేను పోయి చూసిన తర్వాత అక్కడ ఉన్న పరిస్థితి ఏమిటో ఒకసారి

పరిశీలించాలనుకుంటున్నాను. దయచేసి పేర్లు రాసి పంపించండి. మీరు పాద యాత్రతో పోయారు. నేను అలా పోలేను. నేను కారులో పోతాను.

అదే విధంగా సునామీకి సంబంధించి అంటున్నారు. దేవేందర్ గౌడ్ గారూ కొంత టైం ఇస్తే మా అధికారులను పిలిపించి తెలియజేస్తాను. నేను సునామీ అప్పుడు ఆర్‌డి మినిష్టరుగా చేశాను. ఎన్‌జిఓ చేశారు. మీ ప్రభుత్వం ఏమి చేసింది అని వారన్నారు. ఆ విధంగా మాట్లాడటం ఇది చాలా బాధాకరమైన విషయం . ఎక్కడయితే మాగ్జిమం సునామీ ఎఫెక్టు పడింతో ఇండోనేసియా కమిటీ ఇక్కడికి వచ్చి చూసి, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. సునామీ విషయంలో నేను స్వయంగా నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల ప్రాంతాలకు వెళ్లి ప్రభుత్వ పరంగా , బ్యాంకు లింకేజ్ ద్వారా , కొత్త బట్టలివ్వడమే కాకుండా చాలా లిబరల్‌గా వారికి ఫైనాన్షియల్ అసిస్టెంట్ ఇవ్వడం జరిగింది. అదే కాకుండా 40 వేల ఇళ్ల కోసం కూడా శాంక్షన్ చేయడం జరిగిరిది. ఇళ్లు కూడా పెద్ద ఎత్తున నిర్మించడం జరిగింది. మీరు అభినందించక పోయినా పర్వాలేదు కానీ, దయచేసి క్రిటిసైజ్ చేయడం సరికాదు.

రూ. 5 కోట్లు ఉగాది పచ్చడి మరి ఏ ప్రాంతంలో ఎక్కడ ఏ మందిరంలో ప్రసాదం పంచాలో దేవేందర్ గౌడ్ గారు చెప్పాలి. రూ. 5 కోట్లతో ప్రసాదం పెడితే..... ఏసు 5 రొట్టెలు, రెండు చేపలతో వేలాది మందికి తినిపించారు. అది అక్షయ పాత్ర. నేను ఈ రోజు బ్యాంకులన్నీ మా వైపే ఉన్నాయని చెబుతున్నాను. అందుచేత ఈ రూ. 5 కోట్లు 50 కోట్లు అవుతాయి. ఈ రూ. 40 కోట్లు, 4 వేల కోట్లు అవుతాయి. కనుక వాళ్లు ఊరికే చౌకబారు మాటలను మాట్లాడ వద్దు అని మనవి చేస్తున్నాను. ( గౌ. సభ్యులు దేవేందర్ గౌడ్‌ను ఉద్దేశించి ) ఆయన చాలా పెద్ద మంత్రి గారు , మామూలు మంత్రి కారు, హోం మినిష్టరు, రెవిన్యూ మినిష్టరు, బిసి వెల్ఫేర్ మినిస్టరుగా చేశారు. అదే విధంగా , వారు ఈ రోజు తెలంగాణా పట్ల ఇంత ఆప్యాయతతో వారు పాదయాత్ర చేసి, ఇరిగేషన్ ప్రాజెక్టులను చూసి వచ్చారు. కనుక నేను వారికి అదృష్టం కలగాలని భగవంతుని కోరుతున్నారు. అదృష్టం కలసి వస్తే, వస్తుందో లేదో తెలియదు కానీ వస్తే మాత్రం వారు ముఖ్యమంత్రి కావాలని కూడా కోరుకుంటాను.

అదే విధంగా బడ్జెట్ విషయంలో, స్కాలర్‌షిప్స్ అంశాలపైన, దానిపైన స్ట్రెస్ చేస్తున్నారు. వాస్తవంగా చూస్తే ఈ డిపార్టుమెంట్‌కు సంబంధించి , స్టూడెంట్సుకు చాలా టాప్ ప్రియారిటీ ఇవ్వడం జరిగింది. కారణం చేతి వృత్తుల వారిని, కార్పొరేషన్స్ ద్వారా అభివృద్ధి చేయగలిగినంత చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాము. దీనిలో రాజీవ్ గాంధీ అభ్యుదయ యోజన అనే కార్యక్రమం పెట్టి ఈ రోజు అర్బన్ ఏరియాలలో కార్పొరేషన్స్ ద్వారా తెస్తే, రూరల్ ఏరియాలలో వేరియస్ వర్క్సు అప్పచెప్పాము. వాషర్‌మెన్ ఫెడరేషన్ రూ. 50 లక్షలు ఇచ్చారు. వారు ఎంత ఇచ్చారో మేమూ అంతే మేమూ ఇచ్చాము. మీకు ఎటువంటి సంశయం వద్దు. దీనిలో 10 శాతం రిపేర్స్ ఫర్ మెయిన్‌టినెన్సు ఇవ్వడానికి కూడా మేము నిర్ణయం చేశాము. అయితే వాస్తవమైన పొజిషన్‌ను చూస్తే ఆ డబ్బు కూడా ఇప్పుడు ఖర్చు కావడం లేదు. వాళ్ల టైము నుంచే డబ్బు అలా ఆ మిగులు వస్తున్నది. కాబట్టి , ఏదైనా అవకాశం ఉండి, డిమాండు వచ్చి సక్రమంగా జరిగితే మటుకు ఖచ్చితంగా దానిని పెంచేందుకు మేము ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. బ్యాక్‌లాగ్ వెకెన్సీల గురించి వస్తే, అవి బ్యాక్‌లాగ్ ఉన్నాయని నేను అనుకోవడం లేదు. ఉన్నా కూడా అవి చాలా తక్కువగా ఉంటాయి. ఎందుకంటే బిసిలలో అందరూ ఎవైలబుల్ ఉన్నారు. కాబట్టి

However all heads of departments వారికి రాసి తెలుసుకుంటాను అనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఎమ్ఐఎమ్ సభ్యులు బిసిలకు సర్టిఫికేట్సు ఇవ్వడంలో ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. అన్ని కమ్యూనిటీస్ వారు కూడా అదే విధంగా ఉన్నారు. ఈ విధమైన ఎలిజిబిల్ కమ్యూనిటీస్ ఏవయితే ఉన్నాయో, ఎక్కడ , ఏ ఆఫీసులో వారిలో స్పెసిఫిక్‌గా తెలిసి ఉంటే ఆ ఆఫీసులను మా దృష్టికి తెస్తే ఆ అధికారులపై కంప్లైంట్ ఇవ్వండి. దాని కంటే మరొకసారి ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ఇక్కడే ఉన్నారు. ఇప్పుడు ఉన్నారు. With the official list, let a circular go to all the Collectors. ఒక టైం అంటే 2 లేక 3 లేక 4 రోజులలో వారికి ఖచ్చితంగా వెరిఫికేషన్ చేసుకుని సర్టిఫికేట్సు ఇవ్వాలని కూడా ఆదేశాలు జారీ చేయాలని కూడా నేను చెబుతున్నాను. కొన్ని చోట్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రభుత్వం ఎంత చిత్త శుద్ధితో ఉన్నా, అంత సీరియస్‌గా కింద పని చేసే అధికారులలో సీరియస్‌నెస్ లేనప్పుడు కొన్ని ఇలాంటి ఇబ్బందులు కలుగుతూ ఉంటాయి. అలాంటివి జరుగుకుండా పకడ్బందీగా నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు క్రిస్టీనా లాజెరస్ గారు బిసి కమ్యూనిటీని క్రిస్టియన్ వారికి ఇవ్వాలని డిమాండు చేశారు. వారి డిమాండు పైన శ్రద్ధ పెట్టాలని వారు చెప్పడం జరిగింది. ఆ విషయమై కూడా తప్పకుండా శ్రద్ధ తీసుకుని తగు చర్యలు తీసుకుంటామని కూడా మనవి చేస్తున్నాను.

మాపైన ఏ మాత్రం వారికి నమ్మకం లేదు. మా ప్రభుత్వం మీద , నాయకత్వం మీద దేని మీదా దేవేందర్ గౌడ్ గారికి నమ్మకం లేదు. కానీ వాళ్లు ఇక్కడ ఉన్న కాలంలో ఈ ఆలోచన రాలేదు. మేము ఇప్పుడు చేశాము. ఈ రోజు నేను దానిని గర్వంగా చెబుతున్నాను. ఈ ఆలోచన మాకు తప్పనిసరిగా కోర్టులో కంటెంప్ట్ ఉంది. దానిని నుంచి మేము బయట పడాలి. Our Cabinet has taken a decision to write to do away with that. ఆ పని మీరు ఎందుకు చేయలేదు. కనీసం ఒక మంచి పని చేశారని, we appreciate it, అన్నది లేదు. ఒక టైమ్‌లో కీర్తిశేషులు రామారావు బ్రతికి ఉన్నప్పుడు టోటల్‌గా వాళ్లతో 100 పర్సెంట్ ఉండేది. మెల్లమెల్లగా తగ్గారు. ఇప్పుడు మొత్తం ఇక్కడ వచ్చారు.
మ . 3 .00

ఈరోజు బిసి మంత్రులు కూడా చూడండి ఎంతమంది ఉన్నారో . రెడ్డి అనేమాట మాట్లాడారు . నేను అంటున్నాను కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ప్రభుత్వంలో ఉన్నంత తక్కువ మంది రెడ్లు ఎప్పుడూ లేరు . ఆ రకంగా ఆలోచన చేసిన క్యాబినెట్ ఉంది కానీ ఈ ప్రభుత్వంలో మటుకు చాలా తక్కువమంది రెడ్డీస్ ఉన్నారు . వెనుకబడిన తరగతులు, వీకర్ సెక్షన్స్‌కు సంబంధించినవారు మ్యాగ్జిమం ఉన్నారనే మాట , ఎవరికీ మ్యాచ్ కాని రీతిలో డా . వై . ఎస్ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వంలో ఉన్నారు . ఎక్సైజ్‌కు సంబంధించి రోశయ్యగారి కమిటీ రిపోర్టు ఏదైతే చెప్పానో ఈ ఇష్యూల గురించి సంబంధిత మంత్రులకు పాస్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను . ఇక వీటికి సంబంధించిన ఫీడ్‌బ్యాంక్ 2005-06 లో సుమారు 50 శాతం వరకు రీ ఇంబర్స్‌మెంట్ కవర్ చేసుకోగలుగుతాము . స్కాలర్‌షిప్స్ 70 శాతం చేసుకోగలుగుతున్నాము . వచ్చే సంవత్సరం 2006-07 లలో స్కాలర్‌షిప్స్ సుమారు 80, 85 శాతంకు వెళ్లగలుగుతాము . 65 నుండి 70 శాతం వరకు రీ ఇంబర్స్‌మెంట్ కవర్ చేస్తామనే సంకేతం వస్తున్నది .

ప్రభుత్వం ఖచ్చితంగా చిత్తశుద్ధితో ఉంది . ఖచ్చితంగా రానున్న సంవత్సరంలో స్కాలర్‌షిప్స్ పెంచాలనే యోచనతో ఉన్నాము . ఇది కంటిన్యూగా ఉండే ప్రాసెస్ . గవర్నమెంట్ ఉన్నపుడు, యాక్టివిటీస్ ఉన్నపుడు ఈ బిసిల ఇంటరెస్ట్‌ను విస్మరించకుండా అన్ని రకాల ప్రాధాన్యతలు ఇచ్చి బిసిల అప్‌లిఫ్ట్‌మెంట్‌కు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని మనవిచేస్తూ , ఈ విషయంలో మీరంతా సహకరించలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వకపోతే ఎట్లా ? మంత్రిగారు వారికి ఎంత బాధ ఉన్నా మాట్లాడక తప్పదని ఇది చెప్పినట్లు కనిపిస్తుంది . మేము ప్రత్యేకంగా ఈ ప్రభుత్వాన్ని కొన్ని ప్రశ్నలు అడిగాము . దానికి జవాబు చెప్పలేదు . రాజీవ్ అభ్యుదయ ప్రోగ్రాం క్రింద రు 13 వందల కోట్ల కంటే ఎక్కువ పెట్టినవి ఉన్నాయని, ఫిగర్ చెప్పలేకపోయారు . చివరకు బడ్జెట్ పెట్టింది రు . 5 కోట్లు . అప్పుడు ఏసుప్రభువు రెండు రొట్టెలు ఇచ్చి ప్రపంచానికి పంచినట్లు అందరికీ పంచుతాను అనే మంత్రం ఏదయినా కనుక్కోగలిగితే వేరే విషయం . ఆ ప్రపోజల్ ఉంటే ఉండనివ్వండి . నేను ఆపదలచుకోలేదు . ప్రభుత్వానికి మాత్రం ఈ బిసిల పట్ల తీవ్ర నిర్లక్ష్యం ఉంది . వారి చర్యలలో స్పష్టంగా కనిపిస్తున్నది . వారి రాజకీయ కార్యక్రమాలు అదేవిధంగా కనిపిస్తున్నాయి . వారి బడ్జెట్ అదేవిధంగా కనిపిస్తున్నది . ఎటువంటి ఇంప్రూవ్‌మెంట్ లేదు . ఎంత చెప్పినా వారు మాట్లాడుతున్నారు, 5, సంవత్సరాలు, 10 సంవత్సరాలు పెట్టామని చెబుతున్నారు . ఇప్పటికి రెండు సంవత్సరాలు అయింది . ఇంకా 3 సంవత్సరాలు ఉందనే విషయం మర్చిపోతున్నారు . ఈ మూడు సంవత్సరాలలో ఏదో చేస్తామని చెబుతున్నారు గానీ ఇంతవరకు మీ లెక్కలు చేయడానికి స్కీములు తయారుచేయడానికి రెండు సంవత్సరాలు పట్టింది అని చెప్పిన మహానుభావులు మీరు . మీకున్న ఈ 3 సంవత్సరాల కాలంలో ఏమి చేస్తున్నారనేది స్పష్టంగా చెప్పే చిత్తశుద్ధి లేదు . కిరణ్‌కుమార్ రెడ్డిగారు రు . 50 కోట్ల స్కాలర్‌షిప్స్ మిస్‌యూజ్ అయింది అన్నారు . అయితే, అట్లా మిస్ యూజ్ అవుతుందనే భయంతో చేయడంలేదా ? బిసిలకు ఇస్తే మిస్‌యూజ్ అవుతుందా ? అది కాకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? పకడ్బందీగా చేయాలితప్ప ఏమీ చేయకుండా మిస్‌యూజ్ అవుతుందని ఏమీ చేయను అనే ఆలోచన చేస్తున్నట్లు కనిపిస్తున్నది . ఈ ప్రభుత్వానికి చేతివృత్తుల ద్వారా బ్రతుకుతున్న బిసిలకు, జనాభాలో 50 శాతం ఉన్న బిసిల పరిస్థితి దయనీయంగా ఉంది . వారి పరిస్థితి మెరుగుపరచడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదు . బడ్జెట్ కేటాయింపులు పెంచడంలేదు . బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ ఒక్క రూపాయి లేకుండా ఉన్న డబ్బు వసూలుచేసే కార్పొరేషన్‌గా తయారయింది , కొత్తగా ఎటువంటి ప్రపోజల్ ఈ ప్రభుత్వం చేయనందుకు, జివో 23 రద్దు చేయనందుకు, చేతివృత్తుల వారి పరిస్థితి బాగుచేయనందుకు, ఏ కొత్త పథకం పెట్టనందుకు నిరసనగా టిడిపి వాకౌట్ చేస్తున్నాము .

( తెలుగుదేశంపార్టీ గౌరసభ్యులు వాకౌట్ చేశారు )

శ్రీ ఎం . ఏ గఫూర్ : అధ్యక్షా, గౌరవ మంత్రిగారి నుండి మేము ఆశించిన రీతిగా, 304 తరువాత ప్రభుత్వ ఆలోచన ఏదన్నా కొంత మెరుగవుతుందని ఆశించాము . దానికి దురదృష్టం ఏమిటంటే కొత్తగా వారు చెప్పింది ఏమీ లేదు . గతకాలం నుండి చెప్పిందే ఇప్పుడు చెప్పారు . రాజీవ్ అభ్యుదయ యోజన గురించి మంత్రిగారు చెప్పినదానికి లెక్కలు వేశాను . 10 లక్షల కుటుంబాలకు రు 5200 కోట్లు ఈ పథకం క్రింద ప్రకటిస్తామని చెప్పారు . ఆ విధంగా రు . 25 వేలు ఒక కుటుంబానికి వస్తుంది .

2005-06 లో 3 లక్షల 78 వేల కుటుంబాలకు రు 550 కోట్లతో పథకాన్ని చేస్తామని చెప్పారు . అది లెక్కవేస్తే రు 13 వేలు వస్తుంది . మీరు చెప్పినదాంట్లో నుండే చెబుతున్నాను . మీరు చెప్పిన బోగస్ లెక్కల నుండే చెబుతున్నాను . బిసిల పట్ల , వారి సంక్షేమం పట్ల సీరియస్ ఆలోచన లేదు . ఈ సభలో చాలాసార్లు చర్చకు వచ్చింది . మీరు బిసిల మీద క్లెయిమ్ చేస్తున్నారు . ఇది మీకు అవమానం . జనాభాలో అత్యధిక సంఖ్యాకులు ఇందులో ఉన్నారు . గొర్రెల కాపరులు నాలుగుసార్లు హైదరాబాద్ వస్తే ఒక్క పథకం కూడా ప్రకటించలేదు . మత్స్యకారుల గురించి చాలాసార్లు సభదృష్టికి తెచ్చాక, గంగవరంలో తలలు పగులుతున్నాయి . వార సంక్షేమం గురించి ఆలోచన లేదు . గీత, చేనేత, ఇతర వృత్తుల గురించి పదేపదే చెబుతున్నాము . కాబట్టి వీరంతా చాలా ఇబ్బందులలో ఉన్నారు . స్వర్ణకారులు ఆత్మహత్యలకు గురౌతున్నారు . నేను మనవిచేసేది ఏమిటంటే, నేను స్వయంగా బిసి వెల్ఫేర్ కార్పొరేషన్‌కు వెళితే మా దగ్గర డబ్బు లేదని అధికారులే చెబుతున్నారు . గవర్నమెంట్ మనం ఇస్తే చేస్తారు . దోభీఘాట్స్ లేవు . వీవర్స్ రు 5 వేలు ఇమ్మని అడుగుతున్నారు . ఐదుపైసలు కూడా లేని పరిస్థితి ఉంది . ఈ 304 లో చేతివృత్తుల వారి గురించి, వెనుకబడిన వారి గురించి ప్రభుత్వం స్పందిస్తుంది అని చూశాము . కానీ, రొటీన్ జవాబు చెప్పింది . ప్రభుత్వం నుండి స్పందన లేనిదానికి నిరసనగా మాపార్టీ వాకౌట్ చేస్తుంది .

(సిపి ఐ ఎం పార్టీ గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

CHAIRMAN : The House is adjourned to meet again at 4.30 p.m. today.

(Then the House adjourned at 3.08 p.m. to meet again at 4.30 p.m. in the evening.)

## ( తిరిగి సభ సాయంత్రం 4.30 గంటలకు సమావేశమైనది )
## ( శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానం వహించారు )

-----

### చట్టబద్ధ తీర్మానము

### 2006, ఫిబ్రవరి 1వ తేదీన గవర్నరుగారు జారీ చేసిన 2006, ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయాధార సహకార సంఘాల (సవరణ) ఆర్డినెన్సు (2006, ఆర్డినెన్సు నెం.2 ) (నిరాకరించడమైనది)

SRI D. NARENDRA KUMAR: Mr. Chairman, Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Mutually Aided Cooperative Societies (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.2 of 2006) promulgated by the Governor on 1st February, 2006.

### ప్రభుత్వ బిల్లులు

### 2006, ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయాధార సహకార సంఘాల (సవరణ) బిల్లు (2006, ఎల్.ఎ.బిల్లు నెం.2 ) (ఆమోదించబడినది)

SRI KANNA LAXMINARAYANA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Mutually Aided Cooperative Societies (Amendment) Bill, 2006 L.A.Bill No.2 of 2006) be taken into consideration"

CHAIRMAN: Motion moved. Now salient features of the Bill by the Minister.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : సర్, మన రాష్ట్రంలో మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీస్ ( మాక్స్ ) యాక్ట్‌ను గతంలో తీసుకురావడం జరిగింది. నేను గతంలో కోపరేటివ్ మినిస్టర్‌గా వున్నపుడే, బ్రహ్మ ప్రకాష్ కమిటీ రిపోర్టు మేరకు దీనిని భారత దేశంలో సహకార రంగంలో నిపుణులైన వారిని ఆంధ్ర రాష్ట్రానికి ఆహ్వానించి, హైదరాబాదులో జూబ్లీహాల్‌లో వారితో మీటింగ్‌ను ఏర్పాటు చేసి, ఆ ప్రొసీడింగ్స్ మేరకు అప్పట్లో ఒక డ్రాఫ్ట్ యాక్ట్‌ను రూపొందించడం జరిగింది.

ఆ తరువాత 1995లో దీనిని చట్టం చేసారు. ఈ సందర్భంగా నేను కొన్ని విషయాలను గౌరవ సభ్యులకు చెప్పాల్సిన అవసరం వుంది. చట్టం చేసినపుడు దానికి కొన్ని రూల్స్‌ను ఫ్రేమ్ చేయాల్సి వుంటుంది. కాని దురదృష్టవశాత్తు, 1995లో చట్టం చేసినపుడు ఏ విధమైన రూల్స్ లేకుండా వున్న పరిస్థితి ఈ చట్టానికి వుంది. చట్టంలో వున్న కొన్ని లూప్‌హోల్స్ వల్ల చట్టం దుర్వినియోగ పరచబడింది. మళ్లీ ఈ ప్రభుత్వం వచ్చి, నేను మంత్రిని అయిన ఈ 2 సంవత్సరాలుగా అనేక కంప్లయింట్లు వచ్చాయి. ఈ మాక్స్ యాక్ట్ వల్ల చాలా దుర్వినియోగం జరుగుతోంది, దీంట్లో వున్న లూప్‌హోల్స్‌ను అడ్డం పెట్టుకుని చట్టాన్ని చాలా మిస్ యూజ్ చేస్తున్నారని చాలా యూనియన్ల నుంచి కాని, చాలా మంది వ్యక్తుల దగ్గర నుంచి కాని ఈ రకమైన కంప్లయింట్లు వస్తున్నాయని నేను అసెంబ్లీలో కూడా చాలా సార్లు ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది.

దీంట్లో వున్న లూప్‌హోల్స్‌ను ప్లగపుట్ చేసి, చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, చట్టంలో వున్న లూప్‌హోల్స్‌ను అడ్డం పెట్టుకుని జరుగుతున్న ప్రజాధనం దుర్వినియోగాన్ని అరికట్టాలనే ఉద్దేశ్యంతో పెద్దలు డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఒక హౌజ్ కమిటీని వేసారు. ఈ హౌజ్ కమిటీ స్టడీ చేసిన దాంట్లో భాగంగా చాలా వరకూ అమెండ్‌మెంట్స్ ప్రపోజల్‌లో వున్నాయి. ఆ అమెండ్‌మెంట్స్ ప్రపోజల్స్ చాలా వరకూ ఫైనలైజ్ అయిపోయాయి, చాలా వరకూ లీగల్ ఎగ్జామినేషన్‌లో వున్నాయి. ఈ రాష్ట్రంలో మిల్క్ యూనియన్లలో చాలా అవినీతి జరుగుతోంది, దానికి ఒక హౌజ్ కమిటీ కావాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చినపుడు ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి హౌజ్ కమిటీని వేసారు. 8-2-2005 నాడు శ్రీ ఎన్.వరద రాజుల రెడ్డి గారి నాయకత్వంలో ఈ హౌజ్ కమిటీ వేయడం జరిగింది.

సా.4.40

ఈ హౌస్ కమిటీ విశాఖపట్నం మరియు కొన్ని యితర డెయిరీస్ ఎగ్జామిన్ చేసి ఈ డెయిరీస్‌లో అవినీతి జరుగుతున్న మాట వాస్తవమని, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, అవినీతికి అడ్డు ఆదుపు లేకుండా వుందని, చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని చాలా అవినీతి జరుగుతోందని చెప్పడం జరిగింది. అంతే కాకుండా భారతదేశంలో మన రాష్ట్రం మినహా అన్ని రాష్ట్రాల్లో మిల్క్ యూనియన్స్ 1964 యాక్ట్ క్రింద వుండగా, ఆంధ్ర రాష్ట్రంలో 1995 యాక్ట్ క్రిందికి కన్వర్ట్ చేయడం జరిగింది. ఈ కన్వర్షన్ కూడా మోస్ట్ యిల్లీగల్ అధ్యక్షా. ఈ కన్వర్షన్ విషయంలో యాక్ట్ ఏమి చెబుతున్నదంటే in the case of Society Act 3 (E ), society registered undr Section (a) of the Andhra Pradesh Cooperative Societies Act of 1964, if any Society desires to convert itself into a Cooperative Socieity under this Act, evidence to show that the Society is not in a position to pay any share capital to the Government of India and evidence also to show that the Society is not in a position to return any loans to the Government or guarantees at the time of applying for registration as a Cooperative Society under this Act. After it has entered into Memorandum of Understanding, why the Goverment is not asking the Soceities to pay the outstanding loans or grants back. అధ్యక్షా, యాక్ట్‌లోచాలా క్లియర్‌గా వున్నప్పటికీ , MACS యాక్ట్ క్రింద కన్వర్ట్ అయిన సొసైటీస్ అన్నింటిలో గవర్నమెంట్ ఎస్సెట్స్, గవర్నమెంట్ గ్యారంటీస్ , గవర్నమెంట్ లోన్స్‌తో బిల్డప్ అయిన యూనిట్స్ అన్నీ ఆ రోజు, ఆ ప్రభుత్వం అండతో యిల్లీగల్‌గా కన్వర్ట్ అయినాయి. ప్రకాశం జిల్లా మిల్క్ యూనియన్‌ను ఒకసారి చూస్తే మ్యాక్స్ యాక్ట్ క్రింద కన్వర్ట్ కాకముందు రు. 2093 లక్షల ప్రభుత్వ ఆస్థులు వున్నాయి. ఈరోజు మార్కెట్ వేల్యూ తీసుకుంటే రు. 6210 లక్షలు. కృష్ణా జిల్లా యూనియన్ తీసుకుంటే మ్యాక్స్ యాక్ట్ క్రింద కన్వర్ట్ కాకముందు రు. 2716లక్షల ప్రభుత్వ ఆస్థులు వుంటే ఈనాడు దాని మార్కెట్ వేల్యూ తీసుకుంటే రు. 10,181 లక్షలు. నెల్లూరు యూనియన్ తీసుకుంటే మ్యాక్స్ యాక్ట్ క్రింద కన్వర్ట్ కాకముందు రు. 681 లక్షల ప్రభుత్వ ఆస్థులు వుంటే కన్వర్ట్ అయిన తరువాత రు. 1890 లక్షలు వున్నది. ఈరకంగా విశాఖపట్నం, కర్నూలు, నల్గొండ, ఆర్ఆర్ డిస్ట్రిక్ట్, కరీంనగర్, గుంటూరు, యివన్నీ తీసుకుంటే , యివి కన్వర్ట్ అయ్యే నాటికి రు. 17,370 లక్షల ప్రభుత్వ ధనం ఆ యూనియన్స్‌లో వుంది. వీటి మార్కెట్ వేల్యూ మనం తీసుకుంటే రు. 47,963 లక్షలు . యాక్ట్ క్లియర్‌గా చెబుతోంది కన్వర్ట్ కావాలంటే ప్రభుత్వంతో యంఓయు ( మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ ) ఎంటర్ కావాలని. ప్రభుత్వ షేర్ క్యాపిటల్, ప్రభుత్వ గ్యారంటీస్, వీటన్నింటికి సంబంధించి రిటర్న్ చేసే విషయంలో ఎంఓయు కుదుర్చుకోవాలి. అటువంటిది లేకుండా యిల్లీగల్‌గా కన్వర్ట్ అయి వాటి యిష్టం వచ్చినట్లు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల లాగా తయారవుతున్నాయి. భారతదేశంలో కోఆపరేటివ్ యూనియన్స్ యొక్క స్పిరిట్ దెబ్బతినే విధంగా వున్నాయి.

మన ఒక్క రాష్ట్రంలో తప్ప ఈ దేశంలో ఎక్కడా మిల్క్ యూనియన్స్ మ్యాక్స్ యాక్ట్ క్రింద కన్వర్ట్ అయిన సందర్భం లేదు. భారతదేశంలోని చాలా రాష్ట్రాల్లో మ్యాక్స్ యాక్ట్ వుంది కాని డెయిరీ మాత్రం త్రీ టయర్ సిస్టంలో నడుస్తోంది. ఆంధ్ర రాష్ట్రంలో వున్న పరిస్థితుల దృష్ట్యా , చట్టంలో వున్న లొసుగుల దృష్ట్యా, అప్పటి ప్రభుత్వం రూల్స్, రైమ్స్, రెగ్యులేషన్స్ పెట్టకపోవడం వల్ల కంచె లేని చేను లాగా ఈ వ్యవస్థ తయారైంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని , హౌస్ కమిటీ రికమండేషన్స్ మేరకు , భారతదేశంలో ఏ రకంగానయితే మిల్క్ యూనియన్స్ త్రీ టయర్ సిస్టంలో నడుస్తున్నాయో , అదే విధంగా మన రాష్ట్రంలో కూడా తీసుకురావాలనే వుద్దేశంతో చేస్తున్నామే తప్ప మరొకటి కాదు. దీనిలో జరుగుతున్న అవినీతికి అంతు లేకుండా పోతున్నది. విశాఖపట్నం యూనియన్‌ను మనం తీసుకుంటే, యిన్ని వేల లక్షల ప్రభుత్వ ఆస్థులను అక్కడ పెట్టుకొని ప్రైవేట్ కంపెనీగా కన్వర్ట్ చేసుకున్నారు. ఆ రకంగా ఎట్లా చేసుకుంటారు? ప్రజా ధనంతో ఎస్టాబ్లిష్ అయిన దానిని ఎలా కన్వర్ట్ చేస్తారు? కావాలంటే మ్యాక్స్ యాక్ట్ క్రింద స్వంత యూనియన్ పెట్టుకోమనండి. ఇందులో ప్రజాధనం, ప్రభుత్వ ధనం యిన్‌వాల్వ్ అయింది. ఇంత ప్రభుత్వ ధనం అనుభవిస్తూ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కన్వర్ట్ అయినారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడడం కోసం కోఆపరేటివ్ స్పిరిట్‌తో, భారత దేశం మొత్తం మీద ఒకే రకం స్ట్రక్చర్‌తో నడుస్తున్న విధంగానే మన రాష్ట్రంలో కూడా అదే స్ట్రక్చర్ తీసుకురావడం కోసం ఈబిల్లు తీసుకురావడం జరిగింది. హౌస్ కమిటీ రికమండేషన్స్ మేరకు జరిగింది కాబట్టి హౌస్‌లో డిస్కషన్ లేకుండా పాస్ చేస్తారని నేను భావిస్తున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ ఏ వుద్దేశంతో ఈబిల్ తెచ్చారో చెప్పారు. నేను ఒక్క మాట మంత్రిగారిని అడుగుతున్నాను. మనం శాసనసభలో కానీయండి, పార్లమెంట్‌లో కానీయండి ఎన్నో చట్టాలు చేస్తూ వుంటాము. లూప్‌హోల్స్ లేని చట్టం ఏదయినా వుందా అనేది చెప్పవలసిందిగా నేను సహకార శాఖ మంత్రిగారిని స్పష్టంగా అడుగుతున్నాను. పెట్టాలని పెడతారో, మరే విధంగా చట్టంలో లొసుగులు వుంటాయో గాని కొంతమంది స్వార్థపరులు వాటిని ఉపయోగించుకోవడం జరుగుతోంది. అధ్యక్షా, నాకు బాగా తెలుసు. మంత్రిగారికి కూడా తెలుసు. ఇంతకుముందు సభలో కూడా వారు చెప్పారు. ' మ్యాక్స్ యాక్ట్‌ను నేను రఫ్‌గా ప్రిపేర్ చేశాను. తరువాత దిగి పోయినాము. యన్‌టి రామారావు గారు వచ్చిన తరువాత చట్టం తెచ్చారు. మేము పునాది వేశాము' అన్నారు. ఇప్పుడూ అదే చెబుతున్నారు. అధ్యక్షా, సహకార ఉద్యమ స్ఫూర్తికి సంవత్సరాల తరబడి చరిత్ర వుంది. ఆ సహకార ఉద్యమ స్ఫూర్తికి సమాధి కట్టిన ఘనత ఈ మంత్రిగారికే దక్కుతుంది. ఎందుకంటే మంత్రిగారే చెప్పారు ' ఈ చట్టంలో రూల్స్ లేవు, రైమ్స్ లేవు, యిష్టం వచ్చినట్లు చేశారు' అని. ఎపి మ్యాక్స్ చట్టం ఈసభలో ఆమోదించబడిన చట్టం .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, చట్టాన్ని సభ చేస్తుంది. చట్టం అయిన తరువాత రూల్స్ తయారవుతాయి. నరేంద్రకుమార్ గారికి తెలియకపోతే నేను చేయగలిగింది ఏమీ లేదు. చట్టం అయిన తరువాత రూల్స్, రైమ్స్ లేకుండా ఈ యాక్ట్ అప్పట్లో ఎలా పాస్ అయింది? తరువాత కంప్లయింట్స్ వచ్చాయని చెప్పాను. చట్టంలో రూల్స్ వుండవు. చట్టానికి అనుగుణంగా రూల్స్ తయారుచేస్తారు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఏ రూల్స్ అయినా సరే మనం ఆమోదించిన చట్టానికి విరుద్ధంగా వుండడానికి వీలులేదు. ఈవిషయంలో మంత్రిగారు నాతో ఏకీభవిస్తారని అనుకుంటాను. ఒక సొసైటీ మ్యాక్స్ యాక్ట్ క్రింద కన్వర్ట్ కావాలంటే ఏవిధంగా వుండాలనేది యిందాక మంత్రిగారు చెప్పారు. సొసైటీలో సభ్యులు,

డైరెక్టర్స్ ఎలా ఎన్నుకోబడాలనేది, ఎన్నిక ఏవిధంగా జరగాలనేది , తప్పులు , పొరబాట్లు జరుగుతే ఏవిధమైన విధానాలు ఆచరించాలనేది, అందుకు ఏ అధికారి బాధ్యుడనేది యాక్ట్‌లో స్పష్టంగా వుంది. అధ్యక్షా, ఒక్కసారి నేను గుర్తు చేస్తున్నాను. ఈ సహకారోద్యమంలో సహకార స్ఫూర్తి గురించి, సహకారోద్యమం గురించి మనమందరం మాట్లాడుతున్నాము. వైద్యనాథం కమిటీ రికమండేషన్స్ గురించి వారు చెప్పారు. అదే విధంగా బ్రహ్మప్రకాష్ కమిటీ గురించి చెప్పారు. నమూనా సహకార చట్టం గురించి చెప్పారు. వీటి వుద్దేశం ఏమిటి అధ్యక్షా? సహకార సంఘాలను ప్రభుత్వ నియంత్రణకు తావు లేకుండా ప్రజాస్వామ్యయుతంగా, సాఫీగా నడవవలసి వుంటుంది. దర్యాప్తు చేసిన కమిటీలు ఏ రికమండేషన్స్ చేసినా ప్రధాన వుద్దేశం వాటికి లోబడి వుంటుందనేది మనమందరం అంగీకరించాలి. యుపిఎ ప్రభుత్వం యొక్క ఉమ్మడి కార్యక్రమం కూడా యిందులో వుంది. వారి కనీస ఉమ్మడి కార్యక్రమానికి తూట్లు పొడిచే విధంగా యిక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టం తీసుకురావడం దురదృష్టం .

సా.4.50

అధక్షా, ఈ సహకార సంఘాలలోని పాల ఉత్పత్తి దారుల సంఘాల గురించి ఆలోచిస్తే రాష్ట్రంలో 11 పాల సహకార సంఘాలు ఉంటే వాటిలో 8 సంఘాలు మ్యాక్స్ చట్టం క్రింద కన్వర్ట్అయ్యాయి. ప్రభుత్వం, ఆ కన్వర్షన్ యాక్ట్‌లో లేదని అన్నారు. మ్యాక్స్ చట్టం, 1964లో కన్వర్ట్ అయ్యేప్పుడు గ్రామ స్థాయిలో పాల ఉత్పత్తి సహకార సంఘాల కోసం రిజల్యూషన్ చేశాము. అలాగే జిల్లా స్థాయిలో సంఘాలకు రిజల్యూషన్ చేశాయి. మ్యాక్స్ చట్టం గురించి పూర్తిగా చర్చించాయి. సర్వసభ్య సమావేశంలో సభ్యులు నిర్ణయం తీసుకొన్నారు. అనంతరమే మ్యాక్స్ యాక్టు క్రింద కన్వర్ట్ అయిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాధనం, ప్రజాధనం అని మంత్రి గారు అంటున్నారు. అది ప్రజాధనం అంటే పాల ఉత్పత్తి దారుల డబ్బు. ప్రజల నుండి ట్యాక్సుల రూపంలో గానీ, ప్రభుత్వం ఇచ్చిన డబ్బు కాదని గుర్తు పెట్టు కోవాలి.

(అంతరాయం)

మార్కెట్ కమిటీల్లో మీరు ప్రైవేటు మార్కెట్ యార్డులు కట్టడానికి చట్టం తీసుకు రావచ్చా. ఈ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులు ఎవరైతే డబ్బు పెడతారు వారికి కట్టబెడుతున్నారు. ఈ పాల ఉత్పత్తి దారుల సంఘాలు మేమే ఏర్పాటు చేసుకొన్న సంఘాలు. మేమే నడిపించుకొంటాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- మిత్రులు నరేంద్ర గార్కి తెలియజేసేది ఏమంటే, మ్యాక్స్ చట్టంలో ఉన్న స్ఫూర్తి మేరకు, సహకార చట్టంలోని స్ఫూర్తి మేరకు, సపోర్టుగా మిల్క్ యూనియన్ అయితే ఫర్వాలేదు. ఇది గవర్నమెంట్ లోన్స్‌తో, గవర్నమెంట్ గ్యారెంటీతో, గవర్నమెంట్ షేర్ క్యాపిటల్‌తో, గవర్నమెంట్ ప్రాపర్టీలు, ల్యాండ్‌తో ఫారమ్ అయ్యాయి. చట్టంలోచాలా క్లియర్‌గా చెప్పారు. నేను ఇంతకు ముందు చట్టం చదివి వినిపించాను. గవర్నమెంట్ గ్యారెంటీ ఇన్‌వాల్వ్ అయింది. ఇవి మాత్రమే కాదు. విజయా కంపెనీ యొక్కా బ్రాండ్ నేమ్‌ని కూడా వాడుకొన్నారు. దాన్ని కూడా వీళ్లు వాడుకున్నారు. తల్లి పాలు త్రాగి... సామెత లా విజయా బ్రాండ్ నేమ్‌ని వాడుకొని, తల్లి లాంటి ఈ విజయా బ్రాండ్‌కే ద్రోహం చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో తలెత్తింది. భారత దేశంలో ఎక్కడా ఇటువంటి పరిస్థితి లేదు. ప్రభుత్వ లోన్, ప్రభుత్వం గ్యారెంటీ ఇన్‌వాల్వై ఉన్నాయి. అటువంటి మ్యాక్స్ యాక్ట్ క్రింద కన్‌వర్ట్ కావాలంటే ప్రభుత్వంతో ఒక మెమోరండం ఆఫ్ అండర్ స్టాండింగ్ ఎంటర్ కావాలి. ప్రభుత్వ మూల ధనం, గ్యారెంటీలు, మూల ధనం, బ్రాండ్ యాక్ట్ అన్ని కూడా వీలు కాకుండా సపరేట్‌గా మ్యాక్స్ చట్టం క్రింద ఫారం అయితే ఇబ్బంది లేదు. భారత దేశంలో ఉన్న అన్ని

డయిరీలు త్రీటైర్ సిస్టంలో నుడుస్తున్నాయి. కానీ ఆంధ్రప్రదేశ్‌లోలేదు. సహకార చట్టానికి ఎవరు సమాధి కట్టారో ఈ ఆంధ్ర రాష్ట్రంలోఅందరికి తెలుసు. దాని జోలికి నేను వెళ్లడం లేదు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ :- మా అబ్జెక్టీవ్స్ అండ్ రీజన్స్‌లో చెప్పారు. మేము మాట్లాడుతుంటే మధ్యలో కల్పించుకొని తల్లిపాలు త్రాగి రొమ్ము గుద్దడం అన్నారు. ఆరు కాలంలో కష్టపడి పండించి, పాలు పిండి డైరీలకు పాలు పోస్తే ఆ డయిరీలను దోచుకొనే ప్రయత్నం చేస్తున్నారని స్పష్టంగా చెపుతున్నాను.

(అంతరాయం)

ఛైర్మన్ :- దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్:- గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేసేది ఏమంటే, ఈ సబ్జక్ట్ విషయం నాకు తెలుసు, మీకు తెలుసు. మంత్రి గారుచెప్పిన ప్రతి విషయానికి సమాధానం చెప్పగలను. మీరు నాకు అవకాశం ఇచ్చారు. పెద్దలు రోశయ్య గారు సభలో ఉన్నారు. వారు చాలా సార్లు మాకు చెపుతుంటారు. మరి ఇప్పుడు వారి సభ్యులకు కూడా చెప్పాలి. నేను ఏదైనా తప్పు మాట్లాడితే, దాన్ని కరెక్ట్ చేస్తూ మంత్రి గారు చెపితే, నేను మాట్లాడింది తప్పనుకొంటే దాన్ని కరెక్ట్ చేసుకొంటాను. నేను ఈ చట్టం గురించి, చట్టంలో ఉన్న లోపాలు, ప్రభుత్వ నిర్ణయసాలు ఎట్లా ఉన్నాయో చెపుతాను. ప్రభుత్వ ఆస్థులను దోచుకు తింటున్నారని మంత్రి గారు చెప్పారు. ఒక విషయం గుర్తు చేస్తాను. ఆపరేషన్ ఫ్లడ్ ప్రోగ్రామ్ ఒకటి, రెండు, మూడు దశల్లో ఉన్న ఆదేశాలు ఏమిటి. ఆపరేషన్ ఫ్లడ్ ప్రోగ్రామ్‌లో ఎన్.డి.డి.బి.తో అగ్రిమెంట్ ఉంది. The Government of bound to transfer assets to athe District Milk Unions according to the agreement entered into between the Government of Andhra Pradesh and the NDDB. యూనియన్స్ ఎప్పుడు ఏర్పాటు అయ్యాయి. దేశంలో ఆపరేషన్ ఫ్లడ్ ప్రోగ్రామ్ తీసుకొనప్పుడు దీని క్రింద పాల ఉత్పత్తి దారులకు మేలు చేయాలని ఏర్పాటు చేసినప్పుడు this is the agreement which was entered into by the State Government. ఆస్థులు ఇచ్చామని మాట్లాడుతున్నారు ఏమిటి అధ్యక్షా. ఐ.టి. ప్రాజెక్టులు ఇతర పరిశ్రమలు రాష్ట్రంలో వస్తుంటే ప్రభుత్వం కోట్లాది రూపాయల విలువైన స్థలాలను ఇవ్వడం లేదా. దీన్ని ఏమంటారు. సహకార యూనియన్స్‌కి, ప్రభుత్వం ఒక మంచి ఉద్ధేశ్యంతో ఆపరేషన్ ఫ్లడ్ ప్రోగ్రామ్ క్రింద వాటిని ట్రాన్స్‌ఫర్ చేసి ప్రభుత్వం ఇచ్చింది. ప్రభుత్వం బదిలీ చేసిన ఆస్థులు ఎంత, ప్రభుత్వం ఇచ్చిన అప్పులు ఎంత, ప్రభుత్వ యూనియన్‌ల క్రింద ట్రాన్స్‌పర్ అయిన తరువాత ఒక్కో యూనియన్ సిబ్బంది కోసం ఖర్చు చేసింది ఎంత, యంత్రాంగాలపై ఎంత ఖర్చు చేశారో చెపుతున్నాను.

(అంతరాయం)

రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి కాక ముందు వారి ఆస్థులు ఎంత, ముఖ్యమంత్రి అయిన తరువాత వారి ఆస్థులు ఎంత అంటే ఎవరైనా చెపుతారా. ఎందుకు అనవసరంగా మాట్లాడతారు.

(అంతరాయం)

ఎవరు దోచుకొన్నారో కావాలంటే రెఫరెండం పెట్టండి. చెపుతాము. గుంటూరు జిల్లాలో ఏ శాసనసభ్యులైనా పాల ఉత్పత్తి దారులతో, ప్రెసిడెంట్స్‌తో రెఫరండం పెట్టిస్తాను. రండి మీరు. ఎవరు దోచుకొన్నారో, ఎవరు దోచుకోడానికి పునాదులు వేశారో నేను చూపిస్తాను. ఇష్టం వచ్చినట్లు మాట్లాడవద్దు. గుంటూరు జిల్లా పాల ఉత్పత్తి దారులకు పునాది ఎవరు వేశారో చెప్పమనండి.

సా.5.00

అధ్యక్షా, మంత్రి గారు objectives and reasons లో 5 అంశాలు చెప్పారు. Break down of 3 tier structure అని. అధ్యక్షా, నేను విజ్ఞప్తి చేసేది, మాక్స్ యాక్టు కింద ఒక సారి సభ్యులు కూడా ఆలోచించాలి. మాక్సు యాక్టు తెచ్చేక ప్రైమరీ సొసైటీస్ మాక్సు యాక్టు కింద కన్వర్టు అయ్యాయి, ఫస్టు టైర్‌లో. సెకండ్ టైర్‌లో డిస్ట్రిక్ట్ యూనియన్సు అన్నీ కలిసి మార్కెటింగ్ ఫెడరేషన్‌గా కన్వర్టు కావడమే దీనికి లాజికల్ ఎండ్. దీనికి సమస్య వచ్చింది. కొంతమంది ఉన్నతాధికారులకు, వ్యక్తులకు ఈ ఫెడరేషను కన్వర్టు కావడానికి ఇష్టం లేదు. కాబట్టి ఈ 3వ అంశానికి తెర లేవలేదు. కాని మిగతా 2 ఫేజులూ అయిపోయాయి. మంత్రి గారికి ఒక విషయం గుర్తు చేస్తున్నాను. వారిని గుర్తు తెచ్చుకోమనండి. Govt. of A.P. Letter No. 5126 dtd. 11-09-2003 of the Principal Secretary to the Managing Director of A.P. Dairy Development Cooperative Federation stating that a decision was taken in the meeting held on 28-62003 for incorporation for the following options regarding: దీనిలో మొదటి అంశం, steps will be taken to register A.P. Dairy Development Cooperative Federation with the State Marketing Federation under MACS Act, 1995 from the date of registration of Federation.

అధ్యక్షా, 3 టైర్ సిస్టానికి తూట్లు పొడిచారని అంటున్నారు. 3 టైర్ సిస్టంలో మాక్సు యాక్టు కింద వచ్చేదాని చివరి అంకం రాష్ట్ర స్థాయిలో ఉన్న ఈ ఫెడరేషన్ కన్వర్టు అయిన యూనియన్సు అన్నీ కలిసి మార్కెటింగ్ ఫెడరేషనుగా ఏర్పాటు కావాలనేది సహకార స్ఫూర్తి. అలాగే అధ్యక్షా, ఇందాక నేను చెప్పాను. Conflicting of Marketing strategies అంటున్నారు. ఒకసారి మినిస్టరు గారికి గుర్తు చేస్తున్నాను. మీరు ఒకసారి కర్ణాటక చూడండి. కర్ణాటకలో చాలా యూనియన్సు ఉన్నాయి. ఈ యూనియన్సు అన్నీ కూడా బెంగుళూరు కార్పొరేషను ఏదైతే ఉందో దానిని కొన్ని జోన్సుగా డివైడ్ చేసుకుని, ఒక్కొక్క యూనియన్ ఒక్కొక్క ఏరియాని పట్టుకుని లిక్విడ్ మిల్క్ సేల్సు చేస్తున్నారు. Sale of liquid milk హైదరాబాదు సిటీలో ఇతర యూనియన్సు అమ్మితే లేదు, ఇతర ప్రాంతాలలో అమ్మితే అవి కోఆపరేటివ్ యూనియన్సుకి సంబంధించినవి కావా? అవి ప్రైవేటు వ్యక్తులకు సంబంధించినవా? సహకార సంఘంలో ఉన్న మిల్క్ యూనియన్సు పాలు అమ్ముకోవడం తప్పు అనే విధంగా మాట్లాడటం సరైనది కాదు. ఈ రోజు డిమాండు పెరుగుతోంది. ఆ డిమాండుకు అనుగుణంగా ఉత్పత్తి పెరగాలి. కన్స్యూమర్స్ అవసరాలకు అనుగుణంగా వాటిని సప్లయి చేసే స్థితి రావాలి. కాని మన ఫెడరేషను ఆ విధమైన పరిస్థితిలో ఉందా? దీనిలో ఇంకో మాట చెప్పారు.

Financial position of some district unions. మంత్రి గారు ఒకసారి ఆలోచించాలి. ఈ కంబైన్డ్ టర్నోవరు మాక్స్ కింద యూనియన్సు ఏవైతే ఉన్నాయో దాదాపు రూ.468 కోట్లు 2000 సంవత్సరంలో. 2004-05 వచ్చేసరికి రూ.655 కోట్లు టర్నోవరుకు చేరుకున్నాయి. దీనిని మీరు ప్రగతి అంటారా లేక ఆర్థికంగా ఏదో కావడం అంటారా? ఇంకొకటి, Financial performance of unions చూస్తే టర్నోవరు చూస్తే విశాఖ యూనియన్ 1990-2000లో రూ.120 కోట్లు ఉంది. ఈవేళ 2004-05కు రూ.234 కోట్లకు వచ్చింది. కృష్ణా డెయిరీ చూస్తే రూ.92 కోట్లు టర్నోవరు ఉంది. రూ. 1909 కోట్లు ఉంది 2000లో, ఈ రోజు రూ.132 కోట్లకు వచ్చింది. రూ.105 కోట్లు ఉన్నది గుంటూరు సంగం ఈ రోజు దాదాపు రూ.120 కోట్లకు వచ్చింది. అట్లాగే మిగతా యూనియన్సు నల్గొండ, రంగారెడ్డి రూ.48 కోట్లు ఉండగా ఈ రోజు రూ.63 కోట్లుకు వచ్చింది. నెట్‌వర్కు చూస్తే 1999-2000లో రూ.23 కోట్లు ఉంటే ఈవేళ రూ.4 కోట్లు

పెరిగింది కృష్ణాలో . ఆ విధంగా ప్రతి డెయిరీలో టర్నోవరు పెరిగింది. నెట్‌వర్కు పెరిగింది. ప్రాఫిట్స్ చూస్తే విశాఖ యూనియన్సు 1999-2000లో రూ.6 లక్షలు ఉంది. 2004-05లో రూ.2 కోట్లు దాకా వచ్చింది. గుంటూరు రూ.11 లక్షలు ఉన్నది 2004-05లో రూ.25 లక్షలు, కర్నూలు రూ.13.11 లక్షలున్నది రూ.15 లక్షలు, నల్గొండ రూ.120 లక్షలు ఉన్నది రూ.140 లక్షలు. మాక్సు యాక్టు కింద కన్వర్టు అయిన డెయిరీస్ అయితే అవి లాభాల బాటలో ఉన్నాయని గుర్తుంచుకోవాలి.

అధ్యక్షా, ఈవేళ చెబుతున్నారు, ఇంకో విషయం. Denial of fair procurement price to the farmers, absence of marketing intervention mechanism అని ఒక రీజన్ చెబుతున్నారు. మినిస్టరు గారిని నేను కోరుతున్నాను. ఎ.పి. డెయిరీ ఫెడరేషన్ ప్రొడ్యూసర్సుకు ఎంత పే చేసింది? దాని కన్నా ఎక్కువ యూనియన్సు పే చేశారా లేదా స్పష్టంగా చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ఉదాహరణకు రూ.175 ఫెడరేషను కేజీకి చొప్పున ఇస్తే కృష్ణా డెయిరీ రూ.195 పే చేస్తోంది. అలాగే వచ్చిన దానిలో ప్రొడ్యూసర్సుకి ఒకసారి చూస్తే producers price of buffalo milk paid by the union 1997లో గుంటూరు రూ.9.14 ఉంటే, కృష్ణా రూ.9.72 ఉంది. కర్నూలు రూ.9.36, నల్గొండ రూ.9.46, నెల్లూరు రూ.9.12, ప్రకాశం రూ.9.12, విశాఖ రూ.9.83. 1996-97లో ఫెడరేషను ఇచ్చింది కేవలం రూ.8.62. అదే విధంగా 2001-02 చూస్తే గుంటూరు రూ.10.48. కృష్ణా రూ.11.38, కర్నూలు రూ.10.72. నల్గొండ రూ.11.28, నెల్లూరు రూ.10.78. ప్రకాశం రూ.10.71, విశాఖ రూ.11.60. ఆ సంవత్సరం ఫెడరేషను ఇచ్చింది, కేవలం రూ.10. అలాగే 2005-06 చూస్తే గుంటూరు రూ.13.02 ఇచ్చారు. కృష్ణా రూ.14.21, కర్నూలు రూ.12.88, నల్గొండ రూ.13.30. నెల్లూరు రూ.13.65, ప్రకాశం రూ.13.79, విశాఖ రూ.14. ఇక 2005-06లో ఫెడరేషను పే చేసింది రూ.12.26. ఇది ప్రొడ్యూసర్సుకి లాభం చేకూర్చడం అంటారా లేదా? ప్రొడ్యూసర్సుకి ఎక్కువ డబ్బు ఇచ్చి, డెయిరీస్ నష్టాలలోకి పోయాయి అంటారా? వారికే తెలియాలి.

అధ్యక్షా, ఇంకొక మాట మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఆపరేషన్ ఫ్లడ్ ప్రోగ్రాం కింద అధ్యక్షా, మంత్రి గారు చెప్పారు.
సా.5.10

ఆపరేషన్ ఫ్లండ్ ప్రోగ్రాము క్రింద ఈ యూనియన్ ఏర్పాటు చేసినప్పుడు ఎన్‌డిడిబి సొసైటీ 132కోట్ల 38 లక్షలు, ప్రభుత్వం ల్యాండ్ కోసం ఇచ్చింది 41 కోట్లు, ఇతర కాంపొనెంట్సు 14 కోట్లు దాదాపు 55 కోట్లు, 14 కోట్లు మిషన్సు ఇవి అన్ని ట్రాన్స్‌ఫర్ చేశారు. మేము కోట్ల రూపాయలు ఆస్థులు బదలాయించామని కాబట్టి ఇవి అన్ని దుర్వినియోగం చేస్తున్నారు అని మంత్రిగారు చెబుతున్నారు. ఈ యూనియన్ నుండి ఫెడరేషన్ క్రింద ఉన్నప్పుడు ఈ యూనియన్ యొక్క ఉత్పత్తులు ఫెడరేషన్‌వాళ్ల నుంచి మార్కెటింగ్ వాళ్లు మార్కెటింగ్ చేసినందుకు 8, 9, 10 శాతం ప్రొడక్షన్ మీద వసూలు చేసే వాళ్లు. యూనియన్ ఉత్పత్తి చేసిన పాలు అన్ని కూడా వచ్చేవి, డబ్బులు ఇచ్చే వాళ్లు కాదు. ఎన్నో రకాలైన సమస్యలను ఎదుర్కొని ఒక్క కృష్ణా డైరీ గురించి నేను చెబుతాను. జిల్లాలో ఎంత ప్రగతి పథంలో వుందో ఒక విషయం నేను చెబుతాను ఫెడరేషన్ పే చేసింది ఒక్క డైరీని మీరు చూస్తే 1985-86 13.67 లక్షలు, అదే 2004-05 వచ్చేటప్పటికి దాదాపు కోటి 70 లక్షలరూపాయలు దాకా కృష్ణాడైరీ కన్సార్టియం ఫెడరేషన్‌కు పే

చేసింది. ఇది ఉత్పత్తిదారుల డబ్బు కాదా అని చెప్పి నేను అడుగుతున్నాను. మంత్రిగారు చాలా మాటలు చెప్పారు. ప్రభుత్వం ఆస్థులు ఇచ్చింది ఈ ఆస్థులు వాళ్లు దుర్వినియోగం చేస్తున్నారు. ఈ ఆస్థులు వాళ్లు ఇది చేయడం లేదని చెబుతున్నారు. ఇది ఒక్క యూనియన్ క్లుప్తంగా చెబుతున్నాను.

(అంతరాయం)

వాళ్లకి అసహనం ఉంటుంది ఎందుకంటే వాళ్లు అందరు కూడా పట్టుపట్టి సోనియాగాంధీగారు కూడా ఉత్తరం రాసినా రాజశేఖరరెడ్డిగారి మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ యొక్క చట్టాన్ని తీసుకొనివచ్చారు.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, వారు ఏమి మాట్లాడుతారు, మర్యాదగా మాట్లాడండి, మర్యాద తప్పి మాట్లాడితే బాగుండదు. ఏమి మాట్లాడారు, మర్యాద తప్పి మాట్లాడితే మర్యాదగా వుండదని చెబుతున్నాను. సబ్జెక్టు మీద మంచిగా మర్యాదగా మాట్లాడనమనండి, మర్యాద తప్పి మాట్లాడితే ఒప్పుకోమని చెబుతున్నాను.

శ్రీ డి.నరేంద్రకుమార్:అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నా ను. నేను సబ్జెక్టు మీద మాట్లాడుతున్నాను మీ ఒపినీయన్ మీరు చెప్పండి గౌరవ ప్యానల్ స్పీకర్‌గారు నాకు అవకాశం ఇచ్చారు. దయచేసి నన్ను మాట్లాడనీయండి, మీ ఒపినియన్ ఏదైన వుంటే మీరు చెప్పుకోండి, నాకు ఏమి అభ్యంతరం లేదు. కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సమాఖ్య 1998లో ఏర్పాటు చేయడం జరిగింది. 2003లో ఈ యొక్క కొత్త సహకార చట్టంలోకి మార్చడం జరిగింది. మంత్రిగారిని ఒకసారి చెక్ చేసుకోమని నేను చెబుతున్నాను. 1998 సమాఖ్య నుంచి యూనియన్ ఏర్పాటు చేసినప్పుడు వాళ్ల యొక్క బదలాయించిన ఆస్థుల విలువ 5 కోట్ల 50 లక్షల రూపాయలు. యూనియన్‌గా ట్రాన్సఫర్ అయిన తరువాత వాళ్లు ఎన్‌సిడిసి లోను కానియండి దాని మీద వడ్డీ కాని యంత్రాలు, భవనాలు మీద ఖర్చు కాని మొత్తం చూస్తే దాదాపు 2 కోట్ల రూపాయలు దాకా ఖర్చు పెట్టారు. అదే విధంగా గత 7 సంవత్సరాలలో మ్యాక్స్ యాక్ట్ కన్‌వర్టు కాకముందు కరీంమ్‌నగర్ డైరీ సొంత ఆస్థులు ఏర్పాటు చేసుకున్న భవనాలు యంత్రాల మీద ఇతర ఆస్థుల మీద వాళ్లు ఖర్చు పెట్టింది ఎంత 2 కోట్ల రూపాయలు. వాళ్లకి ఈ టైమ్‌లో మ్యాక్స్ యాక్ట్ క్రింద బదిలీ అయ్యే ముందు ఉద్యోగస్థులకు జీతబత్యాలు 5 కోట్లరూపాయలు చెల్లించారు. ఉద్యోగులు జీతబత్యాలు కాని స్వచ్చంధంగా పదవి విరమణ కాని 5 కోట్ల 70 లక్షల రూపాయల పే చేశారు. సమితికి దాదాపు 20 లక్షల రూపాయలు పే చేసింది మొత్తం కలిపి ఎంప్లాయిస్ మీద 5 కోట్ల 80 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. జిల్లా సమితి తిరిగి చెల్లించిన అప్పులు అంతా కోటి 23 లక్షల రూపాయలు మీరు బదలాయించిన ఆస్థులు అంతా కేవలం 54 లక్షల రూపాయలు అనేది కరీంమ్‌నగర్ పాల ఉత్పత్తి దారులు గుర్తు పెట్టుకోవాలి. నల్గొండ, రంగారెడ్డి డైరీలు ఒకసారి చూస్తే సమాఖ్య నుంచి బదిలాయించినప్పుడు యూనియన్ వాళ్ల ఆస్థులు భూమి కాని భవనాలు కాని యంత్రాలు అన్ని కలుపుకుంటే 2 కోట్ల 66 లక్షల ఖరీదు అయిన బదలాయింపు చేశారు. 1987 నుంచి యూనియన్ ద్వారా అప్పుల మీద 5 కోట్ల 85 లక్షలు వడ్డీకి 2 కోట్ల 59 లక్షలు యూనియన్ చెల్లించింది. యంత్రాలు 5 కోట్ల 24 లక్షలు, భవనాలకు కోటి 57 లక్షల రూపాయలు, ఇతరులు 5 కోట్ల 90 లక్షల రూపాయలు మొత్తం కలిపితే యూనియన్‌గా ఏర్పాటు అయిన తరువాత 12 కోట్ల 73 లక్షల రూపాయలు యూనియన్ ఉత్పత్తి దారుల డబ్బుతో ఖర్చు పెట్టారు. ప్రభుత్వ డబ్బు ఒక్క రూపాయి కూడా లేదని మంత్రిగారు గుర్తు పెట్టుకోవాలి అని నేను కోరుతున్నాను. ఈయొక్క 19 సంవత్సరాలు యూనియన్‌గా ఏర్పడిన తరువాత వాళ్లయొక్క

ఆస్థులు విలువ మొత్తం చూసుకొంటే 19 కోట్లు ఇవి ఎట్లా ఏర్పాటు చేసుకున్నారు. యూనియన్ ద్వారా వాటి లాభాలుతో ఆస్థులు ఏర్పాటు చేసుకున్నది ప్రభుత్వం ఇచ్చిన డబ్బు కాదు గుర్తు పెట్టుకోవలసిన అవసరం పున్నది. దీనిలో సిబ్బందికి యూనియన్ ఏర్పాటు తరువాత అది చెల్లించారు. పదవి విరమణ, జీతబత్యాలు 57 కోట్ల రూపాయలు యూనియన్ డబ్బు చెల్లించారు. అదే విధంగా జిల్లా సమితికి తిరిగి చెల్లించాయి . ఎన్‌డిడిబి వారి లోన్ 5 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ ఎన్‌డిడిబి ద్వారా వచ్చింది కాని వడ్డీ కాని 2 కోట్ల 72 లక్షల, ఆపరేషన్ ఫ్లడ్ 2 క్రింద వడ్డీ 8 కోట్ల 36 లక్షల నల్గొండ, రంగారెడ్డి యూనియన్ పే చేసింది, ప్రభుత్వం కాదు. ప్రభుత్వ ఆస్థులు నామ మాత్రమే అనేది గుర్తు పెట్టుకోవాలి. ఇవాళ భవనాలు, యంత్రాలు డిప్రిషియోషన్ 40,50 సంవత్సరాలు వీళ్లది ఒక్క రూపాయి కూడా ఉండదు. వీటికి లెక్కలు పెట్టి ఎక్కువ చేసి కోట్ల రూపాయలని మంత్రిగారు చెబితే ఇది ఎంతవరకు న్యాయం అని నేను అడుగుతున్నాను. నెల్లూరు జిల్లాలో కూడా1986లో సమాఖ్య నుంచి యూనియన్‌గా ఫార్మ్ చేసినప్పుడు కోటి 10 లక్షల రూపాయల భూమి యంత్రాలు ఆస్థులు బదలాయింపు చేశారు. 1986లో యూనియన్‌గా ఫార్మ సమాఖ్య ఇచ్చిన అప్పులు కోటి 38 లక్షల రూపాయలు వడ్డీ 2 కోట్ల 22 లక్షల మరమత్తులు మొత్తం కలుపుకొని యూనియన్ 3కోట్ల 54 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. గత 20 సంవత్సరాలుగా యూనియన్ ఏర్పడిన తరువాత ఏర్పాటు చేసుకున్న ఆస్థులు 2 కోట్ల 48 లక్షలు జీతబత్యాలు మొత్తం చూసుకుంటే దాదాపు 31 కోట్ల రూపాయలు, యూనియన్ తిరిగి చెల్లించిన అప్పులు 4 కోట్ల 42 లక్షల రూపాయలు.

సా.5.20

అధ్యక్షా, మా జిల్లాలో సంగం డెయిరీ ఉన్నది. ప్రభుత్వం ఆపరేషన్ ఫ్లడ్ క్రింద రూ.81 లక్షలు ఇచ్చింది. ఎ.పి.డి.డి.సి. చిల్లింగ్ సెంటర్ ఏర్పాటుచేయటానికి చేసిన ఖర్చు రూ.15.82 లక్షలు. గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇండియన్ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఇచ్చిన రీపేమెంట్ రూ.46.53 లక్షలు మరొకటి రూ.49.51 లక్షలు. ఇంతకముందే మంత్రిగారు యాక్ట్‌గురించి చెప్పారు. లోన్స్, గవర్నమెంట్‌కు చెల్లించవలసినది చెల్లించకుండానే వీరు ట్రాన్స్‌ఫర్‌చేశారన్నారు. మంత్రిగారికి చలానా నంబర్లతో సహా చెబుతాను. రూ.81 లక్షలు గవర్నమెంట్‌కు షేర్ క్యాపిటల్‌క్రింద చెల్లించాలి. సంగం డెయిరీ విషయం తీసుకుంటే చలానా నంబరు.868, తేది.12-12-1996 నాడు రూ.46 లక్షలు, చలానా నంబరు.1, తేది.5-2-1997 ద్వారా గవర్నమెంట్ ఇచ్చిన డబ్బులన్నీ చెల్లించారు. మంత్రిగారు అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారు. కావాలంటే నావద్ద ఉన్న రిసీట్స్ మంత్రిగారికి పంపిస్తాను. గుంటూరు యూనియన్‌లో ప్రభుత్వానికి సంబంధించిన ఒక్క రూపాయి కూడా లేదు. చివరగా వైజాగ్ యూనియన్‌గురించి చెబుతాను. మంత్రిగారు మాట్లాడుతూ చెబుతున్నారు, వారు ప్రజాద్రోహం చేశారని, కంపెనియాక్ట్‌క్రింద చేశారని చెబుతున్నారు. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి యాక్ట్. దీనిని ఖచ్చితంగా ఇక్కడ చెప్పవలసిన అవసరం ఉన్నది. ప్రైవేట్ కంపెనీస్ యాక్ట్‌కు వెళ్లారని చెబుతున్నారు. కంపెనీస్ యాక్ట్ No.1/2003, this is the act passed by the Hon'ble Parliament. ఈ సభ పార్లమెంట్ యాక్ట్‌ను వ్యతిరేకిస్తుందా? అధ్యక్షా, ఒక్క విషయం చదివి చెబుతాను. The Cooperative Society formed by the producers by federation or union of Cooperative Societies of producers or Cooperatives of Producers registered under any law for the time being in force which has extended its objective outside the state either directly or through union or cooperatives shall be eligible to make an application under sub-section(1) and to obtain registration as a producers company under this act. అధ్యక్షా, దీంట్లో ప్రొడ్యూసర్స్ కంపెని అంటే ఎవరు?

ఛైర్మన్: కూర్చోండి, లేదంటే ఒక్క నిమిషంలో కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, I am on the subject, డీవియేషన్స్ లేవు. మార్చ్ 22, 2005 Principal Secretary to the Governmentకి ఎన్.డి.డి.బి. వారు వ్రాసిన లెటర్ ఉంది. ఏవైతే గవర్నమెంట్ గ్యారెంటీస్ ఉన్నాయో వాటిని విత్‌డ్రా చేసుకోండి, యూనియన్స్ ఏవైతే ఉన్నాయో ఆ గ్యారెంటీస్ మ్యూచువల్ అగ్రిమెంట్‌తో మాకు ఇస్తారు, గవర్నమెంట్‌యొక్క గ్యారెంటీస్ మాకు అవసరం లేదు అని పేర్కొంటూ ఎన్.డి.డి.బి. వారు గుంటూరు జిల్లా పాల ఉత్పత్తిదారులు, విశాఖ, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల అన్నింటికీ సంబంధించి వ్రాశారు. ఈనాడు మంత్రిగారికి నేను చేసే విజ్ఞప్తి ఏమంటే ఈ యూనియన్స్ ప్రైస్ డిఫరెన్స్‌క్రింద కోట్ల రూపాయలు ప్రొడ్యూసర్‌కు ఇవ్వటం జరిగింది. ఈ మాక్స్‌యాక్ట్‌క్రింద ప్రొడ్యూసర్స్‌కు లాభంతప్ప ఏమాత్రం నష్టంలేదు. వ్యతిరేకించేవారు ఎవరు? మేము అధికారంలో ఉన్నాము కాబట్టి వాటియొక్క గుత్తాధిపత్యం మా చేతుల్లో ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ ఆర్డినెన్స్ తెచ్చారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఈ బిల్లును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, ప్రభుత్వం 1964లో పాలసేకరణ ప్రారంభించి 1974లో ఫెడరేషన్ ఏర్పాటుచేశారు. 1981లో ఆనాటి కేంద్రప్రభుత్వం పాడి పారిశ్రామిక కేంద్ర బోర్డ్‌క్రింద ఫైనాన్స్‌చేయటం జరిగింది. ఈ దేశం వ్యావసాయిక దేశం. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ కాళ్ల మీద తాము నిలబడటానికి అగ్రికల్చర్ తరువాత ఈ రంగంలోనే మంచి అవకాశం ఉన్నదని గుర్తించి భారతదేశం మొత్తం పాలసేకరణ కేంద్రాలను గ్రామస్థాయినుండి, జిల్లా యూనియన్‌లు, అదేవిధంగా ఫెడరేషన్ ఏర్పాటుచేయటం జరిగింది. ఇవి నడుస్తున్న క్రమంలో ఈ దేశంలో వచ్చిన మార్పులలో భాగంగా, జరుగుతున్న పరిణామ క్రమంలో భాగంగా ప్రైవేటైజేషన్‌మీద మోజుపెరిగి ప్రభుత్వరంగంలో ఉన్న సంస్థలను రకరకాల కారణాలుచెప్పి ఆనాడు ప్రైవేటీకరణ చేయటం జరిగింది. దాంట్లో భాగంగానే, ఈ పాలకు సంబంధించినవాటిని కూడా ప్రైవేటీకరించేదాంట్లో భాగంగా, విజన్ 2020లో భాగంగా ఈ మ్యాక్స్ చట్టాన్ని తీసుకురావటం జరిగింది. అప్పుడు అవి లాసెస్‌లో ఉన్నాయి కాబట్టి, అప్పుడు లాసెస్ భరించే పరిస్థితి లేదు కాబట్టి ఆనాడు వాటిని మాడిఫై చేయవలసినదిపోయి, వాటిని సంస్కరించవలసినదిపోయి, వాటిని ముందుకు తీసుకురావలసినది పోయి దానికి భిన్నంగా ఆనాడు ఈ చట్టాన్ని తీసుకురావటం జరిగింది. అందుకు రెండు కారణాలు చెప్పారు. 1) అంతకుముందు ప్రభుత్వాలు మూలధనం రూపంలో వెచ్చించిన మొత్తాన్ని తప్పకుండా వాపసు చేయాలి. 2) ఇంతకుముందు శాసనసభలో చెప్పినట్లుగా యూనియన్స్‌గా ఉన్నప్పటికీ కలిసిపనిచేసే విధానం వారు ఏర్పాటుచేసుకోకపోవటం జరిగింది. కలిసి ముందుకుతీసుకుపోయే ప్రక్రియ చేపట్టాలని, దానిని రెక్టిఫై చేసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఫెడరేషన్‌క్రింద ఏవైతే డెయిరీలు కొనసాగుతున్నాయో, వాటి పరిస్థితి ఏవిధంగా ఉన్నదో మనం చూస్తున్నాము. కాబట్టి కేవలం వీటిని తీసుకున్నంతమాత్రాన ఇవి ముందుకుపోతాయని మనం విశ్వసించలేము. ఆనాడు వాటిని నడపటానికి ప్రభుత్వం ఎందుకు సిద్ధంగా లేదో, ఏయే కారణాలవలన ప్రైవేటీకరించబడటం జరిగిందో చూసి వాటిని అధిగమించే ప్రణాళికలు చేపట్టాలి. వాటికి సంబంధించిన ఫైనాన్సెస్, మోడ్రనైజేషన్ చేయకపోతే, మార్కెటింగ్ సౌకర్యాలు పెంచకపోతే మన ఆశయం నెరవేరదు. లోటుపాట్లు అన్నీ సరిచేయటానికి కమిటీలు వేశారు. అలాగే కమిటీలు వేసి మొత్తం ఒకచోటకు తీసుకువచ్చి చేయాలి. డెవలప్ అయిన డెయిరీలు, డెవలప్‌కాని డెయిరీలు పెట్టవలసిన ప్రాంతాలలో తప్పకుండా పెట్టకపోతే నిజంగా వెనుకబడిపోయే ప్రమాదం ఉన్నది. గ్రామాలలో, జిల్లాలలో సంఘాలు ఉన్నాయి. అలాగే ఫెడరేషన్ ఉన్నది. మూడంచెల విధానం

ఉన్నది. ఒక కమిటీవేసి దీని డ్రాబ్యాక్స్ అన్నీ స్టడీచేసి డ్రాబ్యాక్స్‌నుండి బయటవేసి వీటిని లాభాలలో నడిచేట్లు చూడాలి. అగ్రికల్చర్ తరువాత ఆల్టర్‌నేటివ్‌గా ఉన్న ఈ వ్యవస్థను స్థిరీకరించటానికి ఎంత డబ్బు అయినా ఖర్చు చేయాలి. ప్రభుత్వపరంగా ముందుకుపోతే ఈ లాభాలన్నీ సమన్యాయం ప్రకారంగా ప్రజలకు చెందుతాయి. ప్రైవేటీకరణవలన ఈరోజు చాలా డెయిరీలు వస్తున్నాయి. అవి ఏమి చేస్తున్నాయి? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా అమ్మి, రెడీమేడ్‌గా వ్యాపారంచేసుకుని డబ్బులు సంపాదిస్తున్నారు. ప్రజల శ్రమ దోపిడీ కాకుండా వారి శ్రమ వారికే చెందేవిధంగా చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది.

సా.5.30

అందులో భాగంగా ఇవ్వాళ తీసుకొస్తున్నఈ చట్టాన్ని ఒకవైపు బలపరుస్తూనే మరొకవైపు తప్పకుండా నేను ఇంతకుముందు చెప్పినపద్ధతులలో అవన్నీ సమకూర్చుకునే విధంగా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరముంది. మనం గ్రామాలలో చూస్తున్నాము. చిల్లింగ్ సెంటర్లు లేవు. బల్క్ కూలింగ్ యూనిట్స్ లేవు. కొన్ని ఊళ్లకు ఇప్పటికి కూడా మిల్క్ వ్యాన్స్ రావడం లేదు. ఎందుకంటే వయబిలిటీలేదంటున్నారు. అందువల్ల సరైన ధర రావడం లేదు. రైతాంగానికి అవసరమైన ఎక్విప్‌మెంట్ ప్రొవైడ్ చెయ్యకపోవడం వల్ల వారికి సరైన ధర రావడం లేదు. పది రూపాయలు ఉన్న పాలను ఏడు, ఎనిమిది రూపాయలకు కొనే పరిస్థితి కొనసాగుతున్నది. ఈ రకంగా మార్కెటింగ్‌విధానంలో అన్యాయాలను చూస్తున్నాము. ఈ పెట్టుబడిదారుల యుగంలో నీళ్ల సీస పన్నెండు, పదమూడు రూపాయలకు అమ్మడాన్ని మనం చూస్తున్నాము. కాని, పాలకు మాత్రం తొమ్మిది, పది రూపాయలు కూడా రావడం లేదు. ఇలాంటి దురవస్త మనం చూస్తున్నాము. కాబట్టి మార్కెటింగ్ విధానంలో సరైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ విధానం నిర్వీర్యమైపోయి రైతులకు అన్యాయం జరుగుతున్నది. కాబట్టి ఈ మార్కెటింగ్‌విధానాన్ని పర్‌ఫెక్ట్‌గా ఇంప్లిమెంట్ చెయ్యాలి. అదే విధంగా రైతాంగానికి కావలసిన రుణాలను సమకూర్చే విషయంలో కాని అవసరమైతేవారి రుణాలను రీషెడ్యూల్ చేయించే విషయంలో కాని దృష్టి పెట్టాలి. అదే విధంగా పశువులకు సంబంధించి హెల్త్ క్యాంప్స్ పెట్టి సరైన పద్ధతిలో వాటికి అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలి. ఈ చట్టం తెచ్చినప్పటికీ కూడా ఈ విధానాలను ఆచరణలో పెట్టకపోతే ఇది విఫలమైపోయే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి దీనిని పర్‌ఫెక్ట్‌గా అమలుచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్నికోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : అధ్యక్షా, ఈ మ్యాక్స్ చట్టాన్ని మేము బలపరుస్తున్నాము. ఈ మాక్స్ చట్టం గురించి గతంలో కూడా అభిప్రాయం చెప్పాము. మాక్స్ చట్టంలో కొన్ని లోపాలున్నాయని ఆ రోజు మేము చెబితే గౌరవనీయులైన దేవేందర్ గౌడు గారు మరియు ఇప్పుడు మంత్రిగా ఉన్న గౌరవనీయులైన లక్ష్మి నారాయణ గారు మేమంటే మేమని పోటీ పడి పెట్టారు సార్. ఈగొప్పతనం అంతా మాకే కావాలని ఏదైతే ఈ చట్టం తెచ్చారో ఆనాడు గొప్పతనాన్ని వారు పొందాలని చూసారు. ఈ చట్టంలో లేవనెత్తిన అంశాలకు సంబంధించి 1964 చట్టం ప్రకారం డెయిరీ యూనిట్స్ ప్రైమరీ యూనిట్స్ డిస్ట్రిక్ట్ యూనియన్స్ తరువాత ఉండే ఫెడరేషన్స్ ఇవన్నీ ఏర్పాటు అయ్యాయి. రాష్ట్రప్రభుత్వం ఏ ప్రభుత్వమైనా కావొచ్చు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన సహకారం వల్ల గ్యారెంటీస్ వల్ల ఆ యూనియన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసుకోవడం జరిగింది. ఈ చట్టం వచ్చినతరువాత దానిని ఆధారం చేసుకొని కొంత మంది వ్యక్తులు మొత్తం ఆస్తులు కబ్జా చేసుకోవడం జరిగింది. నరేంద్ర గారు ఏదో బలంగా వాదించినప్పటికీ కేశవ్ గారు అప్పుడప్పుడూ అంటుంటారు. మా పాపాలన్నీ కడిగేసుకుంటున్నామని. ఈ పాపం కడిగేసుకోవడానికి అయినా ఈ చట్టాన్ని బలపరిచి ఉంటేబాగుండేది. ఎందుకంటే నేను చెబుతున్నాను విశాఖ డెయిరీ ఒక పాపాల పుట్ట. అది అవినీతి కూపం. హౌస్ కమిటీ రిపోర్ట్

కూడా చెప్పింది. దాని ప్రకారం ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. విజిలెన్స్ ఎంక్వయిరీ వేయించండి. మొత్తం ఫ్రాడ్ చేయడం ద్వారా దాని నిధులను కాజేశారు. వాటిని బయటకు రప్పించవలసిన అవసరం ఉంది. అందుకని ప్రభుత్వం తప్పనిసరిగా విజిలెన్స్ ఎంక్వయిరీ చేయించి దోషులను బయట పెట్టవలసిన అవసరం ఉంది. మ్యాక్స్ చట్టం ప్రకారం లాభాలలో ఉండవచ్చు. లాభాలలో ఉండింది అంతా కరెక్ట్ అనుకుంటే ఎట్లా? ఈ రోజు నేను చెప్పేది ఏమిటంటే, తులసీరావు గారు అట్లాగే అక్కడ ఉన్న మేనేజ్‌మెంట్ హౌస్ కమిటీ నడుస్తూ ఉంటే హౌస్ కమిటీ యొక్క ఆలోచనలు తెలిసి వారి పదవీకాలం ఉన్నప్పటికీ వారి పదవీ కాలం కంటే ముందే రాత్రికి రాత్రి ఎలక్షన్ నోటీసు ఇచ్చి మేము ఎలక్ట్ అయ్యామని చెప్పుకున్నారు. ఇదాసార్ ప్రజాస్వామ్యం అంటే? సిగ్గుపడాలి సార్ ప్రజాస్వామ్యాన్ని బలపరిచేవారు. మేము చెప్పేది ఏమిటంటే, మ్యాక్స్ చట్టం, 1995 ప్రకారం మాకు అవకాశం ఉంది కాబట్టి తీసుకొచ్చామని వారు చెబుతున్నారు. ఆతరువాత ఏమి చేశారు సార్? ప్రైవేట్ కంపెనీ ఏర్పాటు చేసి కొంతమంది వ్యక్తులకు స్వంత ప్రాపర్టీగా మార్చాలన్న దురుద్దేశంతోనే చేశారని ఏదైతేమంత్రి గారు చెప్పారో దానిని నేను బలపరుస్తున్నాను. ఆ రకంగా ఈ చట్టంలో ఉన్న లోపాలను తెలుసుకొని డెయిరీ యొక్క మొత్తం ఆస్తులను కొంతమంది వ్యక్తులు కాజెయ్యాలనే ప్రయత్నం జరిగింది. దానిని నిరోధించడం కోసం చట్టంలో మార్పులను ప్రభుత్వం ఏదైతే తలపెడుతున్నదో దానిని మేము బలపరుస్తున్నాము. సార్ ఇక్కడ నేను ఒక విషయం అడుగుతున్నాను. రిటైర్డ్ ఆఫీసర్స్‌ని ఎం.డిలుగా అపాయింట్ చేస్తున్నారు. జి.యమ్స్‌గా అపాయింట్ చేస్తున్నారు. ఒకవైపు గవర్నమెంట్ రిటైర్డ్ ఆఫీసర్స్‌ను పెట్టుకోవద్దని చెబుతూ ఉంటే గవర్నమెంట్ చెప్పింది మేము ఎందుకు వినాలని అన్నారు. ఆస్తులు గవర్నమెంట్‌వి లేకపోతే ప్రజలవి. ప్రజలపై గవర్నమెంట్ బాధ్యత లేకుండా ప్రైవేట్ వారికి వుంటుందా సార్? రిటైర్డ్ ఆఫీసర్స్‌తో మేము నడుపుకుంటామని మొత్తం ఆశ్రిత బంధు పక్షపాతానికి పాల్పడ్డారు. టెండర్స్ అన్నీ కూడా వాళ్ల బంధువులకే ఇచ్చిన ఘనులు వాళ్లు. అట్లాగే మార్కెటింగ్ ఏజెన్సీస్ కూడా వారి వారి బంధువులకే ఇచ్చుకున్నారు. అదే విధంగా ఒక ట్రస్టును ఏర్పాటు చేశారు. ఆ ట్రస్టు ఛైర్మన్ ఎవరంటే ఎం.డి గారి కూతురే. వర్కర్స్ యొక్క జీతాలను ఆ ట్రస్టుకు కమీషన్‌గా అందించాలని చేశారు. ఈ విధంగా వారు చేసిన పాపాలను కడుక్కోవాలంటే ఈరోజు మెదలకుండా ఉంటే బాగుండేది. కాని వారిచర్యలను ఈ రకంగా సమర్థించడం మంచిది కాదు. ఈరోజు చిత్తూరు డెయిరీ పరిస్థితి ఏమైంది సార్? అది మూలనపడిపోయింది. అక్కడ ప్రైవేట్ డెయిరీ బ్రహ్మాండంగా నడుస్తున్నది. అట్లానే నెల్లూరు డెయిరీ కాని ఒంగోలు డెయిరీ కాని మ్యాక్స్ యాక్ట్ క్రింద తీసుకున్నప్పుడు అక్కడ ఉన్న ప్రైవేట్ వారు ఎంజాయ్ చేస్తున్నారు. ఒంగోలులో అనేక కుంభకోణాలు ఉన్నాయి. నేను ఒకటే చెబుతున్నాను. మ్యాక్స్ చట్టాన్ని ఉపయోగించుకొని ప్రజల యొక్క ప్రభుత్వం యొక్క మద్దతుతో సంపాదించుకున్న ఆస్తులను పెద్దలు కబ్జా చేశారు. దానిని ఈరోజు బయటకి తీసుకురావలసిన అవసరం ఉంది. అట్లాగే విశాఖపట్నం డెయిరీకి సంబంధించి ఏర్పాటు చేసిన ట్రస్టు విషయంలో జరిగిన అవకతవకలను బయటకి తీసుకురావలసిన అవసరం ఉంది. ఈ రకంగా కొంతమంది వ్యక్తులకు స్వంత ప్రాపర్టీస్‌గా మార్చుకోడానికి ఈ చట్టాన్ని ఉపయోగించుకున్నారు. కాబట్టి ఈ చట్టానికి ఏదైతే సవరణలు చేయదలచుకున్నారో, నేను దానిని బలపరుస్తున్నాను. విశాఖపట్నం డెయిరీకి సంబంధించి విజిలెన్స్‌తో ఎంక్వయిరీ చేయించి దోషులను కఠినంగా శిక్షించవలసిన అవసరం ఉందని మరొకసారి డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. కేశవ్ : సార్, మీరు ఛైర్మన్‌గా కూర్చున్నప్పుడు మాకు చాలా ఆనందంగా ఉంటుంది. ఎందుకంటే ప్రాక్టికల్‌గా మీరు ప్రతిపక్షం వైపు ఎక్కువగా చూస్తుంటారు సార్. పోతే మిత్రుడు ఒక మాట అన్నారు మేము ఏదో పాపం చేస్తున్నామని. సార్, రైతులకు ఎక్కువ ధర ఇవ్వడం పాపం అయితే ఎస్, మేము

పాపమే చేస్తున్నాం సార్. రైతులకు హాస్పిటల్ కట్టించడం పాపం అయితే మేము పాపమే చేస్తున్నాం సార్.(మైకు కట్ చేయబడింది)

శ్రీ గాదె వెంకటరెడ్డి(బాపట్ల): సార్, ఇది చాలా సింపుల్ లెజిస్లేషన్. చాలా చిన్న లెజిస్లేషన్. ఇందులో ప్రధాన మైన అంశం ఏమిటంటే, ఇదివరకు మ్యాక్స్ క్రింద డెయిరీస్ ఏవైతే ఉన్నాయో ఆ డెయిరీస్‌ను మ్యాక్స్ పరిధి నుండి తొలగించడమే దీనిలోని ప్రధానమైన అంశం. చాలా సింపుల్ లెజిస్లేషన్.

(శ్రీ పి.కేశవ్ గారి నుంచి అంతరాయం )

అధ్యక్షా, మరొకసారి నేను రిపీట్ చెయ్యదలచుకున్నాను. ఇది సింపుల్ లెజిస్లేషన్. దీని యొక్క ప్రధాన ఉద్దేశం ఏమిటంటే ఇదివరలో మ్యాక్స్ క్రింద పాల డెయిరీలు ఎవైతే వున్నాయో ఆ పాల డెయిరీలను 1995 మ్యాక్స్ చట్టం పరిధి నుండి తొలగించడమే ప్రధాన ఉద్దేశమని మీకు మనవి చేస్తున్నాను.

సా.5.40

ఏడెనిమిది యూనియన్స్ అన్నీ కూడా కోర్టులో దావా వేశాయి కాబట్టి దీనికి ఈ రకమైన ఇంపార్టెన్స్ రావడం జరిగింది. కోర్టులో దావా వేసిన విషయాలలో ప్రధానంగా తీసుకుంటే, ఇది రాజ్యాంగంలోని ఆర్టికిల్-14 కు వ్యతిరేకమనే దాన్ని ప్రధానాంశంగా తీసుకున్నారు, discrimination అంటున్నారు . నేను మనవి చేస్తున్నాను, ఆర్టికిల్ - 14 క్రింద it is not at all a discrimination. To safeguard the interests of the Milk Producers, they have taken decision to promulgate the Ordinance Sir. కాబట్టి ఆర్టికిల్-14 కి సంబంధించినంత వరకు ఎటువంటి ప్రాబ్లం లేదని మనవి చేస్తున్నాను. They are also taking constitutional aspect into consideration . Constitutional aspect ప్రకారం, ఈ గవర్న మెంటుకుగాని, స్టేటు గవర్నమెంట్స్ కు గాని లెజిస్లేషన్ చేయడానికి కోఆపరేటివ్ యాక్ట్ క్రింద తప్పకుండా పవర్ వుందనే మాట మనవి చేస్తున్నాను. ఆర్డినెన్స్‌ను ఎందుకు ఇష్యూ చేయవలసివచ్చిందనే అంశాన్ని ప్రధా నంగా తీసుకుంటే, ఏవైతే పాల యూనియన్లు, సొసైటీలున్నాయో వాటి పద్ధతి బాగాలేదు, సక్రమంగా పని చేయడం లేదని హౌస్ కమిటి రికమెండ్ చేసిన దాని మీద ఆర్డినెన్స్ ఇష్యూ చేయడం జరిగింది. అవినీతి కార్య క్రమాలు జరగడం, ప్రభుత్వ కంట్రోలు లేకపోవడం తదితర కారణాలను దృష్టిలో పెట్టుకుని , మిల్క్ ప్రొడ్యూసర్స్ ఇంట్రస్ట్‌లో, రాష్ట్ర ఇంట్రస్ట్‌లో ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయం చేయడాన్ని నేను అభినందిస్తున్నాను. ప్రభు త్వాన్ని నేను ఈ విషయంలో అభినందిస్తున్నాను. It is a Bill to replace the Ordinance No.2/2006 , dated 01-0206 excluding the Cooperative Dairies from the purview of the A.P. Mutually Aided Cooperative Societies Act 1995 అని ఇంతకు ముందు చెప్పినట్లు, బిల్లు రూపకంగా, అమెండ్ మెంటు రూపకంగా ఈనాడు తీసుకరావడం జరిగింది.

White Revolution ఈ దేశంలో బాగా డెవలప్ అయింది, మన రాష్ట్రంలో కూడా బాగా వచ్చింది. వ్యవసాయాన్ని ప్రధానాంశంగా తీసుకుని దాని మీద ఆధారపడి పని చేస్తున్న రైతాంగం కరవుకాటకాలు వచ్చిన పుడు పాలు ఉత్పత్తి చేసి పాల సంఘాల ద్వారా బాగా లాభాలు పొందారు, వారి కుటుంబాలు బాగు పడ్డాయనే విషయాన్ని మనవి చేస్తున్నాను. మొట్టమొదటిసారిగా మన ఆంధ్ర రాష్ట్రంలో 1980 లో Integrated Milk Project రావడం జరిగింది. 1972 లో కూడా డెయిరీ డెవలప్‌మెంటు పేరుతో ఒక విశాలమైన డిపార్టు

మెంటును మనం తయారుచేయడం జరిగింది. 1974 లో కంపెనీస్ యాక్ట్ క్రింద డెయిరీ డెవలప్‌మెంటు కార్పోరేషన్ రావడం జరిగిందని మనవి చేస్తున్నాను. 1987 లో డెయిరీ డెవలప్‌మెంటు కోఆపరేటివ్ ఫెడరేషన్ వచ్చింది. రాష్ట్రంలో ఉన్నటువంటి జిల్లా యూనియన్స్ కలుపుకుని ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే , రాష్ట్రంలో త్రీ టయర్ సిస్టం వుండేది. దాని ప్రకారం అపెక్స్ బాడీ ఒకటి స్టేట్ లెవెల్‌లో ఉండేది. మిల్క్ యూనియన్ డిస్ట్రిక్ట్ లెవెల్‌లో ఒకటి ఉంటుంది, విలేజ్ లెవెల్‌లో సొసైటీ లుంటాయనే విషయాన్ని తెలుసుకోవలసిన అవసరం వుంది. ఇవి ఎలా డెవలప్ అయ్యాయి, అసెట్స్ ఎలా డెవలప్ అయ్యాయి, మిల్క్ సొసైటీస్ ఎలా డెవలప్ అయ్యాయనే విషయం చూస్తే, గవర్నమెంటు వాటికి ఫ్రీ గా ల్యాండును ఇవ్వడం జరిగింది. గవర్నమెంటు గ్రాంట్స్ ఇవ్వడం జరిగింది. లోన్స్ తీసుకుంటే వాటికి గవర్నమెంటు గ్యారంటీ ఇచ్చింది. వేల కోట్ల రూపాయలు ఖరీదు చేసే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. కాని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తమ స్వలాభం కోసం ఈ మాక్స్ చట్టాన్ని ఉపయోగించుకుంటున్నారు. గవర్నమెంటు కంట్రోల్ లేకుండా పోయింది. 1995-96 లో ఈ చట్టం పెట్టినపుడు నేను అపోజిషన్‌లో వుండి కూడా ఆనాడు మాట్లాడాను . మాక్స్ చట్టానికి సంబంధించినంత వరకు, లక్ష్మీనారాయణ గారికి హౌస్ కమిటి రిపోర్టుపై ఆయన అభిప్రాయం ఉన్నప్పటికీ కూడా ప్రభుత్వానికి ఏదో ఒక విధమైన కంట్రోలు ఉండాలి, లేకపోతే నడవదని ఆయన ఆనాడు మాట్లాడడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం కళ్లు తెరచి ఏ యూనియన్లు అయితే తమ స్వలాభం కోసం ఈ మ్యాక్స్ చట్టాన్ని ఉపయోగించుకుంటున్నాయో ఆ యూనియన్లను కంట్రోల్ లోకి తీసుకరావాలనే అభిప్రాయంతో, టేకోవర్ చేసి మిల్క్ ప్రొడ్యూసర్స్ ఇంట్రస్ట్‌ను ప్రొటెక్ట్ చేయడానికి ఈ బిల్లు తీసుకరావడం జరిగింది. కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్, 1964 అన్నది ఒక సమగ్రమైన చట్టం . మ్యాక్స్ చట్టానికి, 1964 కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్‌కు వున్న తేడా ఏమిటో మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరిగే పద్ధతి 1964 చట్టంలో వుంది. అయితే మ్యాక్స్ చట్టం క్రింద సంవత్సరానికి సంవత్సరానికి ఎన్నికలు జరగాలి by rotation. ఏవిధంగానైతే రాజ్యసభకు రొటేషన్ క్రమంలో ఎన్నికలు జరిగి సభ్యులను ఎన్నుకుంటారో అదే విధంగా మ్యాక్స్ చట్టం ప్రకారం రొటేషన్ పేరుతో ఎన్నికలు జరిగి, మేనేజ్‌మెంటులో ఒకరి ఆధిపత్యం రావడానికి అవకాశం కలుగుతుంది. ఈ చట్టంలో వున్న పరిస్థితి మంచిది కాదు. So far as MACS Act is concerned, I am opposing the system of election in this Act. మన కోఆపరేటివ్ చట్టంలో ఐదు సంవత్సరాలకొకసారి ఎన్నికలు జరగడం, ప్రెసిడెంటును ఎన్నుకునే పద్ధతి వుంది. ఇంతకు ముందు మంత్రి గారు చెప్పారు, డిస్ట్రిక్ట్ మిల్క్ యూనియన్స్ అన్నీ కూడా కన్‌వర్ట్ అయిన తర్వాత మ్యాక్స్ చట్టం ఏవిధంగా వాయిలేట్ అయిందో చెప్పడం జరిగింది. అసలు మ్యాక్స్ చట్టం ప్రధానోద్దేశ్యం ఏమిటి? సొంతగా ఆస్తులు, వ్యవహారం, కథ, కార్యక్రమం, మెంబర్‌షిప్ ప్రైవేటుగా పెట్టుకుని మేనేజ్ చేసుకుంటే ఎవ్వరికి అభ్యంతరం లేదు. కాని దీంట్లో మొత్తం ఆస్తులు, ల్యాండు ప్రభుత్వానిది. అటువంటపుడు మేము పెత్తనం చేస్తామంటే ఏమి న్యాయం చెప్పండి . పోయిన ప్రభుత్వంలో మ్యాక్స్ చట్టం రావడానికి సూత్రధారి వున్నారు. ఆ సూత్రధారి పెట్టిన దానికి ఎంఓయు లేకుండా , దానికి సంబంధించిన ఆస్తుల సంగతేంటి, గవర్నమెంటు అసెట్స్ ఏమిటి, ఇవన్నీ ఏమీ లేకుండా , అర్థం లేకుండా ఒకేసారి కన్‌వర్ట్ చేసుకుని పెత్తనం మాదని చెప్పే సిద్ధాంతం ఏదైతే ఉందో అది అన్యాయం . మీరంటున్నారు, అయ్యా ఈ చట్టం వచ్చిన తర్వాత లాభాలు వచ్చాయని చెబుతున్నారు. లాభాలు రావడం, రాకపోవడం అనే వివరాలు మంత్రిగారు చెబుతారు. ఎలా వచ్చింది, ఏమిటనే పాయింటు క్లియర్‌గా చెబుతారు. ఇంతకు ముందు చెప్పారు, విజయ బ్రాండ్ ఏదైతే భారతదేశంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుందో, ఆ విజయ బ్రాండును ఉపయోగించుకుని వ్యాపారం చేసుకున్న మహానుభావులు ఎంతో మంది వున్నారు. మదర్ డెయిరీ పేరుతో, మరొక పేరుతో వ్యాపారం చేసుకుంటున్నారు. ఈ హైదరాబాదు

మహానగరంలో పాలను బయట నుంచి కొనుక్కునే దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం వల్ల మహానగరంలో పాలు కావాలంటే, ఇతర రాష్ట్రాల నుంచి పాలు కొనుక్కునే పరిస్థితిలో వున్నామనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఇది మంచి పరిణామం కాదని మనవి చేస్తున్నాను. విశాఖ డెయిరీ గాని, చిత్తూరు గాని, ఒంగోలు గాని వీటన్నింటి మీద హౌస్‌లో వచ్చిన ప్రశ్నల ఆధారంగా ఒక హౌస్ కమిటీని ఏర్పాటు చేయడం జరి గింది. ఈ కమిటి యొక్క ప్రధానమైన సిఫారసులను మనం చూడవలసిన అవసరం వుంది. Several financial irregularities and irregularities in appointments, as far as accounts are concerned, no question of audit...... ఇవన్నీ అయిపోయిన తర్వాత that the cooperative arrears be exempted from the purview of A.P. MACS Act, 1995, That is the main recommendation made by the House Committee. For that purpose only, మనం దీన్ని ఈనాడు తీసుకరావడం జరిగింది.

అధ్యక్షా, ఈనాడు ఆర్డినెన్స్‌ను క్వశ్చన్ చేయడం జరిగింది. Whether the Ordinance can be issued with retrospective effect అనే అంశం మీద పాయింట్ రెయిజ్ చేశారు. Already established Legislation is there, దాని వల్ల ఆర్డినెన్స్‌ను with retrospective effect తో జారీ చేయడా నికి అవకాశం వుందని మనవి చేస్తున్నాను. ఎపి మ్యాక్స్ యాక్ట్‌కు, 1964 కోఆపరేటివ్ యాక్ట్‌కు మరొక తేడా వుంది. 1964 కోఆపరేటివ్ యాక్టులో మహిళా రిజర్వేషన్ వుండేది, కాని ఈ మ్యాక్స్ చట్టంలో మహిళా రిజ ర్వేషన్ లేదనే మాటను మనవి చేస్తున్నాను.

సా.5.50

డి స్ క్వాలిఫికేషన్సు ఎవరు డైరెక్టరుగా ఉండవచ్చు, ఎవరు ఉండకూడదనేది రూల్సులో క్లియర్‌గా మెన్షన్ చేయలేదు. ఈ ఆర్డినెన్సు ఇష్యూ చేసినప్పుడు కోపరేటివ్ సొసైటీస్ యాక్టు ప్రకారం క్లియర్‌గా 32-7 క్రింద పర్సన్స్ ఇన్‌ఛార్జ్‌ను అపాయింట్ చేయవచ్చు. కలెక్టర్సును అపాయింట్ చేసి అలిగేషన్సు జరిపి న్యాయం చేయాలని అంటే వీళ్లు అందరూ ఇండివిడ్యువల్ లాభాలు పొందేవారు హైకోర్టులో దావా వేయడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. గుంటూరు జిల్లా డెయిరీ సంగతి, ప్రకాశం జిల్లా డెయిరీ, నల్గొండ జిల్లా డెయిరీ , నెల్లూరు డెయిరీల గురించి చెబుతాను. అయ్యా బాగా చేస్తున్నారని చెబుతున్నారు. సాంబారు పొట్లం, పెరుగు పొట్లం, వారికి ఇచ్చి, మేము చికెన్ బిర్యానీ తింటామని అంటున్నారు. మేనేజ్‌మెంట్ చేస్తామని గుత్తాధిపత్యం చేస్తున్నారు. స్వలాభంతో రు.10 వేలు, రు.5 వేలు ఇచ్చి దీనిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. పెత్తనం చేసేవారు ఈ విధంగా చేస్తున్నారు. వైజాగ్ డెయిరీ గురించి పెద్దలకు తెలిసిన విషయమే. కార్పోరేషన్ యాక్టు క్రింద రిజిస్టరు చేసే బదులు అన్నీ వారే ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారు. చాలా విషయాలు విన్నాను. బాగా డబ్బు సంపాదించుకొని ఉత్పత్తిదారుల డబ్బులతో పెత్తనం చేస్తూ ఆస్తులు గడించిన సంగతి మనం మరచిపోరాదు. దీని గురించి ఆలోచించాలి. గుంటూరు జిల్లాకు సంబంధించినంతవరకు నరేంద్రగారు ఛైర్మన్‌గా చేశారు. వారి నాయన గారు కూడా దీనికి ఛైర్మన్‌గా చేశారు. నాయనగారు రాష్ట్రానికి ఛైర్మన్‌గా చేశారు. ప ర్సనల్‌గా చెప్పేది కాదు. కాని ట్రస్టు పేరుతో నరేంద్రగారు ట్రస్టు క్రియేట్ చేసి పది ఎకరాలలో This is the fact I am telling you. But, I am not attributing any motives. How far it is justified to alienate 10 acres of land to trust? This is the main allegation against him and he has to necessarily come forward with an explanation. But, I am not attributing any motives to you. But, this is very, very illegal. అనే పాయింట్ చెప్పడానికి ప్రభుత్వం అంగీకరించినప్పటికీ ట్రస్టు పేరుతో పది ఎకరాల పొలాన్ని ఆ ట్రస్టుకు ఇవ్వడం ఎంతవరకు న్యాయం, ఎంతవరకు సమంజసం? దీనికి సంబంధించి చెప్పవలసిన బాధ్యత నరేంద్రపై ఉంది. I am reading out.

The Government land of ten acres has been registered in favour of D.V. Memorial Trust as per the details noted below. I will give survey numbers also, Sir. I am giving survey numbers also. 30/1 and 30/2 - extent 1.73 acres. 31/2 and 31/3 - 2.01 acres. 32/2 and 35/2 - 70 cents and 26/3 and 28/1 - 28 cents.

(Interruptions)

No. No. He said. మీరు శాసనసభ్యులుగా ఉన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్నప్పుడు సమాధానం చెప్పవలసిన అవ సరం ఉందని వారి దృష్టికి తెస్తున్నాను. అందువల్ల No permission was accorded by the Milk Commissioner on the proposal to donate the Government land. He got the bye-laws registered under A.P. MACS Act, 1985 and got registered ten acres of Government of land in favour of DV Memorial Trust on 24.2.2000 and 19.4.2000. He has to necessarily explain. As per GO Ms. No. 505 the transfer of ten acres of land of the Union to the Trust is irregular. పాయింట్ ఉంది. గుంటూరుకు సంబందించినంత వరకు ఇంకా చాలా ఉన్నాయి. M/s. Krishnaveni Foods Private Limited failed to collect dues worth about Rs. 67,25,619-25. No action was taken to collect the sale proceeds. The transport contractor though has lower capacity tanker claimed higher capacity causing vein of funds for the Union to the extent of Rs. 5, 02,472. Like that it was going on. The Union has evaded tax and penalty of Rs. 1.2 crores in the guise of confinement of sale agreements to Mr. Rajesh Dairy Dawn which is not in existence. The Vigilance and Enforcement Department has investigated the matter. These are the main charges leveled against the Dairy. కృష్ణా డిస్ట్రిక్ట్‌కు వస్తే లెక్క లేనన్ని వచ్చాయి. 2, 3 ఇన్సిడెంట్సు చెబుతాను. The Union has been illegally selling milk and the milk producers under the brand name of Vijaya. This is the most important aspect on which necessarily action has to be taken by the Government. In the aims and objectives it is written without any authorization the milk was sold at lower rates and causing huge loss. This is another major mistake committed. The Chairman, Krishna District Dairy has caused turn over loss of Rs. 1.70 crores to A.P.D.D.C.F issuing a misleading letter to Eternal Naval Command, Vizag in favour of Visakhapatnam Milk Union. The financial allegations levelled against Janakiramaih were proved prima facie by Lok Ayukta and further action was not taken. These are the irregularities that have been said to be committed by the Union and they are using these properties and this Union as their own property. I am coming. నేను ప్రకాశం జిల్లా వాడిని అ యినప్పటికీ గుంటూరు జిల్లాకు రెప్రజంట్ చేస్తున్నాను. ప్రకాశం జిల్లాకు సంబంధించినంత వరకు నాకు పర్సనల్‌గా అనుభవం ఉంది. కాబట్టి మిల్క్ ప్రొడ్యూసర్సు దానికి విలేజి సొసైటీ ప్రెసిడెంటుగా ఉన్నాను. చాలా అన్యాయాలు, అక్రమాలు జరిగాయి. మిల్క్ పౌడరు ఫ్యాక్టరీ కట్టాము. ఎవరిది ఆ ఫ్యాక్టరీ అంటే అది గవర్నమెంట్ ఇచ్చిందా? ప్రొడూసర్సు డబ్బు ఇచ్చిందా? అని ఆలోచించాలి. During the first year of registration of the Union under A.P. MACS Act they sustained loss of Rs. 3.36 crores. ప్రకాశం జిల్లాలో రు.3.3 కోట్ల నష్టం వచ్చింది. As far as advances pending in respect of the Union are concerned there are several advances pending without adjustment for months together. The amount of Rs. 31,73,519.53 pending advance as on 31.3.2000 from 1993-94 to 2002-03 ఈ విధంగా The funds extended by the district administration for various developmental programmes were misused by awarding contract to the kith and kin of the Board of Directors of the Union and resorted to mis-appropriation of public funds. నెల్లూరుకు సంబంధించి The Nellore Union has extended the service of the Chief Executive beyond the period of retirement to continue to cover up the irregularities inspite of the direction from the Government and the House Committee.

ఈవిధమైన కార్యక్రమాలు నల్గొండ, రంగారెడ్డిలో చాలా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. యూనియన్సు చేసిన కార్యక్రమాలున్నాయి. అందుకని ప్రభుత్వ ఆర్డినెన్సు ఇష్యూ చేసి ప్రభుత్వ కంట్రోల్‌లోకి తీసుకువస్తే తప్ప మిల్క్ ప్రొడ్యూసర్సు ఇంట్రస్టు సేఫ్‌గార్డ్ చేసినట్టు కాదు.

సా. 6.00

ఈనాడు కోర్టుకు వెళ్లారు, చేసారు, చెందారు. దాని వల్ల అది ఆగిపోవడం జరిగింది. కోర్టులో దీని విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు అడ్వకేట్స్‌ని పెట్టి, అడ్వకేట్ జనరల్ ద్వారా ఇమ్మీడియేట్‌గా చర్య తీసుకునే పద్ధతిలో ముందుకు వెళ్తుంది. కాబట్టి పాల ఉత్పత్తిదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తప్పకుండా చర్య తీసుకోవాలి. I congratulate the Government to bring this Legislation అనే మాట మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా ...

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ డి. నరేంద్రకుమార్ చే అంతరాయం)

గతంలో వారు మంత్రిగా ఉన్నప్పుడు మాక్స్ చట్టానికి ...

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ డి. నరేంద్రకుమార్ చే తిరిగి అంతరాయం)

ఛైర్మన్: నరేంద్ర కుమార్ గారు కూర్చోండి. తరువాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, సభా సంఘం వేసిన తరువాత సభా సంఘం సిఫార్సులు ఇచ్చింది. అయితే ప్రధానంగా విశాఖపట్నం, చిత్తూరు, ఒంగోలు డెయిరీలను పరిశీలించి వచ్చామని నివేదికలో పొందుపరిచారు. నేను కొన్ని విషయాలు ఇక్కడ ప్రస్తావించదలచుకున్నాను. 1995 మ్యాక్స్ చట్టం నుండి 1964 యాక్ట్‌కి వెళ్తున్నాము. 1964 సహకార సంఘాల చట్టం గతంలో కూడా ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం మ్యాక్స్ చట్టం తీసుకొచ్చింది. ఇప్పుడున్న పరిస్థితులలో సభా సంఘం ఏదైతే అభిప్రాయం వ్యక్తపరచి మంత్రి గారికి తెలియపరచిందో దానిని అనుసరించి నిర్ణయాలు తీసుకున్నారు. అవి ఎలా ఉన్నాయంటే, ఒకవైపు బడ్జెట్ సమావేశాలు అతి త్వరలో ఏర్పాటు కాబోతుండగానే శుక్రవారం వెంటనే ఆర్డినెన్స్ తీసుకొచ్చి శనివారం నాడు రాత్రికి రాత్రే అమలు చెయ్యడానికి కలెక్టర్లకి ఉత్తర్వులు ఇచ్చారు. పాలక వర్గాలను, డెయిరీ అధ్యక్షులను రద్దు చేసి, గ్రామ సంఘాలను రద్దు పరచి కలెక్టర్లను ఛైర్మన్లుగా, గ్రామాలలో ఉన్న ఎం.పి.డి.ఒలను, ఎం.డి.ఒలను ఇతర ఎక్సైజ్ అధికారులను పర్సనల్ ఇంఛార్జీలుగా పెట్టడం అనేది ఒకరకమైన తొందరపాటు చర్యగా అభిప్రాయపడుతున్నాను. చట్టం చేసిన తరువాత అమలుపరచడానికి అవకాశాలు ఉన్నాయి. విశాఖపట్నంలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా చేసుకోవడం అంటే అది చాలా అన్యాయం. దానిని మేము వ్యతిరేకిస్తున్నాము. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వాళ్లు దారాదత్తం చేసుకుంటుంటే ఎవరూ చూస్తూ ఊరుకోరు. ఇక్కడ ఉద్దేశాలకు కారణాలుగా ఆరు పాయింట్లు ఇచ్చారు. ఆనంద్ డెయిరీ మాదిరిగా మూడంచెల వ్యవస్థ ఇక్కడ లేదని చెప్పారు. రాష్ట్రంలో గ్రామ పాలక సంఘాలు 1995 చట్టం క్రింద ఉన్నాయి. జిల్లా యూనియన్లు ఉన్నాయి. రాష్ట్ర మార్కెట్ ఫెడరేషన్ చీఫ్ సెక్రటరీ గారు 2003లో ఉత్తర్వులు ఇచ్చారు. ఇప్పటి దాకా ప్రభుత్వం అమలు చెయ్యలేదు. మార్కెట్ ఫెడరేషన్ ఏర్పడలేదు తప్ప అన్ని ఉన్నాయి. అలాగే చాలా మంది పెద్దలు విజయా బ్రాండ్‌కి సంబంధించి దానిని యూజ్ చేసుకున్నారని చెప్పారు. దాని విలువ

తగ్గిందా అంటే తగ్గలేదు, లక్షా డెబ్బై వేల లీటర్ల పాలు అమ్మిన ఫెడరేషన్ రెండు లక్షల డెబ్బై వేల లీటర్లు రోజుకు అమ్ముతున్నటువంటి పరిస్థితి ఉంది. అలాగే జిల్లా యూనియన్ ప్రొడక్ట్స్ తయారు చేసి ఫెడరేష్‌కు సరఫరా చేసినవి ఏవైతే ఉన్నాయో, ఆ యూనియన్లు విజయా బ్రాండ్ పేరుతో పాలు అమ్ముతున్నందుకు , బ్రాండ్ ఉపయోగించుకున్నందుకు నాలుగు పర్సెంట్ కమీషన్ రాష్ట్రానికి ఇస్తున్నారు. నల్లగొండ, రంగారెడ్డి యూనియన్లు హైదరాబాదులో అమ్ముకునే అవకాశం కల్పించారు. మ్యాక్స్ చట్టం క్రింద ఉన్న యూనియన్ల టర్నోవర్ డబుల్ అయ్యింది, 1965 చట్టం క్రింద ఉన్న యూనియన్ల టర్నోవర్ తగ్గిపోయింది. కొన్ని యునియన్లు ఎత్తివేశారు. 1964 చట్టం క్రింద ఉన్నటువంటి డెయిరీ యూనియన్లు ఏ మేరకు లాభాలలో ఉన్నాయి, మాక్స్ చట్టం క్రింద ఉన్నటువంటి ఏ మేరకు లాభాలు ఉన్నాయో చెప్పాలి. మాక్స్ చట్టం క్రింద ఉన్నందు వల్ల వ్యక్తుల ప్రమేయంతో లేదా వ్యక్తులు వాళ్లే పదవులలో కొనసాగడానికి అవకాశం ఉంది, ప్రభుత్వ జోక్యం తక్కువ ఉంది, ప్రభుత్వ ప్రమేయం తక్కువ ఉంది ప్రభుత్వం జోక్యం చేసుకోడానికి అవకాశం లేదని వారు, మేము మాట్లాడుతున్నపుడు కొన్ని సందర్భాలలో వ్యక్తం అయ్యింది. మాక్స్ చట్టం క్రింద ఉన్న జిల్లా యూనియన్లు 2000లో 468 కోట్ల రూపాయలు, 2004 లో ఒక విశాఖ యూనియన్‌దే 234 కోట్లు ఈ రకంగా చూసుకుంటే 8 యూనియన్లు కలిపి 655 కోట్ల రూపాయలు. ఈ రకంగా లావాదేవీలు నడిపిన పరిస్థితి ఉంది. రైతులకు ఫెడరేషన్ ఇచ్చే ధర కంటే జిల్లా యూనియన్‌లు ఎక్కువ ధరతో పాల సేకరణ చెస్తున్నారు. కరీంనగర్‌లో మేము అనేక కార్యక్రమాలలో పాల్గొన్నాము. రైతు చనిపోతే అతనికి డెబ్బై అయిదు వేల రూపాయలు ఇస్తున్నారు. ఈ విధంగా స్కీమ్స్ పెట్టారు. మ్యాక్స్ చట్టం దుర్వినియోగం అవుతుందని మంత్రి గారు చెబుతున్నారు. ఆ విధంగా దుర్వినియోగం అయితే చర్య తీసుకోడానికి రూల్స్ లో ఏమైనా తప్పులు ఉన్నాయా? రూల్స్‌లో లోపాలుంటే వాటిని సవరించడానికి ఆలోచించాలి. ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగలబెట్టుకునే విధానం సరైనది కాదని మనవి చేస్తున్నాను. అలగే 1964 యాక్ట్ నుండి 1995 యాక్ట్‌కు మారిన తరువాత ఉద్యోగులకు కూడా భద్రత లేకుండా పోయిందని, ఉద్యోగ భద్రత ఉండాలని కోరుతున్నారు. అందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈ విషయం ఫెడరేషన్‌కు తెలపడం జరిగింది. అప్పుడు లేని అభ్యంతరాలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయి? ఈ మధ్య కోర్టు కూడా ఆ విషయాన్ని ధృవీకరించింది. గుజరాత్‌లో ఆనంద్ డెయిరీ మాదిరిగా కొనసాగించడానికి అన్ని అవకాశాలు అనుకూలంగా ఉన్నాయి. ఫెడరేషన్ కూడా రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం చేసి ఉంటే మూడంచెల వ్యవస్థ ఏర్పడి ఉండేది. ఇండియన్ డెయిరీ అససియేషన్ అప్పులిచ్చే పరిస్థితి ఎట్లా ఉందంటే ప్రభుత్వం భూమి, నీరు సరఫరా చేస్తే లోన్ ఇస్తామని చెప్పారు. అట్టి అప్పులన్నింటినీ యూనియన్లు చెల్లిస్తున్నారు. ఉద్యోగులను అప్పగించారు, ఆస్తులిచ్చారు, అప్పులిచ్చారు. ఆస్తులు యూనియన్‌ల వద్ద ఉన్నాయనడం సరైనది కాదు. ప్రజల ఆస్తులు తినే విషయాన్ని తెలియపరుస్తున్నారు. 1964 యాక్ట్, 95 యాక్ట్స్ క్రింద ఉన్న ఆస్తులన్నింటికి యాజమాన్యాలు, పాల ఉత్పత్తిదారులు మరియు ప్రజలు అనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. 1993-94 ఫెడరేషన్ 67 లక్షల 34 వేలు నష్టంలో ఉన్నది. 2000-2004 ఫెడరేషన్ రెండు కోట్ల 68 లక్షల 61 వేల రూపాయల నష్టాలలో ఉన్నది. ఇప్పటివరకూ అది అరకట్టలేదు. 1995 చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం ఆడిట్ పూర్తి కావాలి. ఆడిట్ ప్రతిసంవత్సరం ఉంటుంది.

సా.6.10

ప్రతి సంవత్సరం ఆడిట్ ఉంటుంది. ప్రతి సంవత్సరం ఆడిట్ జరపాల్సిందే. 1964 చట్టం ప్రకారం ఆడిట్ కానటువంటి సంఘాలు చాలా వున్నాయి. నాలుగు, ఐదు సంవత్సరాలు ఆడిట్ కాలేదు. అందువల్ల ఇప్పుడు ఒకవేళ ప్రతి సంవత్సరం ఆడిట్ చేయించకపోతే డిస్‌క్వాలిఫై అయ్యే పరిస్థితి. మ్యాక్స్ చట్టం అలా

ఉంది. ఏదేమైనప్పటికీ మీరు మీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రభుత్వ ప్రమేయం వీలైనంతవరకు తక్కువ ఉంటుందని పేర్కొన్నారు. 1963 చట్టంలో ఉన్న జిల్లా యూనియన్లలో చాలావరకు అన్నీ మూతపడ్డాయి. నేను ప్రధానంగా కోరేదేమంటే మ్యాక్స్ విషయంలో ప్రభుత్వ ఉద్దేశం ఎట్లా ఉందంటే కొద్దిమంది చేతుల్లో, కొద్దిమంది ప్రమేయంతో మ్యాక్స్ యాక్ట్‌ను ఉపాయోగించుకుంటున్నారు. వారు ఈ సంస్థలను జేబు సంస్థలుగా నడుపుకొనే అవకాశముంది. అందుచేత ఏమైనా రూల్స్‌లో మార్పుచేసి, సవరణలుచేసే అవకాశముంటే ఆలోచిస్తే మంచిది. 1964 చట్టంద్వారా బాగా నడుస్తున్నవి ఉంటే మాకు కన్వే చేయండి. 1964 చట్టం క్రింద మన రాష్ట్రంలో యూనియన్లు లాభాలలో ఉన్నవి ఎక్కడ నడుస్తున్నాయో మాకు చూపిస్తే మేము కన్విన్స్ అవుతాము. సభా సంఘం నివేదిక ఇచ్చిన తరువాత కనీసం ఆల్ పార్టీస్ మీటింగ్ అన్నా పెట్టాలి, చర్చ జరగాలి. ఆర్డినెన్స్ తెచ్చి చట్టం తీసుకొచ్చారు. మెజారిటీ ఉంటే ముందు చట్టం పాస్ చేసుకుంటే బాగుంటుంది. ఎవరికి మెజారిటీ ఉంటే వారు చట్టం తీసుకొస్తే ఎలా? ఈ చట్టం తీసుకరావడంవల్ల ఈరోజు ప్రజలకు ఏరకంగా లాభముంది. ప్రజల ప్రయోజనాలు ఏమిటి, ఉపయోగం ఏమిటి అని ఆలోచిస్తే మంచిది. ప్రైవేట్ పాల సొసైటీలు బాగా పనిచేస్తున్నాయి ప్రైవేట్ డెయిరీలను మనము ప్రోత్సహించే విధానం న్యాయంగా ఉండదు. ప్రజలు చాలా నష్టాల పాలవుతారు. ప్రభుత్వం ద్వారా పాల ఉత్పత్తిదారుల సంఘాలను బలపరచే చర్య ఏమి తీసుకున్నా మేము బలపరుస్తాము. మీరు ఈవేళ ఎవరి ప్రమేయంతోటి నడుస్తునాయని ఆలోచించవద్దు. పాల ఉత్పత్తిదారులు ఈ వేళ మెట్ట ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నారు. మెట్ట ప్రాంతాలలో ప్రస్తుతం ఇది పెద్ద వృత్తిగా ఉంది. ఇలాంటి దశలో పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాలు కాపాడడానికి, నిలబెట్టడానికి కష్టనష్టాల పాలు చేయకుండా ఈ యాక్టును లోతుగా అధ్యయనం చేసి సరైన పద్ధతిలో చట్టాన్ని పాస్ చేస్తే బాగుంటుందని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.నరేంద్రకుమార్‌: అధ్యక్షా, పెద్దలు గాదె వెంకటరెడ్డిగారంటే నాకు గౌరవం . ఆయన ఒక విషయం చెప్పారు. దానిగురించి చెప్పాల్సిన అవసరముంది. నామీద పర్సనల్‌గా చెప్పారు కాబట్టి నా పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకొనే అవకాశం నాకు ఇవ్వాలని స్పీకర్‌గారిని కోరుతున్నాను. అధ్యక్షా, ఒక మాట నేను చెప్పేదేమంటే నేను ఈ సభలో 1994 నుంచి మూడుసార్లు ఎన్నికయ్యాను.

ఛైర్మన్‌: Come to the point.

శ్రీ డి.నరేంద్రకుమార్‌: అధ్యక్షా, సంగం డెయిరీకి మా నాన్నగారు ధూళిపాళ వీరయ్యచౌదరిగారు 1978 నుంచి 85 వరకు ఛైర్మన్‌గా ఉన్నారు. అలాగే పాల ఉత్పత్తిదారుల ఫెడరేషన్‌కు ఛైర్మన్‌గా పనిచేశారు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 1992లో ఎన్నికలు జరిగినపుడు ఆయన తిరిగి పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. వారు పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులుగా ఉన్నప్పుడే 1994 జనవరి 24న రోడ్డు యాక్సిడెంట్‌లో చనిపోయారు. అంతవరకు మాకు రాజకీయాలతో సంబంధం లేదు, రాజకీయాలలో అడుగుపెట్టిన వాళ్లము కాదు. వారు చనిపోయేంతవరకు మాకు రాజకీయాలతో సంబంధం లేదు. అప్పుడు రాజకీయాలలో అడుగుపెట్టాను. అది కూడా ఆనాడు సంగం డెయిరీలో ఉన్న డైరక్టర్లందరూ నన్ను ఏకగ్రీవంగా కోఆప్ట్ చేసుకొని సంగం డెయిరీ ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. అంత తక్కువ వ్యవధిలో ఆ సంగం డెయిరీకి ఛైర్మన్ అయ్యే అవకాశం నాకు కలిగింది. ఆయన చనిపోయారు కాబట్టి ఆ స్థానంలో నేను ఎన్నిక కావడం పాల ఉత్పత్తిదారులకు ఆయన మీద ఉన్న అభిమానంతో జరిగింది. పాల ఉత్పత్తిదారుల సంఘంతోగానీ, ఆ రంగంతో కానీ నాకు సంబంధం లేకపోయినా నన్ను ఎన్నుకున్నారు.

ఛైర్మన్ః నరేంద్రగారూ, కూర్చోండి. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

ఛైర్మన్ ః వెంకటరెడ్డిగారు చెప్పినదానికి వారు రాజకీయాలలోకి ఎలా వచ్చారో చెప్పారు. ఏమిటిది? బిల్లు పాస్ కావాలా? అక్కరలేదా? ఆయనేమో బడ్జెట్ స్పీచ్‌లాగా మాట్లాడారు.

శ్రీ డి.నరేంద్రకుమార్ః నన్ను పూర్తిచేయనివ్వండి సార్.

ఛైర్మన్ ః వన్ మినిట్‌లో కంప్లీట్ చేయండి.

శ్రీ డి.నరేంద్రకుమార్ః అధ్యక్షా, వారు ట్రస్ట్ గురించి మాట్లాడారు. నేను ఈరోజు విజ్ఞప్తి చేసేది ఒకటే . ఎందుకంటే ట్రస్ట్ ఏర్పాటుచేశాము. జనరల్ బాడీ మీటింగ్ జరిగినపుడు పాల ఉత్పత్తిదారులు అందరూ సమావేశమై ఆ ట్రస్టు ఏర్పాటు చేయడానికి నాకు సంపూర్ణమైన అధికారాన్నిస్తూ ఒకరోజు వారి పాల ఉత్పత్తిమీద వచ్చిన డబ్బును ట్రస్టుకు ఇచ్చారు. దీనితో ట్రస్ట్ ఏర్పాటుచేశాము. దానిలో ఆనాడు ఉన్న డైరక్టర్లు అందరూ కూడా ట్ర స్ట్ ఏర్పాటుచేసి ఎవ్వరైతే సంగం డెయిరీ ఛైర్మన్‌గా ఉంటారో వారు, ఎవరైతే ఎం .డిగా ఉంటారో ఆయన ఆఫిషియల్‌గా విస్తృత ప్రాతిపదికన ఏర్పాటు చేసిన పరిస్థితి. అధ్యక్షా, ఒకసారి ఆలోచించమని నేను అడుగుతున్నాను. రాజకీయాలతోగానీ, పాల రంగంతోగానీ సంబంధం లేని నన్ను అధ్యక్షులుగా ఎందుకు ఎన్నుకున్నారు? నేను ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. దానిలో నాకు ఎటువంటి ప్రమేయం లేదు. ఆ ట్రస్టుద్వారా మేము జిల్లాలో ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటుచేశాము. గుంటూరు జిల్లాలో దేశంలోనే ఆదర్శవంతంగా బఫెలో షో చేశాము. రైతులను చైతన్యవంతులను చేసే కార్యక్రమాలను చేశాము. మేము ఎక్కడా ఎటువంటి అవినీతికి పాల్పడలేదు. మేము ఏమి మాట్లాడినా మా మీద మర్డర్ కేసులు పెడుతున్నారు. మేము ఏమి మాట్లాడినా మావి ఏమి ఉన్నాయో తీసుకొస్తారు. మేము విలువలకు కట్టుబడి రాజకీయాలు చేసేవాళ్లం . ఈ రోజు మంత్రిగారిని గానీ, ఎవరినైనా ఛాలెంజ్ చేస్తున్నాను. ఇక్కడే నిరూపించమనండి. మధ్యలో ఒక ఏజెన్సీని పెట్టండి. జిల్లాలోని పాల ఉత్పత్తిదారుల సంఘాల అధ్యక్షులందరితో కూడా ఒక రిఫరెండం పెడదాము. ఒకవేళ కాదని అంటే మరు నిమిషమే నేను దానినుంచి దిగిపోతానని సవాలు చేస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఇది 1964లో ప్రారంభమైన ట్రేడ్ మిల్ ప్రాజెక్టు. 1969లో డెయిరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటుగా ఇది పేరు పొందింది. 1974లో ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌గా రూపాంతరం చెందింది. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు సూచనతో 1981లో ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్‌గా మారింది. ఆ రోజునుంచి ఈరోజువరకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆ ప్రభుత్వాల అనాలోచిన చర్యలవల్ల రాష్ట్ర పాడిపరిశ్రమ నిర్వీర్యమైపోతూ వస్తోంది.

శ్రీ గాదె వెంకటరెడ్డిః అధ్యక్షా, అధ్యక్షా .....

ఛైర్మన్ ః వెంకటరెడ్డిగారూ, దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః నేను మాట్లాడిన తర్వాత మీరు మాట్లాడండి. మధ్యలోనే ఇష్యూ పోతుంది. అధ్యక్షా, సభ 4.30కు మొదలైంది. ఇంకా తొమ్మిది బిల్లులు ఉన్నాయంటున్నారు. ఈ రోజు ఒక బిల్లు మీద ఒక పార్టీ మాట్లాడే అవకాశం లేకపోతే ఎటా?

శ్రీ గాదె వెంకటరెడ్డిః స్పీకర్ సర్, వారిపైన, వారి తండ్రిగారిపైన పర్సనల్‌గా మాకు ఎలాంటి ద్వేషం లేదు. కానీ ఒక్కటి మాత్రం మనవి చేస్తున్నాను. ప్రజాప్రతినిధిగా ఆయన రెండు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. అవునండీ నేను కాదనడంలేదు. ఆయన యంగ్ ఏజ్‌లో ఆయనను ఎన్నుకున్నందుకు. Fact is a fact, which we have to accept it.
సా 6.20

పది ఎకరాల పొలాన్ని ఆనాడుట్రస్ట్‌కు ఇచ్చారా, లేదా అన్నదాని మీద గవర్నమెంట్‌లో ఫ్యాక్ట్ ఉంది. పేపర్లలో ఫ్యాక్ట్ వచ్చింది. అతను అన్న దాని మీద సమాధానం చెప్పవలసిన అవసరం వచ్చింది కాబట్టి చెప్పాను. Not with any bad intention--

(అంతరాయం)

ప్రజాప్రతినిధులుగా ఉన్నప్పుడు మనం ప్రజలకు సమాధానం చెప్పుకోవలసిన అవసరం ఉంది. ఆ ఇంటరెస్ట్‌తో చెప్పవలసి వచ్చి చెప్పాను. It is a fact that ten acres of land has been donated illegally to the trust, which he cannot deny.

శ్రీ డి. నరేంద్ర కుమార్:- సార్ మాకు అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్:- అయిపోయింది. కూర్చోండి. ఆయన చెప్పారు. మీరూ మాట్లాడారు. మీకు టైమ్ ఇచ్చాను. నరేంద్ర గారూ దయచేసి కూర్చోండి.

(మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలంటూ తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు తమ తమ సీట్లు వదిలి ముందుకు వచ్చారు)

శ్రీ జి. కిషన్ రెడ్డి:- పీనుగులు తినేవారు పోయి ఏనుగులు తినేవారు వచ్చినట్లుగా అవుతుంది అనుకుంటున్నాను.

(అంతరాయం)

ఛైర్మన్:- మీకు అవకాశం ఇచ్చాను. మీరు మాట్లాడారు. కూర్చోండి. వారు మీ పేరు తీయలేదు.

శ్రీ పి. కేశవ్:- వారు వారి పైన పర్శనల్ ఎలిగేషన్ చేశారు సర్.

ఛైర్మన్:- పర్శనల్‌గా ఏమీ చేయలేదు. కూర్చోండి. చాలా సేపు ఈ బిల్లు మీద ఈ విధంగా మాట్లాడడం తగదు. కూర్చోండి.

శ్రీ కె. సుబ్బారాయుడు:– వారు ఎలిగేషన్ చేశారు. మా సభ్యుడు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వాలి కదా. ఒక్క నిముషం అవకశాం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:– బడ్జెట్ మీద ఎలాగూ చర్చించలేదు. కనీసం బిల్లుల పైన అయినా చర్చించే అవకాశం కల్పించండి. బిల్లుల మీద ఈ రకమైన పరిస్థితి ఉంటే మంచిది కాదు.

చైర్మన్:– కేశవ్ గారూ నేను టైమ్ ఇచ్చాను. వారు మాట్లాడారు. మళ్లీ మాట్లాడారు. కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్:– అధ్యక్షా, ఇప్పుడు వెంకట రెడ్డి గారు చెప్పారు. 10 ఎకరాల స్థలం గురించి. 10 ఎకరాల స్థలం ట్రస్ట్‌కు ఇచ్చిన మాట వాస్తవం. నా వ్యక్తిగతం కోసం తీసుకోలేదు. రాజశేఖర రెడ్డి గారికి లాగా గవర్నమెంట్ భూమిని ఆక్రమించుకుని నామ మాత్రపు ధరకు తీసుకోలేదు. ట్రస్ట్‌కి ఇచ్చారు.

(అంతరాయం)

చైర్మన్:– దయచేసి కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఎట్లా ఉందంటే బిల్లు మీద చర్చ జరుగుతున్న తీరుగా లేదు. వ్యక్తిగతమైన విషయాలకు వెళ్లి

శ్రీ కె. సుబ్బారాయుడు:– ఆ పెద్దాయనకు కూడా చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:– ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు? మిమ్ములను ఏమైనా అన్నానా? ఇది ఏదో మీకు అపాదించుకుని మిమ్ములను అంటున్నారు రోశయ్య గారు అనుకుంటున్నారు. నేను అట్లా అనలేదు. నేను చర్చ జరుగుతున్న తీరు గురించి మాట్లాడుతున్నాను. సభలో ముఖ్యమంత్రి గారు లేరు. నేరుగా ముఖ్యమంత్రి గారి మీద ఒక గౌరవ యువ శాసన సభ్యుడు ఆరోపణ చేయాలంటే మన నిబంధనలు అనుమతిస్తాయా? ఒక నోటీసు ఇచ్చి నేను ఆరోపణ చెబుతున్నాను అని ఆరోపణ చేయవచ్చు. వారికి కూడా అదే వర్తిస్తుంది. ఎవరికైనా అదే వర్తిస్తుంది. ఒకటి నేను మనవి చేసేది ముఖ్యమంత్రి గారు లేని సమయంలో ముఖ్యమంత్రి గారు తీసుకున్నట్లుగా నేను తీసుకోలేదు అనడం సబబు కాదు. కాబట్టి దయచేసి ఆ మాటను రికార్డుల నుంచి తొలగించండి. ఈ రోజు 9 బిల్లులు ఉన్నాయి. మొదటి బిల్లుకే ఇంతసేపు జరిగితే కాదు. కనుక దయచేసి వ్యక్తిగతమైన దూషణ భూషణలతో కాకూడదు. నిబంధనావళి ప్రకారం నోటీసు ఇచ్చి చేయాలి తప్ప మరొక రకంగా చేయడానికి లేదు. . వారి పైన చేసిన ఆరోపణలను తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్:– వారు అన్న మాటలను కూడా తొలగించండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– ఈ రోజు రాష్ట్ర పాడి పరిశ్రమ ప్రభుత్వాలు అనాలోచిత కార్యక్రమాలు నిర్వహించినందువల్ల ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తమ పార్టీకి చెందిన చైర్మన్లను పాలక మండలి కొమ్ము కాయడం రివాజుగా మారింది. ఈ రాష్ట్రంలో తమ పార్టీకి చెందని వారు పాలక మండలిని అణచి వేయడం

పరిపాటి అయింది.  రాజకీయ జోక్యం, రాజకీయ చర్యల మూలంగా ఈ రోజు గ్రామీణ పాడి రైతులు, వినియోగదారులు ఉద్యోగస్తులు ఇబ్బందుల పాలవుతున్నారని కాంగ్రెస్ పార్టీ కూడా మొన్న చెప్పడం జరిగింది.  ఈ రోజు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ముఖ్య భూమిక పోషిస్తున్నది పాడి పరిశ్రమ.  ఈ ప్రభుత్వంలో స్వార్థ రాజకీయాల కారణంగా అభివృద్ధి అస్తవ్యస్థంగా మారే పరిస్థితి ఉంది.

చైర్మన్:- పాయింట్‌లోకి రండి.  ఉపోద్ఘాతం వద్దు.  మీరు త్వరగా పూర్తి చేయండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఈ బిల్లు ఉద్దేశ్యం చెప్పాలి కదా? మేము బిల్లును సపోర్టు చేస్తాము.  కానీ మేము బిల్లు ఉద్లేశ్యం చెప్పాలి కదా? పీనుగులు తినేవాళ్లు పోయి ఏనుగులు తినేవాళ్లు వస్తారేమో అని భయం వేస్తున్నది. ఈ బిల్లు ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నట్లుగా పాడి పరిశ్రమ భవిష్యత్తు ఉంది. నేను గతంలో కూడా చెప్పాను. మ్యాక్స్ చట్టంలో యూనియన్స్ వచ్చిన తరువాత ఏమి అధికారం ఉంది?  విజయా బ్రాండ్ అన్నది మన దేశంలోనే చాలా పేరెన్నిక గన్న బాండ్. మ్యాక్స్ చట్టం వచ్చిన తరువాత ఈ యూనియన్స్ వారి ఇష్టం వచ్చినట్లు మార్కెటింగ్‌చేసుకుంటున్నారు. విజయా బ్రాండ్  మన ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు ప్రజల యొక్క అస్థిత్వంతో ఆత్మగౌరవంతో సంబంధించి ఉన్నబాండ్. మ్యాక్స్ చట్టం వచ్చిన తరువాత మధర్ డెయిరీ పేరుతో కొంత మంది విశాఖ పేరుతో కొంత మంది ఈ రకంగా రకరకాల యూనియన్స్ రకరకాల బ్రాండ్ల పేరుతో అమ్ముకోవడం  జరుగుతున్నది. అందుకని  మన ఆంధ్రప్రదేశ్ డెయిరీ విజయా బ్రాండ్‌కు సంబంధించి అస్తిత్వాన్ని కోలోయే ప్రమాదం ఏర్పడిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు మూడంచెల వ్యవస్థ గ్రామీణ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం గ్రామీణ స్థాయిలో జిల్లా స్థాయిలో యూనియన్స్  రాష్ట్రస్థాయిలో ఏ.పి. కోపరేటీవ్ డెయిరీ ఫెడరేషన్ గాను ఈ యొక్క సిస్టమ్ అనేక రాష్ట్రాలలో ఉంది.  మూడంచెల వ్యవస్థ ఈ దేశంలో అనేక రాష్ట్రాలలో సక్సెస్‌ఫుల్‌గా విజయవంతం అయ్యింది. మన రాష్ట్రంలో మ్యాక్స్ చట్టం పెట్టడం కారణంగా ఈరోజు అనేక రకాలుగా నష్టం జరిగిన విషయం కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు అది ఆలోచన చెయ్యాలి. ఈ మ్యాక్స్ చట్టం కారణంగా మన రాష్ట్రంలో ఈ యొక్క డెయిరీకి సంబంధించిన ఆస్తులు ఏ రకంగా జిల్లాలలో ఉన్నటువంటి యూనియన్స్ ఇష్టారాజ్యంగా వాడుకుంటున్న పరిస్థితి చూస్తున్నాము.  ఆస్తులు  ఏ.పి. డెయిరీ నుండి  వస్తున్న ఆస్తులు కాని భూములు గాని డబ్బులు గాని ఖర్చు పెట్టే విధంగా ఎవరికి అధికారం లేకుండా యూనియన్స్ వారి ఇష్టారాజ్యంగా చేస్తున్న విషయం కూడా మనవి చేస్తున్నాను. మ్యాక్స్ చట్టం నుండి ఇలాంటి యూనియన్స్ నుండి ఇటువంటి పరిస్థితి రాకూడదు. పాలకు సంబంధించి పాల ఉత్పత్తిదారులు, వినియోగదారులకు సంబంధించి  ఏ రకమైన విధానాలు అవలంభించాలి అన్న విషయాల పట్ల ప్రజలలో అనేక రకాల అనుమానాలున్నాయి. ఆ అనుమానలను నివృత్తి చెయ్యవలసిన అవసరం ఉంది. హౌస్ కమిటీ రిపోర్ట్ ఇచ్చిన తరువాత ఎందుకు ఈరోజు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చెయ్యలేదో చెప్పాలి. ప్రభుత్వం ఏకపక్షం గా రాత్రికి రాత్రి జి.ఒ తీసుకురావడం అది ఈరోజు ప్రజలలో అనేక సందేహాలు, అనుమానాలు ఏర్పడుతున్నాయి.

సా.6.30

ఆ విషయంపట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.  ఆ చిత్తశుద్ధితో వ్యవహరిస్తే  ఈ రోజు ఈ పరిస్థితి రాదు.  అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయాన్ని కూడగట్టుకోవలసిన అవసరం ఉంది.  ఆ విధంగా చేసిన తరువాత మ్యాక్స్ ఆర్డినెన్స్‌కి సంబంధించిన  చట్టం తెస్తే ఇంకా బాగా ఉండేది.  ప్రజలు హర్షాన్ని వ్యక్తపరచేవారని ఈ సంధర్భంగా మనవిచేస్తూ  సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః ఈ రాష్ట్రంలో మిల్క్ ప్రొడక్షన్ 191 లక్షల లీటర్లు. ఇందులో 65 లక్షల వరకూ హౌజ్ హోల్డ్ కన్జమ్షన్ ఉంది. 126 లక్షల లీటర్స్‌కి మాత్రమే సర్‌ప్లస్ మార్కెటింగ్. 126 లక్షల లీటర్స్‌కి 12 శాతం మాత్రమేనని ఇప్పుడు మిత్రులు నరేంద్రగారు చెప్పారు. అప్పుడు, ఇప్పుడు ఏమి చెప్పినా, ఈ సహకార రంగంలో మార్కెటింగ్ 13 శాతం మాత్రమే జరుగుతోంది. మనం దానిని దృష్టిలో పెట్టుకోవాలి. మిత్రులు నరేంద్రగారు చెప్పారు. మ్యాక్స్ చట్టం క్రింద వచ్చిన తరువాత ఏదో చాలా అభివృద్ధి చెందిందనేది చెబుతున్నారు. ఫైనాన్షియల్ టర్నోవర్ ఒకసారి తీసుకుంటే, 1998-99లో సహకార రంగంలో 13.91 శాతం ఉంటే, దాదాపు 2004-05 వచ్చేసరికి ఈ సహకార రంగంలో మిల్క్ యూనియన్ టర్నోవర్ 5.18 శాతంకి పడిపోయింది. ఇప్పుడు ఏదయితే మ్యాక్స్ చట్టం క్రింద తీసుకునే ముందు లాభాలలో ఉన్నాయో తరువాత కూడా అవే ఉన్నాయి. మ్యాక్స్ చట్టం క్రింద కన్‌వర్ట్ కాకుండా ఉన్నప్పుడు గుంటూరు సంఘం డెయిరీ ప్రొడక్షన్‌లో ఉంది. ఈ రోజు చూస్తే ఈ గుంటూరు సంఘం డెయిరీ పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నాకు తెలిసిన సమాచారాన్ని చెప్పదలచాను. నాకు తెలిసినవారు ఒక మిల్క్ డెయిరీని ఆర్గనైజ్ చేసేవారున్నారు. నేను వారిని అడిగాను. మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ మీద చిల్లింగ్ సెంటర్‌లో యావరేజ్‌గా లీటర్‌కి ఎంత నష్టం అంటే మ్యాగ్జిమం తక్కువలో తక్కువ లీటర్‌కి 85 పైసలు నెట్ ప్రాఫిట్ మిగులుతుందని చెప్పారు. ఇది వారు చెప్పిన సమాచారం, వారు డెయిరీకి సంబంధించి అనుభవం ఉన్నవారు. నేనూ డెయిరీ నడిపాను. తీసేసాను. ఇక్కడ మనం చూస్తే విశాఖ డెయిరీ ఉదాహరణ తీసుకుంటే, 3.37 లక్షల లీటర్స్ రోజుకు ప్రొక్యూర్‌మెంటర్ చేస్తారు. దీని మీద యావరేజ్ తీసుకుంటే, సంవత్సరానికి రు.10 కోట్లు రావాలి గుంటూరు యూనియన్ తీసుకుంటే, 2.67 లక్షల లీటర్స్ ప్రతి రోజూ చేస్తే, ఆ లెక్క ప్రకారంగా చూస్తే, రు.8.17 కోట్లు ఇలా చెబుతూ ఉంటే వస్తూ ఉంటుంది. గుంటూరు యూనియన్ అక్యుములేటెడ్ ప్రాఫిట్ 31.3.05కి నాలుగు లక్షల లీటర్లు చూపించారు. ఈ సంవత్సరం 2005-06కి డిపార్ట్‌మెంట్ వారు చెప్పిన లెక్కల ప్రకారంగా అధ్వాన్న పరిస్థితిలో ఉంది. కృష్ణా యూనియన్ తీసుకుంటే, ప్రొక్యూర్‌మెంట్ ప్రకారంగా సంవత్సరానికి రు.5.53 కోట్ల లాభం రావలసి ఉంటే, 31.3.05కి 25లక్షల ప్రాఫిట్ చూపించారు. విశాఖ సంవత్సరానికి రు.10 కోట్లు రావాలని లెక్క ప్రకారంగా ఉంటే, రు.21 లక్షలు అక్యుములేటెడ్ ప్రాఫిట్స్ చూపించారు. ఇక్కడ ఉన్నప్పుడు నన్నపనేని రాజకుమారి గారు ఒక సామెత చెప్పేవారు. అప్పట్లో చంద్రబాబునాయుడుగారి మీద మాట్లాడుతూ, చాక్లెట్లు చూపించి లోలాక్కులు ఎత్తుకుపోయారని చెప్పేవారు. హౌజ్ కమిటి రిపోర్ట్ ప్రకారంగా ఏ ఏ యూనియన్స్‌లో ఎంతెంత నష్టం జరుగుతుందనేది చెప్పారు. నరేంద్ర గారు చెప్పారు. ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఆపరేషన్ ఫ్లడ్ క్రింద అసెట్స్ ఆఫ్ ఏ.పి.డి.డి.సి., కార్పొరేషన్ టర్నోవర్ టు ఏపిడిడిసిఎల్., లీజ్ బేసిస్ తరువాత డిస్ట్రిక్ మిల్క్ యూనియన్స్‌కి మేనేజ్‌మెంట్‌కి ఇచ్చారుతప్ప ప్రాపర్టీస్ కన్‌వర్ట్ చేసుకోలేదు. పార్లమెంట్‌లో కంపెనీస్ ఆక్ట్ క్రింద చట్టం చేశారనేది చెప్పారు. పార్లమెంట్‌లో చట్టం ఉంది. కోఆపరేటివ్ సిస్టం ఫెడరల్ వ్యవస్థలో స్టేట్ సబ్జక్ట్. పైగా వారు చెప్పే చట్టం అంతర్జాతీయ రాష్ట్ర యూనియన్స్‌కి త ప్ప మల్టీ స్టేట్ కోఆపరేటివ్స్‌కితప్ప ఇంటర్ స్టేట్‌కి కాదు. విశాఖ డెయిరీ ఆక్ట్ క్రిందకు ఎలిజిబిలిటిలోకి రాదని చెబుతున్నాను. ఇప్పుడు జరిగిన ట్రాన్జాక్షన్స్ అన్నీ కూడా ఇల్లీగల్‌గా జరిగాయని దానిలో అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతంఅనే దానికి హద్దు, ఆపు లేకుండా, ఆకాశమే హద్దుగా జరుగుతున్న మాట కరెక్ట్. వెంకటరెడ్డిగారు చెప్పారు. ఎందుకు అర్ధరాత్రి పూట అసెంబ్లీ దగ్గర పెట్టుకొని ఆర్డినెన్స్ తీసుకువస్తున్నారని అన్నారు. ఆ పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. ఇల్లీగల్ ఆక్ట్ క్రింద కంపెనీస్ ఆక్ట్ క్రింద విశాఖపట్టణం డెయిరీ కన్‌వర్ట్‌అయి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ క్రింద చేసుకున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. మిగతా అన్ని యూనియన్స్ అలాగే పోయే ప్రమాదం ఉందని వాటిని ఆపాలనే ఉద్ధేశ్యం తప్ప ప్రభుత్వానికి మరొకటి కాదు.

ప్రభుత్వానికి అర్ధరాత్రి జీ.ఓ., చేసి అసెంబ్లీ ముందు ఆర్డినెన్స్ చేసే ఉద్దేశ్యం కాదు. దాని గురించి కోర్ట్‌లో ఉంది.. కంపెనీస్ ఆక్ట్ క్రింద ఏదయితే ఉందో రిజిస్ట్రేషన్ ఇల్లీగల్. నాకు ఉన్న సమాచారం ప్రకారంగా కోర్ట్‌లో సంబంధిత డెయిరీ డిపార్ట్‌మెంట్‌వారు కేసు ఫైల్ చేశారు. అది నడుస్తోంది. ఇది పూర్తిగా ఈ రాష్ట్రంలో ఉన్న రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది. భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో మూడు అంచెల పద్ధతి ఉంది. ఈ మన రాష్ట్రంలోనే మ్యాక్స్ చట్టాన్ని అడ్డం పెట్టుకొని ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు చేసుకుంటున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. దీనిలో మూడు అంచెల సిస్టం నడవడానికి అవకాశం ఉంది. టాస్క్ లెవెల్‌లో రెజల్యూషన్ చేసుకొన్నారు. జిల్లా స్థాయిలో రెజల్యూషన్ చేస్తున్నారు. ఒక రాష్ట్ర స్థాయిలో ఫెడరేషన్ చేసుకున్నారు. మ్యాక్స్ చట్టంలో రెండు యూనియన్స్ కలిపి ఒక ఫెడరేషన్ చేసుకునే అవకాశం ఉంది ఎవరికి వారు చేసుకుంటే ఈ రాష్ట్రంలో ఉన్న మిల్క్ ప్రొడ్యూసర్స్, రైతుల పరిస్థితి ఏమిటి? ఇది రైతుల ఇంట్రస్ట్‌ని దృష్టిలో పెట్టుకొని ఈ రాష్ట్రంలో జరుగుతున్న తోపిడీ వ్యవస్థ విధానం, గుత్తాధిపత్యం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి. రోజంతా రైతులు కష్టపడి ఇంటి దగ్గర ఉన్న మహిళలు వారంతా కూడా బాగా కష్టపడి చేస్తున్న దీనిని కాపాడవలసిన అవసరం ఉంది. కరీంనగర్‌లోని ముల్కనూరు సొసైటీలో మహిళలు పైసా, పైసా కూడబెడితే, ఇక్కడి నుండి అంటే హైదరాబాదు నుండి ఒక పెద్దాయన వెళ్లి దాదాపు ఒకటిన్నర కోటి రూపాయలు మిస్‌అప్రొప్రియేషన్ చేశారు. ముల్కనూరు సొసైటీని భారతదేశంలో ఉదాహరణగా చెప్పే సొసైటీలో ఒకటి. నేను కోఆపరేటివ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు అక్కడకు వెళ్లి చూసాను. మ్యాక్స్ చట్టం వచ్చిన తరువాత బాగా ఈ ముల్కనూరు సొసైటీ డెవలప్ అయిందని చెప్పడానికి వీలు లేదు. అది ఎప్పటి నుండో బాగా ఉంది. అన్ని రాష్ట్రాల నుండి కూడా దానిని ఉదాహరణగా తీసుకొని చూడడానికి వచ్చేవారు. మ్యాక్స్ చట్టం క్రింద కన్‌వర్ట్ అయిన తరుహత రైతులకు లాభం చేకూరుతుందని చెప్పడం అబద్ధం. వ్యక్తిగతంగా కొందరు వ్యక్తులకు లాభం చేకురుస్తున్నాయితప్ప ఈచట్టం వచ్చిన తరువాత నాకున్న సమాచారం ప్రకారంగా 8 మ్యాక్స్ ఆక్ట్ క్రింద కన్‌వర్ట్ అయితే 2 యూనియన్స్ మాత్రమే అది నామినల్ ప్రాఫిట్స్‌గా చూపించిన పరిస్థితి ఉంది. మొత్తం రాష్ట్రంలో ఉన్న రైతు ప్రయోజనాలను కాపాడడం కోసం ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

సా.6.40

ఇది హౌజ్ కమిటీ యొక్క నిర్ణయం. కాబట్టి హౌజ్‌ను గౌరవించాలి. కిషన్‌రెడ్డిగారు ఆల్ పార్టీస్‌తో ఎందుకు డిస్కస్ చేయలేదన్నారు. హౌజ్ కమిటీ అంటే అందులో అన్ని పార్టీలకు చెందిన సభ్యులుంటారు. కాబట్టి హౌజ్ కమిటీని గౌరవించవలసి ఉంటుంది. కాబట్టి బిల్లు పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

CHAIRMAN : The Statutory Resolution given Sri D. Narendra Kumar and Sri D. Umamaheswara Rao is before the House. Now, the question is :

" that his house disproves the Andhra Pradesh Mutually Aided Co-operative Societies (Amendment) Ordinance, 2006 (AP Ordinance No.2 of 2006) promulgated by the Governor on 1st February, 2006."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

CHAIRMAN : Now, the question is :

" that the Andhra Pradesh Mutually Aided Co-operative Societies (Amendment) Bill, 2006, be taken into Consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

CLAUSES

CHAIRMAN : The question is :

" Clauses-2 to 4, Clause-1, Enacting Formula and Long Title dos stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2 to 4, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN : Now, I will request the Minister to move the bill for Passing.

SRI KANNA LAKSHMI NARAYANA : Sir, with your permission, I beg move :

" that the Andhra Pradesh Mutually Aided Co-operative Societies (Amendment) Bill, 2006, be taken into Consideration."

CHARIAMAN : Motion moved. Now, the question is :

" that the Andhra Pradesh Mutually Aided Co-operative Societies (Amendment) Bill, 2006, be taken into Consideration."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం. డివిజన్ కావాలంటూ పట్టుబట్టసాగారు)

శ్రీ పి. కేశవ్ : ఏమిటి సార్ ఇది? We want Division.

ఛైర్మన్ : ఎంత మంది మాట్లాడుతారండీ?

శ్రీ పి. కేశవ్ : సార్, ప్రజాస్వామ్యంలో బిల్లు పాస్ అయ్యేటప్పుడు ప్రొటెస్టు చెప్పే అవకాశం ఉంటుంది. ఆ అవకాశం ఇవ్వకుండా, బుల్‌డోజర్‌తో అణగదొక్కడం సరి కాదు. బిల్లు పాస్ చేసే సమయంలో డివిజన్ కావాలని అడిగే హక్కు ప్రతి సభ్యుడికి ఉంటుంది. దయచేసి ప్రొటెస్టు చేయడానికి అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ : లేదండీ, బిల్లు పాస్ అయిపోయింది. That subject is over.

శ్రీ పి. కేశవ్ :  Sir, this is not the practice.  We are protesting for this. సార్, మేము సభ నుండి వెళ్లిపోతాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వెళ్లిపోయారు )

## 2006, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) బిల్లు
## (2006, ఎల్.ఎ. బిల్లు నెం.9) (ఆమోదించబడినది)

SRI  J.C. DIVAKAR  REDDY :  Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Panchayat Raj ( Amendment) Bill, 2006, be taken into Consideration."

CHAIRMAN  :  Motion moved.  Now, discussion and Consideration of the Bill.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : సార్, ఇది చాలా చిన్న బిల్లు.  గతంలో మున్సిపాల్టీ ఎన్నికల్లో ఏవయితే నిబంధనలు ఉన్నాయో వాటిని పంచాయితీరాజ్ ఎన్నికలకు వర్తింప చేసే విధంగా తీసుకుని వచ్చిన బిల్లు. దయచేసి ఈ బిల్లును ఒప్పుకోవాలని మరొక్కమారు మిమ్మల్ని అందరినీ కోరుతున్నాను.

శ్రీ పి. సత్యనారాయణ: సార్, పంచాయితీరాజ్ యాక్ట్, 1964కు అమెండ్‌మెంట్ తీసుకుని వస్తూ ప్రవేశపెట్టిన ఈ బిల్లును ఆహ్వానిస్తున్నాను.  People's Representative Act కు అనుగుణంగా అమెండ్‌మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఈ అమెండ్‌మెంట్ తీసుకుని రావడం జరిగింది. పంచాయితీరాజ్ చట్టంలోని 5వ సెక్షన్ ప్రకారం పంచాయితీరాజ్ ఎన్నికలకు కూడా నియమ నిబంధనలు వర్తింప చేస్తూ తీసుకుని వచ్చిన ఈ బిల్లును సమర్థిస్తూ, అందరూ దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, ఓటరు గుర్తింపు కార్డుల్లో ఫోటో ఉన్నా, లేకపోయినా కూడా వాటిని ఎన్నికల్లో ఉపయోగించుకోవచ్చునని ఈ బిల్లులో ఉంది.  అది స్పష్టంగా మాకు అర్థం కావడం లేదు. దీనిని క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.  అలాగే మారణాయుధాలు పట్టుకుని బూతుల దగ్గరకు వెళ్లినట్లయితే వాళ్ల మీద చర్య తీసుకోవాలని ఇందులో ఉంది.  అది ఇంతకు ముందు కూడా ఉంది.  మరి ఇప్పుడు ఎక్కువ చర్య తీసుకుంటారా?  దానిని క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, రంగారెడ్డిగారు చెప్పినట్లుగా ఇందులో కొత్తేమి లేదు.  ఎలక్షన్ కమీషన్ జారీ చేసినటువంటి  identity cards ఉన్నా పరవాలేదు అని చెప్పాం. అది ఉంటే చాలు.  మొదటి నుండీ ఉన్నదే ఇక్కడ పెడుతున్నాము.  కొత్తగా రాలేదు.  ఇది చాలా సింపుల్ బిల్లు.  కాబట్టి పాస్ చేయవలసిందిగా మరొకమారు కోరుతున్నాను.

శ్రీ జి.దేముడు :  అధ్యక్షా, రానున్న పంచాయితీ ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకుని పంచాయితీరాజ్ చట్టానికి సవరణ తీసుకుని వచ్చారు.  పంచాయితీ ఎన్నికలకు సంబంధించి మారుతున్న కాలమాన పరిస్థితులకు

అనుగుణంగా నిబంధనలు మార్చుకోవలసిన అవసరం ఉంది. ఎన్నికల కమీషన్ జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డులతోపాటు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గుర్తింపు కార్డుల సిస్టమ్‌ను పెడితే, శాశ్వతంగా వాటిని వాడుకోవడానికి అవకాశం ఉంటుంది. అలాగే నామినేషన్ వేసినప్పటి నుండి ఎన్నికల ముందు వరకు వాహనాలకు సంబంధించి చట్టం ఏమి చెపుతున్నప్పటికీ, సరైన నియంత్రణ లేదు. నామినేషన్ వేసిన రోజు నుండే వీటి నియంత్రణకు ఎన్నికల అధికారులకు సరైన అధికారాలు ఇచ్చి, పకడ్బందీగా చేసినట్లయితే, అభ్యర్థులు ఇష్టం వచ్చినట్లుగా వాహనాలు నడపరు. లేకపోతే చట్టం చట్టంగానే ఉంటుంది, దానిని ప్రక్కన పెడతారు, వాహనాలు మాత్రమే వాడుతూనే ఉంటారు. ఇది ఒక పార్టీ చేస్తుందని కాదు. అన్ని రాజకీయ పార్టీలు చేస్తున్నాయి. కాబట్టి ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు సరైన నిర్ణయాలు తీసుకోవాలి. ఎన్నికల సందర్భంగా గొడవలు వచ్చినపుడు ఏమి చేస్తున్నారు? బలవంతుడు బలహీనుల మీద దాడి చేసి, వారిని మరింత బలహీనులుగా తయారుచేస్తున్నారు. ఇటువంటివి జరగకుండా ఉండాలంటే, ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఆ పార్టీ పకడ్బందీగా చర్యలు తీసుకుని, సరైనా అధికారాలను అధికారులకు కట్టబెట్టి చేస్తే ఓటర్లకు మేలు జరుగుతుంది. లేకపోతే అమాయకులపై కేసులు పెట్టి, ఇబ్బంది పెట్టే ప్రమాదం ఉంది.

ఇంకొకటి ఎన్నికల్లో ఓటు వేయడానికి రాకపోతే పెనాల్టీ వేస్తామంటున్నారు ఈ బిల్లు ద్వారా. ఓటరు రాకపోవడానికి అనేక కారణాలుంటాయి. ఒక్కొక్కసారి ఓటరు అనారోగ్యంతో రాకపోవచ్చు. లేకపోతే ఆ రోజు కూలీకి వెళ్లకపోతే, జీవనం గడవకపోవచ్చు, కాబట్టి పనికి వెళ్లవచ్చు. లేకపోతే నువ్వు ఎన్నికల బూతు దగ్గరకు వస్తే చంపేస్తామనే బెదిరింపులు ఉండవచ్చు. ఇలాంటి కారణాలుండవచ్చు. కాబట్టి ఓటరుకు పెనాల్టీ వేయడం అనేది సరైంది కాదు.
సా. 6.50

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : తమరు సరిగా అర్థం చేసుకోలేదు. ఓటింగ్ ప్రక్రియను పాటించనందుకు అంటే, అక్కడకు పోయి ఏదైనా అల్లరీ, గిల్లరీ చేస్తే దానికి అని అర్థం.

శ్రీ జి. దేముడు : ఈ ప్రక్రియకు సంబంధించి ఇది ఒక్క పార్టీ అని కాకుండా అన్ని రాజకీయ పార్టీలు తగు విధంగా ఓటరుకు అవగాహన కల్పించి, అతడు సక్రమంగా ఓటు వేయడానికి సహకరించాలని, అలా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ బిల్లుకు మేము వ్యతిరేకం కాదు. ఇంకా ఎఫెక్టివ్‌గా ఉండాలంటే సెలక్టు కమిటీకి పంపిస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, సెలక్టు కమిటీకి పంపించాల్సిన అవసరం లేదు. ఇంతకు ముందు పురపాలక సంఘాల ఎన్నికలు జరిగినపుడు ఇది పెట్టాము, సభ కూడా ఆమోదించింది. పాత ఎన్నికల కమిషను జారీ చేసిన గుర్తింపు కార్డులను కూడా ఉపయోగించవచ్చునని.

రెండవది, ఆయన చెప్పింది, ఓటింగ్ ప్రక్రియ పాటించనందుకు పెనాల్టీ. అంటే ఓటు వేయవద్దని కాదు. ఓటరు రాకపోతే పెనాల్టీ అని కాదు. అక్కడకు పోయి అభ్యంతరకర వ్యవహారాలు ఏవైనా చేస్తే దానికి పెనాల్టీ అని.

తర్వాత ఆయుధాల గురించి. లైసెన్స్డ్ పోలీసు వారు గాని, ఎవరైనా వెపన్స్ తీసుకుని పోకూడదనే ఉద్దేశ్యమే గాని ఇంకొకటి కాదు. ఇది కొత్తది కాదు, గతంలో ఉన్నదే మరొకసారి తీసుకురావడం జరుగుతోంది. సభ ఆమోదించాలని మీ ద్వారా సభ్యులను కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): దయచేసి తెలుగులో ఉన్నది 36వ పేజీ లాస్ట్ పేరా దయచేసి చూడండి. మిగిలినది జనరల్ ఎలక్షన్సులో ఉన్నాయి. ఎక్కడ బూత్‌లు ఆక్రమిస్తారనేది దివాకర రెడ్డి గారికి నేను చెప్పాలా? ఇంతకు ముందు విప్‌కు సంబంధించి ప్రొసీజరు ఏమిటి? విప్ జారీ చేస్తే, ఇన్‌వాలిడ్ అయ్యేది. పనికిరాకుండా పోయేది. ఇప్పుడు కోర్టుకు వెళ్లవలసి వస్తుంది. వెడితే 5 సంవత్సరాలు గడచిపోతుంది. గత లోకల్ బాడీస్‌లో అదనంగా రావడానికి, లేకపోతే రేపు వస్తున్న కౌన్సిల్‌కు సంబంధించి స్ట్రెంగ్త్ పెంచుకోడానికి ఉపయోగపడుతుంది. దయచేసి, లాస్ట్ పేరాగ్రాఫ్ క్లారిటీ వచ్చేలా చూడండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : లాస్ట్ పేరా ఇన్‌క్లూడ్ చేయడంలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమీ లేదు. కోర్టు ఒక జడ్జిమెంటు ఇచ్చింది. ప్రిసైడింగ్ ఆఫీసరు స్ట్రెయిట్ ఎవే ఇంతకు ముందు డిస్‌క్వాలిఫై చేశారు. ఈవేళ నోటీసు ఇవ్వమని అంటున్నారు. నోటీసు ఇచ్చేక సమాధానం చూసి, ప్రిసైడింగ్ ఆఫీసరు డెసిషన్ తీసుకుంటారు. ప్రిసైడింగ్ ఆఫీసరు చేసిన నిర్ణయం సరిగా లేకపోతే డిస్ట్రిక్ట్ కోర్టుకు పోవచ్చునని, అందుకే పొందుపరచాం తప్ప మా సొంత కవిత్వం ఏమీ లేదు. దయచేసి దీనిని అంగీకరించాలి.

శ్రీ నోముల నర్సింహయ్య : దివాకర రెడ్డి గారికి ఓటింగుకు సంబంధించి మళ్లీ చెప్పనక్కర లేదు. మీరు చెప్పినట్లు జడ్జిమెంటు లేదు. మీ వాళ్లు ఎట్లా మిస్‌లీడ్ చేశారో అడగండి. విప్ జారీ చేస్తే వేయకపోతే డిస్‌క్వాలిఫై అయ్యేవాడు. గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీలకు న్యాయం జరిగేది. ఇప్పుడు నోటీసు జారీ చేయమంటున్నారు. నోటీసు ఏమిటి? ఎవరు అంటే, సో అండ్ సో కమ్యూనిస్టు పార్టీ అంటారు. వాళ్ల వద్ద లిస్టు ఉంటుంది. ఆయన ఎగ్నెస్టుగా వేస్తాడు. ఈయన ఓటు ఇన్‌వాలిడ్ అని చెప్పడానికి, చేతులు ఎత్తుతుంటే కనిపిస్తుంది. దీనికి మళ్లీ నోటీసు ఏమిటి? కోర్టులో ఆ రకంగా జడ్జిమెంటు ఉన్నట్లు నా గమనంలో లేదు. దయచేసి ఆలోచించి, పెట్టండి. వద్దంటే మీరు ఆగరు. అన్నీ పరోక్ష ఎన్నికలు పెట్టించి, ప్రజాప్రతినిధులతో 4 సీట్లు రాబట్టే ప్రయత్నంలో బలంగా ఉన్నారు మీరు. తేడా లేదు. మళ్లీ ఒకసారి ఆలోచించండి. జడ్జిమెంటు ఆ విధంగా లేదని నేను భావిస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : మీ పెరూసల్‌కి సిద్ధంగా ఉన్నాను. మా ఉద్దేశ్యం ఏమీ లేదు. అది వచ్చింది కాబట్టి పెట్టాల్సి వచ్చింది. జడ్జిమెంటు కి అనుగుణంగా ఎమెండుమెంటు తీసుకురావడం జరిగింది. మీరు ఆమోదించాలని కోరుతున్నాను.

CHAIRMAN: The question is :

" That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2006 be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2-20, Clause 1, Enacting Formula and Long Title:**

CHAIRMAN: The question is:

" That Clauses 2-20, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and Clauses 2-20, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI J.C. DIWAKAR REDDY: Sir, I beg to move :

" That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2006 be passed.

CHAIRMAN: Motion moved. The question is :

" That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2006 be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము

## 2006, ఫిబ్రవరి 1వ తేదీన గవర్నరుగారు జారీ చేసిన 2006, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల (సవరణ) ఆర్డినెన్సు (2006/ ఆర్డినెన్సు నెం.3 )(నిరాకరించడమైనది)

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move :

" That this House disapproves the Andhra Pradesh Fire Service (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.3 of 2006) promulgated by the Governor on 1st February, 2006. "

CHAIRMAN: Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లు

## 2006, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల (సవరణ) బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం.10 )(ఆమోదించడమైనది)

SRI K. JANA REDDY: Sir, I beg to move :

" That the Andhra Pradesh Fire Service (Amendment) Bill, 2006 be taken into consideration. "

CHAIRMAN: Motion moved.

శ్రీ నోముల నర్సింహయ్య : మినిస్టరు గారి బిల్లు మాత్రం రెండు పేజీలే ఉంది. దీని సారాంశం మాత్రం చాలా పెద్దది. నేను అనేది, మీరు స్పష్టంగా చెబుతున్నారు. 15 మీటర్ల హైటు ఉన్న దానిని 18 మీటర్ల హైటు వరకూ పెంచాలని. ఈ బిల్లులో నా అనుభవంలో చూసింది, అగ్నిమాపక విభాగానికి సంబంధించి, ఈ బిల్డింగ్సు హైటుకు సంబంధించి, వెడల్పుకు సంబంధించి, అన్నిటికీ నో అబ్జెక్షను కావాలి. వారి పర్మిషను కావాలనేది నిజంగా ఇప్పుడే తెలిసింది. జానారెడ్డి గారికి బాగా తెలుసు.

అధ్యక్షా, మీరు అనుమతిస్తే చిన్న కథ చెబుతాను. ఒక ఊరిలో 3 గేదెలు ఉన్నాయట. ఒకటి రైతుది, రెండవది బ్రాహ్మణుడిది, మూడవది షావుకారుది. ఆ మూడూ దూడల్ని వదిలి అడవికి పోయాయి. పోయాక బ్రాహ్మణుడి గేదె దూడ అడిగిందట అసలు మీరింత ఆరోగ్యంగా ఎట్లా ఉన్నారని. రెండు చళ్లు ఉన్నాయి, అవి తాగి బలంగా ఉన్నాను అని ఒక దూడ అంది. షావుకారు గేదె దూడని అడిగితే, మా అమ్మకు ఒక్క చన్ను ఉంది, అది తాగి బలంగా ఉన్నాను అని అందట. రెండు చళ్లు ఉన్నది ఒకటి, ఒకటి ఉన్నది ఒకటి. అసలు చళ్లే లేవు, నాకు పాలు రావడం లేదని అందట. అంటే పాలే వదలడం లేదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : ఇది చాలా అబ్జెక్షనబుల్ సార్. అన్ పార్లమెంటరీ పదాలతో చెప్పేరు. కథ ఏం బాగా లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య : మీ ఫైర్ సర్వీసెస్ అనుమతులు ఎవరికి ఉన్నాయి? మన ఎమ్మెల్యే క్వార్టర్సు ఎన్ని అంతస్థులు ఉన్నాయి? ఇప్పుడు మీరు చెబుతున్నారు. 2001 నుంచి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో చేస్తామని చెబుతున్నారు. ఎట్లా చేస్తారు? రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అంటే, హైదరాబాదులో అన్ని బిల్డింగ్సునూ కూల్చివేస్తారా? ఇతర చోట్లా కూలగొడతారా? పెనాల్టీ వేసి రెగ్యులర్ చేస్తారా? అంటే కోర్టు అక్షింతలు వేశాక గాని మీరు స్పృహలోకి వస్తారా? మీరు వచ్చి 2 సంవత్సరాలు అయింది. జానారెడ్డి గారూ, గవర్నమెంటు కంటిన్యువస్ ప్రాసెస్. ఎవరి అవసరం వచ్చినట్లు వారు ఇచ్చుకుంటూ పోయారు. అందుకే నేను డిసెప్రూవల్ అడిగేను. ఇంకా స్పష్టత లేదు. ఫైర్ సర్వీసెస్ అనుమతి కావాలని ఎవరైనా అడిగేరా? పెద్దలు పాపం, కోనేరు రంగారావు గారి మంత్రిత్వ శాఖ మాత్రమే చూస్తోంది. అసలు మీ అనుమతి ఉండాలని చెప్పాలని మీ వద్దకు ఇప్పటి వరకూ వచ్చిన వాళ్లు ఎవరు? ఎవరూ రాలేదు. అసలు ఎవరికీ తెలియనే తెలియదు.

రా . 7 .00

ఇవన్నీ ఎందుకు ? మనం ఉంటున్న ఎంఎల్ఏ క్వార్టర్స్ ఎన్ని అంతస్థులు కట్టారు ? తిరిగి మరొకటి పెడుతున్నాము . మీరు చట్టం తీసుకుని రావడానికి ముందు ఖచ్చితంగా గట్టినమ్మకం, పట్టుదలతో ఈ చట్టం అమలు చేస్తామనే ఆలోచన రావాలి . అంటే 15 నుండి 18 మీటర్ల హైట్ 5 అంతస్థులకు అంటున్నారు . మనం ఉంటున్నవి 8 అంతస్థులు, బయట వారికి 5 ఇస్తామని అంటే వారు

పూరుకుంటారా ? ఇదేమిటి సార్ . మనకు మాత్రం వద్దు, మీ ఇల్లు కట్టుకుంటే వద్దు, కానీ దీనిని తెస్తాము అంటే ఈ బిల్‌కు సంబంధించి సింగిల్ విండో సిస్టం తెస్తారా, మునిసిపాలిటికి పోతుంది, రెండు కలిపి పర్మిషన్ చేయించాలి . దీనికి ఇక తిండి, మునిసిపాలిటీలే తింటున్నారు, మునిసిపాలిటీలలో మేయకుండా పనిచేయడు . వారు మీ వాళ్లకు కూడా తిండిపెడతారు . తరువాత స్టాఫ్ పరిస్థితి . What is your mechanism? How to verify all these things? దీని మెకానిజం ఏమిటి? మీరు మునిసిపాలిటీలలో క్లియర్‌గా దీనికి సింగిల్ విండో సిస్టం తెస్తారా ? ఏ విధంగా అనుమతి పొందాలి , హైదరాబాద్ సెంట్రల్ పరిస్థితి ఏమిటి చెప్పండి . ఆ రకంగా ఎన్ని వున్నాయి . మీ వాళ్లకు రెండుచేతులు చాలడంలేదు, పై వాళ్లకు మేపడానికి పనికివస్తుంది . దీని మెకానిజం వివరాలు ఇవ్వండి .

శ్రీ జి . దేముడు : సార్, బహుళ అంతస్థుల భవన నిర్మాణానికి సంబంధించి ఫైర్‌సర్వీసు నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇచ్చే నిబంధన సరళతరం చేయడం అనేది మంచిదే . ఈ ఫైర్ సర్వీసుకు సంబంధించి అవినీతి పరిస్థితి, డెవలప్‌మెంట్ యాక్టివిటీ చూస్తే చాలా అధ్వాన్నంగా ఉంది . నా నియోజకవర్గానికి సంబంధించి ఒక సర్వీసుస్టేషను ఇస్తున్నారు అన్నారు . నేటికీ నా నియోజకవర్గంలో ఏమీ లేదు . మొన్న ఒక గ్రామంలో 100 ఇండ్లు కాలిపోయినపుడు, నర్సీపట్నం నియోజకవర్గంలో ఉంది కానీ రిపేరులో ఉంది . మాడగుల నుండి, తూర్పు గోదావరి జిల్లా తుని నుండి ఆర్పడానికి వచ్చేప్పటికి గ్రామం మొత్తం కాలిపోయింది . నిబంధనలు ఉన్నంత మాత్రాన ఇవి యాక్చుయల్‌గా ఫీల్డ్‌లో పనిచేయడానికి ఉపయోగపడదు . తమద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఫైర్ స్టేషన్లో ఎక్కువ సిబ్బందిని పెట్టి పనిచేయించితే మంచిది . ఇవన్నీ చేసి సరైన సిబ్బంది అందుబాటులో లేకపోతే పరిస్థితి ఏమిటి ఆలోచించండి . తమద్వారా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నియోజకవర్గానికి ఒక ఫైర్‌స్టేషన్ పెట్టి సిబ్బందిని పెట్టిచేస్తే బాగుంటుందని తమద్వారా మనవిచేస్తున్నాను .

SRI AKBARUDDIN OWAISI: Chairman sir, the Hon'ble Minister for Home has introduced a Bill on Fire Services. I fail to understand two issues in the Bill brought forward by the Hon'ble Minister. It says that it shall be deemed to have come into force from 1st February, 2001. When it is going to come into force from 1st February, 2001, did the Municipal Corporations in the State agree for this? Or are they going to charge extra fee for regularization? Because we could have collected some fee for regularization.

Secondly, the Government has introduced this Bill exempting 18 metres height from obtaining No Objection Certificate by duly enhancing the limit from 15 metres to 18 metres. But according to National Building Code, it says that 15 metres height as "MSB" and over and above fire safety clearance is required. This is what the National Building Code says. But now, a Bill is introduced for exempting 18 metres height. The Hon'ble Minister for Home may reply to this.

Again, I would like to bring to the notice of this august House about the pathetic state of the Fire Department. We have so many high-rised buildings in the city. As per the norms, the following requiremments are necessary for the fire stations:

i) One fire station per 50 kms., in a village - Do we have them?
ii) One fire station per 10 kms., in a town - Do we have them?
iii) One fire station per 5 kms., in the city. - Do we have them?
iv) One fire engine should be available for every fifty thousand people.

Sir, do we abide by all these? Surprisingly, in Hyderabad City at present we have fourteen fire stations and fourteen fire engines. But as per the ratio of population and the number of available high-rised buildings in Hyderabad City, twenty more fire stations and forty more engines are required. If I am wrong, I may be corrected. Further, as per the norms fifteen numbers of staff should be available for each fire station. But what is our position?

CHAIRMAN: The discussion now is not on demands. We are discussing on a Bill.

SRI AKBARUDDIN OWAISI: I am just getting it to the notice of this august House. If I am wrong, let the Minister correct me in his reply. Since we are passing this Bill, we got to address these issues also. This is very important. In view of this exemption, who is responsible for any fire mishap? That is the reason why I am bringing it to the notice of this august House.

Sir, the total number of posts available in Fire Department in the state are only 4753 and out of which 2618 number of posts are vacant, which means that only 45% posts are filled up. In such circumstances, I fail to understand the need to give exemption. From the year 1993, no recruitment has taken place in the Fire Department. A notification was issued for 23 nos. of Fire Officers, 120 nos. of Drivers and 210 nos. of Firemen but recruitment has not taken place so far. The sanctioned posts of firemen are 170, whereas the required strength is 250 but in reality only 95 firemen are working. With such a meagre strength, how can they tackle the fire accidents?

In regard to Drivers also, only twenty Drivers are recruited and if any body goes on leave, it will pose a great difficulty. Sir, only one hydraulic fire engine is available in Secunderabad for tackling fire accidents in high-rised buildings. Further, according to the rules and regulations the speed of the fire engine has to be 100 kms., per hour but in our city the speed is only 10 kms., per hour. Sir, if any fire accident takes place in Hitech City

or in Uppal, it will take atleast one hour to reach the site. I would like to state that with this pathetic state of afffairs, the Government wants to give exemption.

The most important thing, which is needed in our Fire Service Department is that the rescue team services has to be provided with latest equipment, which at present they do not have viz., fire proof jackets, oxygen masks. Even the present staff is not given perfect training and most of them are on the verge of retirement. Lastly, the water pipeline system has to be set up on the main roads for refilling the water by the fire engines but that is not available in Hyderabad City. As per the details available with me, the total number of fire accidents happened in 2001 are 15684.

రా.7.10

The property loss was Rs. 111.8 crores. I will go to 2004-05. 16000 incidents occurred and 16339 incidents took place. The property loss was Rs. 117.34 crores and the deaths were 195. For the last ten years only one building was constructed. What action the Government is taking in respect of Fire Department?

About the school buildings you will be shocked to know. When a Committee visited and inspected it found that 20067 high rise buildings, 1561 cinema halls and 7600 school buildings did not follow the fire safety norms. Small children are there. In Chennai what happened? What action is being taken? We are introducing a Bill. But are we taking precautionary measures? I am just showing these figures and requesting the Government. I am supporting this Bill. But the question is we have to have the equipment. What are we doing to save the property? What are we doing to save the life of the people? I have so many details. For the last twenty years, in Hyderabad the Department needs to more Fire Stations, but not even a single Fire Station has been sanctioned. What I wanted to submit is that modern equipment should be purchased. Delhi has purchased. Chennai has purchased. Mumbai has purchased. When are we going to purchase? In old city we had one Fire Station at Mugalpura. It is for the whole of the Old CityMugalpura Fire Station is in my Constituency. Even that was wound up. The Members of this House would be shocked to know that 68 Assembly Constituency Headquarters in Andhra Pradesh did not have any Fire Stations. If I am wrong, I may be corrected.

Thank you.

శ్రీ ఇ.రాజేందర్ : అధ్యక్షా, ప్రమాదాలు జరిగినపుడు హ్యూమన్ లాస్ లేకుండా నిబంధనలు చేస్తున్నాము, దీనిని స్వాగతిస్తున్నాము. కాని నిబంధనలు ఎక్కువైపోయి, కన్‌స్ట్రక్షన్స్ చేసుకునే వారిని డిపార్ట్‌మెంట్ వారు వేధిస్తారు కాబట్టి ఇన్ని డిపార్ట్‌మెంట్లు తిరగకుండా సింగిల్ విండో సిస్టమ్ ద్వారా ఒకటే చోట పర్మిషన్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

అట్లాగే, ప్రభుత్వ పరంగా నిర్వహించే, పబ్లిక్ ఎక్కువ వుండే పాఠశాలలు, కళాశాలలు వుండే చోట్ల, జనాభా ఎక్కువగా వుండే సినిమా థియేటర్లు వంటి రద్దీ గల ప్రదేశాలలో ప్రమాదాలు జరిగితే లాస్ ఎక్కువగా వుంటుంది కాబట్టి అక్కడ నిబంధనలకు విరుద్ధంగా వుండే చోట్ల చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నాను. చివరిగా ఒక మాట, వాస్తవంగా ప్రమాదాలు జరిగిన తరువాత చాలా నెమ్మదిగా ఫైర్ ఇంజన్ అక్కడకు

చేరుకుంటుంది. మంత్రి గారిని అడిగితే ఒక్క రూపాయి కూడా బడ్జెట్ లేదని అంటారు. మరి మనం నిబంధనలు పెట్టేటపుడు సర్వీసును గురించి పట్టించుకోకపోతే ప్రజలు నవ్వుకునే అవకాశం వుంటుంది కాబట్టి మంత్రి గారు వాటి మీద శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి : సర్, ఈ రోజు 15 నుంచి 18 మీటర్ల వరకూ బిల్డింగుల ఎత్తుకు సంబంధించి ఎన్.ఒ.సి. తీసుకోచ్చునని మనం చట్టాన్ని మార్చుకుంటున్నాము. ఇటీవల హైదరాబాదులోని కోటీలో పుష్పాంజలి కాంప్లెక్స్‌లో ఉదయం 6.30 గంటలకు అగ్ని ప్రమాదం జరిగితే సాయంత్రం 3 గంటల వరకూ అవి కంట్రోల్ కాలేదు. శాసన సభ్యులమూ, పార్లమెంట్ సభ్యులమూ అందరమూ అక్కడే వున్నాము. అక్కడే పోల్ మీద ఒక పొలిటికల్ పార్టీ జండా వుంటే, ఆ కర్రను తీసుకుని ఫైర్‌మెన్ ఆ షట్టర్‌ను కొట్టాడు. మన ఫైర్ డిపార్ట్‌మెంట్ ఏ విధంగా పని చేస్తోందనేని మనకు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది ఆ సంఘటనతో. హైకోర్టు కూడా సుమోటోగా తీసుకుని మన ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది.

హైదరాబాదులో మల్టీ స్టోరీడ్ కాంప్లెక్స్‌లు విపరీతంగా వస్తున్నాయి. అనేకమైన బిల్డింగ్‌లు వస్తున్నాయి కాబట్టి, ఫైర్ డిపార్ట్‌మెంట్‌ను ఆధునికీకరించాలి కాని మనం ఈ విధంగా ఎగ్జెంప్షన్స్ ఇచ్చుకుంటూ పోతే చేతులు ఎత్తేస్తున్నామన్నట్లుగా వుంది.

నేను ఎవరినీ విమర్శించడం లేదు. గవర్నమెంట్ బిల్డింగ్స్ మనకు చాలా వున్నాయి. కాని ఫైర్ డిపార్ట్‌మెంట్ పర్మిషన్ లేకుండా వున్నాయి. అనేకమైన బిల్డింగులు -- డి.జి.పి. ఆఫీసు, పోలీసు కమీషనర్ బిల్డింగ్, ఓల్డ్ ఎం.ఎల్.ఎ. క్వార్టర్సు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీసు -- ఇటువంటివి చాలా వున్నాయి. పెద్ద పెద్ద బిల్డింగుల విషయంలో మన దేశంలోని మిగతా రాష్ట్రాలలో ఏ విధంగా పర్మిషన్లు తీసుకుంటున్నారో, మన హైదరాబాదు రాష్ట్రంలో కూడా ఆ విధంగా పర్మిషన్లు తీసుకోకపోవడం వల్ల ప్రమాదాలు జరిగినపుడు చాలా ఇబ్బందులు పడుతున్నాము.

( మైక్ కట్ చేయబడింది )

శ్రీ కె.రాములు : అధ్యక్షా, జానారెడ్డి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను స్వాగతిస్తున్నాను. నేను ఒకసారి డి.జి. ఆఫీసుకు వెళ్లి, ఆయనతో మాట్లాడుతూ వున్నాను. ఆయన మాట్లాడుతూ చెప్పారు. ఒకసారి సిద్ధిపేటలో వున్న ఫైర్ ఆఫీసర్, అక్కడ ఫైర్ యాక్సిడెంట్ జరిగిందని చెబితే, ఆయన తన పెళ్లాన్ని పెట్రోల్ బంక్‌లో కూర్చోబెట్టి వెళ్లాడు. ఇదేమని అడిగితే, అవును, మాకు పెట్రోల్ పోయించేందుకు ఒక్క రూపాయి లేదు, మీరు వెళ్లి జానారెడ్డి గారికి, రోశయ్య గారికీ చెప్పమని చెప్పారు. అందుకని ఎక్కడెక్కడ ఏ నియోజక వర్గాలలో ఫైర్ స్టేషన్లు లేవో, అక్కడ ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని, ఫండ్స్ ఏర్పాటు చేయమని చెప్పి మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ బిల్లు మీద మాట్లాడుతూ, మొత్తం ఫైర్ సర్వీసు డిపార్ట్ మెంట్ గురించే మాట్లాడేసారు, డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం లేక. ఇక రెండోది మన మిత్రుడు అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ, ఫైర్ డిపార్ట్‌మెంట్ మీద ఫైర్ అయిపోయాడు. ఆయన చెప్పింది వాస్తవం. డిపార్ట్‌మెంట్‌లో కొంత సిబ్బంది తక్కువగా వున్నారు. రిక్రూట్‌మెంట్ ఆలస్యమైంది. వాటిని భర్తీ చేయడానికి

ప్రభుత్వం కొన్ని నిర్ణయాలను తీసుకున్నది. నా దగ్గర రెడీగా ఫిగర్స్ లేవు కాని, ఈ సంవత్సరం రిక్రూట్‌మెంట్ చేయడానికి ప్రాసెస్ జరుగుతుంది.

ఫైర్‌మెన్ కొంత మంది లేని మాట వాస్తవమే. ఫైర్‌మెన్ లేనందుకు గాను, దానికి ప్రత్యామ్నాయంగా హోమ్ గార్డ్‌లను 500 మందిని వారికి ఎలాట్ చేసాము. ఆ విధంగా అక్కడ వున్న సిబ్బంది కొరతను అధిగమించడానికి డిపార్ట్‌మెంట్ పరంగా ప్రయత్నిస్తున్నాము. నార్మ్స్ ప్రకారంగా 10 కిలో మీటర్లకు, 5 కిలో మీటర్లకూ ఒక ఫైర్ స్టేషన్ వుండాల్సినవి లేని మాట వాస్తవం. 68 నియోజక వర్గాలలో ఫైర్ స్టేషన్లు లేని మాట కూడా వాస్తవం. అందువల్ల అన్ని ప్రమాణాలకూ అనుగుణంగా, అన్ని నియోజక వర్గాలలో ఫైర్ స్టేషన్లు వుండే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. అది అంచెలంచెలుగా చేసుకోడానికి ఏర్పాటు చేస్తాము.
రా. 7.20

అంచెలంచెలుగా తీసుకోవడానికి ఏర్పాటు చేస్తాము. అయినా, ఈ బిల్లుకు ఈవిషయాలన్నింటికి కాస్త సంభంధం లేదు కానీ, అయినా సభ్యులు ఫైర్ సర్వీసెస్ సేవలలో కావలసిన అవసరాలు, అవసరంలేని విషయాన్ని సభ దృష్టికి తేవడం జరిగింది. అందుకు సంతోషిస్తున్నాను, స్వాగతిస్తున్నాను. ఈ బిల్లుయెక్క స్పిరిట్ అవసరాన్ని ఒకటే గమనించాలి. నోముల నర్సింహయ్యగారు ఈ బిల్లు కొత్తగా తెస్తున్నట్లు , ఈ బిల్లు ద్వారా కొంత మందికి వెసులుబాటే కానీ ఇబ్బంది కలుగచేస్తుందనే విధంగా ఇది లేదు. అక్బరుద్దీన్‌గారు చెప్పినట్లు 2001 నుండి పర్మిషన్ ఇస్తె రెగ్యులరైజ్ చేసి దానిలో ఫీజ్ ఏదన్నా తీసుకుంటారా అన్నారు. అటువంటిది ఏమీ లేదు. వారి సూచనని దృష్టిలో పెట్టుకుంటాము.

SRI AKBARUDDIN OWAISI: We should collect and give money to the Fire Service Department. That is better.

శ్రీ కె. జానారెడ్డి: ఆ సూచనను దృష్టిలో ఉంచుకుంటాము. బిల్లు మీద ఆమోదించి మద్దతు తెలపాలని కోరుతున్నాను. నన్ను ఎన్‌లైటెన్ చేయడానికి ప్రయత్నించారు. మీకు ఒక శుభవార్త చెబుతాను. ఈ మధ్యనే, నెల రోజుల క్రితం రాజేంద్రనగర్‌లో ఫైర్ స్టేషన్ మంజూరు చేశాము. నిన్న సాయంత్రం రు.7.28 కోట్లతో అధునాతన ఎక్విప్‌మెంట్ 54 మీటర్స్ ఎత్తు మీద ఫైట్ చేయడానికి ఫైర్ స్టేషన్‌ని మంజూరు చేశాము. గచ్చిబౌలిలో శాంక్షన్ చేశాము. ఇది సైబరాబాద్ కార్పొరేషన్‌లో పని చేస్తుంది. ఐదారు ఫైర్ స్టేషన్స్‌కి సమానంగా ఉంటుంది. హైదరాబాద్‌లో జరిగే ప్రమాదాలు కూడా నివారించేందుకు మున్సిపల్ కార్పొరేషన్‌తో కొంత షేర్ చేసుకొని ఇతర కొన్ని పద్ధతులతో ప్రయత్నం చేస్తున్నాము. దీని ముఖ్యోద్దేశం హైరైజ్ డెఫినిషన్ 15 మీటర్లు డెఫినిషన్. 1999లోఫైర్ సర్వీసెస్ ఆక్ట్ తయారుచేసినప్పుడు 15 మీటర్స్ హైరైజ్ బిల్డింగ్‌గా నమోదు అయింది. 1998లో మున్సిపల్ డిపార్ట్‌మెంట్ హైరైజ్ బిల్డింగ్ డెఫినిషన్ 18 మీటర్స్‌గా చెప్పింది. 18 మీటర్స్‌గా వారు పర్మిషన్ ఇస్తూ పోయారు. 15 మీటర్స్ ఇప్పుడు ఉంది. రేపు ఎప్పుడైనా 18 మీటర్స్ హైరైజ్ బిల్డింగ్ మున్సిపల్ పర్మిషన్ ఇచ్చింది. 15 మీటర్స్ ఉంటే హైరైజ్ బిల్డింగ్ అనుమతించడానికి వీలులేదని అందరికి నోటీసు ఇస్తే ఇంత మంది ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ఇక్కడ ఫైర్ సర్వీస్‌కి మున్సిపల్‌కి సమన్వయ లోపం జరిగింది. దీనిని సరిచేయడానికి హైరైజ్ బిల్డింగ్ ఇక్కడ కూడా ఫైర్ సర్వీస్‌లో 18 మీటర్స్ వరకూ నో అబ్జక్షన్ సర్టిఫికేట్ అవసరం లేదు. ఇంతకుముందు 15 మీటర్స్ వరకూ అవసరం లేదు. ఇప్పుడు 18 మీటర్స్ వరకూ

అవసరం లేదుఅని మాత్రమే సవరణ. దీని వల్ల ఇప్పుడు నిర్మాణం చేసిన వారికి ఇబ్బంది తొలుగుతుంది. రెండు డిపార్ట్‌మెంట్స్‌లో ఉన్న కొంత బేధం, సమన్వయం అవుతుందనే విషయం మాత్రమే. ఇంకా విపులంగా చెప్పలేను. ప్రయత్నం చేసినా, ఇటు సభ్యులందరూ చాలా ఇబ్బండి పడే పరిస్థితి ఉంది. వారందరిని ఇబ్బంది పెట్టలేక, నా శాఖ మీద, మా మీద విశ్వాసం ఉంచి చేయమంటున్నాను. ఇది ప్రజా ఉపయోగం అయిందితప్ప, ప్రజలకు వ్యతిరేకం కాదు. ప్రయోజనం చేకూరేది. ఇబ్బంది పడేటట్లు లేదని తెలియచేస్తున్నాను. మెటపల్లి విషయం గురించి గౌరవ సభ్యులు రాములుగారు చెప్పారు. వారు చెప్పిన విషయాన్ని పరిశీలనలో ఉంచుకుంటామని తెలియచేస్తున్నాను. ఏది ఏమైనా ఫైర్ సర్వీసెస్‌కి బడ్జట్‌ని వచ్చేసారికి పెంచి సర్వీస్ స్టేషన్స్‌కి కొంత ఇచ్చి, అవసరమైన సేవలకు ప్రమాదం నుండి ప్రజలను రక్షించడానికి కృషి చేస్తుందని సభ్యులకు హామీ ఇస్తూ, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: బిల్లుకు సంబంధించి మా లీడర్ మాట్లాడారు.రాష్ట్రంలో 20 వరకూ ఫైర్ స్టేషన్స్ మంజూరు అయ్యాయి. ఎప్పటిలోగా వస్తాయి. ఎందుకంటే వేసవి ఎండలు మండుతున్నాయి. తరచూ అక్రమాలు జరుగుతున్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్య: అడవుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. అడవి కాలిపోతుంది.

శ్రీ కె. జానారెడ్డి: సున్నం రాజయ్యగారు మాట్లాడిన విషయం అర్థమయింది. శాంక్షన్ అయిన 20, 22 ఫైర్ స్టేషన్స్‌లో సభ్యుల నియోజకవర్గంలో కూడా శాంక్షన్ అయింది. వారి ఆందోళన ఏమంటే, ఎప్పుడు పూర్తి చేస్తారని అన్నారు. ప్రభుత్వ పరిశీలనలో ఉంది. సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తాము.

CHAIRMAN: Now the question is:

"That this House disapproves the Andhra Pradesh Fire Service (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.3 of 2006) promulgated by the Governor on 1st February, 2006."

(PAUSE)

The Motion was negatived and the Statutory Resolution was lost.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Fire Service (Amendment) Bill, 2006 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSE 2

SRI K. JANA REDDY: Sir, I beg to move:-

"That in clause 2(ii) for the words "the National Building Code of India, 2005" substitute "the National Building Code of India as amended from time to time."

CHAIRMAN: Amendment moved. The question is:-

"That in clause 2(ii) for the words "the National Building Code of India, 2005" substitute "the National Building Code of India as amended from time to time."

(PAUSE)

The Motion was adopted and the Amendment was carried.

CHAIRMAN: The question is:-

"That Clause 2, as amended, do stand part of the Bill.

(PAUSE)

The Motion was adopted and the Clause 2 as amended was added to the Bill.

CLAUSE 3

SRI K. JANA REDDY: Sir, I beg to move:-

"That in Clause 3 (ii) for the words "the National Building Code of India, 2005" substitute "the National Building Code of India as amended from time to time."

CHAIRMAN: Amendment moved. The question is:-

"That in Clause 3 (ii) for the words "the National Building Code of India, 2005" substitute "the National Building Code of India as amended from time to time."

(PAUSE)

The Motion was adopted and the Amendment was carried.

CHAIRMAN: The question is:-

"That Clause 3, as amended, do stand part of the Bill.

(PAUSE)

The Motion was adopted and the Clause 3 as amended was added to the Bill.

CLAUSE 4, CLAUSE 1 ENACTING FORMULA AND LONG TITLE

CHAIRMAN: The question is:

"That Clause 4, Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and the Clause 4, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. JANA REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Fire Service (Amendment) Bill, 2006 be passed."

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Fire Service (Amendment) Bill, 2006 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇప్పుడు 7.30 అయింది. మాకు అభ్యంతరం లేదు. రాత్రి 12 గంటల వరకూ అయినా ఫరవాలేదు. పెద్దలు రోశయ్యగారు ఒకసారి ఆలోచించాలి.

ఛైర్మన్ః చిన్న చిన్న బిల్లులు.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమిటంటే, 27న సప్లిమెంటరీ డిమాండ్స్ మిగతా బిజినెస్ ఉంది. 28న అప్రాప్రియేషన్ బిల్లు డిస్కషన్‌కి ఉంది. ప్రభుత్వ బిల్స్ చిన్న చిన్నవి ఉన్నాని, ఈరోజు అజెండాలో ఉన్నంతవరకూ పూర్తి చేసుకుంటే, దీని మీద చర్చ అవసరం లేదు, సింపుల్‌గా ఆర్డినెన్స్ రీప్లేస్‌మెంట్ చేసెవి తప్ప కొత్త బిల్లు కాదు. ఒక అరగంట ఓపికతో చేసుకుంటే మూడు బిల్లులు పూర్తి చేస్తే అజెండా పూర్తవుతుంది. 27, 28 ఫ్రీ టైమ్ అది డిస్కషన్‌కి ఉంటుంది.

రా. 7.30

శ్రీ నోముల నర్శింహయ్య :- రోశయ్య గారు గమనించాలి. ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి సంబంధించి, ఆప్కాబ్‌కి సంబంధించిట బిల్స్‌పై సవివరంగా చర్చించాల్సి ఉంది. ఇప్పుడే అన్ని బిల్స్ తీసుకొందామంటే ఎట్లా.

ఛైర్మన్ :- ఇవి చిన్న బిల్లులు వీటిని కంప్లీట్ చేద్దాము.

## చట్టబద్ద తీర్మానము

## 2006 జనవరి 20వ తీదీన గవర్నరు గారు జారీ చేసిన 2006, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) ఆర్డినెన్సు (2006, ఆర్డినెన్సు నెం. 1) (నిరాకరించబడినది)

SRI NOMULA NARASIMHAIAH : Mr. Chairman, Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Rural Electric Cooperative Societies Temporary Provision) (Amendment) Ordinance 2006 (A.P. Ordinance No. 1 of 2006) promulgated by the Governor on 20th January, 2006"

## ప్రభుత్వ బిల్లులు

## 2006, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) బిల్లు (2006/ఎల్.ఎ.బిల్లు నెం.3 )(ఆమోదించడమైనది)

SRI KANNA LAXMINARAYANA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2006 (L.A.Bill No. 3 of 2006) be taken into consideration".

CHAIRMAN: Motion moved. Now, the salient feature of the Bill.

SRI KANNA LAXMINARAYANA: అధ్యక్షా, 2004 మార్చి 31తో ఈ పర్సన్ ఇన్‌ఛార్జీల పదవీ కాలం అయిపోయింది. ఆ సమయంలో శాసనసభ ఎన్నికలు ఉండేవి. కాబట్టి, పర్సన్ ఇన్‌ఛార్జీల పదవీ కాలాన్ని ఎక్స్‌టెండ్ చేయలేదు. ఇది అప్పటి నుండి ల్యాప్స్ అయింది. ఈ బిల్ కేవలం పర్సన్ ఇన్‌ఛార్జీల పదవి కాలం ఎక్స్‌టెన్షన్‌కి సంబంధించింది. కాబట్టి, దీనిపై చర్చ లేకుండా ఆమోదించవచ్చు. మొత్తం 9 రెస్కోలకు గాను 5 ట్రాన్స్‌కోలో మెర్జ్ అయిపోయాయి. మిగిలిన నాలుగింటి విషయం 'పెంబ్' పర్స్యూ చేస్తున్నది. అక్కడ డిస్కషన్ జరుగుతోంది. ఈ స్టేజ్‌లో వీటికి ఎన్నికలు పెడితే 'పెంబ్' ఏ నిర్ణయం తీసుకోడానికి అవకాశం ఉండదనే ఉద్దేశ్యంతో, పర్సన్ ఇన్‌ఛార్జీల పదవి కాలం ఎక్స్‌టెండ్ చేయాలని అనుకొన్నాం. ఇది తప్ప మరో మార్గం లేదు. ఇప్పుడు ఎన్నికలు పెట్టేకన్నా, 'పెంబ్' ఫైనల్ డెసిషన్ తీసుకొనే వరకు, ఈ పర్సన్ ఇన్‌ఛార్జీల పిరియడ్‌ని ఎక్స్‌టెన్షన్ చేయడం కోసం ఈ బిల్‌ని తెస్తున్నాము. ఈ బిల్‌ని సభ పాస్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ :- అధ్యక్షా, 9 రెస్కోలు ఉన్నాయి. అందు 5 ట్రాన్స్‌కోలో మెర్జ్ అయిపోయాయి. మిగిలిన నాలుగింటిని ఎందుకు మెర్జ్ చేయలేదో చెప్పడం లేదు. 5 నష్టాల్లో ఉన్నాయి కాబట్టి మెర్జ్ చేశామని ఆ రోజుచెప్పారు. ఈ నాలుగింటికి ఎన్నికలు జరిపి, ప్రజాస్వామ్య పద్ధతిలో చేస్తారా అంటే చేయలేదు. మీరు అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండు సంవత్సరాలైనది. పర్సన్ ఇన్‌ఛార్జీల ఎక్స్‌టెన్షన్ కోసం మీరు బిల్ రూపంలో అడుగుతున్నారు. మేము ఈ బిల్‌ని ఎందుకు వ్యతిరేకిస్తున్నామంటే, ఈ ఎలక్ట్రిసిటీ రిఫామ్స్‌ని 1998 బిల్‌ని వ్యతిరేకించాం. మీరేమి చెపుతున్నారంటే, ఆంధ్ర ప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్కరణ చట్టము, 1998ని అమలులోకి తెచ్చి, విద్యుచ్ఛక్తి సంస్కరణలు ఇంకా రూపొందించే దశలోనే ఉన్నాయి, విద్యుచ్ఛక్తి రంగంలో సంస్కరణలకు మరికొంత సమయం పట్టవచ్చును, అట్టి సంస్కరణలు పూర్తిగా రూపొందించిన తరువాతే, గ్రామీణ విద్యుత్

సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని భావించబడింది అన్నారు. మేము ఈ రిఫామ్స్‌కి వ్యతిరేకమా. ఆ రిఫామ్స్ కోసం బలపరిచే ప్రశ్న రాదు. కాబట్టి మేము దీన్ని వ్యతిరేకిస్తున్నాము. ఈ రెస్కోల ను ఆనాడు ఎందుకు ఏర్పాటు చేశారో నాకు అర్థం కావడం లేదు. దీని వల్ల ట్రాన్స్‌కోకు నష్టం వస్తోంది. వీరు ట్రాన్స్‌కో నుండి తక్కువ ధరకు విద్యుత్‌ని తీసుకొని, కన్స్యూమర్స్‌కి బయట డిస్కామ్స్ ఏ రేటు ఇస్తున్నాయో అదే రేటుకి వీరు ఇస్తున్నారు. కన్జ్యూమర్ మామూల ఛార్జీ పే చేస్తున్నారు. కానదీ దీని వల్ల ట్రాన్స్‌కో నష్టపోతోంది. ఈ ఎలక్ట్రిసిటీ రిఫామ్స్ వల్ల ట్రాన్స్‌కో, డిస్కమ్‌లు నష్టపోకుండా కాపాడాలన్న చిత్తశుద్ధి మీకు ఉంటే ఈ రెస్కోలను మెర్జ్ చేసి ఉండాల్సింది. ఆ రకంగా మీరు మెర్జ్ చేయలేదు. దీని వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదు.

( గౌరవ సభ్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

అధ్యక్షా, ఈ రెస్కో లను మెర్జ్ చేసినప్పుడు, ఉద్యోగస్థులను తీసుకొన్నారు. చాలా సంతోషం. కానీ వారికి ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడం లేదు. ఈనాడు మిగిలిన ఈ నాలుగు రెస్కోలను డిస్కామ్స్‌లో మీరు మెర్జ్ చేయండి. అప్పుడు యూనిఫార్మిటి వస్తుంది. దీంట్లో వర్కర్స్‌కి బెనిఫిట్ రావడం లేదు. కేవలం మీ పర్సన్ ఇన్‌ఛార్జీలు, మీ నామినేటెడ్ మెంబర్స్ ఎంజాయిమెంట్‌కి ఇది ఉపయోగపడుతుంది. కాబట్టి, మేము ఈ బిల్‌ని అనవసరమైందిగా భావిస్తున్నాము. రెస్కోలను రద్దు చేసి మెర్జ్ చేశాయాలని కోరుతున్నాము.

శ్రీ జి. దేముడు :- అధ్యక్షా, విద్యుత్ సంస్కరణల్లో భాగంగా, ప్రభుత్వం గ్రామీణ విద్యుత్ సహకార సంఘలకు 2004 మార్చి 31లోపు ఎన్నికలు జరిపి వాటిని ప్రజాస్వామ్య పద్ధతిలో నడిపించాల్సి ఉంది. వేరు, వేరు కారణాల వల్ల ఎన్నికలు జరపలేదు. వాయిదా వేస్తూ వచ్చారు. ప్రభుత్వం చేయాలని అనుకొంటే ఎప్పుడైనా చేసేస్తుంది. మరి ఎందుకు ఆలస్యం చేస్తోందో అర్థం కావడం లేదు. 1998 నుండి ఎన్నో ప్రధాన నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వం అమలు చేస్తున్నది. గ్రామీణ విధ్యుత్ సహకార సంఘాల విషయంలో చిన్న చూపు చూపిస్తున్నది. ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా పర్సన్ ఇన్‌ఛార్జీల కాల పరిమితిని 2007 వరకు పొడిగించినప్పటికీ, త్వరలో ఎన్నికలు జరిపించి ఈ పర్సన్ ఇన్‌ఛార్జీల నుండి ఇన్‌ఛార్జీ బాధ్యతలను తప్పించి ఎన్నిక కాబడిన సంఘాల ద్వారా నడిపించాలని మా పార్టీ తరఫున నేను కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ :- అధ్యక్షా, గఫూర్ గారు చెప్పిన విషయాన్నే ప్రభుత్వం కూడా ఆలోచిస్తోంది. ఈ విషయాన్ని సెంబెక్‌కి రెఫర్ చేశాము. ఈ బిల్ విషయంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల వారి అభిప్రాయలు కాంట్రాడిక్టరీగా ఉన్నాయి. ఈ విషయంలో 31 మార్చ్ 2004కి సమయం అయిపోయింది. మళ్లీ ఎక్స్‌టెన్డ్ చేయాల్సిన అవసరం ఉంది. అమెండ్‌మెంట్ ఈ సభకి రావడం జరిగింది. దయచేసి, దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Rural Electric Cooperative Societies Temporary Provision) (Amendment) Ordinance 2006 (A.P. Ordinance No. 1 of 2006) promulgated by the Governor on 20th January, 2006"

(Pause)

Motion was adopted and the Statutory Resolution was lost.

The question is:

"That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2006 (L.A.Bill No. 3 of 2006) be considered"

(Pause)

Motion was adopted and the Bill was considered.

**CLAUSES**

CHAIRMAN: The question is that Clause 2, Clause 3 and Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

Motion was adopted and the Clauses 2, 3, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KANNA LAXMINARAYANA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2006 (L.A.Bill No. 3 of 2006) be passed"

CHAIRMAN: Motion moved. Now the question is

"that the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2006 (L.A.Bill No. 3 of 2006) be passed"

(Pause)

Motion was adopted and the Bill was passed.

రా. 7.40

## 2006, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు (2006, ఎల్.ఎ.బిల్లు నెం. 7) (ఆమోదించబడినది)

SRI PINNAMANENI VENKATESHWARA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2006 be take into consideration"

CHAIRMAN: Motion moved. Now the salient features of the Bill.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు. ఎకడమిక్ డెవలెప్‌మెంటుకు యూనివర్సిటీలపై బర్డెను తగ్గించడం కోసం హై పవర్ కమిటీ ఒకటి వేయడం జరిగింది. దాని రెకమెండేషన్ ప్రకారం 3 రీజనల్ యూనివర్సిటీలను పెడితే బాగుంటుందని, మూడు రీజనల్ యూనివర్సిటీలను పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానికి అనుగుణంగా మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్‌లలో " తెలంగాణా యూనివర్సిటీ " పేరుతో నిజామా బాద్ దగ్గర ఒక యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని, అలాగే ఈస్టు

గోదావరి, వెస్టు గోదావరి జిల్లాలలో ''ఆది కవి నన్నయ్య '' పేరుతో రాజమండ్రిలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని , '' యోగి వేమన '' పేరుతో రాయలసీమలో కడప కేంద్రంగా ఒక యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం as it is ఉన్న యూనివర్శిటీల బర్డెనును తగ్గించేందుకు, ఉన్న ఎకడమిక్ యాక్టివిటీస్‌ను పెంచేందుకు ఈ బిల్లును చేయడం జరిగింది. కాబట్టి దీనికి సభ్యులందరూ ఆమోదం తెలుపవలసిందిగా కోరుతున్నాను. కాబట్టి దీనికి పెద్ద డిస్కషన్ అవసరం లేదు. ఉపయోగపడే యూనివర్శిటీలు ఈ మూడు యూనివర్సిటీలు. ఇవి మూడు ప్రాంతాలలోఉన్నాయి కాబట్టి దీని పైన చర్చ అవసరం లేదని నేను అభిప్రాయపడుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, బిల్లు చాలా చిన్నదే. ఈ ఇంట్రడక్షన్‌ను కూడా మేము ఏమీ వ్యతిరేకించడం లేదు. కాని ఒకొటి నిజం . నేను ఇంతకు ముందే చెప్పాను. ఇప్పుడూ చెబుతున్నాను. రీజినల్‌గా 3 యూనివర్శిటీలు ఇస్తున్నారు. ఇప్పటి వరకూ ఎక్కడెక్కడ ఎన్ని యూనివర్శిటీలు ఉన్నాయి? అసలు వారు చెప్పిన ప్రాంతీయ అసమానతలు రూపుమాపడానికిగాను ఈ విషయంలో ఇంకా మనం ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ ప్రాంతీయ అసమానతలను పెంచే విధంగా ఇవి ఉన్నాయి. మీరు ఈ విధంగా చేయడం వల్ల అవి ఏ విధంగా తగ్గుతాయి? ఇపుడు ఎక్కువ యూనివర్సిటీలు ఉన్న చోట్ల మళ్లీ యూనివర్సిటీ పెట్టారు. అసలే లేని చోట కూడా ఇచ్చారు. మరి అలాంటప్పుడు ఈ అసమానతలు ఎలా తగ్గుతాయి? ఎక్కడైతే తెలంగాణా ప్రాంతంలో తక్కువగా ఉన్నచోట్ల ఇచ్చారు. రాయలసీమ ప్రాంతంలో ఇచ్చారు. ఎక్కువగా ఉన్న ఆంధ్రలో ఇచ్చారు. కాబట్టి దీనిని గురించి ఆలోచించుకోండి. ఒకటిక్కడ, ఒకటక్కడ. అదెలా కరెక్టు? మీరు చేసింది ఏ ప్రాతిపదిక మీద? అది కరెక్టు గా లేదు. తెలంగాణాకు సంబంధించి అసలు విద్యలో వెనుకబాటు తనం ఉంది. అది రాయలసీమ, ఉత్తరాంధ్రలో వీటికి సంబంధించి ఏ పద్ధతిలో ఇచ్చారో ఒకసారి ఆలోచించుకోండి. నేను అనేది, మీరు చేసింది . ఇది సరిగా లేదని. మూడు నాలుగు అంశాలు చెబుతాను. ఇక్కడ ఉన్న తెలంగాణా కాకతీయ యూనివర్సిటీలో నాన్ టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించి, కనీసం టైము స్కేలు కూడా ఇవ్వడం లేదు. ఇక్కడ ఉన్న యూనివర్సిటీకి సంబంధించి బిల్లు రూల్సు బుక్ చూసి చెప్పండి. అధ్యక్షుల వారు చూసి చెబుతారు. ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి, ఇప్పటికీ తాత్కాలికంగా పని చేస్తున్న వారున్నారు. కాకతీయలో పరిస్థితి అదే. కృష్ణ దేవరాయ యూనివర్సిటీ సమస్యకి నాన్ టీచింగ్ స్టాఫ్‌కు మంజూరు చేశారు. కాకతీయకు చేయలేదు. ఇదేమి అన్యాయం? మీరు చెబుతున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీలో డెయిలీ వేజ్‌లో 20 సంవత్సరాలుగా పని చేస్తున్నవారు ఉన్నారు. మరి వారందరికీ ఏమి కమిట్‌మెంటు ఉంటుంది? మీరు యూనివర్సిటీలు ఇవ్వండి. మొదటి దానికి మోక్షం లేదు. రెండవ దానిని స్వర్గానికి తీసుకుపోవడం ఎలా సాధ్యం అవుతుంది? ఎలా చేస్తారో చెప్పండి? మీరు యూనివర్సిటీలు పెట్టుకోండి. అలా పెడితే గొప్పతనం అవుతుందా? మంచి పని చేస్తున్నా కనీసం వాళ్లకు ఆన్సరబిలిటీ, అకౌంటబిలిటీ లేకుండా పోతోంది. టీచింగ్ స్టాఫ్ గాని, నాన్ టీచింగ్ స్టాఫ్ గాని వారి గురించి ఆలోచించాలి. ఇప్పుడున్న పరిస్థితులలో మీరు చేస్తున్నారు. అది గొప్ప అవసరమే. అది గొప్ప అంశమే. మొక్కే వాళ్లు ఎవరైనా ఉంటే లోపల దేవుడు. ఈ రోజు దేవుడు లేకుండా, స్టాఫ్ లేకుండా, బోధన లేకుండా సరైన స్టాండర్డు లేకుండా ఏ విధంగా ఇది ఉపయోగపడుతుంది? దానిని ఆలోచించండి. ఈ విధంగా చేయడం సరైన పద్ధతిగా లేదు.

ఇప్పుడు ఉన్న యూనివర్సిటీలకు సంబంధించి, అనేక రకాల అభద్రతా భావం ఉంది. అక్కడ ఉన్నటువంటి కనీస విధానాలు అమలు కాకుండా అనేక రకాల సమస్యలతో అవి కొనసాగుతున్నాయి.

నియంతలను పెట్టి, యూనివర్సిటీలు చూస్తున్నారు. అందువల్ల నేను మిమ్మల్ని కోరేది, కనీసం ఈ విషయాలను ఆలోచించి, వాళ్లకు ఉండే సమస్యలను పరిష్కరించి, వాళ్ల విద్యకు సంబంధించి అక్కడ ఉస్మానియాలో డబ్బులు ఉన్నాయి. మీరు పర్మిషను ఇవ్వకుండా దాచిపెట్టుకుంటున్నారు. అందుచేత అటువైపు నుంచి ఆలోచించి, మీరు వైస్ ఛాన్సలర్, గౌరవ ప్రదమైన పదవిలో ఉన్న వారిని పిలిచి ఈ సమస్యలను సార్టవుట్ చేయాలని కోరుతున్నాను.

నేను అనేది, మంత్రి గారు ఏమైనా అలా చేస్తారా? ఉన్న యూనివర్సిటీలను సరిచేయడానికి , కొత్తవి పెట్టడం కోసం ఏ విధంగా చేస్తారు? ఉన్నవాటికి సరైన విధంగా అంటే నేను ఇంతకు ముందు చెప్పిన విధంగా లేకుండా కొత్త వాటిని పెట్టి ఏవిధంగా చేస్తారని అడుగుతున్నాను. మీకు ప్రాధాన్యతా క్రమం లేకుండా ఉంది. దానిని ఆలోచించండి. మరి రోశయ్య గారు వెళ్లిపోయారు. హౌస్ బిజినెస్, గవర్నమెంట్ బిజినెస్ ఈ విధంగా అణగబెట్టి పని చేసుకుంటున్నారు. ప్రజా సమస్యలు అయితే మీకు పట్టవు. ఈ యూనివర్శిటీలకు సంబంధించినటువంటి అంశాలు ఆలోచించి ఏ విధంగా న్యాయం చేస్తారో తెలియజేయమని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి మా పార్టీ స్వాగతిస్తున్నది. వాస్తవానికి రీజనల్‌గా తెలంగాణా, రాయలసీమ లకు యూనివర్శిటీలను ఇవ్వడం సరైన పద్ధతే . అయినా వెనుకబడి ఉన్నది వాస్తవానికి తెలంగాణా రీజన్. దీనికి ఇంకా అధిక మొత్తంలో ఎక్కువ సంఖ్యలో యూనివర్శిటీలను ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా 100 కళాశాలలు ఉన్న చోట ఒక యూనివర్శిటీ ఉండాలి. దానికి అనుగుణంగా రాబోయే రోజులలో ఎక్కడైతే 100 కాలేజీలు ఉన్నాయో వాటిని పరిగణనలోకి తీసుకుని అక్కడ యూనివర్శిటీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా యూనివర్శిటీలు ఇస్తున్నామన్న జిఓలు ఇచ్చారు. అయితే అక్కడ సరైన సిబ్బంది, సరైన వాతావరణం, ఎకామిడేషన్ లేకుండా ఈ విధంగా యూనివర్శిటీలను స్థాపించడం సరైన పద్ధతి కాదు. కాబట్టి రాబోయే రోజులలో వెనుక బడిన ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని మరీ కొత్త యూనివర్శిటీలను ఏర్పాటు చేయాలని , నల్గొండలో కూడా యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ బిల్లుకు నేను పూర్తిగా మద్దతును ఇస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Chairman, Sir, before coming to the subject, I would like to bring to your kind notice that we are the Members of this august House and we are also the law makers and for this purpose only the public are electing us and sending us here. As the law makers, you are compelling us to finish off of speeches fast and fast. In stead of discussing and debating at length on the bills and other important public issues, all the political parties are leveling allegations and counter-allegations thus wasting days and days and hours and hours. Let us be serious about these bills as they are very important. We are answerable to the people while making laws and in this process, we have to play a very important role.

As regards the Universities, the Government has been thinking of establishing three more universities in three regions of the State for the purpose of decentralisation and also for the purpose of smoother functioning. But, I would like to know from the Government that what is the present stage of the existing universities. Are they running in a smoother way? Lots of problems are being faced by them. There is no sufficient staff. I have a detailed list of these Universities which are lacking the necessary infrastructural facilities. So many posts of various categories are still vacant. What measures are being taken-up by the Government to fill them up.

రా.7.50

Sir, what does the High Power Committee's recommendation say? I will give you an example of Andhra University. The total sanctioned posts of teachers are 950, out of which 302 are vacant. In Kakatiya University 358 posts are sanctioned, but 130 are vacant. In Nagarjuna University there are 212 posts sanctioned while 99 are vacant. In Osmania University 1206 posts are sanctioned, but 423 are vacant. In Sri Krishna Devaraya University 242 posts are sanctioned and 82 posts are vacant. In Sri Venkateswara University, 615 are sanctioned posts and 238 are vacant. Without going into details of ten universities, 4343 are sanctioned posts, out of which 1512 posts are vacant. What does the High Power recommendation say? They say that there should be 3835 posts. Sir, what I would like to know from the Hon'ble Minister is that three universities have been given. But what are the budgetary allocations made in this Budget for these three universities? Nothing has been mentioned. The staff pattern committee for 2005-2006 have made recommendations for teaching and non-teaching staff of universities for their salaries and the total amount needed is Rs.260 crores and for other expenses Rs.570 crores. These are recommended by staff pattern committee. But what are the budget allocations sanctioned for the universities in this year? It is only Rs.250 crores. So, we are having a shortfall. The question which needs to be clarified now is for the existing universities we do not have enough funds which have been allocated in the Budget.

Sir, out of three universities at least one should have been given for Urdu speaking people. Fine, for Telangana a university has been given. We welcome it. For Rayalaseema a university is given. It is also a welcome thing. For Andhra also one has been given. We welcome it. But why Urdu has been neglected? There is only one Urdu university. One more should have been given. I request the Government please to look into it and give one Urdu university for the Urdu speaking people of Andhra Pradesh State.

శ్రీ ఇ.రాజేందర్: అధ్యక్షా, ఇవాళ యూనివర్సిటీల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసినందుకు దానిని స్వాగతిస్తున్నాను. బాధకరం ఏమంటే అవసరాల నిమిత్తం కాకుండా రీజన్సు వారిగా ఇవ్వడం అనేది అన్యాయం అయినది. మీరు ఇక్కడ సౌలభ్యం కోసం మని చెప్పినారు. నార్మ్స్ ప్రకారంగా ఒక్కొక విశ్వవిద్యాలయానికి 100, 200 కాలేజిలు కంటే ఎక్కువ వుండవద్దు అని చెప్పి ఈ ప్రయత్నం . ఇవాళ తెలంగాణా రీజన్‌లో ముఖ్యంగా రెండు యూనివర్సిటీలు ఉన్నాయి. ఈ యూనివర్సిటీలో దాదాపు 800 కాలేజిలు పైచిలుకు కాలేజిలు ఉన్నాయి. నార్మ్స్ ప్రకారం అయినప్పుడు తెలంగాణా లోపల ఇంకా 4 యూనివర్సిటీలు రావలసిన అవసరం వున్నదని మీ ద్వారా మంత్రిగారికి విన్నవిస్తున్నా ను. అంతేకాదు బాధాకరం నాగార్జున యూనివర్సిటి, హెల్త్ యూనివర్శిటి, కాకతీయ యూనివర్సిటి, ఉస్మానియా యూనివర్సిటి, ఉన్నప్పటికి ఒక్క కాకతీయ యూనివర్సిటిలోనే వివక్షత క్రింద ఎంప్లాయిస్‌ను ఇంతవరకు తీసుకోలేదు. ఉస్మానియా యూనివర్సిటిలో 20 సంవత్సరాల నుంచి కంటిన్‌జెన్సీ ఎంప్లాయిస్ ఉన్నారు, వాళ్లని పర్మినెంటు చేయలేదు ఎంత వివక్ష . ఇవాళ బడ్జెట్ పద్దుల మీద చర్చ జరగలేదు. కాబట్టి రిజన్సు వారిగా మీరు ఇచ్చారు. అవసరమైనటువంటి అవిద్య ముఢ నమ్మకాలు, అసాంఘిక నిలయాలుగా తెలంగాణా ప్రాంతం అంతా వుంది కాబట్టి అవి అన్ని తీసుకొని బయటపడాలంటే అశాస్త్రీయ జ్ఞానం నుంచి అవిద్య నుంచి బయట పడాలంటే తప్పకుండా వెనుకబడిన ప్రాంతాలను మనం ముందుకు తీసుకుపోవలసిన అవసరం వున్నది. కాబట్టి ఆ కాంటెస్టు లోపల తప్పకుండా తెలంగాణాలో ఇంకా రెండు యూనివర్సిటీలు కావాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్: అధ్యక్షా, నా బాధ ఏమంటే నేను ఈ అసెంబ్లీకి వచ్చి దాదాపు 7 సంవత్సరాలు కావస్తుంది. 7 సంవత్సరాల నుంచి చాలామంది గౌరవ సభ్యులు నాతోబాటు ఉన్నారు. ఎప్పుడు కూడా ఒక్క యూనివర్సిటి కావాలని అడిగిన నాధుడు లేడు. ఈ రోజు అడగకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు మూడు రీజన్సుకు 3 యూనివర్సిటీలు ఇచ్చారు. మనకు ఇచ్చారు సంతోషపడాలి, సంతోషపడటమే కాదు ఈరోజు ఉస్మానియా యూని వర్సిటి క్రింద దాదాపు 6,7 జిల్లాలు, 6,7 జిల్లాలను విభజించి, నిజామాబాదు జిల్లాకు యూనివర్శిటి ఇవ్వడం నిజంగా మాకు అదృష్టంగా భావిస్తున్నాను. ఈ రోజు రాజమండ్రిలో ఒక యూనివర్శిటి, కడపలో ఒక యూనివర్శిటి, నిజామాబాదులో ఒక యూనివర్శిటి, బైఫర్‌కేట్ అయిపోయిన తరువాత ఉస్మానియాలో కొన్ని డిగ్రి కాలేజిలు మా నిజామాబాదు యూనివర్సిటి క్రిందకు రావడం, అదే విధంగా కొన్ని రాజమండ్రీ యూనివర్శిటికి వెళ్లడం, కొన్ని కడప యూనివర్శిటికి వెళ్లడం ఈ బైఫర్‌కేషన్‌వల్ల విద్యా ప్రమాణాలు కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయి. మనం చాలా వెనుకబడి ఉన్నాము. ఈ రోజు తెలంగాణా ప్రాంతంలో విద్యా పరంగా, వైద్య పరంగా ,వ్యవసాయ పరంగా చాలా వెనుకబడిన మాట ప్రతి ఒక సభ్యుడు మాట్లాడుతున్నాడు. యూనివర్సిటీలు ఏర్పాటు చేయడంవల్ల విద్యా పరంగా, జాతీయ, అంతర్జాతీయ లెవెల్లో మన విద్యా ప్రమాణాలు పెరిగి ఎంప్లాయిమెంటు పెరిగే అవకాశలు చాలా వున్నాయి.ఈ ప్రవేశ పెట్టిన బిల్లును అందరు అమోదించాలని చెప్పి నేను కోరుతున్నాను. దీనికి చిన్న సవరణ, సవరణ ఏమంటే రాజమండ్రి, కడప స్థలాల ఎంపికలో క్లియర్‌గా అయిపోయింది. మా నిజామాబాదు జిల్లాలో హై పవర్ కమిటి రెండు సార్లు పర్యటించింది. మొదటిసారి చూసిన స్థలం సరైనది కాదుని జిల్లా ప్రజలందరూ ఏకకంఠంతో మాట్లాడినారు. మావిజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రిగారు హై పవర్ కమిటిని ఆదేశించారు. రెండువ సారి చూసిన స్థలం అందరికి ఆమోదం . ఆ స్థలం నేషనల్ హై వే మీద వున్నది, రైల్వే స్టేషన్ వున్నది, 7వ బెటాలియన్ వున్నది. అక్కడ అదిలాబాదు జిల్లా వాళ్లకి, నిజామాబాదు జిల్లా వాళ్లకి, మెదక్ జిల్లా వాళ్లకి చాలా అనుకులాంగా వున్నది. దయచేసి పరిశీలన చేసి ఉండేటట్టు చూడాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి.శశిధర్‌రెడ్డి(మెదక్): అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లుని స్వాగతిస్తున్నాను. ముఖ్యంగా మా తెలంగాణా ప్రాంతానికి యూనివర్శిటి ఇచ్చారు. నేను ఉస్మానియా యూనివర్సిటియొక్క మాజీ విద్యార్ధి సంఘం అధ్యక్షుడిని, యూనివర్సిటిలో చదువుకున్నాను. తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన వాడిని, ముఖ్యమంత్రిగారు మా తెలంగాణాకి ఒక యూనివర్శిటి ఇచ్చారు, ప్రత్యేకంగా సంతోషిస్తూ, స్వాగతిస్తున్నాను. అయినప్పటికి ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాలలో ఒక్కొక జిల్లాకు ఒక యూనివర్సిటీ ఇవ్వండి మాకు ఏమి అభ్యంతరం లేదు. మా ప్రాంతంలో ఉన్నటువంటి డిగ్రీ కాలేజిలు, జానియర్ కాలేజిలకు సంబందించి మటుకు మాకు అదనంగా 3 యూనివర్సిటీలతోబాటు ఉర్దూ రెండవ అధికారం భాష కాబట్టి ఉర్దూకి ఇంకొక ఉర్దూ యూనివర్శిటి ఇస్తే బాగుంటుంది. 11 సంవత్సరాలుగా ఉస్మానియా యూనివర్సిటిలో రిక్రూట్‌మెంటు లేదు, దాని గురించి ఎక్కడ కూడా ప్రస్తావించలేదు. మెదక్ పార్లమెంటు స్థానానికి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రాతినిధ్యం వహించారు కాబట్టి ఇందిరాగాందీ రూరల్ యూనివర్సిటి పెట్టాలని ముఖ్యమంత్రిగారికి రిప్రజంటేషన్ ఇచ్చాము. అది గవర్నమెంటులో పెండింగ్‌లో ఉన్నది అది మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, యూనివర్సిటిలకు సంబంధించిన బిల్లును నేను స్వాగతం పలుకుతున్నాను. అదే విధంగా యూనివర్శిటికి సంబంధించిన ఫుల్‌ప్లెడ్జెడ్‌గా ఏర్పాటు చేయడం కోసం నేను సలహా ఇస్తున్నాను.

ప్రభుత్వం తరుపున మూడు యూనివర్శిటీలు పెడుతున్నారు. ప్రయివేటు యూనివర్శిటీల గురించి ఆలోచిస్తున్నారా? ఆ రకమైన ధరఖాస్తులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఈ యూనివర్సిటిలకు సంబంధించి రెగ్యులర్ కోర్సెస్ ఏ రకంగా ఏర్పాటు చేస్తున్నారు. దానికి సంబంధించి ప్రభుత్వం ఏ కోర్సులు పెట్టబోతున్నారు. దానికి సంబంధించిన విషయంలో ఒకసారి రీజన్ వారిగా ఎంఎల్ఏలను కాని ఫ్లోర్ లీడర్సును పిల్చి మాట్లాడవలసిందిగా మీ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

రా.8.00

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, సభ్యులందరూ యూనివర్సిటీస్ రావటంపట్ల సంతోషం తెలిపినందుకు ధన్యవాదాలు. చిన్నచిన్న అబ్జక్షన్స్ రెయిజ్ చేశారు. కాకతీయ యూనివర్సిటి, ఉస్మానియా యూనివర్సిటీలగురించి చెప్పారు. ఓవైసీగారు చెప్పినట్లు అన్ని యూనివర్సిటీలలో లెక్చరర్ పోస్ట్లు వేకెంట్గా ఉన్నాయి. ఆ ఖాళీలు ఈరోజు ఏర్పడలేదు. దాదాపు 1998 నుండి ఈరోజువరకు యూనివర్సిటీలలో రిక్రూట్మెంట్ జరపకపోవటంవలన చాలా వేకెన్సీస్ ఏర్పడ్డాయి. యూనివర్సిటీస్లో రేషనలైజేషన్ అబ్జర్వ్చేసేందుకై ఒక కమిటి వేశాము. ఎంతమంది విద్యార్థులకు ఒక లెక్చరర్ ఉండాలనేది రేషనలైజేషన్లో భాగంగా చూస్తున్నాము. కమిటి రిపోర్ట్ రాగానే ఆ ప్రకారం యూనివర్సిటీలలో ఫేజ్డ్ మ్యానర్లో రిక్రూట్మెంట్ చేస్తాము. ఉస్మానియాలో 168 వేకెంట్ పోస్ట్లు, అదేవిధంగా జె.ఎన్.టి.యు.లో అన్ని పోస్ట్లు ఫిలప్చేసుకోమని చెప్పాము. దీనికి సంబంధించిన బ్లాక్గ్రాంట్స్ ఇవ్వటం జరుగుతుంది. ఉస్మానియా యూనివర్సిటీకి బ్లాక్గ్రాంట్స్ పెంచటం జరిగింది. ఎస్.వి. యూనివర్సిటీకి 125 పోస్ట్లు ఉన్నాయి. ఈవిధంగా పోస్ట్లు అన్నింటినీ ఫేజ్డ్ మ్యానర్లో రాబోయే మూడు సంవత్సరాలలో ఫిలప్చేసే ప్రక్రియ చేపడుతున్నామని మనవిచేస్తున్నాను. క్రొత్తగా ఈ మూడు యూనివర్సిటీలనే కాకుండా వేరే యూనివర్సిటీలను కూడా పెట్టాలని చెప్పారు. ఈ విషయం క్వశ్చన్ అవర్లో వచ్చినప్పుడే చెప్పాను. ఈ మూడు యూనివర్సిటీలనే కాకుండా క్రొత్తగా మరో రెండు యూనివర్సిటీలను, నల్గొండలో ఒకటి, మహబూబ్నగర్లో మరొకటి, ఏర్పాటుచేయాలని హై పవర్ కమిటి రికమండేషన్స్ ఇవ్వటం జరిగింది. అదేవిధంగా కోస్టల్లో నెల్లూరులో, ప్రకాశంలలో యూనివర్సిటీలు ఏర్పాటుచేస్తే ఆయా ప్రాంతాల్లోని కాలేజెస్ అకడమికల్గా స్ట్రాంగ్గా ఉంటాయని చెప్పటం జరిగింది. అదేవిధంగా స్థలాల ఎంపిక కోసం కూడా హై పవర్ కమిటి ఏర్పాటుచేశాము. ఆ కమిటి మూడు యూనివర్సిటీలు నెలకొల్పే ప్రదేశాలకు వెళ్లి పరిశీలనచేసి ప్రభుత్వానికి రిపోర్ట్ సబ్మిట్చేయటం జరిగింది. ఆ రిపోర్ట్ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. తప్పకుండా నిర్ణయం తీసుకుంటాము. ప్రైవేట్ యూనివర్సిటీస్గురించి కిషన్రెడ్డిగారు అడిగారు. ప్రైవేట్ యూనివర్సిటీలు కూడా ఇవ్వాలని కమిటి రిపోర్ట్లో ఉన్నది. అందుకొరకు ఏ రకమైన మెకానిజం ఉండాలి, వాటిని ఏ రకంగా మన స్టేట్లోకి అనుమతించాలనే విషయాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. పరిశీలన అనంతరం దీనికి సంబంధించిన బిల్లు ఇదే అసెంబ్లీలో లేక వచ్చే అసెంబ్లీ సెషన్లో పెట్టే అవకాశం ఉన్నది. సబ్జక్ట్లు ఏమేమి పెడతారని అడిగారు. అడగకపోయినా చెప్పాలని అనుకున్నాను. ఏవైతే కోర్సెస్ బాగా ఉపయోగపడతాయో ఆయా సబ్జక్ట్లు, కోర్స్లు పెట్టటం జరిగింది.

ఛైర్మన్: సబ్జక్ట్స్ లిస్ట్ సర్క్యులేట్ చేయండి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అలాగే సర్క్యులేట్ చేస్తాను. ఈ బిల్లును దయచేసి అందరూ ఆమోదించారు కాబట్టి పాస్చేయటానికి అందరూ అంగీకరించాలని కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2006 be taken into consideration."

(Pause)

The motion was carried and the Bill was considered.

CLAUSE

CHAIRMAN: The question is:

"That Clauses 2 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was carried and Clauses 2 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI PINNAMANENI VENKATESWARA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2006 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2006 be passed."

(Pause)

The motion was carried and the Bill was passed.

## 2006, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ పరీక్షల (దురాచరణలు మరియు అనుచిత పద్ధతుల నివారణ)(సవరణ) బిల్లు (2006, ఎల్.ఎ.బిల్లు నెం. 6) (ఆమోదించబడినది)

SRI P.VENKATESWARA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Public Examinations (Privention of Malpractices and Unfair Means) (Amendment)Bill, 2006 be taken into consideration."

అధ్యక్షా, ఇప్పుడు ఉన్న కాలేజెస్‌వారు ఎమ్.సెట్ ఎగ్జామినేషన్స్‌లోను, ఇంటర్మీడియెట్ ఎగ్జామినేషన్స్‌లోను, అదేవిధంగా ఆల్ ఇండియా ఇంజనీరింగ్ ఎగ్జామినేషన్స్‌లోనూ సెలక్ట్ అయినవారిగురించి పేపర్ అడ్వర్టైజ్‌మెంట్‌లు ఇచ్చుకుంటున్నారు. తమ కాలేజెస్‌లో లేనివారు, చదవనివారు తమ కాలేజ్‌లలోనే చదివినట్లుగా తప్పుడు ర్యాంక్‌లతో ప్రకటలనలు ఇచ్చి తమతమ కాలేజెస్‌కు ర్యాంకులు వస్తున్నాయని చెప్పుకునేవారిపై దాఖలైన పబ్లిక్ లిటిగేషన్‌లో హైకోర్ట్ ఆదేశించినమేరకు అటువంటి కాలేజెస్‌పై కేసులు పెట్టేందుకై యాక్ట్‌ను ఎమండ్‌చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. యాక్ట్‌లో సరైన ప్రతిపాదన ఉండాలనే ఉద్దేశ్యంతో 7(ఎ) క్లాజ్‌ను యాడ్ చేయటం జరిగింది. ఏ ఇన్‌స్టిట్యూట్ అసత్య ప్రకటనలు ఇవ్వటం కుదరదు, తప్పుడు ర్యాంకులు ప్రకటించరాదు. పబ్లిక్ పరీక్షల కన్వీనర్ ఏ ర్యాంక్స్ అయితే ఎలాట్ చేస్తారో ఆ

ర్యాంకులుకాకుండా వేరే ర్యాంకులు చూపరాదు. స్టూడెంట్ ఆయా కాలేజెస్‌లో చదవనప్పటికీ తమ కాలేజ్‌లో చదువుతున్నట్లుగా ప్రకటనలు ఇచ్చినచో వారిపై యాక్షన్ తీసుకుంటాము. ఈ రెండూ క్రొత్తగా ప్రతిపాదించటం జరిగింది. ఈ యాక్ట్‌ను అతిక్రమించినవారికి 3 సంవత్సరాలనుండి 7 సంవత్సరాల జైలు శిక్ష ఉన్నది. రూ.1 లక్ష ఫైన్ వేయవచ్చును. ఈ మాల్ ప్రాక్టీసెస్ యాక్ట్ హైకోర్ట్ సిఫారసుల ప్రకారం తీసుకువచ్చినది కాబట్టి దీనిని అమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, దీనిని సంబంధించి రెండు కోర్ట్ జడ్జ్‌మెంట్‌లు వచ్చాయి. ఈనాడు రాష్ట్రంలో కార్పొరేట్ కాలేజెస్ వచ్చిన తరువాత ఒక్కొక్క కాలేజ్ బినామీ పేర్లతో నడుపుకుంటున్నారు. 20, 30 కాలేజెస్ ఆవిధంగా ఉన్నాయి. హైదరాబాద్ సిటీలో కూడా అటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. చదివేది ఒకచోట, ఫీజు కట్టేది వేరేవారి పేరు మీద. పాస్ అయిన తరువాత మార్క్స్ ఎక్కువగా వచ్చినవారు మా కాలేజ్‌లో చదివారని తప్పుడు ప్రకటనలు చేస్తూ ఉన్నప్పటికీ ప్రభుత్వ పర్యవేక్షణ లేదు. 20 డిసెంబర్, 2000లో ఒకటి, 24, ఫిబ్రవరి 2002లో మరొకటి హైకోర్ట్ జడ్జ్‌మెంట్‌లు వచ్చాయి. ఎఫ్.ఐ.ఆర్. బుక్‌చేసి వారిపై క్రిమినల్ కేసెస్ పెట్టాలని చెప్పటం జరిగింది. ప్రభుత్వం డిసెంబర్‌నుండి ఈరోజువరకు ఎన్ని క్రిమినల్ కేసులు పెట్టటం జరిగింది? హైకోర్ట్ జడ్జ్‌మెంట్ ఇచ్చిన తరువాత ఎన్ని కేసులు పెట్టారు? పత్రికల్లో అసత్య ప్రకటనలు ఇస్తున్న ఇన్‌స్టిట్యూషన్స్ గుర్తింపు రద్దుచేస్తారా? వారిమీద ఎటువంటి చర్యలు తీసుకుంటారో ప్రభుత్వమే చెప్పాలి. విద్యా వ్యాపారాన్ని నిరోధించటానికి తీసుకువచ్చిన ఈ బిల్లును మేము సమర్థిస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ బిల్లు తీసుకువచ్చినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ప్రైవేట్ మేనేజ్‌మెంట్‌లో నడుస్తున్న కార్పొరేట్ కాలేజెస్‌లో ల్యాబ్స్ ఉన్నాయా, వారు ఏరకంగా చేస్తున్నారనే విషయంపై ఏనాడైనా మన అధికారులు, మనం వెళ్లి చూశామా? మంత్రిగారికి ఈ ఆలోచన లేదు. ప్రభుత్వానికి ఈ ఆలోచన లేదు. కార్పొరేట్ కాలేజెస్‌లోకంటే జైలులో వేస్తే పిల్లలకు తక్కువ పనిష్మెంట్ ఉంటుంది. ఏవిధంగా హింసిస్తున్నారో గమనించారా? ఒకరకంగా చెప్పాలంటే ఇది బాలల హింస. ఈ హింసను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవటంలేదు.

రా.**8.10**

సార్ ఇంకొకటి సార్, నేను మీ ద్వారా చెప్పేదేమంటే గతంలోమైత్రి అనే అమ్మాయి ఐ ఐ టి రామయ్య గారి ఇన్‌స్టిట్యూట్ ద్వారా సెలెక్ట్ అయితే వేరే వాళ్లు తమ ఇన్‌స్టిట్యూట్ ద్వారా వచ్చిందని తప్పుడు అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చుకున్నారు. ఐఐటి రామయ్య గారి ఇన్‌స్టిట్యూట్‌కి అడ్వర్‌టైజ్‌మెంట్లు లేకుండానే విద్యార్థులు రావడం లేదా? ఆ రకంగా తల్లిదండ్రులను మోసం చేసి ఫీజులు గుంజడానికి చేస్తున్న వీటికి సంబంధించి నియంత్రించడానికి ఆలోచన చేయాల్సిందే. కాని వీటిని కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా ఆచరణలో కచ్చితంగా ఇంప్లిమెంట్ చేయాల్సిన అవసరమున్నది. ఈనాడు గ్రూప్ వన్, గ్రూప్‌టు కోచింగ్స్, ఎస్సై, కాన్‌స్టేబుల్ కోచింగ్స్ డి ఎస్ సి కోచింగ్స్ ఇట్లా రకరకాల కోచింగుల ద్వారా కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. కాని వాటికి సంబంధించి ప్రభుత్వానికి ఏ మాత్రం ఆదాయం రావడం లేదు. దీని మీద మీకు నియంత్రణ లేదా? ప్రభుత్వం ఈ వైపు కూడా ఆలోచించాలి. ఇన్ని రకరకాల కోచింగ్ సెంటర్లుండగా మీకు మేక చెవులలాగా ఇది ఒక్కటే పట్టిందా? మీరు ఇదొక్కటే చేస్తే సరియైనది కాదు. మీరు ఉపయోగంలో వుండే చట్టాలు చేసినంత మాత్రాన సరిపోదు. అలాంటి వాటినన్నిటిని కూడా నియంత్రించే ఆలోచన చేయాలి. వాటిని నియంత్రించడానికి చట్టాలు చేసినంత మాత్రాన అయిపోదు. అలాంటి వాటిఅమలు విషయంలోప్రభుత్వం

కాని, అధికారులు కాని ఫెయిల్ అవుతున్న విషయాన్ని గమనించి దానిని అమలు పరచడంలో అట్లా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు కూడా తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఇ.రాజేందర్ః అధ్యక్షా, ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ రోజునకాలేజీల చదువు విషయంలో కార్పొరేట్ కళాశాలల సంస్కృతి పెరిగిపోయింది. అది కూడా హింస తప్ప మానవ వికాసం కాదు. అందుకనే ఈ రోజు ఈ కార్పోరేట్ కళాశాలలు ఈ మధ్య తెలంగాణాలో కూడా ఎక్కువగా పెరిగిపోతున్నాయి. అందువల్ల వాటిని ఏ మాత్రం ప్రోత్సహించవద్దని నేను మంత్రి గారికి మీ ద్వారా విన్నవిస్తున్నాను. ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ః అధ్యక్షా, మా సి పి ఐ పార్టీ తరపున ఈ బిల్లుకు పూర్తిగా మద్దతు ఇస్తున్నాను. వాస్తవానికి ఇంతకుముందు మాట్లాడిన గౌరవసభ్యులు విద్యారంగంలో పెరిగిపోతున్న కార్పోరేట్ కళాశాలల వల్ల అనారోగ్యకరమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకునే పరిస్థితులు కొనసాగుతున్నాయి. వాస్తవానికి లక్షల రూపాయల చొప్పున ఫీజులు వసూలు చేస్తున్న కార్పోరేట్ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సరియైన విద్యాబోధన పద్ధతులు కాని, సరియైన ఆహారపదార్థాలను కాని అందించడంలో చాలవరకు విఫలమౌతున్నారు. ఈ కళాశాలలమీద ప్రభుత్వానికి కాని, అధికారులకు కాని ఏ మాత్రం అజమాయిషీ లేకుండా పోతున్నది. రకరకాల ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ చట్టాన్ని కట్టుదిట్టమైన పద్ధతుల్లో దీనిని అమలు చేయాలని కోరుతూ ఈ బిల్లుకు మద్దతు తెలుపుతున్నాను.

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. కాని గవర్నమెంటు కాలేజీలలో కాని, ఎయిడెడ్ కాలేజీలలో కాని సరియైన స్టాఫ్ కాని, వసతులు కాని కల్పించలేకపోతున్నందువల్ల ప్రైవేట్

కాలేజీలను ఎన్‌కరేజ్ చేసే పరిస్థితి కనిపిస్తున్నది. కాబట్టి అటువంటి పరిస్థితులు కలగకుండా గవర్నమెంటు కాలేజీలలో వసతులను సక్రమంగా కల్పించి వాటిని స్ట్రెంగ్తెన్ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ఛైర్మన్ః రాంభూపాల్‌రెడ్డి గారూ మీరు మాట్లాడుతున్నది పాత బిల్లు.ఈ బిల్లు వేరేది.

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి(పాణ్యం)ః సార్, ఈ రోజు కార్పోరేట్ కళాశాలలు చిన్న చిన్న కళాశాలలను బ్రతకనీయటం లేదు. కాబట్టి అలాంటి కళాశాలల మీద తగిన చర్య తీసుకోండి. చిన్న చిన్న కళాశాలలనుకూడా బ్రతికించేవిధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. చిన్న చిన్న కళాశాలలను బ్రతకనీయకుండా చేస్తున్న కార్పోరేట్ కళాశాలల మీద తగిన చర్య తీసుకునే విధంగా చట్టాలు వుంటేనే వాటిని నియంత్రించటానికి వీలుంటుంది. కాబట్టి అలాంటి చర్యల గురించి ఆలోచించాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావుః సార్, ఈ బిల్లును అందరు కూడా సమర్థించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఏదైతే కార్పోరేట్ కళాశాలల మీద యాక్షన్ తీసుకోవాలని గౌరవ సభ్యులు చెబుతున్నారో

ఆల్‌రెడీ కొన్నింటి మీద యాక్షన్ తీసుకున్నాము. ఆల్‌రెడీ ఐదు కళాశాలల మీద కేసులుబుక్ చేయడం జరిగింది. వాళ్లు తప్పుడు రిపోర్టులు ఇచ్చేదానికి సంబంధించి అధికారుల దృష్టికి గాని, ప్రభుత్వం దృష్టికి కాని వచ్చిన వాటి విషయంలో పెనాల్టీ రూపేణా వారి నుండి కోటానుకోట్ల రూపాయల ఫైన్స్ వేసివారి నుండి కలెక్ట్ చేయడం జరిగింది. ఇంకా ఎవరైనా రూల్స్‌ను అతిక్రమించినట్లయితే వారి యొక్క అఫీలియేషన్‌ను రద్దు చేయడానికి కూడా ప్రభుత్వం వెనుకాడదని మనవి చేస్తూ ఈ బిల్లును అందరు కూడా తప్పకుండా పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Public Examinations (Prevention of Malpractices and Unfair Means) (Amendment) Bill, 2006 be taken into Consideration"

(Pause)

The motion was adopted and the Bill was Considered.

Clauses

CHAIRMAN: The question is :

" That Clauses-2 to 4, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2 to 4, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI PINNAMANENI VENKATESWARA RAO : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Public Examinations (Prevention of Malpractices and Unfair Means) (Amendment) Bill, 2006, be Passed."

CHAIRMAN : Motion moved, Now, the question is :

" That the Andhra Pradesh Public Examinations (Prevention of Malpractices and Unfair Means) (Amendment) Bill, 2006, be Passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 2006, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి( రెండవ సవరణ) బిల్లు

## (2006, ఎల్.ఎ.బిల్లు నెం. 4) (ఆమోదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA : Sir, with your permission I beg to move :

" That the Andhra Pradesh Advocates' Welfare Fund ( Second Amendment) Bill, 2006 be taken into Consideration. "

CHAIRMAN : Motion moved. Now, discussion and consideration of the Bill.

శ్రీ కొణతాల రామకృష్ణః సార్, చాలా చిన్న బిల్లు ఇది. ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్స్ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించి 1987లో తెచ్చిన చట్టానికి సంబంధించి 12వ సెక్షన్‌కు ఒక చిన్న అమెండ్‌మెంట్ తీసుకురావడం జరుగుతున్నది. ఇదివరకు వకాలత్ ఫీజు క్రింద వసూలు చేసిన మొత్తంలో 30 రూపాయలు స్టాంప్ రూపంలో అడ్వొకేట్ వెల్ఫేర్ కోసం అతికించే ఆనవాయితీ వుండేది. ఈ విధంగా స్టాంప్ రూపంలో అతికించడం వల్ల ఏదైతే వాళ్ల వెల్ఫేర్ కోసం ఎంత రెవిన్యూ వస్తుందో ఆ అమౌంట్ వారికి ప్రాపర్‌గా అకౌంటింగ్ కాకపోవడం వల్ల దానిని మార్చివేసి ప్రస్తుతం చలానా ద్వారా నేషనలైజ్డ్ బ్యాంకుల ద్వారానే కట్టాలన్న ఆలోచనతో ఈ అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. దీని వల్ల ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలిగేది లేదు కాబట్టి దయచేసి దీనిని డిస్కషన్ లేకుండా ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులందరినీ నేను కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, నేను మీ ద్వారా మంత్రి గారిని అడిగేదేమంటే దీనిని వసూలు చేయడానికి ఇప్పుడు మీ దగ్గరున్న మెకానిజమ్ ఏమిటి? ఇంతకుముందు అడ్వకేట్ల వెల్ఫేర్ కోసం కాని, అడ్వకేట్లకు సంబంధించిన క్లర్కుల వెల్ఫేర్‌కు సంబంధించి కాని టికెట్లు కలెక్ట్ చేయడం జరిగేది. దాని వల్ల అనేకరకాలైన ఫేక్ టికెట్లు వస్తున్నాయని, దానివల్ల అకౌంటబిలిటీ లేదని మీరు చెప్పారు. కాని ప్రస్తుతం అమెండ్‌మెంట్ తీసుకురావడం ద్వారా మీరు వసూలు చేయాలనుకున్నదానికి ఎటువంటి మెకానిజం వుందని నేను అడుగుతున్నాను. ఇంటీరియర్ ప్లేసెస్‌లో వుండే వారు

ఎక్కడికి పోవాలండీ? అక్కడ నేషనలైజ్డ్ బ్యాంకులు వుంటాయాండీ? అక్కడ ఆన్‌లైన్‌లో జరుగుతాయాండీ? దీనికి మీ దగ్గరున్న మెకానిజం ఏమిటి? దీనికి మీరు ఏమి చేయబోతున్నారు? వారు అమౌంట్ ఎట్లా పే చేయాలి? దానికి సంబంధించి మీ దగ్గర ఏమీ వివరాలు లేవు. ఆ వివరాలు ఎట్లా చెబుతారో చెప్పండి. గవర్నమెంటు ప్లీడర్లకు సంబంధించి కాని, ఇతరులకు సంబంధించి కాని మీరు ఎగ్జెంప్షన్ ఇచ్చారు. అట్లాగే ఈ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించి ఎంత మంది పే చేశారు? అప్పుడు పే చేసిన అమౌంట్ లెక్కలోకి రాలేదు. అది రకరకాలుగా పేరుకుపోయింది. ఆ డబ్బు ఎట్లా వస్తుంది? దానిని వసూలు చేయడానికిఏ రకమైన మెకానిజం పెడతారు?

ఇంకొకటి మేమనేది ఏమంటే మీరు 35 సంవత్సరాల తరువాత అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్‌కు చెల్లించాల్సిన అవసరం లేదు, అర్హత లేదని చెప్పే పద్ధతుల్లోకి వచ్చాము.

రా.8.20

35 సంవత్సరాల తర్వాత అడ్వకేటు వెల్ఫేర్ ఫండ్‌కు అవసరం లేదు, అర్హత లేదని అంటున్నారు. ఒక వేళ రిటైర్డ్ ఎంప్లాయిస్ అయితే వద్దనండి. ఏ ఉద్యోగం లేని వాడు 35 సంవత్సరాల తర్వాత రావద్దంటే అదెలా కరెక్టు అవుతుంది. ఇది వెల్ఫేర్‌కు సంబంధించిన అంశం, దీని మీద కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

ఇప్పుడు డెత్ క్లెయిమ్ క్రింద మీరిచ్చే రూ. 2లక్షలు ఏరకంగానూ సరిపోదు. కనీసం రూ. 5 లక్షలైనా సరే ఇవ్వాలి. మేము అనేదేమంటే 35 సంవత్సరాల తర్వాత వెల్ఫేర్ ఫండ్ కు అర్హత లేకుండా చేయడం సరైనది కాదు. మీరు చెప్పిన బ్యాంకులు, ఆన్‌లైన్ లేకపోతే ఎక్కడ పే చేయాలో ఖచ్చితంగా చెప్పండి. అదే విధంగా డెత్ క్లెయిమ్ రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచే విషయంతో బాటు అనేక అంశాలను కన్సిడర్ చేయడం కోసం మీకు పంపడం జరిగింది, దాన్ని చూడండి, ఆ రకంగా వాళ్లకు కొంత వెసులుబాటు ఇవ్వండని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : అధ్యక్షా, మాపార్టీ తరపున ఈ బిల్లును పూర్తిగా బలపరుస్తూ దీంట్లో రెండు, మూడు సవరణలు చేయవలసిన అవసరం ఉందని సూచిస్తున్నాం . అడ్వకేట్స్ నుంచి అడ్వకేట్స్ సంక్షేమ నిధికి గతంలో బార్ కౌన్సిల్ వాళ్లు వసూలు చేసే రూ. 20 లను రూ. 30 లకు పెంచడం జరిగింది. ఈ అడ్వకేట్స్ సంక్షేమ నిధికి సంబంధించిన టికెట్స్ ముద్రణ కూడా ఆగిపోయింది. కావున ఈ టికెట్స్ పంపిణీ బార్ కౌన్సిల్ ద్వారా పంపిణీ చేయాలని కోరుతున్నాను. అడ్వకేట్స్ సంక్షేమ నిధికి అడ్వకేట్స్ నుంచి వసూలు చేసిన మొత్తం మన రాష్ట్రంలో రూ. 12 కోట్లు ఉన్నట్లు అంచనా వుంది. అడ్వకేట్స్ మరణిస్తే వారికి కేవలం రూ. 2 లక్షలు మాత్రమే ఇస్తున్నారు, దీన్ని కనీసం రూ. 3 లక్షలకు పెంచడానికి ఆలోచన చేయాలి. తమిళ నాడు రాష్ట్రంలో బార్ కౌన్సిల్ తోబాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా సమానంగా చనిపోయిన వారికి నష్టపరిహారం ఇస్తున్న పరిస్థితి వుంది. కావున తమిళనాడు లో ఇచ్చిన విధంగా మన రాష్ట్రంలో కూడా ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, గౌరవ మంత్రి కొణతాల రామకృష్ణ గారు ప్రవేశపెట్టిన బిల్లుకు సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నాను. కామ్రేడ్ నర్సింహయ్యగారు చెప్పినట్లు ఎక్కడైతే చాలానా కట్టడానికి వీలు లేదో దానికి సంబంధించి కొంత సవరణ తీసుకొచ్చి పోస్టల్ ఆర్డర్ గాని , డిడి గాని కడితే సరిపోతుందని పెడితే బాగుంటుంది. I am fully supporting this Bill. Legal education లో క్వాలిటీ ఎడ్యుకేషన్ రావలసిన అవసరం వుంది. నల్సార్, నేషనల్ స్కూల్ ఆఫ్ లా వంటి విద్యా సంస్థలను రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం . రాజశేఖర్ : అధ్యక్షా, ఇప్పటివరకు చాలా నకిలీ స్టాంపులు వచ్చాయి. అడ్వకేట్స్ వెల్ఫేర్ కోసం కలెక్ట్ చేసిన మొత్తం కూడా ఆ నిధికి చేరనటువంటి సందర్భాలు చాలా వున్నాయి. నకిలీ స్టాంపులు అమ్మారు. ఈరోజు పెట్టిన అమెండ్‌మెంటు వల్ల అటువంటి వాటని ఎలిమినేట్ చేసి, వకాలత్ ద్వారా కలెక్ట్ చేసిన మొత్తం కూడా ఆ నిధికి చేరడానికి అవకాశం ఉంటుంది. దీంట్లో వకాలత్ ఒకటే ఉదహరించారు. క్రిమినల్ కేసుల్లో నైతే Memo of Appearance వుంటుంది. ఈ Memo of Appearance ను కూడా దీంట్లో ఇన్‌క్లూడ్ చేసి దానికి సంబంధించి చాలానా ద్వారా ఎమౌంటును కలెక్ట్ చేయాలని కోరుతున్నాను. వకాలత్ అన్నది కేవలం

సివిల్‌లో ఉంటుంది. లోయర్ కోర్టుల్లో Memo of Appearance ను దాఖలు చేస్తారు, వకాలత్ క్రిమినల్ కేసుల్లో దాఖలు చేయరు. కావున దాన్ని కూడా దీంట్లో ఇన్‌క్లూడ్ చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, జూనియర్ న్యాయవాదుల పరిస్థితి రాష్ట్రంలో చాలా అధ్వాన్నంగా వుంది. వాళ్లు రెండు డిగ్రీలు చదువుకుని ఏదైనా ఒక సీనియర్ న్యాయవాది ఆఫీసులో చేరాలని పోతే, నీవు నాకు జూనియర్‌వి, ఒక్క రూపాయి కూడా ఇవ్వను, ఇష్టమైతేనే చేరు అన్న సందర్భాలు చాలా వున్నాయి. వేలాది మంది అడ్వకేట్స్ రెండు, మూడు సంవత్సరాలు జూనియర్స్‌గా చేసినా రూపాయి కూడా సంపాదించలేని పరిస్థితుల్లో ఉన్నారు. జూనియర్స్ బయటకు వచ్చి పది, పదిహేను సంవత్సరాలు ప్రాక్టీసు చేసినా వారికి ఒక్క కేసు కూడా రాని సందర్భాలున్నాయి. కార్లలో తిరిగే అడ్వకేట్లను, మేడల్లో వుండే అడ్వకేట్లను దృష్టిలో పెట్టుకుని కాకుండా ఈ సంక్షేమ నిధి ద్వారా నిజంగా నేను చెప్పిన అడ్వకేట్స్ యొక్క సంకేషమ చూడాలని, రాష్ట్రంలో ఉన్నటువంటి అడ్వకేట్స్ యొక్క స్థితిగతులను అధ్యయనం చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం దీన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరుకుంటూ ఈ బిల్లుకు సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ ఈ బిల్లుకు తమ ఆమోదాన్ని తెలియపరిచి నందుకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారు ఇచ్చిన సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకుని బార్ కౌన్సిల్ వారికి పంపించి ఆ మేరకు చేయాలని కోరడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

CHAIRMAN : Now, the question is :

" that the Andhra Pradesh Advocates' Welfare Fund (Second Amendment) Bill, 2006, be taken into Consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

CLAUSES

CHAIRMAN : The question is :

" That Clauses-2 and 3, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2 and 3, Clause-1. Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA : Sir, with your permission, I beg to move :

" that the Andhra Pradesh Advocates' Welfare Fund (Second Amendment) Bill, 2006, be Passed."

CHAIRMAN : Motion moved. Now, the question is :

" that the Andhra Pradesh Advocates' Welfare Fund (Second Amendment) Bill, 2006, be Passed."

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

## 2006, ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ విత్తనాల (నాణ్యత నియంత్రణ) బిల్లు (2006, ఎల్.ఎ.బిల్లు నెం. 8) (ఆమోదించబడినది)

SRI MOHAMMED FAREEDUDDIN : Sir, with your permission, I beg to move :

" that the Andhra Pradesh Aqua Culture Seed ( Quality Control) Bill, 2006 be taken into Consideration."

CHAIRMAN : Motion moved. Now, discussion and consideration of the Bill.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ముఖ్యోద్దేశ్యాలను చెబుతున్నాను. దేశంలో ఇటువంటి బిల్లును మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలోనే ప్రవేశపెడుతున్నాం . చేపలు, రొయ్యల ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా వుంది. అక్వాకల్చర్ కోసం అవసరమైన చేప, రొయ్యల పిల్లలు ఉత్పత్తి చేయు కేంద్రాలపై ప్రభుత్వం నియంత్రణ కలిగి వుండాలని గత కొన్ని సంవత్సరాలుగా అక్వాకల్చర్ రైతుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి. చేపలకు, రొయ్యలకు కలిగే వ్యాధులలో ఎక్కువగా చేప, రొయ్య విత్తనాల ద్వారానే సంక్రమిస్తున్నాయి. వ్యవసాయ విత్తన ధృవీకరణ మాదిరిగానే చేప, రొయ్యల విత్తనాలను ధృవీకరించ డానికి, నాణ్యమైన చేప రొయ్య విత్తనాలు ఉత్పత్తి జరిగేందుకు, నియంత్రణ కలిగి వుండేందుకు ఈ ముసా యిదా చట్టం ఉద్దేశించబడింది. ప్రస్తుతం నాణ్యమైన చేప విత్తనాల ఉత్పత్తి , సరఫరా లేక, నియంత్రణ కొరకు ఎటువంటి చట్టం లేనందున వ్యాధిగ్రస్త బలహీనమైన విత్తనాలను ఉత్పత్తి చేసి రైతులకు అతి తక్కువ ధరకే అమ్మి విత్తన ఉత్పత్తిదారులు అక్వా రైతులను మోసపుచ్చుతున్నారు ఈ చట్టం ద్వారా వ్యాధి రహిత వివిధ రకాల చేప పిల్లలు నిర్దేంచిన ప్రమాణాల మేరకు లభ్యమగునట్లుగా క్రమబద్ధీకరిస్తున్నాం . ఇది అందరికీ ప్రయో జనకరంగా ఉండే బిల్లు కాబట్టి దీనిపై ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించాలని గౌరవసభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో చేపలు, రొయ్యలకు సంబంధించిన ఉత్పత్తులు బాగా పెరి గాయి. అక్వా కల్చర్ విత్తనాల ఉత్పత్తిని క్రమబద్ధీకరించవలసిన అవసరం వుందని మీద్వారా మనవి చేస్తు న్నా ను. మన దేశంలో మొత్తం రూ. 6500 కోట్ల విలువ గల అక్వాకల్చర్ ఉత్పత్తులు జరుగుతుంటే, అందులో రూ. 2వేల కోట్ల విలువ గల ఉత్పత్తులు కేవలం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే జరుగుతున్నాయి. దేశంలోని అక్వాకల్చర్ ఉత్పత్తులలో మూడో వంత మన రాష్ట్రంలోనే జరుగుతోంది. ఇటీవల బీహార్‌కు చెందిన ఉపముఖ్యమంత్రిగారు మన రాష్ట్రానికి వచ్చినపుడు, కృష్ణా జిల్లాలోని కొన్ని ఫార్మ్స్‌ను విజిట్ చేసి , మీ రాష్ట్రంలో అక్వాకల్చర్ బాగా వుంది, బీహార్‌లో కూడా మేము ఈ అక్వాకల్చర్‌ను డెవలప్ చేస్తామంటూ ఆయన మన రైతాంగాన్ని వాళ్ల రాష్ట్రానికి ఆహ్వానించిన విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రా.8.30

ఈరోజు ప్రధానంగా అక్వా సీడ్ పెంచుకోవలసిన అవసరం ఉంది. నీటి కొరత కారణంగా ఇప్పటి వరకు మనం వైల్డ్ సీడ్ అంటే సముద్ర అలల ద్వారా వచ్చే సీడ్ నుండి లభించే టైగర్ సీడ్‌ను వాడుకుని మనం మిగిలిన సీడ్‌ను చంపేస్తున్న పరిస్థితి ఉంది. వైల్డ్ సీడ్ తీసుకుని వచ్చి, బ్లాక్ టైగర్‌ను మాత్రమే వాడుకుని మిగతాది పాడు చేస్తున్నాము. కాబట్టి వచ్చే రోజుల్లో సముద్రం నుండి వచ్చే వైల్డ్ సీడ్‌ను తాకకుండా, దానికి ప్రత్యామ్నాయ సీడ్‌ను డెవలప్ చేసుకుంటే బాగుంటుంది. దీనికి సంబంధించిన బిల్లు పెట్టడం చాలా ఉపయోగం. EMPEDA నిబంధనలను అనుసరించి, సీడ్ ఉత్పత్తి జరిగేటట్లు చూడవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఉత్పత్తి జరిగేటట్లు చూడవలసిన అవసరం ఉంది ఆ విధంగా ఉత్పత్తి అయ్యే సీడ్ క్వాలిటీతో ఉండేటట్లుగా తీసుకోవలసిన చర్యల గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. అక్వా రంగంలో Disease free, Virus free Seed మనం డెవలప్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అయ్యే అక్వా ఉత్పత్తులకు మంచి ఆదరణ ఉంది. మన దేశంతోపాటు, ప్రపంచమంతటా డిమాండ్ ఉంది. కాబట్టి డిమాండ్‌కు తగ్గట్లుగా క్వాలిటీని మనం మేయిన్‌టేయిన్ చేయాలి. అక్వా కల్చర్‌కు సంబంధించి మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును స్వాగతిస్తూ, రానున్న రోజుల్లో నాణ్యత మరింత పెంచాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, బిల్లు ఉద్దేశ్యం మంచిదే. ఉద్దేశ్యం కాడ ఎవర కాదనడం లేదు. కాని దేశంలో ఎక్కడా కాడా ఈ రకమైన చట్టం లేదు. మనమే ముందు పెడుతున్నాము. నేను అనేదేమిటంటే, ఇప్పటికీ మత్స్యశాఖ ఎవరి నీడలో ఉంది సార్? కంట్రాక్టర్ల నీడన ఉంది ఒక్క మాటలో చెప్పాలంటే. ఏ ఒక్క కార్మికుడిని అది రక్షించడం లేదు. అక్వా మొత్తం పెద్దల చేతుల్లో ఉంది. అయితే పెద్దోళ్ల చేతుల్లో ఉన్నా, చిన్నోళ్ల చేతుల్లో ఉన్నా, రాష్ట్రానికి, దేశానికి ఆదాయం వస్తోంది. నేను కాదనడం లేదు. కాని తప్పుడు సీడ్ ధృవీకరించే విషయానికి వచ్చేసరికి .......ఒక్క ఉదాహరణ సార్ ....వారు చెప్పారు కాబట్టి చెప్పాలి...విత్తనాలకు సర్టిఫికేట్ ఇస్తారంట. పాపం రఘువీరారెడ్డిగారు సభలోనే ఉన్నారు, చాలా హుషారుగా ఉన్నారు. వాళ్ల సర్టిఫికేట్ పైన ఉంటుంది, కిందంతా మోసమే. నేను రైతులు తయారుచేసిన భాగ్యవన్ పత్తి విత్తనాలు తీసుకుని వేస్తే, 20 క్వింటాళ్లు వచ్చింది......

ఛైర్మన్ : అక్వా గురించి చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మీరు ఇచ్చిన లేబుల్‌ది వేస్తే 12 క్వింటాళ్లు వచ్చింది. ఆ పరిస్థితిలో ఉంది సార్ వాళ్ల సీడ్ సర్టిఫికేషన్. కాబట్టి ఇది కూడా ఆ పరిస్థితిలోకి పోతుంది. కాబట్టి మీరు తొందరపడకుండా ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపండి. చాలా సూచనలు వస్తాయి. మీరు దేశంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఈ బిల్లును తీసుకుని వస్తే నష్టం జరుగుతుంది. వారి పరిస్థితి మీకు కూడా దాపురిస్తుంది. అనవసరంగా మీ మత్స్యశాఖ వాళ్ల హర్రాస్‌మెంట్ పెరుగుతుంది. కాబట్టి తొందరపడి చేయవద్దని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, చెరువుల్లో చేపల, రొయ్యల పెంపకం క్రమేపి తగ్గుతోంది. వైరస్ కారణంగా ఎక్కువుగా రొయ్యలు చనిపోతున్నాయి. అయిదు ఎకరాల లోపు ఉన్న చిన్నకారు రైతులు, రొయ్యలు చనిపోవడం వల్ల ఆ నష్టాన్ని భరించలేక వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. మరి కొంత మంది

జీవనాధారం కోసం వేరే ప్రాంతానికి కూడా వెళ్లిపోతున్నారు. అందువల్ల ప్రభుత్వమే వైరస్ వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక మందులను పరిశోధించేందుకు చర్యలు చేపట్టాలి. రెండవది, అయిదెకరాల లోపు ఉన్న వాళ్లకు సబ్సిడీలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి. ఒక్కొక్కసారి చేపలు చనిపోతే వాటిని పూడ్చుకోవడానికి కూడా చిన్న చిన్న రైతులు కష్టాలు పడుతున్నారు. కాబట్టి ఈ విషయంలో కూడా ప్రభుత్వం వారికి సహకరించాలి. అదే విధంగా అక్వాకల్చర్‌ను అభివృద్ధి చేయించడానికి గాను చిన్నకారు మత్స్యకారులకు ప్రభుత్వమే ఎరువుల్ని, మందుల్ని, మేతను సబ్సిడీల మీద ఇచ్చి ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Chairman, Sir, aqua culture is one field in which the A.P. State is number one State in the entire country. It is a long pending demand which has been made by a lot of aqua culture farming sector people for introduction of this Bill. We welcome this Bill and we support this Bill. I hope that we continue to be the leaders in the production as well as in the export of this aqua culture.

శ్రీ పి. శ్రీనివాసుల రెడ్డి (కోవూరు): అధ్యక్షా, ఈరోజు గౌ.మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి బిల్లును హృదయపూర్వకంగా నేను స్వాగతిస్తున్నాను. భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా మన రాష్ట్రంలో ఈ బిల్లును ప్రవేశపెడుతున్నారు. ఇటువంటి బిల్లును అయిదారు సంవత్సరాల కిందటే ప్రవేశపెట్టి ఉన్నట్లయితే అక్వా రైతులు ఇంతగా నష్టపోయే వారు కాదు. మీకు తెలుసు నెల్లూరు జిల్లాలో నాసిరకం మందుల కారణంగా, వైరస్ కారణంగా అక్వా పరిశ్రమ ఎంతగా నష్టపోయిందో. నాసిరకం రొయ్య, చేప పిల్లల్ని సప్లయ్ చేయడం వల్ల ఈరోజు అక్వా రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి అటువంటి పరిస్థితుల్ని అధిగమించేందుకు గాను డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరియు గౌ.మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లుకు మనఃస్ఫూర్తిగా మద్ధతు తెలియచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనల్ని దృష్టిలో పెట్టుకుని, ఈ చట్టాన్ని పటిష్టంగా అమలుచేస్తామని సభ దృష్టికి తీసుకుని వస్తూ, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

> "That the Andhra Pradesh Aqua Culture Seed (Quality Control) Bill, 2006 be taken into consideration."

(Pause)

> The motion was adopted and the Bill was considered.

<u>CLAUSES</u>

CHAIRMAN: The question is:

> "That Clauses 2 to 29, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 29, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI MOHAMMED FAREEDUDDIN: Sir, I beg to move:

> "That the Andhra Pradesh Aqua Culture Seed (Quality Control) Bill, 2006 be passed."

(Pause)

CHAIRMAN: Motion moved. The question is:

> "That the Andhra Pradesh Aqua Culture Seed (Quality Control) Bill, 2006 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 A.M on Monday, the 27th March, 2006.

(The House then adjourned at 8.37 P.M to meet again at 8.30 A.M on Monday, the 27th March, 2006.)